అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 17-05-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 137 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50



ముంచెత్తిన వాన

హైదరాబాద్‌లో కుండపోత

హైదరాబాద్‌తోపాటు జిల్లాల్లో గురువారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకూ భారీ వర్షం కురిసింది. అప్పటివరకు ఉక్కపోతగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లబడి కుండపోత వాన పడింది. పంటలు తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారు... మరోవైపు పిడుగులు పడి నలుగురు ప్రాణాలు కోల్పోయారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. హైదరాబాద్‌లో దంచికొట్టిన వానక రోడ్లన్నీ చెరువులను తలపించాయి. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నాలాలు పొంగిపొర్లాయి. వాహనాలు కొట్టుకుపోయాయి.



- భారీగా ట్రాఫిక్ జామ్
- చెరువులను తలపించిన రోడ్లు
- కొట్టుకుపోయిన వాహనాలు
- జిల్లాల్లో తడిసిన ధాన్యం
- పిడుగుపాటుకు నలుగురు మృతి
- మృత్యువాతపడిన మూగజీవాలు

నవతెలంగాణ- మొఫసిల్ యంత్రాంగం

అకాల వర్షంతో రాష్ట్రమంతా అతలాకుతలమైంది. మహబూబ్‌నగర్, భూత్పూర్, వనపర్తి ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. భూత్పూర్ ప్రాంతంలో గాలి దుమారానికి చెట్లు విరిగిపడ్డాయి. ఉరుములు మెరుపులతో వర్షం పడింది. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పలుచోట్ల జొన్న పైరు నేలకొరిగింది. ఇంద్రవెల్లి మండలంలోని లాల్‌టెకిడి గ్రామంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా ఇండ్ల పైకప్పులు పడిపోయాయి. ధాన్యం తడిసి ముద్దయింది. ఈశ్వర్‌నగర్ గ్రామం వద్ద ప్రధాన రోడ్డుపై చెట్టు విరిగిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ భారీ వర్షం కురిసింది.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ ప్రాంతంలో ...6లో

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలి : సీఎం రేవంత్‌రెడ్డి 13లో.

31న కేరళకు నైరుతి రుతుపవనాలు?

వాతావరణ శాఖ ప్రధాన సంచాలకులు డాక్టర్ కె.నాగరత్న

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది మే 31న కేరళను తాకనున్నాయనీ, ఒకటో తేదీన అక్కడ ప్రారంభమవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన సంచాలకులు డాక్టర్ కె.నాగరత్న ప్రకటించారు. ఈ రుతుపవనాలు తొలుత ఈ నెల 19న నికోబార్ దీవులు, దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో పురోగమించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ రుతుపవనాల ...13లో

ఈడీ అధికారాలకు కళ్లెం

ఏకపక్ష అరెస్టులు చెల్లవు

- కోర్టు అనుమతి తప్పనిసరి
- సమన్లు జారీ అయితే కస్టడీ కుదరదు

మనీ లాండరింగ్ కేసులో సుప్రీం చారిత్రాత్మక తీర్పు



న్యూఢిల్లీ : మనీ లాండరింగ్ కేసులో నిందితులను ఏకపక్షంగా, ఎడాపెడా అరెస్టు చేయకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించింది. ఈడీ అధికారాలకు కళ్లెం వేస్తూ, అరెస్టుకు న్యాయస్థానం అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేసింది. కోర్టు సమన్లు జారీ చేసిన తర్వాత నిందితుడిని అరెస్ట్ చేసే హక్కు ఈడీకి లేదని తేల్చి చెప్పింది. ఫిర్యాదు దాఖలు చేసే వరకూ నిందితుడిని అరెస్ట్ చేయకపోతే ఆ తర్వాత కూడా చేయకూడదని రూలింగ్ ఇచ్చింది.

మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ)లోని సెక్షన్ 19 కింద నిందితులను అరెస్ట్ చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఉన్న హక్కులను సుప్రీంకోర్టు కుదించింది. నేరాన్ని ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకొని నిందితుడికి సమన్లు జారీ చేసిన పక్షంలో పీఎంఎల్‌ఏ చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం అతనిని అరెస్ట్ చేసేందుకు ఈడీకి, దాని అధికారులకు అధికారాలేవీ ఉండవని అత్యున్నత న్యాయస్థానం గురువారం తన చారిత్రాత్మక తీర్పులో స్పష్టం చేసింది. ఎవరైనా వ్యక్తి తప్పు చేశాడని తన వద్ద ఉన్న సమాచారం ఆధారంగా కానీ లేదా ఏ ఇతర కారణాలతో అయినా కానీ విశ్వసిస్తే పీఎంఎల్‌ఏలోని సెక్షన్ 19 కింద ...13లో



ఆదాయం పెంపుపై దృష్టి పెట్టండి

పన్ను ఎగవేతలపై కఠిన చర్యలు తీసుకోండి

- మద్యం అమ్మకాలు పెరిగినా ఆదాయం ఎందుకు తగ్గుతోంది?
- స్థిరాస్థి ధరలు పెరిగినా ఆస్థాయిలో రాబడి రావడంలేదెందుకు?
- భూముల మార్కెట్ ధరలు సవరించండి
- వాణిజ్య పన్నుల శాఖలో అవినీతిని అరికట్టండి : ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ పెంపుపై అన్ని విభాగాలు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వాణిజ్య పన్నులు, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. గతేడాది ...13లో

సమాజ మార్పునకు పోరాడేది కమ్యూనిస్టులే

అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

నన్నూరి అంజిరెడ్డి సంతాప సభలో తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

దోపిడీ, అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం నిరంతరం పోరాడే వారే కమ్యూనిస్టులు అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం ఏ దుప్పలపల్లిలో గురువారం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నన్నూరి అంజిరెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. నిరంతరం పేదల హక్కుల కోసం పోరాడిన అంజిరెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. వారి ఆశయాలు, ఆదర్శాలు యువతరానికి మార్గదర్శకమన్నారు. తన జీవితకాలం ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తూ మరణానంతరం మృతదేహాన్ని మెడికల్ కళాశాల విద్యార్థుల కోసం అందజేయడం అభినందనీయమన్నారు. కమ్యూనిస్టులు ఎక్కడున్నా.. సమాజ మనుగడ కోసం.. కూడు, గూడు, ఉపాధి, ఉచిత విద్య, వైద్య సదుపాయాల కోసం పని చేస్తారని చెప్పారు.రాజకీయాల్లోకి బడా కార్పొరేట్ కంపెనీల అధినేతలు చొరబడి కలుషితం చేశారని ...13లో

వడ్లకు బోనస్ వర్తింపజేయాలి

తడిసిన ధాన్యాన్ని కొనాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య డిమాండ్ 6లో..



బీజేపీ హయాంలో సంపన్నుల రుణాలే మాఫీ

గోశాలల్లో ఆవుల పరిస్థితి దయనీయం : ప్రియాంక గాంధీ 13లో.

సీఏఏపై అబద్ధపు ప్రచారం

దేశంలో అల్లర్లకు ప్రయత్నం

- ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ ఆగ్రహం
- చట్టాన్ని ఎవరూ రద్దు చేయలేరని విశ్వాసం



లక్నో : వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) విషయంలో ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఏఏపై అబద్ధాలు ప్రచారం చేస్తూ దేశంలో అల్లర్లకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూపీ పర్యటనలో ఉన్న ఆయన ఆజంగర్‌లోని లాల్‌గంజ్‌లో నిర్వహించిన పోల్ ర్యాలీలో పాల్గొన్నారు. దేశంలో సీఏఏ కింద పౌరసత్వాన్ని అందజేయటం ప్రారంభమైందని మోడీ చెప్పారు. 'ఇండియా' కూటమి వారు సీఏఏను తొలగిస్తామని చెప్తున్నప్పటికీ.. ఎవరూ అలా చేయలేరని తెలిపారు. "సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ), కాంగ్రెస్ లాంటి పార్టీలు సీఏఏపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయి. అల్లర్ల ద్వారా యూపీతో పాటు దేశాన్ని మంటగలపాలని వారు తమ శాయశక్తులా ప్రయత్నించారు. మోడీ సీఏఏ తెచ్చారనీ, ఆయన వెళ్లిన రోజు సీఏఏ రద్దవుతుందని ఇండియా కూటమివారు చెప్తున్నారు. సీఏఏను రద్దు చేయగలిగే వారెవరైనా ఈ దేశంలో పుట్టారా? సీఏఏను ఎవరూ తొలగించలేరు. ఓటుబ్యాంకు, హిందూ-ముస్లిం కొట్లాటకు ప్రయత్నించిన వారి(ఇండియా కూటమి) నకిలీ లౌకికత్వ తెరను మోడీ తొలగించారు" అని ప్రధాని చెప్పారు. సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌లు రెండు వేర్వేరు పార్టీలైనా.. బుజ్జగింపు, అబద్ధాలు, 'పరివార్‌వాద్'(కుటుంబరాజకీయాలు), అవినీతిని అమ్మే వారి దుకాణం ...13లో

కవిత బెయిల్‌పై విచారణ వాయిదా

సీబీఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ | 24న విచారణ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సీబీఐ)కు నోటీసులు జారీ చేసింది. కవిత దాఖలు చేసిన పిటిషన్లపై స్పందన కోరింది. లిక్కర్ స్కాంలో అరెస్టై తీహార్ జైల్‌లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను ఏప్రిల్ 11న సీబీఐ అధికారులు అరెస్ట్ చేసిన విషయం విదితమే. ఆ తరువాత రౌస్ అవెన్యూ కోర్టు (ట్రయల్ కోర్టు)లో ప్రొడ్యూస్ చేయగా... కోర్టు మూడు రోజుల సీబీఐ కస్టడీకి అప్పగించింది. ఈ కేసులోనూ కోర్టు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కాగా, ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత ట్రయల్ కోర్టును ఆశ్రయించగా, స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా ఆమె బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించారు. దీన్ని సవాల్ చేస్తూ కవిత ఢిల్లీ హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసిన తరువాత జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న తనను ఇదే కేసులో విచారించేందుకు సీబీఐకి అనుమతినిస్తూ ట్రయల్ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని రిట్ పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్లను గురువారం జస్టిస్ స్వర్ణకాంత శర్మతో కూడిన ఏకసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా కవిత తరపు సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపిస్తూ.. కవిత అరెస్ట్, రిమాండ్ అక్రమమని కోర్టు దృష్టికి ...13లో

బీజింగ్‌లో పుతిన్‌కు సాదర స్వాగతం

చైనా, రష్యా సంబంధాలు ప్రపంచ సుస్థిరతకు కీలకం

ద్వైపాక్షిక సహకారాభివృద్ధిపై చర్చలు



బీజింగ్ : చైనా, రష్యాల మధ్య సంబంధాలు ప్రపంచాన్ని సుస్థిరంగా వుంచే అంశంగా మారాయని, ఇతర దేశాలకు మంచి ఉదాహరణగా నిలిచాయని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లు గురువారం పేర్కొన్నారు. ఐదవసారి అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికైన తర్వాత పుతిన్ మొదటి విదేశీ పర్యటనలో భాగంగా చైనాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం బీజింగ్ చేరుకున్నారు.

పుతిన్‌కు సాదరంగా స్వాగతం పలుకుతూ జిన్‌పింగ్, ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75ఏళ్ళయిందని, ఈ సంవత్సరం 75వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నామని చెప్పారు. ఎన్ని ఒడిదుడుకులు వున్నా ఒక శతాబ్దంలో మూడువంతుల పాటు చైనా-రష్యా సంబంధాలు అభివృద్ధి చెందుతూ వచ్చాయని పేర్కొన్నారు. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా ఈ సంబంధాలు కాల పరీక్షకు నిలిచాయన్నారు. పుతిన్ తనకు అత్యంత ఆప్త మిత్రుడని వ్యాఖ్యానించారు.

పరస్పరం గౌరవంతో, సహృదయతతో మెలుగుతూ, స్నేహాన్ని కొనసాగిస్తూ, పరస్పర ప్రయోజనాల కోసం పనిచేయడానికి ప్రధాన దేశాలకు, పొరుగు దేశాలకు తమ సంబంధాలు ఒక మంచి ...13లో



ఇదీ లెక్క!

రైతు రుణమాఫీపై వ్యూహాత్మకంగా సర్కారు

- ఆగస్టు నాటికి ప్రభుత్వం చేతిలో రూ.38వేల కోట్ల నిధులు
- రుణమాఫీకి అవసరమైన సొమ్ము దాదాపు రూ.30వేల కోట్లు
- ఎలక్షన్ కోడ్‌ను సద్వినియోగం చేసుకుంటున్న రేవంత్ సర్కార్
- ఆరోహణ క్రమంలో ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు చెల్లింపులు
- ఈలోపు వచ్చే ఆదాయం ఇతర అవసరాలకు ఖర్చు...

ఎస్ఎస్ఆర్ శాస్త్రి

'రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ సర్కారు వల్ల కాదు. రూ.లక్ష రుణమాఫీ చేయడం కోసమే మేం చాలా తిప్పలు పడ్డాం" అనేక సందర్భాల్లో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖరరావు వ్యక్తం చేసిన అభిప్రాయం ఇది. అయితే రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నది. లోక్‌సభ ఎన్నికలు ముగియగానే ఈనెల 15వ తేదీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీపై ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15 నుంచి రైతు రుణమాఫీ చేయాల్సిందేననీ తేల్చిచెప్పారు. దానికోసం అవసరమైన సంపద సృష్టికి ఆయనే స్వయంగా కొన్ని సూచనలు చేసినట్టు సమాచారం.

రాష్ట్రంలో కాంగ్రెస్ ...5లో



రైతు రుణమాఫీ సొమ్ము ఇలా...

రాష్ట్ర ప్రభుత్వ నెలవారీ సగటు ఆదాయం	-	రూ.11,500 కోట్లు
పెన్షనర్లు, ఉద్యోగుల జీతభత్యాల వ్యయం	-	రూ.3,800 కోట్లు
నెలకు మిగిలే ఆదాయం	-	రూ.7,700 కోట్లు

మార్చి నుంచి జూలై వరకు (ఐదు నెలలు)

రూ.7,700 కోట్లు X 5 నెలలు = 38,500 కోట్లు

(ఇది అంచనా మాత్రమే. ఆదాయ, వ్యయాల్లో హెచ్చుతగ్గులు ఉండొచ్చు)

మళ్లీ తెరపైకి అధ్యక్ష పదవి

టీపీసీసీ రేసులో పలువురు నేతలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్





లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో టీపీసీసీ అధ్యక్షులు ఎవరనే చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత మొదలైన చర్చ...లోక్‌సభ ఎన్నికల సమయంలో కొంత తగ్గింది. ఎన్నికలు ముగిసిన తర్వాత కొత్త అధ్యక్షులు ఎవరనేది ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ పదవికి రేసులో పలువురు నేతల పేర్లు వినిపిస్తున్నాయి. టీపీసీసీ కార్యానిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, సీనియర్ నేత మధుయాష్కీగౌడ్, జగ్గారెడ్డి సీనియర్ నేత కత్తి వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్‌కుమార్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత ఎప్పుడైనా టీపీసీసీ కొత్త రథసారథి పగ్గాలు చేపట్టే అవకాశాలు ఉన్నట్టు పార్టీ వర్గాలు అంటున్నాయి. రెడ్డి సామాజికవర్గానికి సంబంధించిన నేత ముఖ్యమంత్రిగా ఉండటంతో ఆ పదవి వారికి వచ్చే అవకాశం లేదనే చెప్పవచ్చు. మిగతా సామాజిక తరగతులకు తగిన ప్రాధాన్యత ఇవ్వొచ్చనే అభిప్రాయ పడుతున్నారు. ఇదే సమయంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు అన్యాయం జరిగిందనే అపవాదు పార్టీలో నెలకొంది. దీన్నుంచి బయటపడేందుకు ఈసారి పార్టీ అధ్యక్ష పదవిని బీసీలకు కట్టబెట్టే అవకాశాలు ఉన్నట్టు గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. బీసీలకు ఇవ్వాల్సి వస్తే పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. గత మూడు దశాబ్దాలుగా ఆయన పార్టీలో వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌కి సంబంధించి జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా పార్టీ సంస్థాగత వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారనే పేరుంది. జిల్లా నేతలతో పరిచయాలు ఉండటం, పార్టీ నిర్మాణంపై పూర్తి అవగాహన, సమస్యను ఓపికగా డీల్ చేయడం తదితరాంశాలు ఆయనకు కలిసి వస్తున్నాయి. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మంత్రులు కూడా ఆయన వైపే మొగ్గు చూపుతున్నట్టు తెలిసింది.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: 27బికెసి, సి 27, జి బ్లాక్, బంద్రా కుర్ల కాంప్లెక్స్, బంద్రా (ఈస్ట్), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కోటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జెనరల్ ఎకె వైద్య మార్గ్, మలాడ్ (ఈస్ట్), ముంబయి-400097. www.kotak.com

వేలం- ప్రకటన

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/లు దిగువ సూచించినట్లు బంగారు ఆభరణాలు/ వస్తువుల హామీపై బంగారు రుణ సదుపాయం పొందియున్నారు. రుణగ్రహీత/లు వాయిదాలు మరియు బాకీయున్న బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో డీఫాల్టుచెందారు మరియు ఫలితంగా బకాయి మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/లను కోరుతూ బ్యాంకు నోటీసులను జారీచేసింది. అయితే, రుణగ్రహీత/లు వారిబాకీయున్న బకాయిలను తిరిగిచెల్లించుట/ క్లియర్ చేయుటలో విఫలం చెందియున్నందున, బ్యాంకుపేరున తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను బ్యాంకు వేలం వేస్తుంది. దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాలవేలం దిగువ ఇచ్చిన ప్రదేశాల వద్ద నిర్వహించబడును.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేది/తర్వాత ఇక్కడ నిర్వహించబడుతుంది:-

తేది: 27 మే-2024, సమయం: ఉ.11.00 గం.లకు, ప్రదేశం: సంబంధిత బ్రాంచ్ ఆవరణలలో

ApplApac	వినియోగదారుని పేరు	రాష్ట్రం	సబ్ లొకేషన్	బ్రాంచి పేరు	స్థూల బరువు	వేలం తేది
GLN2661161	బాలమురుగన్	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	31.30	On/After : 27-05-2024
GLN2987412	చింతకుంట్ల రాజేష్	తెలంగాణ	హైదరాబాద్	బికాస్‌బిల్డింగ్స్	22.80	On/After : 27-05-2024
GLN2828523	గంధసిరి నాగేష్	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	9.00	On/After : 27-05-2024
GLN2706130	కర్జాల రామాదేవి	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	35.70	On/After : 27-05-2024
GLN2804190	కొప్పునాటి చందు	తెలంగాణ	హైదరాబాద్	బీహెచ్ఈఎల్ టౌన్స్	14.60	On/After : 27-05-2024
GLN2837172	కొప్పునాటి చందు	తెలంగాణ	హైదరాబాద్	బీహెచ్ఈఎల్ టౌన్స్	56.70	On/After : 27-05-2024
GLN3036094	కొప్పునాటి చందు	తెలంగాణ	హైదరాబాద్	బీహెచ్ఈఎల్ టౌన్స్	16.00	On/After : 27-05-2024
GLN2963360	మూల సంకీర్త్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	గంధంగూడ	37.10	On/After : 27-05-2024
GLN2768867	పరేటి మహేందర్	తెలంగాణ	హైదరాబాద్	సరూర్‌నగర్	19.13	On/After : 27-05-2024
GLN3050297	పమర్తి సాయి కిరణ్	తెలంగాణ	హైదరాబాద్	సుచిత్ర సర్కిల్	20.00	On/After : 27-05-2024
GLN3063032	రికో బిస్వాస్	తెలంగాణ	హైదరాబాద్	బీహెచ్ఈఎల్ టౌన్స్	12.20	On/After : 27-05-2024
GLN2923783	కొప్పునాటి చందు	తెలంగాణ	హైదరాబాద్	బీహెచ్ఈఎల్ టౌన్స్	12.20	On/After : 27-05-2024
GLN2925940	కొప్పునాటి చందు	తెలంగాణ	హైదరాబాద్	బీహెచ్ఈఎల్ టౌన్స్	8.90	On/After : 27-05-2024
GLN2971877	కొప్పునాటి చందు	తెలంగాణ	హైదరాబాద్	బీహెచ్ఈఎల్ టౌన్స్	6.90	On/After : 27-05-2024
GLN2639923	ఆలేశ్వరం రవళి	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	144.60	On/After : 27-05-2024
GLN2858816	అశ్వల సాయిరాం	తెలంగాణ	హైదరాబాద్	గచ్చిబౌలి	47.30	On/After : 27-05-2024
GLN2795394	బండపల్లి సతీష్	తెలంగాణ	హైదరాబాద్	మిర్యాలగూడ	315.50	On/After : 27-05-2024
GLN2848326	బానోతు రాజు	తెలంగాణ	హైదరాబాద్	ఆర్మూర్	19.60	On/After : 27-05-2024
GLN2969775	బానోతు రాజు	తెలంగాణ	హైదరాబాద్	ఆర్మూర్	101.00	On/After : 27-05-2024
GLN2754894	బానోతు రమేష్	తెలంగాణ	హైదరాబాద్	హిమాయత్‌నగర్	34.10	On/After : 27-05-2024
GLN2959343	బెక్కం నవీన్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	మిర్యాలగూడ	22.80	On/After : 27-05-2024
GLN2832217	భరత్ నారాయణ బి	తెలంగాణ	హైదరాబాద్	బికాస్ బిల్డింగ్స్	9.30	On/After : 27-05-2024
GLN2926806	భూక్య నరేష్	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	30.50	On/After : 27-05-2024
GLN3100935	బీబీ జైనాబ్	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	40.30	On/After : 27-05-2024
GLN2844544	బొతుకూరి శ్రీనివాస్	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	46.70	On/After : 27-05-2024
GLN2588940	బుర్ర మోక్ష రాణి	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	37.30	On/After : 27-05-2024
GLN3076471	చామర్తి శ్రీనివాస్	తెలంగాణ	హైదరాబాద్	మిర్యాలగూడ	40.10	On/After : 27-05-2024
GLN2769163	చంద్రకళ బాలం	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	344.80	On/After : 27-05-2024
GLN3124823	చెరుకుపల్లి ప్రేమ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	18.80	On/After : 27-05-2024
GLN3123132	చీకటి పర్శరాములు	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	11.10	On/After : 27-05-2024
GLN2685942	చిప్ప చంద్రశేఖర్	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	12.40	On/After : 27-05-2024
GLN3119530	దాకూరి బల్వంత్ రావు	తెలంగాణ	హైదరాబాద్	కామారెడ్డి	27.00	On/After : 27-05-2024
GLN3107241	ధనరాజ్	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	20.80	On/After : 27-05-2024
GLN2999175	ధర్మనా క్రిష్ణ చైతన్య	తెలంగాణ	హైదరాబాద్	కావేరి హిల్స్	530.20	On/After : 27-05-2024
GLN2999200	ధర్మనా క్రిష్ణ చైతన్య	తెలంగాణ	హైదరాబాద్	కావేరి హిల్స్	195.70	On/After : 27-05-2024
GLN3057000	దుబ్బాక నాగేష్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	28.80	On/After : 27-05-2024
GLN3118394	ఇంజమూరి అనిల్	తెలంగాణ	హైదరాబాద్	మలక్‌పేట్	6.00	On/After : 27-05-2024
GLN2857650	ఈశ్వరమ్మ పోలిరెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	349.90	On/After : 27-05-2024
GLN3056741	గన్నారం ఝాన్సీ	తెలంగాణ	హైదరాబాద్	హబ్సిగూడ	34.40	On/After : 27-05-2024
GLN2843393	గోసికె శ్వేత	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	20.30	On/After : 27-05-2024
GLN2701078	గుండ రమేష్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	54.20	On/After : 27-05-2024
GLN2701189	గుండ రమేష్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	181.10	On/After : 27-05-2024
GLN2723640	గుండ రమేష్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	85.50	On/After : 27-05-2024
GLN3043447	గుండెబోయిన రంజిత్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	ఎస్‌పీఎస్ రోడ్	15.20	On/After : 27-05-2024
GLN3072068	గుండెబోయిన రంజిత్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	ఎస్‌పీఎస్ రోడ్	17.50	On/After : 27-05-2024
GLN2959401	గుత్తా అమృత్ తేజ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	79.10	On/After : 27-05-2024
GLN2710552	ఇల్లందుల సాయి వర్ధన్	తెలంగాణ	హైదరాబాద్	హబ్సిగూడ	36.00	On/After : 27-05-2024
GLN3002242	జరేని శైలజ రాణి	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	22.20	On/After : 27-05-2024
GLN3107329	జరేని శైలజ రాణి	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	9.50	On/After : 27-05-2024
GLN2779986	జంగ అవినాష్	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	23.30	On/After : 27-05-2024
GLN3123354	జంగ అవినాష్	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	23.70	On/After : 27-05-2024
GLN3043510	కె చైతన్య	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	11.70	On/After : 27-05-2024
GLN3004340	కాగిత దుర్గ భవాని వెంకటదుర్గాభవాని	తెలంగాణ	హైదరాబాద్	హబ్సిగూడ	43.50	On/After : 27-05-2024
GLN3122150	కులుకురస సురేష్	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	11.90	On/After : 27-05-2024
GLN2799644	కంబాలపల్లి కవిత	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	117.40	On/After : 27-05-2024
GLN3130557	కంపాటి పుష్పావతి	తెలంగాణ	హైదరాబాద్	ఐజా	7.40	On/After : 27-05-2024
GLN3071014	కంటం రాజు	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	9.60	On/After : 27-05-2024
GLN2719512	కొక్కిరాల వెంకట్ రావు	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	97.60	On/After : 27-05-2024
GLN2844992	కొముల్లోల మహేష్	తెలంగాణ	హైదరాబాద్	అక్స్‌పర్ట్ ప్లాజా	25.40	On/After : 27-05-2024
GLN3027150	కొంకటి రాజశేఖర్	తెలంగాణ	హైదరాబాద్	సికింద్రాబాద్	38.60	On/After : 27-05-2024
GLN3122372	కోట ప్రశాంత్	తెలంగాణ	హైదరాబాద్	సుభేదరి	31.00	On/After : 27-05-2024
GLN3082413	కోటికలపూడి లక్ష్మి శైలజ	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	10.90	On/After : 27-05-2024
GLN3137553	కూర శంకర్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	61.80	On/After : 27-05-2024
GLN3129307	లకావత్ వెంకన్న	తెలంగాణ	హైదరాబాద్	ముషీరాబాద్	12.90	On/After : 27-05-2024
GLN2697730	లస్మరి కనకయ్య	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	10.50	On/After : 27-05-2024
GLN3118400	లతీఫా బేగం	తెలంగాణ	హైదరాబాద్	ఎస్‌పీఎస్ రోడ్	13.70	On/After : 27-05-2024
GLN2920742	లింగాల రమేష్ గౌడ్	తెలంగాణ	హైదరాబాద్	ఆర్మూర్	90.80	On/After : 27-05-2024
GLN2745260	మడుప్పు శేఖర్	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	9.10	On/After : 27-05-2024
GLN2984110	మడుప్పు శేఖర్	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	97.20	On/After : 27-05-2024
GLN2933227	మంద రమణ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	44.40	On/After : 27-05-2024
GLN2784463	మరదన సురేష్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	బీహెచ్ఈఎల్ టౌన్స్	89.90	On/After : 27-05-2024
GLN3024480	మట్ల శ్రీనిధి	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	118.90	On/After : 27-05-2024
GLN2767050	మేకల దినేష్	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	10.10	On/After : 27-05-2024
GLN2874707	మిర్జా అజీమ్ అఫ్జాన్ బేగం	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	14.90	On/After : 27-05-2024
GLN2930952	మహ్మద్ రియాజ్	తెలంగాణ	హైదరాబాద్	చంద్రలోక్	88.10	On/After : 27-05-2024
GLN2922001	మహ్మద్ జైనుద్దీన్	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	116.10	On/After : 27-05-2024
GLN2881691	మోపల సంజీవ్	తెలంగాణ	హైదరాబాద్	నిజామాబాద్	20.50	On/After : 27-05-2024
GLN2879590	నోముల శివ	తెలంగాణ	హైదరాబాద్	సుచిత్ర సర్కిల్	20.30	On/After : 27-05-2024
GLN3100245	పి భార్గవ్	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	72.90	On/After : 27-05-2024
GLN3131428	పి భార్గవ్	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	77.50	On/After : 27-05-2024
GLN3105871	పిఆర్ వెంకటేష్	తెలంగాణ	హైదరాబాద్	ముషీరాబాద్	292.30	On/After : 27-05-2024
GLN2186550	పి రామక్రిష్ణ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	బోయిన్‌పల్లి	37.30	On/After : 27-05-2024
GLN2771081	పాలంకి సుధాకర్ బాబు	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	61.20	On/After : 27-05-2024
GLN2777482	పాలంకి సుధాకర్ బాబు	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	165.10	On/After : 27-05-2024
GLN2928566	పాలంకి సుధాకర్ బాబు	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	84.70	On/After : 27-05-2024
GLN2885247	పల్లి రమేష్	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	38.70	On/After : 27-05-2024
GLN2975475	పాలపూరి స్వాతి చిలకమ్మ	తెలంగాణ	హైదరాబాద్	అబిడ్స్ రోడ్	47.90	On/After : 27-05-2024
GLN2806810	ప్రవీణ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	అక్స్‌పర్ట్ ప్లాజా	77.50	On/After : 27-05-2024
GLN2798923	రాయుడు రాంబాబు	తెలంగాణ	హైదరాబాద్	మిర్యాలగూడ	19.20	On/After : 27-05-2024
GLN2800130	రాయుడు రాంబాబు	తెలంగాణ	హైదరాబాద్	మిర్యాలగూడ	16.50	On/After : 27-05-2024
GLN2685417	రుద్రాక్ష రవి	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	33.20	On/After : 27-05-2024
GLN3119960	ఎస్ రవి గౌడ్	తెలంగాణ	హైదరాబాద్	కామారెడ్డి	95.70	On/After : 27-05-2024
GLN3076230	ఎస్ రవీందర్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	సరూర్‌నగర్	29.84	On/After : 27-05-2024
GLN3108947	సామన శ్రీనివాసు	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	19.30	On/After : 27-05-2024
GLN2584575	సిరం శ్రీనివాస్	తెలంగాణ	హైదరాబాద్	ఆర్మూర్	40.80	On/After : 27-05-2024
GLN2904070	సిరిపురపు విమల	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	78.80	On/After : 27-05-2024
GLN2865777	సోలోమెంరాజ్ ఫ్రాన్సిస్ రాజన్	తెలంగాణ	హైదరాబాద్	హిమాయత్‌నగర్	59.10	On/After : 27-05-2024
GLN3044452	శ్రీకాంత్ ఇస్తారత్	తెలంగాణ	హైదరాబాద్	ఖమ్మం	24.30	On/After : 27-05-2024
GLN3099412	సుధగాని నరేష్	తెలంగాణ	హైదరాబాద్	ఏఎస్‌రావునగర్	25.00	On/After : 27-05-2024
GLN2629563	సురం సుష్మా	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	528.00	On/After : 27-05-2024
GLN3114275	సురిశెట్టి రజిని	తెలంగాణ	హైదరాబాద్	సరూర్‌నగర్	30.50	On/After : 27-05-2024
GLN2704047	సయ్యద్ రహ్మత్ అలీ	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	19.10	On/After : 27-05-2024
GLN3030480	టి ఆంజనేయులు	తెలంగాణ	హైదరాబాద్	ఐజా	15.80	On/After : 27-05-2024
GLN2807228	తిరువీదుల భవాని	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	68.70	On/After : 27-05-2024
GLN1933925	వంచ రంజిత్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	ఏఎస్‌రావునగర్	91.80	On/After : 27-05-2024
GLN3109745	వింజమూరి తార	తెలంగాణ	హైదరాబాద్	రామంతాపూర్	91.50	On/After : 27-05-2024
GLN2979836	వసీం ఖాన్	తెలంగాణ	హైదరాబాద్	సోమాజిగూడ	24.50	On/After : 27-05-2024
GLN3118134	యాగంటి వెంకట రమణయ్య	తెలంగాణ	హైదరాబాద్	మిర్యాలగూడ	138.10	On/After : 27-05-2024
GLN2821010	చెరగోల రాజేష్	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	30.00	On/After : 27-05-2024
GLN2749095	సర్వ రవీందర్	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	43.40	On/After : 27-05-2024

వేలం రోజున రెండు ఇటీవలి ఫోటోగ్రాఫులతో పాటు వెరిఫికేషన్ కొరకు వారి ఒరిజినల్‌తోపాటు వారి ఫోటో-గుర్తింపు, సంతకం మరియు నివాస రుజువు యొక్క కాపీని దాఖలు చేయవలసిందిగా బిడ్డరుదారులను కోరబడుచున్నది. బిడ్డరుదారులకు ఏ విధమైన నోటీసు ఇవ్వకుండానే వేలం నిర్వహించు యొక్క వేదిక/ తేది/ సమయం మార్పుచేయు లేదా రద్దుచేయు అధికారాలను బ్యాంకు కలిగియుంటుంది.
వేలం ప్రక్రియ యొక్క ఖర్చును వినియోగదారుని ఖాతాకు డెబిట్ చేయబడుతుంది. ఖాతా మొత్తానికి బిడ్ మొత్తం సరిపోని విషయంలో మిగతా మొత్తాన్ని వినియోగదారుని నుండి రికవర్‌చేయు అధికారాలు బ్యాంకు కలిగియుంటుంది.
వేలం యొక్క నియమ & నిబంధనలకు సంబంధించి ఏవేని తదుపరి వివరాల కొరకు, మీరు దిగువ పేర్కొన్న వ్యక్తి/లను సంప్రదించవలసిందిగా కోరబడుచున్నది.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్., ఫోన్: 9700699936

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: "చోళ క్రెస్ట్", సి54 & 55, సూపర్ బి-4, తిరువికా ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీసు: నెం.3-8-418/1, రెండవ అంతస్తు, ప్లాట్ నెం.59, 60, 61 & 62, మన్సూరాబాద్, ఎల్.బి.నగర్, హైదరాబాద్-500068.

(రూల్ 8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఎవైతే, క్రింది సంతకందారులు మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలమ్ (డి)లో పేర్కొనబడిన మొత్తాలను దిగువ వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా కాలమ్ (సి)లో పేర్కొన్న తేదీలపై కాలమ్ (బి) లో పేర్కొన్న పేర్లుగల రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీతలు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ కాలమ్ (ఇ)లో పేర్కొన్న తేదీలలో సంబంధిత దిగువ కాలమ్‌లలో వివరించిన కంపెనీతో తాకట్టుపెట్టిన అస్తులను స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, కింద పేర్కొన్న అస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు అస్తులతో ఎవరైనా ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారికి వడ్డీ మరియు ఇతర చార్జీలతోసహా కాలమ్ (డి)లో పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూరిటైజేషన్ చట్టంలోని 13(8) క్రింద, అమ్మకపు నోటీసుకు ముందు అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా పూర్తి బాకీపడిన మొత్తాలను చెల్లించుట ద్వారా సెక్యూర్డు అస్సెట్‌ను రుణగ్రహీతలు విమోచనం చేసుకోవచ్చును.

క్ర. సం. [A]	రుణగ్రహీత పేరు & చిరునామా & రుణ ఖాతా నెంబరు [B]	డిమాండ్ నోటీసు తేది [C]	బాకీపడిన మొత్తం [D]	స్వాధీనత తేది [E]
1	రుణ ఖాతా నెంబర్.: HE01AUT0000026113 నర్సంపల్లి రామరాజు (దరఖాస్తుదారు): 1-53/3, కిష్టాపూర్, మేడ్చల్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-5014 01., పోతు రాజేశ్వరయ్య (సహ-దరఖాస్తుదారు):1-53/3, కిష్టాపూర్, మేడ్చల్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-5014 01.,శ్రీ మర్యాద రామన్న రెస్టారెంట్ (సహ- దరఖాస్తుదారు): పి.నెం.305/పార్ట్, సర్వే నెం: 153, 155, 156, 157, 158, జిఎల్ఆర్ఎస్ విజయనగర్, మేడ్చల్, హైదరాబాద్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-501401.	08-02-2024	08-02-2024 నాటికి రూ.62,71,998/- మరియు దానిపై వడ్డీ.	15-05-2024
	స్థిరాస్తి యొక్క వివరణ: గ్రామ కంఠంలో ఇంటి నెం.1-53/3 కలిగియున్న ఆస్తి మొత్తం, విస్తీర్ణం : 383 చ. గజాలు లేదా 320.23 చ. మీటర్లు, మరియు బస్వాపూర్ గ్రామం వద్ద ఉన్నది 1701 చ.అడుగులు, ములుగు మండలం, సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు **సరిహద్దులు కింది విధంగా : ఉత్తరం:** నర్సంపల్లి సత్యనారాయణ ఓపెన్ ల్యాండ్, **దక్షిణం:** నర్సంపల్లి భిక్షపతి మరియు నర్సంపల్లి జయమ్మ ఇల్లు, **తూర్పు:** నర్సంపల్లి అర్జున్ ఇల్లు, **పడమర:** గ్రామ పంచాయితీ సి.సి. రోడ్డు.			

తేది: 17-05-2024
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

CK BIRLA GROUP

హెచ్ఐఎల్ లిమిటెడ్

HIL TOGETHER, WE BUILD.

CIN: L74999TG1955PLC000656
Regd. Office: Office Nos. 1 & 2, 7th Floor, SLN Terminus, Survey No. 133, Beside Botanical Garden, Gachibowli, Hyderabad - 500032, Telangana, India;
Ph. No.: +91 40 68249000; Email: cs@hil.in | www.hil.in

ఇన్వెస్టర్స్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపీఎఫ్)కు కంపెనీ యొక్క క్లెయించేయని డివిడెండ్ మొత్తాలు మరియు/ లేదా అంతర్లీన వాటాల బదిలీ కొరకు ఈక్విటీ వాటాదారులకు ప్రకటన

ఇందుమూలంగా హెచ్ఐఎల్ లిమిటెడ్ ("ది కంపెనీ") యొక్క వాటాదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా ప్రస్తుతానికి అమలులోవున్న (ది ఐఈపీఎఫ్ రూల్స్') కోసం చట్టబద్ధమైన మార్పులు లేదా సవరణలతోకలిపి మరియు ఇన్వెస్టర్స్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ అండ్ రిఫండ్) రూల్స్, 2016తో చదువబడే కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 124 యొక్క నియమాలను అనుసరించి, ఐఈపీఎఫ్‌కి వరుసగా ఏడు సంవత్సరాలు లేదా అంతకు మించిన కాలవ్యవధికి చెల్లించకుండా/ క్లెయిం చేయకుండా మిగిలివున్న డివిడెండ్‌కు సంబంధించి ఈక్విటీ వాటాలను బదిలీ చేస్తుంది.

ఈ విషయంలో, మీ దృష్టికి తీసుకురావడమేమనగా క్లెయించేయని ఖాతాకు ఆ.సం.2016-17 కొరకు ప్రకటించిన తుది డివిడెండ్ బదిలీ తేది నుండి వరుసగా ఏడు సంవత్సరాలకు క్లెయించేయని డివిడెండ్లుగల వాటాదారులకు వాటాలను 19 ఆగస్టు, 2024న ఐఈపీఎఫ్‌కు బదిలీ చేయవలసి ఉంది.

దీని ప్రకారం, కంపెనీ మే 15, 2024 నాటి వ్యక్తిగత కమ్యూనికేషన్ వీడియో లేఖను మే 16, 2024న రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఐఈపీఎఫ్‌కి బదిలీ చేయడానికి బాధ్యత వహించే వాటాదారులకు కంపెనీ వద్ద అందుబాటులో ఉన్న వారి రిజిస్టర్డ్ చిరునామాకు పంపింది. ఆగస్టు 9, 2024న లేదా అంతకు ముందు అవసరమైన డాక్యుమెంట్‌లను సమర్పించడం ద్వారా ఆగస్టు 19, 2024న లేదా అంతకు ముందు అటువంటి చెల్లించని/క్లెయిమ్ చేయని డివిడెండ్(ల)కు క్లెయిమ్ చేయమని వారిని అభ్యర్థిస్తోంది. పేర్కొన్న నిబంధనలలోని రూల్ 6(3) ప్రకారం, పేరు, ఫోలియో నంబర్/డీమ్యాట్ ఖాతా నెం., చెల్లించని/క్లెయిమ్ చేయని డివిడెండ్ మొత్తంతో పాటు బదిలీకి చెల్లించాల్సిన షేర్ల సంఖ్య వివరాలను కలిగి ఉన్న స్టేట్‌మెంట్ షేర్‌హోల్డర్ల సమాచారం మరియు అవసరమైన చర్యల కోసం కంపెనీ వెబ్‌సైట్: https://hil.in/wp-content/uploads/2024/05/Final-Dividend-2016-17-due-to-be-transferred-to-IEPF.pdf లో ఇన్వెస్టర్ రిలేషన్స్ సెక్షన్ వద్ద అందుబాటులో ఉంచబడుతుంది. ఈ విషయంలో, కంపెనీ లేదా రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్-వెంచర్ క్యాపిటల్ అండ్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, "ఆరం", 4వ & 5వ అంతస్తులు, ప్లాట్ నెం.57, జయభేరి ఎన్‌క్లేవ్ ఫేజ్-2, గచ్చిబౌలి, హైదరాబాద్ 500032, ఫోన్: 040 23818475/ 35164940, ఇమెయిల్: investor.relations@vccipl.com (ఆర్‌టిఏ లేదా రిజిస్ట్రార్) గడువు తేదీ ఆగస్టు 19, 2024కి కనీసం 10 రోజుల ముందు, అనగా ఆగస్టు 9, 2024న లేదా అంతకు ముందు వెంటనే దరఖాస్తు చేయడం ద్వారా అటువంటి చెల్లించని/ క్లెయిమ్ చేయని డివిడెండ్(ల)కు క్లెయిమ్ చేయమని సంబంధిత వాటాదారులను మేము అభ్యర్థిస్తున్నాము. గడువు తేదీలో లేదా అంతకు ముందు చెల్లుబాటు అయ్యే క్లెయిమ్ అందకపోతే, కంపెనీ 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అటువంటి అన్‌క్లెయిమ్ చేయని తుది డివిడెండ్ మొత్తాన్ని ఐఈపీఎఫ్‌కి బదిలీ చేయవలసి వస్తుంది మరియు తత్ఫలితంగా ఐఈపీఎఫ్ నిబంధనలలో అందించిన విధంగా విధి విధానాలను అనుసరించడం ద్వారా తదుపరి నోటీసు లేకుండా సంబంధిత షేర్‌హోల్డర్‌లు కలిగి ఉన్న అంతర్లీన షేర్‌లను ఐఈపీఎఫ్‌కి బదిలీ చేయవలసి ఉంటుంది. సంబంధిత షేర్లను ఐఈపీఎఫ్‌కి బదిలీచేసిన తర్వాత, భవిష్యత్తులోవచ్చే డివిడెండ్‌లతోసహా, ఏవైనాఉంటే, ఐఈపీఎఫ్‌కి క్రెడిట్ చేయబడు తుందని వాటాదారులు దయచేసి గమనించండి.

తదుపరిగా, వాటాదారులు గమనించాల్సిందేమనగా పై పేర్కొన్న బదిలీ తరువాత, ఐఈపీఎఫ్ రూల్స్‌లోని రూల్ 7 నియమాలతో అనుసరించుట ద్వారా మాత్రమే అనగా వెబ్‌సైట్: http://www.iepf.gov.in/IEPF/corporates.html లో లభించు నిర్దిష్ట వెబ్ ఫారం ఐఈపీఎఫ్-5లో ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించుట ద్వారా మరియు వెబ్ ఫారం ఐఈపీఎఫ్-5లో వివరించిన అవసరమైన పత్రాలతోపాటు రిజిస్టర్డు/ కార్పొరేట్ ఆఫీసు వద్ద కంపెనీ యొక్క నోడల్ ఆఫీసర్‌కు వాటి భౌతిక కాపీలను పంపించుట ద్వారా ఐఈపీఎఫ్ నుండి రీఫండ్‌ను క్లెయిం చేసుకోవచ్చును. రూల్స్‌ను అనుసరించి ఐఈపీఎఫ్‌కు వాటాల బదిలీ నిమిత్తం కంపెనీ ద్వారా కంపెనీ తన వెబ్‌సైట్ www.hil.in లో అప్‌లోడ్ చేసిన క్లెయిమ్ చేయని డివిడెండ్‌లు మరియు సంబంధిత షేర్‌హోల్డర్(ల) యొక్క షేర్ల వివరాలను డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్(ల) జారీకి సంబంధించి తగిన నోటీసుగా పరిగణించాలని వాటాదారులు గమనించవచ్చు. ఐఈపీఎఫ్‌కి చెల్లించని మరియు క్లెయిమ్ చేయని డివిడెండ్ మొత్తాన్ని మరియు షేర్లను బదిలీ చేసిన తర్వాత, ఐఈపీఎఫ్ నిబంధనల ప్రకారం నిర్దేశించిన విధంగా షేర్లతో పాటు చెల్లించని/క్లెయిమ్ చేయని డివిడెండ్‌లను తిరిగి క్లెయిమ్ చేయడం మినహా కంపెనీకి వ్యతిరేకంగా ఎటువంటి క్లెయిమ్ ఉండదని దయచేసి గమనించండి.

ఈ నోటీసు కంపెనీ వెబ్‌సైట్ www.hil.in లో మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: www.bseindia.com మరియు www.nseindia.com లో అందుబాటులో ఉంచబడింది.

హెచ్ఐఎల్ లిమిటెడ్ తరఫున
సం/-
నిధి బిసరియా
కంపెనీ సెక్రటరీ & నోడల్ ఆఫీసర్

తేది: 16 మే, 2024
ప్రదేశం: న్యూ ఢిల్లీ

PRISM JOHNSON LIMITED

CIN : L26942TG1992PLC014033

Registered Office : 305, Laxmi Niwas Apartments, Ameerpet, Hyderabad - 500 016
Phone : +91-40-23400218 ; Fax : +91-40-23402249
e-mail : investor@prismjohnson.in ; website : www.prismjohnson.in
Corporate Office : 'Rahejas', Main Avenue, V. P. Road, Santacruz (West), Mumbai - 400 054

EXTRACT OF CONSOLIDATED AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED MARCH 31, 2024

₹ Crores

Particulars	Quarter ended		Year ended	
	March 31, 2024	March 31, 2023	March 31, 2024	March 31, 2023
Total Income from operations	2,079.22	2,111.73	7,587.51	7,360.52
Net Profit/(Loss) before share in Profit of Associates & Joint Ventures, Exceptional item and Tax	(56.68)	2.67	(82.89)	(180.60)
Net Profit/(Loss) for the period before tax and after Exceptional item	(57.63)	6.49	174.29	(177.79)
Net Profit/(Loss) for the period after tax	(30.50)	4.25	161.93	(157.73)
Total Comprehensive Income/(Loss) for the period *(comprising profit/(loss) for the period after tax and other comprehensive income after tax)*	(28.70)	(2.37)	171.38	(182.71)
Paid-up Equity Share Capital (Face value ₹ 10/- per share)	503.36	503.36	503.36	503.36
Reserves	885.60	703.33	885.60	703.33
Net Worth	1,388.96	1,206.69	1,388.96	1,206.69
Earnings Per Share (of ₹ 10/- each) (Not Annualised) Basic & Diluted (₹)	(0.32)	0.14	3.60	(2.05)
Outstanding Debt	1,333.30	1,467.65	1,333.30	1,467.65
Capital Redemption Reserve	20.71	12.69	20.71	12.69
Debt Service Coverage Ratio (times)	1.78	1.98	1.82	0.99
Interest Service Coverage Ratio (times)	2.80	3.49	4.46	2.33
Debt - Equity Ratio (times)	0.96	1.22	0.96	1.22

Notes :

(1) Key Standalone Financial information :

₹ Crores

Particulars	Quarter ended		Year ended	
	March 31, 2024	March 31, 2023	March 31, 2024	March 31, 2023
Total Income from operations	1,967.75	1,947.58	7,068.59	6,711.46
Net Profit/(Loss) before Tax	(27.01)	0.58	195.47	(84.18)
Net Profit/(Loss) after Tax	(0.15)	4.57	190.25	(58.86)

(2) The above is an extract of the detailed format of audited Financial Results filed with the Stock Exchanges under regulation 33 and 52 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the audited Financial Results is available on the Stock Exchange's websites viz. www.nseindia.com, www.bseindia.com and on the Company's website www.prismjohnson.in.

(3) For other line items referred in regulation 52(4) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, pertinent disclosures have been made to the Stock Exchanges and can be accessed on the Stock Exchange's websites viz. www.nseindia.com, www.bseindia.com and on the Company's website www.prismjohnson.in.

For and on behalf of the Board of Directors

Place : Mumbai
Date : May 16, 2024

Vijay Aggarwal
Managing Director

PRISM CEMENT दूर की सोच | JOHNSON Not just tiles, Lifestyles. | PRISM RMC Complete Concrete Solutions



బీజేపీ గెలిస్తే అమిత్ షా పీఎం..

- పదవి నుంచి యోగి ఔట్ : కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఒకవేళ కేంద్రంలో బీజేపీ విజయం సాధిస్తే అమిత్ షా ప్రధాని అవుతారనీ, యోగిని యూపీ ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగిస్తారని ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. లక్నోలో సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్‌తో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసిన కేజ్రీవాల్ మాట్లాడుతూ.. "ఇండియా కూటమికి ఓటు వేయాలని యూపీ ఓటర్లను అభ్యర్థించటానికి నేను ఇక్కడికి వచ్చాను. నేను నాలుగు అంశాల గురించి మాట్లాడాలనుకుంటున్నాను. మొదటిది, ఈ ఎన్నికల్లో ప్రధాని మోడీ అమిత్ షాను పీఎం చేయటానికి ఆయన కోసం ఓట్లను అడుగుతున్నారు. రెండోది, ఒకవేళ బీజేపీ అధికారంలోకి వస్తే, యోగిని తన పదవి నుంచి రెండు, మూడు నెలల్లో తొలగిస్తారు. మూడోది, వారు(బీజేపీ) రాజ్యాంగాన్ని మార్చనున్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ రద్దవుతుంది. నాలుగోది, 'ఇండియా' కూటమి అధికారంలోకి రాబోతున్నది" అని కేజ్రీవాల్ తెలిపారు. ఢిల్లీ మద్యం స్కాం కేసులో ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్.. ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటున్న విషయం విదితమే.

140 కోట్ల మంది మద్దతు ఎక్కడ ?

- 2019లో బీజేపీకి 37.3 శాతం ఓట్లే

న్యూఢిల్లీ : '140 కోట్ల మంది దేశ ప్రజల ప్రేమ, ఆశీస్సులే నాకు నిజమైన బలం' అని మహారాష్ట్రలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. తద్వారా దేశ ప్రజలందరికీ తాను ప్రాతినిధ్యం వహిస్తున్నానని చెప్పుకున్నారు. అంతేకాదు...మంగళవారం ఆయన ఇండియా టుడే పత్రికకు ఇంటర్వ్యూ ఇస్తూ తనను నియంతగా అభివర్ణించడం ద్వారా ప్రతిపక్షాలు 140 కోట్ల భారతీయులనూ అవమానపరుస్తున్నాయని విమర్శించారు. మార్చి 4న తెలంగాణలోని ఆదిలాబాద్‌లో జరిగిన బీజేపీ బహిరంగ సభలో ప్రసంగిస్తూ దేశంలోని 140 కోట్ల మంది తన కుటుంబమేనని అన్నారు. మార్చి 16న సామాజిక మాధ్యమం ఎక్స్‌లోని తన హ్యాండిల్‌లో ఓ వ్యాఖ్య చేస్తూ తనకు 140 కోట్ల మంది శక్తిని అందించారని తెలిపారు.


పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ఫిబ్రవరి 8న మోడీ సమాధానమిస్తూ ప్రతిపక్షాలు తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న తప్పుడు ఆరోపణలు, విమర్శలు ప్రజల మనసును మార్చలేవని, 140 కోట్ల మంది భారతీయుల ఆశీస్సులు తనకు ఉన్నాయని అన్నారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా 'ఆరు కోట్ల గుజరాతీలు' అని చెప్పేవారు. అయితే మోడీ చేస్తున్న '140 కోట్ల' వాదనలో నిజమెంతుందో పరిశీలించాల్సిన అవసరం ఉంది.

అసలు బీజేపీకి ఓటు వేస్తున్న ఓటర్ల సంఖ్య ఎంత? 2019లో పోలైన ఓట్లలో ఆ పార్టీకి 37.36 శాతం ఓట్లు వచ్చాయి. దేశంలో అప్పుడు మొత్తం ఓటర్ల సంఖ్య 912 మిలియన్లు. వారిలో 67 శాతం మంది ఓటేశారు. వారిలో 228.28 మిలియన్ల మంది...అంటే 22.82 కోట్ల మంది మాత్రమే బీజేపీకి ఓటు వేశారు. అంతేకానీ 140 కోట్ల మంది కాదు. ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లోని పట్టణ ప్రాంతాల్లో బీజేపీకి మంచి ఫలితాలు వచ్చాయి. కర్నాటకలో మినహా దక్షిణాదిన ఆ పార్టీకి వచ్చిన ఫలితాలు నిరాశాజనకంగానే ఉన్నాయి. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమంటే మోడీకి, బీజేపీకి 140 మంది ప్రజల మద్దతు లేదన్నదే.

అమేథీలో ఇరానీకి అగ్ని పరీక్షే

- సొంత పార్టీ నేతల నుండే వ్యతిరేకత
- చేసిన అభివృద్ధి శూన్యమంటూ ప్రజల అసంతృప్తి
- యూపీఏ ప్రారంభించిన ప్రాజెక్టులకు మంగళం
- సీనియర్ నేత శర్మ నుంచి తీవ్ర పోటీ
- ప్రియాంక ప్రచారంతో కాంగ్రెస్‌లో నూతనోత్సాహం





అమేథీ : ఉత్తరప్రదేశ్‌లోని కీలకమైన అమేథీ లోక్‌సభ స్థానంలో ప్రభుత్వ వ్యతిరేక పవనాలు బలంగా వీస్తున్నాయి. దేశ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్న లోక్‌సభ నియోజక వర్గాల్లో ఇది కూడా ఒకటి. బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంపీ, సీనియర్ నేత కేఎల్ శర్మ తలపడుతున్నారు. దీంతో అమేథీ ఇప్పుడు కూడా వీవీఐపీ స్థానంగానే కొనసాగుతోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అమేథీలో పోటీ చేసి ఇరానీ చేతిలో పరాజయం పాలయ్యారు. ఇప్పుడు కూడా రాహుల్ ఇదే స్థానం నుండి పోటీ చేస్తారని అందరూ భావించినా ఆయన రాయబరేలీకి మారారు. ఒకప్పుడు ఇందిర కుటుంబానికి ఈ రెండు స్థానాలూ కంచుకోటలుగా ఉండేవి. ఈ నెల 20న అమేథీలో పోలింగ్ జరుగుతుంది.

కాంగ్రెస్ అభ్యర్థి చప్రాసీ అట

ఇందిర కుటుంబానికి అత్యంత విధేయుడుగా ఉన్న శర్మను బీజేపీ నేతలు 'చప్రాసీ'గా అభివర్ణించారు. ఇది ఓ చప్రాసీకి, కేంద్ర మంత్రికి మధ్య జరుగుతున్న పోటీ అంటూ బీజేపీ ప్రచారం చేస్తోంది. దీనిపై ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గాంధీ కుటుంబం తరఫున ఆయన గత 40 సంవత్సరాలుగా ఇక్కడ పోల్ మేనేజ్‌మెంట్ చేస్తున్నారు. అందుకే ఆయన్ని బీజేపీ చప్రాసీ అంటూ అవమానిస్తోంది. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో యోగి హయాంలో అమేథీ ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని ప్రజలు మండిపడుతున్నారు. వారిని శాంతపరచేందుకు బీజేపీ నానా తంటాలు పడుతోంది. 2019లో ఓటమి తర్వాత రాహుల్ ఈ నియోజకవర్గాన్ని మరచిపోయారని ఆరోపిస్తోంది. డబుల్ ఇంజిన్ సర్కారు పాలనలో రోడ్లు వేశామని చెప్పుకుంటోంది.

అసమ్మతి-అసంతృప్తి నిజమే

అమేథీలో ఇరానీ పోటీ చేయడం ఇది మూడోసారి. 2014లో తొలిసారిగా పోటీ చేసి రాహుల్ చేతిలో లక్ష ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2019లో పోటీ చేసి 55,000 ఓట్ల మెజారిటీతో ఆయనపై గెలిచారు. అమేథీలో తాను తరచూ పర్యటిస్తూనే ఉన్నానని ఇరానీ చెప్పుకుంటారని, కానీ ఆమె ఎప్పుడో ఓసారి చుట్టం చూపుగా వచ్చిపోతారని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే దీపక్‌సింగ్ చెప్పారు. స్థానిక బీజేపీ నాయకులే ఆమె ఓటమిని కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. స్థానిక పార్టీ నేతలను ఆమె బహిరంగంగానే అవమానిస్తుంటారని, బహిరంగ సభల్లో వేదిక దిగిపోవాలని ఆజ్ఞాపిస్తారని తెలిపారు. ఇరానీ అభ్యర్థిత్వంపై కొంత అసమ్మతి ఉన్న మాట నిజమేనని ఓ బీజేపీ మద్దతుదారు కూడా అంగీకరించాడు. అయితే అభ్యర్థిని చూడవద్దని, మోడీ-యోగి ద్వయాన్నే చూడాలని ఆయన ఓటర్లను కోరాడు. శర్మ అంటే తమకు వ్యతిరేకత ఏమీ లేదని, ఆయన తన జీవితాన్ని గాంధీ కుటుంబం కోసం త్యాగం చేశారని చెప్పాడు. ఇరానీకి ఆయన గట్టి పోటీ ఇస్తున్నప్పటికీ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది ఎవరో అందరికీ తెలుసునని, అలాంటప్పుడు ఎవరైనా ఓటును ఎందుకు వృథా చేసుకుంటారని ప్రశ్నించాడు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బాగానే ఓట్లు వస్తాయని టీ దుకాణాన్ని నడిపే శివ్ ప్యారే తెలిపారు. అయితే గాంధీ కుటుంబం నుండి ఎవరైనా పోటీ చేసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని ఆమె అభిప్రాయపడ్డారు. స్థానిక ఎంపీ అయిన ఇరానీ వ్యవహార శైలిపై ప్రజల్లో అసంతృప్తి ఉన్నదని చెప్పారు.

ప్రియాంక ప్రచారంతో జోష్

మరోవైపు ఇరానీ అమేథీలో ప్రారంభమైన కోకా-కోలా బాట్లింగ్ ప్లాంటు గురించి చెప్పుకుంటున్నారు. గాంధీ కుటుంబానికి యాభై సంవత్సరాల సమయం ఇచ్చారని, కాబట్టి తనకు మరికొంత సమయం ఇవ్వాలని ఆమె వేడుకొంటున్నారు. ఇరానీకి అమేథీలో సొంత ఇల్లు కూడా ఉన్నదని బీజేపీ నాయకులు గుర్తు చేస్తున్నారు. అటు కాంగ్రెస్ తరఫున ప్రియాంక గాంధీ రంగంలోకి దిగి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దీంతో పార్టీ ప్రచారం ఊపందుకుంటోంది. కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతనోత్సాహం కన్పిస్తోంది. అమేథీలో అభ్యర్థి శర్మతో కలిసి ప్రియాంక ఇప్పటికే 15 కార్నర్ మీటింగులు నిర్వహించారు. అమేథీతో తన కుటుంబానికి ఉన్న పురాతన సంబంధాలను ప్రియాంక గుర్తుచేస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రతీ ప్రదేశం శర్మకు సుపరిచితమేనని, ఆయనను అమేథీకి పంపింది రాజీవేనని ఆమె చెబుతున్నారు. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్ కూడా అమేథీలో పర్యటిస్తూ కార్యకర్తల్లో జోష్ నింపుతున్నారు.

తాను ముందు సాధారణ కార్యకర్తనేనని, ఆ తర్వాతే గాంధీ పరివార్‌లో చేరానని శర్మ చెప్పారు. ఆయనతో పాటు భార్య కుమార్తె కూడా ప్రచారంలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ పాలన నాటి ఘనమైన రోజులను గురించి ఆయన ఓటర్లతో ముచ్చటిస్తున్నారు. గెలిచినా ఓడినా అమేథీ ప్రజలతోనే ఉంటానని చెబుతున్నారు.

అటకెక్కిన ప్రాజెక్టులు

యూపీఏ పాలనలో అమేథీలో ప్రారంభించిన ప్రాజెక్టులను కాంగ్రెస్ తన ఎన్నికల ప్రచారంలో ప్రస్తావిస్తోంది. ఎన్డీఏ హయాంలో వాటిని ఆపేశారని చెబుతోంది. ఉదాహరణకు యూపీఏ ప్రభుత్వ పాలనలో ప్రారంభమైన ట్రిపుల్ ఐఐటీ ప్రాజెక్టును ఎన్డీఏ సర్కారు మూసేసి, ప్రయాగ్‌రాజ్‌కు తరలించింది. అలాగే మెగా ఫుడ్ పార్క్, పేపర్ మిల్లు కూడా అటకెక్కాయి. రాజీవ్ కాలంలో బీహెచ్ఈఎల్, హెచ్ఏఎల్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, సిమెంట్ ఫ్యాక్టరీ వంటివి వచ్చాయని కాంగ్రెస్ గుర్తు చేస్తోంది. ఎన్డీఏ చర్యలు రాజకీయ ప్రతీకారమేనని మండిపడుతోంది.

వీవీఐపీలు పోటీ చేస్తున్నా..

అమేథీ ప్రధానంగా గ్రామీణ నియోజకవర్గం. అక్కడ ఏ మాత్రం అభివృద్ధి కానరావడం లేదు. రాష్ట్రానికి (శర్మ) ఓటు వేయాలా లేక కేంద్రానికి (ఇరానీ) ఓటు వేయాలా అని ప్రజలు ఆలోచిస్తున్నారు. అమేథీ గతంలో ఎలా ఉన్నదో ఇప్పుడు కూడా అలాగే ఉన్నదని ఎల్ఐసీ ఏజెంట్ రాజ్ మూర్తి సింగ్ తెలిపారు. ఇక్కడ నుండి వీవీఐపీలు పోటీ చేస్తున్నారని, అయినప్పటికీ ప్రజల జీవితాల్లో ఏ మార్పులూ రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



మూడడుగుల దూరంలో ...కొత్త సర్కార్

- నాలుగు విడతల ఎన్నికల్లో 66.95శాతం పోలింగ్
- బీజేపీ, ఇండియా బ్లాక్‌ల మధ్య టఫ్ ఫైట్



న్యూఢిల్లీ : కేంద్రంలో పదేండ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ సర్కార్ మరోసారి అధికారాన్ని చేజిక్కించుకోవటానికి ఎన్నో ఎత్తులు.. కుట్రలు పన్నుతోంది. మత రాజకీయాలను తెరపైకి తెస్తోంది. హిందూ ముస్లిం మధ్య మత విభజనతో ఓట్లను గంపగుత్త గా వేసుకునే ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు ఇండియా బ్లాక్ తమదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకునేలా ప్రచారం చేయటమే కాక.. అభివృద్ధి అంశాలను ఎజెండాను ప్రస్తావిస్తోంది. ఇలా బీజేపీ, ఇండియా బ్లాక్‌ల మధ్య టఫ్‌ఫైట్ నడుస్తోంది. అయితే ఇప్పటి వరకు జరిగిన నాలుగు విడతల్లో 66.95 శాతం ఓటింగ్ నమోదైంది. నాలుగు విడతలుగా జరిగిన పోలింగ్‌లో బీజేపీకి మైనస్‌లో ఉన్నట్టు వస్తున్న సంకేతాలు పార్టీ వర్గాలను భయపెడుతోంది. అందుకే మోడీ ముస్లిం ఓటర్లను మచ్చిక చేసుకుని ఓట్లు వేసుకునేలా గోడీ మీడియా ముందుకు వస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓ వైపు కార్పొరేట్ మీడియాలో మోడీ ఓటు రాజకీయం చేస్తూనే.. మరోవైపు ప్రచార వేదికలపై హిందుత్వ శక్తులను ఉసిగొల్పే యత్నాలు చేస్తున్నారన్నది నిర్వివాదాంశం.

బీజేపీ అభివృద్ధి అంశాలను పక్కనబెడుతున్న తీరుతో..ఇండియా బ్లాక్ వైపు ఓటరు ఆసక్తి చూపినట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే కొత్త సర్కార్ కొలువుదీరటానికి ఇంకా మూడు విడతల ఎన్నికల దూరంలో ఉన్నది. నాలుగు దశల్లో ఓటు హక్కు వినియోగించుకున్నవారు 45 కోట్ల మందికి పైనే.. ఉన్నారని ఎన్నికల సంఘం వెల్లడించింది.

భారత్‌లో ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు గాను..380 స్థానాలకు సంబంధించి ఎన్నికలు పూర్తయ్యాయి. ఏడు దశలకు గానూ నాలుగు విడతలవారీగా ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఇప్పటివరకు ఓటింగ్ 66.95 శాతంగా నమోదైంది. దాదాపు 45.10 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్టు అంచనా. ఈ విషయాన్ని గురువారం ఎన్నికల సంఘం(ఈసీ) వెల్లడించింది. పోలింగ్ సరళిని ఈసీ సకాలంలో వెల్లడించలేదు. ప్రతిపక్షాలు, పౌర సమాజం నిలదీయటంతో..ఎట్టకేలకు ఓటింగ్ శాతాన్ని, పోలైన ఓట్లను ప్రకటించింది. ఇంకా మూడు దశల వారీగా పోలింగ్ నిర్వహించాల్సి ఉన్నది. మే20న 49 స్థానాలు, మే 25న 57, జూన్ 1 మరో 57 స్థానాలకు ఓటింగ్ జరగాల్సి ఉన్నది. అంటే ఈ లెక్కన మరో 163 స్థానాలకు పోలింగ్ జరగాల్సి ఉన్నది. కీలకమైన రాష్ట్రాలతో పాటు ఢిల్లీ లోనూ లోక్‌సభ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నది. అయితే ఇప్పటివరకు పోలింగ్ జరిగిన ప్రాంతాలు, అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొన్నది. ఈవీఎంలు భద్రపర్చిన స్టోరేజీ ప్రాంతాల వద్ద ఏర్పాటు చేసిన నిఘాపై కూడా ఎన్నో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. దేశ చరిత్రలో ఎన్నడూలేనంతా ఏడు విడతలుగా సార్వత్రిక సమరాన్ని కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న తీరుపై సర్వత్రా అనుమానాలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 18వ లోక్‌సభకు ఏప్రిల్ 19న మొదటి దశతో ప్రారంభమైన ఎన్నికలు.. జూన్ 1న ఏడో దశతో ముగిసినా..జూన్ 4 వరకు ఓపిక పట్టాల్సిందే.

పోలింగ్ డే... హాలిడే !

- ఓటేసేందుకు ఉత్సాహం చూపని యువత
- పలు చర్యలు తీసుకుంటున్నా ఫలితం శూన్యం

న్యూఢిల్లీ : తొలిసారి ఓటు వేస్తున్న యువతను పోలింగ్ కేంద్రాలకు రప్పించేందుకు ఎన్నికల కమిషన్ ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ పెద్దగా ప్రయోజనం కలగడం లేదు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు వారు అంతగా ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా యువతలో ఓటింగ్ శాతం తగ్గిపోతోంది. గ్రామీణ ప్రాంతాల్లో యువతీ యువకులు, తొలిసారి ఓటు హక్కు వినియోగించు కుంటున్న వారు ఉత్సాహంగా పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నప్పటికీ పట్టణాలు, నగరాల్లో మాత్రం ఆ వాతావరణం మచ్చుకైనా కన్పించడం లేదు. పోలింగ్ రోజును కేవలం సెలవు దినంగానే చూస్తూ ఇంటికే పరిమితం అవుతున్నారు.



1989లో తగ్గిన వయోపరిమితి

సార్వత్రిక ఎన్నికల పోరులో ఇప్పటికే నాలుగు దశలు పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో 18-19 సంవత్సరాల వయసున్న 1.8 కోట్ల మంది యువ ఓటర్లు తొలిసారి ఓటు వేసేందుకు అర్హత పొందారు. మొత్తం ఓటర్లలో వీరి వాటా 1.89 శాతం. ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించారు. 2019 ఎన్నికలతో పోలిస్తే తొలిసారి ఓటు వేస్తున్న వారి సంఖ్య 30 లక్షలు పెరిగింది. 1951-52లో తొలిసారిగా దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పుడు ఓటు వేసేందుకు కనీస వయస్సు 21 సంవత్సరాలుగా నిర్ణయించారు. 1989లో 18 సంవత్సరాలకు తగ్గించారు.

1980-90 దశకంలో...

1980-90 దశకంలో దేశంలో అనేక రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెసేతర పార్టీలు బలహీనపడడం, తిరిగి బలం పుంజుకోవడం, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య యువ ప్రధానిగా రాజీవ్ గాంధీ ఉద్ధానపతనాలు, కాంగ్రెస్‌లో చీలికలు, యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ ప్రయోగం...వంటి కీలకమైన ఘట్టాలను ఆ దశకం చూసింది. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసాన్ని నింపేందుకు ఈ దశకంలోనే రెండు ప్రధానమైన సంస్కరణలు అమలయ్యాయి. 1982లో కేరళలో జరిగిన ఓ ఉప ఎన్నిక సందర్భంగా తొలిసారిగా ఈవీఎంలను ఉపయోగించారు. ఓటరుగా నమోదవడానికి కనీస వయసును కుదించింది కూడా ఈ దశకంలోనే. ఓటు హక్కు పొందడానికి కనీస వయసును తగ్గించి, ఎన్నికల ప్రక్రియలో యువతకు మరింత భాగస్వామ్యం కల్పించాలంటూ చట్టసభల సభ్యులు పలు సందర్భాల్లో డిమాండ్ చేశారు. సమాజంలోని వివిధ వర్గాల నుండి కూడా దీనిపై ఒత్తిడి వచ్చింది.

ఈ ప్రయత్నాల ఫలితంగా ఓటరు వయోపరిమితి తగ్గింపుపై 1971లో పార్లమెంట్ సంయుక్త కమిటీ సిఫార్సు చేసింది. ఏడు సంవత్సరాల తర్వాత పలు రాష్ట్రాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 18 సంవత్సరాలు, ఆపై వయసు కలిగిన వారికి ఓటు హక్కు కల్పించారు. సార్వత్రిక ఎన్నికల విషయానికి వస్తే 1989లో తొలిసారిగా 18 సంవత్సరాలు దాటిన వారందరికీ ఓటు హక్కు లభించింది. ఇందుకోసం రాజ్యాంగానికి 61వ సవరణ తీసుకొచ్చారు.


ఎన్ని చర్యలు చేపట్టినా...

అయితే తొలిసారి ఓటేసే అవకాశం లభించిన యువత అందుకు నిరాసక్తత చూపడం ఎన్నికల కమిషన్‌ను కలవరపరుస్తోంది. తొలిసారి ఓటు వేసే వారిని పోలింగ్ కేంద్రానికి రప్పించేందుకు కమిషన్ అనేక చర్యలు చేపడుతోంది. సామాజిక మాధ్యమ వేదికల్లో 'టర్నింగ్ 18', 'యూ ఆర్ ది వన్' వంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అయినప్పటికీ చాలా రాష్ట్రాల్లో యువ ఓటర్లు పోలింగ్ రోజు నిద్ర మత్తు వీడడం లేదు.

మోడీ 'హిందూ - ముస్లిం' రాజకీయం

- ఎన్నికల సమావేశాల్లో ఈ రెండు పదాల వాడకమే అధికం
- ప్రధానంగా ఒక వర్గం టార్గెట్‌గా ద్వేషపూరిత ప్రసంగాలు
- తానెప్పుడూ అలా అనలేదంటూ ఇటీవల ఇంటర్వ్యూలో బుకాయింపు

న్యూఢిల్లీ : తాను హిందూ, ముస్లిం అంటూ అలాంటి పదాలను తన ఎన్నికల ప్రచారాల్లో ఎన్నడూ ఉపయోగించలేదనీ, అలాంటి రాజకీయాలు తాను చేయననీ, ఒకవేళ అలా చేస్తే ప్రజా జీవితంలో కొనసాగే అర్హతను కోల్పోతానని ప్రధాని మోడీ ఇటీవల ఒక జాతీయ వార్త ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. తన ప్రసంగాల్లో 'మతం' ఉండదని చెప్పారు. అయితే, ప్రధాని చెప్పిన మాటలు ఆయన చేతలకు విరుద్ధంగా ఉన్నాయి. హిందూ, ముస్లిం పదాలను ఆయన తన గత ప్రసంగాల్లో అనేకసార్లు వాడినట్టు స్పష్టమవుతున్నది. ఇక యథా రాజా.. తథా ప్రజా అన్న విధంగా.. బీజేపీ సోషల్ మీడియా ఖాతాలు సైతం హిందూ, ముస్లిం పదాలను ఎన్నికల కోసం అనేకసార్లు వాడాయి.



ఎక్కువ మంది పిల్లలు కనేవారు, చొరబాటుదారులు అంటూ మోడీ గతంలో చేసిన వ్యాఖ్యలపై దేశంతో పాటు అంతర్జాతీయంగానూ తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఇది ఈ ఎన్నికల్లో పార్టీపై మరింత తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండటంతో మోడీ తన వ్యాఖ్యలపై దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా యూపీలో పర్యటించిన మోడీ ఒక జాతీయ వార్త ఛానెల్‌తో మాట్లాడి.. తన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

"నేను ఆశ్చర్యపోయాను. ఇది ఎవరు చెప్పారు? ఎక్కువ మంది పిల్లలున్న ప్రజల గురించి మాట్లాడితే ముస్లింలకు ముడిపెడుతున్నారు. ముస్లింలకు ఎందుకు ఇలా అన్యాయం చేస్తున్నారు? వారు తమ పిల్లలకు చదువు చెప్పించలేకపోతున్నారు. మతంతో సంబంధం లేకుండా.. ఎక్కడైతే పేదరికం ఉంటుందో అక్కడ ఎక్కువ మంది పిల్లలుంటారు. నేను హిందువని కానీ, ముస్లిం అని కాని ప్రస్తావించలేదు. మీరు చూసుకోగలిగినంత మంది పిల్లలను మాత్రమే కలిగి ఉండాలని నేను చెప్పాను" అని మోడీ తన ఇంటర్వ్యూలో చెప్పారు. అయితే, ఆయన గత ప్రసంగాలను చూస్తే మాత్రం హిందూ, ముస్లిం పదాలను పలు సార్లు లేవనెత్తినట్టు స్పష్టమవుతున్నది.

పశ్చిమబెంగాల్‌లో 'హిందువులు' అంటూ..

పశ్చిమ బెంగాల్‌లో ఈనెల 12న హౌరాలో నిర్వహించిన ఎన్నికల మోడీ పాల్గొని ప్రసంగించారు. టీఎంసీ ఎమ్మెల్యే హిందువులను బహిరంగంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. హిందువులను భగీరథి నదిలో కలిపేస్తామని టీఎంసీ నాయకులు అంటున్నారనీ, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని మోడీ అన్నారు. అదేరోజు, రాష్ట్రంలోని బారక్‌పోర్ సమావేశంలో పాల్గొన్న మోడీ తన ఎన్నికల ప్రసంగాన్ని వినిపించారు. రాష్ట్రంలో హిందువులను రెండో తరగతి పౌరులుగా చేశారని ఆరోపించారు. బీసీలకు కేటాయించిన రిజర్వేషన్లను ప్రతిపక్షం ముస్లింలకు ఇవ్వాలనుకుంటున్నదని కూడా మోడీ అన్నారు.

బీహార్‌లో 'ముస్లింలకు రిజర్వేషన్లు' అంటూ..

ఈనెల 13న బీహార్‌లోని హాజీపూర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ.. ఆర్జేడీ-కాంగ్రెస్‌లపై విమర్శలు ఎక్కుపెట్టారు. దళితులు, బీసీలు, ఆదివాసీల రిజర్వేషన్‌ను ముస్లింలకు ఇవ్వాలని అనుకుంటున్నారని ఆర్జేడీ అధినేతపై మోడీ ఆరోపణలు చేశారు. అలాగే, అదేరోజు బీహార్‌లోని సరన్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలోనూ ప్రధాని ఇవే వ్యాఖ్యలు చేశారు. తన ప్రసంగంలో 'ఇండియా' కూటమిపై ఆరోపణలు చేసిన మోడీ.. బీసీల నుంచి రిజర్వేషన్లను లాక్కొని ముస్లింలకు ఇస్తున్నదని అన్నారు.

మహారాష్ట్ర ఎన్నికల ర్యాలీలో..

ఈనెల 10న మహారాష్ట్రలోని నందుర్బర్‌లో మోడీ పర్యటించారు. "కర్నాటకలోని ముస్లింలను రాత్రికి రాత్రే ఓబీసీలను చేసి ఉత్తర్వులిచ్చారు. ఓబీసీలు పొందే రిజర్వేషన్‌ను రాత్రికి రాత్రే ఓబీసీలుగా మారినవారు లూటీ చేశారు" అని ప్రధాని అన్నారు. ఇక ఇవిగాక ప్రధాని మోడీ అడుగుజాడల్లోనే నడుస్తున్నాయి బీజేపీ సోషల్ మీడియా టీమ్‌లు. 'బీజేపీ4ఇండియా' ఖాతాతో పాటు కర్నాటక, మహారాష్ట్ర, యూపీ రాష్ట్రాలకు చెందిన బీజేపీ సామాజిక మాధ్యమ ఖాతాలు మతం ఆధారంగా అనేక వివాదాస్పద పోస్టులను చేశాయి. ఇలాంటి ఖాతాల నుంచి వచ్చిన అనేక పోస్టులపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి కూడా.

సంపాదకీయం

నాటోతో ఉక్రెయిన్‌కు ముప్పే



'నాటో' కూటమి కుట్రలో భాగస్వామిగా మారి తన ఉనికికి ముప్పు తలపెట్టిన ఉక్రెయిన్‌పై రష్యా ప్రారంభించిన సైనిక చర్య గురువారం నాడు 813వ రోజులో ప్రవేశించింది. ఒక వైపు అనేక ప్రాంతాల నుంచి జెలెన్‌స్కీ సేనలు ప్రాణాల రక్షణకు వెనక్కు తగ్గుతుండగా రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున దాడి చేసేందుకు పుతిన్ సైన్యం సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. దిగజారుతున్న మిలిటరీ మనోధైర్యాన్ని నిలబెట్టేందుకు అమెరికా పెద్ద ఎత్తున ఆయుధ, ధనసాయం చేసేందుకు పూనుకుంది. మరోవైపున వచ్చే నెలలో ఉక్రెయిన్ వైఖరికి అనుగుణంగా స్విట్జర్లాండ్‌లో తలపెట్టిన శాంతి సదస్సుకు తమ ప్రతినిధులను పంపుతున్నట్లు ఇప్పటి వరకు 50 దేశాల నుంచి వర్తమానం అందినట్లు ఆ దేశ అధ్యక్షురాలు వియోలా వెల్లడించారు. ఈ సమావేశానికి రష్యాను ఆహ్వానించలేదన్నారు. రష్యా దాడులు తీవ్రం కానున్న పూర్వరంగంలో తలపెట్టిన విదేశీ పర్యటనలన్నింటినీ వాయిదా వేసుకున్నట్లు జెలెన్‌స్కీ ప్రకటించాడు. గత నెలలో మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత తొలిసారిగా షీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటనకు వ్లదిమిర్ పుతిన్ చైనా వెళ్లాడు. 1949లో కమ్యూనిస్టు చైనా ఆవిర్భావాన్ని సోవియట్ యూనియన్ గుర్తించి 75 సంవత్సరాలు గడిచిన సందర్భంగా బీజింగ్‌లో గురువారం నాడు ఏర్పాటు చేసిన ఒక ఒక ఉత్సవ కార్యక్రమంలో షీ జిన్‌పింగ్-పుతిన్ పాల్గొన్నారు. ఈ పర్యటనలో పశ్చిమ దేశాలు విధించిన మరిన్ని ఆంక్షలు, మిలిటరీకి అవసరమైన ఆయుధాలు, ఇతర సామగ్రి, ప్రపంచ రాజకీయాల గురించి షీ జింపింగ్‌తో చర్చలు జరిపే అవకాశం ఉంది. తాము సరఫరా చేసే పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలతో సహా ఆయుధాలను ఆత్మరక్షణకు తప్ప రష్యా భూభాగంపై దాడులు జరపటానికి వినియోగించరాదని తాము కోరుతున్నామని, అయితే ఉక్రెయిన్ ఏం చేసేదీ తెలియదన్నట్లుగా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చెప్పాడు.

> సమస్య పరిష్కారానికి చైనా ప్రతిపాదించిన శాంతి పథకం గురించి చర్చించటానికి తాము సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ మరోసారి స్పష్టం చేశాడు.తమ సమస్య గురించి చైనా నాయకత్వం అర్థం చేసుకున్నదని అన్నాడు.మిలిటరీ చర్యకు ముందు రెండు దేశాలూ ఎలాంటి పరిమితులు లేని భాగస్వాములుగా ప్రకటించుకున్న సంగతి తెలిసిందే.తాజా పర్యటనలో ఇది మరింత విస్తరించనుందని, నూతన మార్గాలకు బాట వేస్తుందని రష్యా ఒక ప్రకటనలో తెలిపింది.

పశ్చిమ దేశాలు ఎలాంటి ప్రచారం చేసినా, ఎన్ని ఆయుధాలు ఇచ్చినా, చొచ్చుకు వస్తున్న పుతిన్ సేనలను నివారించటంలో విఫలం కావటమే గాక అనేక ప్రాంతాల నుంచి ఉక్రెయిన్ మిలిటరీ వెనక్కు తగ్గుతున్నది. ఉక్రెయిన్ ఆక్రమణకంటే దాన్ని ఆర్థికంగా నిర్వీర్యం చేసే ఎత్తుగడలతో రష్యా ముందుకు పోతున్నది.రెండవ పెద్ద పట్టణమైన ఖార్‌కివ్‌ను పట్టుకోవటం రష్యా లక్ష్యం కాదని, దాన్ని నాశనం చేసేందుకు అవసరమైన బాంబుదాడులు జరపవచ్చుని, వాటిని అడ్డుకొనేందుకు తమ వద్ద అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు లేవని ఉక్రెయిన్ అధికారులు చెబుతున్నారు. ఆ పట్టణ పరిసరాలపై పుతిన్ మిలిటరీ కేంద్రీకరించటంతో ఇప్పటికే కొన్ని చోట్ల నుంచి జెలెన్‌స్కీ సేనలు వెనక్కు తగ్గాయి. మరోవైపు రిజర్వు దళాలతో సహా మిలిటరీని ఆ నగరం వెలుపల కేంద్రీకరిస్తున్నట్లు వార్తలు. రష్యా సరిహద్దుల నుంచి ఈ ప్రాంతం కేవలం 40 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. అమెరికా ఇచ్చిన ఆయుధాలను రష్యాపై దాడులకు వినియోగిస్తే పరిణామాలు మరో రూపం తీసుకుంటాయి.తనపై అమెరికా జరిపిన ప్రత్యక్షదాడిగానే రష్యా పరగణిస్తుంది. అలాంటి పరిస్థితిని ఎన్నికలకు ముందు జో బైడెన్ కోరుకోవటం లేదు.ఖార్‌కివ్ ప్రాంతంలో రష్యా పైచేయి సాధిస్తే గనుక అది ప్రమాద ఘంటిక అవుతుందని బ్రిటన్ రక్షణ మంత్రి గ్రాంట్ షాప్స్ వ్యాఖ్యానించటమే కాదు, అప్పుడప్పుడూ మద్దతు ఇవ్వటమేగాక అన్ని సమయాల్లో ఉక్రెయిన్‌కు మద్దతివ్వాలని అన్నాడు.అమెరికా ప్రకటించిన 60బిలియన్ డాలర్ల సాయం చాలా ఆలస్యమైందని కూడా అన్నాడు.

ఉక్రెయిన్ సంక్షోభంలో చైనా తటస్థంగా ఉంది. సైనిక చర్యను ఖండించలేదు. నేరుగా రష్యాకు ఆయుధాలను అందించటంలేదు గానీ తయారీకి అవసరమైన సాయం చేస్తున్నట్లు పశ్చిమ దేశాలు ఆరోపిస్తున్నాయి. సమస్య పరిష్కారానికి చైనా ప్రతిపాదించిన శాంతి పథకం గురించి చర్చించటానికి తాము సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ మరోసారి స్పష్టం చేశాడు. తమ సమస్య గురించి చైనా నాయకత్వం అర్థం చేసుకున్నదని అన్నాడు. మిలిటరీ చర్యకు ముందు రెండు దేశాలూ ఎలాంటి పరిమితులు లేని భాగస్వాములుగా ప్రకటించుకున్న సంగతి తెలిసిందే.తాజా పర్యటనలో ఇది మరింత విస్తరించనుందని, నూతన మార్గాలకు బాట వేస్తుందని రష్యా ఒక ప్రకటనలో తెలిపింది. నివురుగప్పినా నిప్పులా ఉన్న పరిస్థితిలో ఎవరి ఎత్తుగడలతో వారు ముందుకు పోతున్న పూర్వరంగంలో రానున్న రోజుల్లో ఉక్రెయిన్ సంక్షోభం ఏ మలుపు తిరిగేదీ అనూహ్యమే.

మోడీ వీడ్కోలు పత్రమా? లేక వారసత్వ ప్రకటనా?



డాక్టర్ దేవరాజు మహారాజు

కేవలం తన గొప్పల గురించి మాత్రమే చెప్పుకునే భారత ప్రధాని నరేంద్ర మోడీగారు, మొట్టమొదటిసారి మరొకరిని ప్రశంసిస్తూ ఒక లేఖను విడుదల చేశారు. అది ఎవరికి రాశారో వారికి మాత్రమే పంపి ఊరుకుంటే దాని గురించి మాట్లాడేందుకు మనకు ఏమీ ఉండేది కాదు. కానీ, ఆ లేఖ ఈ దేశంలో ఉన్న కోట్లాది మంది ఓటర్లకు, బీజేపీ కార్యకర్తలకు అందాలన్న ఉద్దేశంతో ఆయన దాన్ని బహిరంగ లేఖగా ప్రకటించారు. ఆ రెండు పేజీల లేఖ వివరాలు ఈ విధంగా ఉన్నాయి-పైన వారి పార్టీ గుర్తు కమలం పువ్వుంది. దాని కింద భారతీయ జనతా పార్టీ అని హిందీలో రాసి ఉంది. 25-30 వాక్యాల లేఖ తర్వాత -మళ్లీ కింది భాగంలో మరొకసారి కమలం పువ్వు -ఫిర్ ఎక్ బార్ మోడీ సర్కార్' అనే అక్షరాలు పక్కన ఒక వృత్తంలో 'ఏ హై మోడీ గ్యారంటీ' అనే అక్షరాలూ పక్కన మోడీ ఫొటో ఉన్నాయి. ఈ ఉత్తరాన్ని నేటి భారత గృహ మంత్రి అమిత్‌షా ను ఉద్దేశించి ప్రధాని మోడీ ఇలా రాశారు. దాని సారాంశాన్ని నేను ఇక్కడ క్లుప్తంగా తెలుగులో ఇస్తున్నాను. ఇందులోని అబద్ధాల్ని, అతిశయోక్తుల్ని పాఠకులు గ్రహింతురు గాక!.

నాతోటి కార్యకర్త అయిన అమిత్‌షా గారూ! మీరు క్షేమంగా ఉన్నారని భావిస్తూ నేను ఈ ఉత్తరం రాస్తున్నాను-

అత్యవసర పరిస్థితి ప్రకటించబడ్డ కాలంలో దానిని వ్యతిరేకించే వారికి మీరు మీ పదమూడేండ్ల వయసు లోనే పూర్తి సహాయ సహకారాలు అందించారు. జనజీవన సంఘర్షణల్లో భాగమైపోయారు. ఎనభైయ్యవ దశకం నుండి జన కళ్యాణానికి నేను చేపట్టిన వివిధ కార్యక్రమాలలో మీరు నాతో కలిసి పనిచేశారు. అప్పటి నుండే నేను మీ సమాజ సేవా తత్పరతను-భారతదేశ అభ్యున్నతి పట్ల మీకున్న సమర్పణ భావనను, చాలా దగ్గరగా గమనిస్తూ వస్తున్నాను. పార్టీ అధ్యక్షులుగా మీరు చేసిన కృషి చాలా గణనీయమైంది. మీరు చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎంతో విజయవంతమై, ఈ రోజు బీజేపీని ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా నిలబెట్టింది. ఆ రకంగా మనం కన్న కలల నెన్నింటినో మీరు నిజం చేస్తూ వచ్చారు. భారత గృహ మంత్రిగా 370 ప్రకరణాన్ని తొలగిస్తూ, కశ్మీర్‌కు ఉన్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసే విషయంలో మీ కృషిని ఏమని ప్రశంసించనూ? సి.ఎ.ఎ. పౌరసత్వ చట్టం తీసుకురావడంలో గాని, నూతన పార్లమెంటు భవన నిర్మాణంలో గాని కేంద్ర హోంమంత్రిగా మీరు తీసుకున్న నిర్ణయాలూ, వాటిని అమలు పరుస్తున్న తీరూ బహుధా ప్రశంసనీయం! పార్లమెంటు సమావేశాలలో మిమ్మల్ని మీరు ఒక మహోన్నతమైన వక్తగా నిరూపించుకున్నారు. ఎంతటి జటిల సమస్యలు ఎదురైనా వాటిని సహనంతో అర్థం చేసుకోవడం, సులువుగా పరిష్కరించడం మీకు మాత్రమే సాధ్యమవుతూ వచ్చింది.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలలో జటిలమైన శాఖల్ని నిర్వహించడంలోనూ పార్టీలో ఒక కార్యకర్తగా అత్యున్నత స్థాయికి ఎదగడమూ మీకే సాధ్యమైంది. పార్టీని ఒక వైపు విస్తరిస్తూ, మరో వైపు ఉన్నత శిఖరాలకు తీసుకుపోవడం సమర్థవంతంగా చేయగలిగారు. మీ కార్యక్షేత్రం అయిన గాంధీనగర్ ప్రజాప్రతినిధిగా ఎంతో హుందాగా వ్యవహరిస్తూ, ప్రజల ప్రేమాభిమానాలకు పాత్రులవుతున్నారు. మీ అనుభవాన్ని, కార్యశీలతను దృష్టిలో ఉంచుకుని, గాంధీనగర్ ప్రజలు మీ మీద గల విశ్వాసాన్ని ఇనుమడింప జేసుకుంటున్నారు. జనతా జనార్ధనుల పూర్తి ఆశీర్వాదాన్ని తీసుకుని, మీరు లోక్‌సభకు వస్తారని, మనం మళ్లీ ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చడానికి కలిసి పనిచేస్తామనీ నాకు సంపూర్ణ విశ్వాసముంది. లోక్‌సభ ఎన్నికలలో పాల్గొనబోయే ఓటర్లకు, మన పార్టీ కార్యకర్తలకు వినమ్ర భావనతో నేను చెప్పదలుచుకున్నదేమంటే - ఇవి మామూలు ఎన్నికలు కావని తెలుసుకోండి. ఇవి మన వర్తమానాన్ని ఉజ్వల భవిష్యత్తులోకి నడిపించే ఒక సువర్ణావకాశం! మీవంటి శక్తివంతుడైన సహచరుడు నాకు ఉండడం వల్ల పార్లమెంటులో నాకు గొప్ప బలం చేకూరుతుంది. అయిదారు దశాబ్దాల కాలంలో - కాంగ్రెస్ పాలనలో మనం, మన కుటుంబ సభ్యులు ఎన్నెన్ని కష్టాలు పడ్డారో - వాటన్నిటి నుండి విముక్తి పొందడానికి ఇదే సమయం! గత దశాబ్ద కాలంగా



> ఎన్నికలు పూర్తికాకముందే తన పదవి ఊడిపోతుందని మోడీ గ్రహించాడా? ఆ భావన ఎక్కడో ఉత్తరంలో ప్రస్ఫుటమౌతూ ఉంది. ఓడిపోతున్నామన్న భయంతోనే కాంగ్రెస్ వారు అధికారం లోకి వస్తే-'మీ ఆడవాళ్ల మంగళ సూత్రాలు కూడా దోచుకుం టారన్న'-దిగజారుడు ప్రసంగాలు చేశాడు. ఈ దేశం అర్ధశతాబ్దికి పైగా కాంగ్రెస్ పాలన లోనే ఉంది ఎవరూ ఎప్పుడూ మంగళ సూత్రాలు లాక్కోలేదే. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తన నగలు దేశానికి అర్పించారు. సోనియా గాంధీ తన భర్త, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని దేశానికి బలిదానం ఇచ్చారు. ఈ దేశ ప్రజలకు అన్నీ గుర్తున్నాయి. దేశ స్వాతంత్ర్య పోరాటంతోనూ, దేశాభివృద్ధితోనూ ఏ మాత్రం సంబంధం లేని ఆరెస్సెస్, బీజేపీ వారు తామేదో ఉద్ధరించినట్లు మాట్లాడుతూ ఉంటే దేశ ప్రజలు విని సహించడానికి సిద్ధంగా లేరు.

సమాజంలోని అన్ని వర్గాల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు తెచ్చి వారిని అనేక క్లిష్ట పరిస్థితుల నుండి బయట పడేయగలిగాం.

భారతీయ జనతా పార్టీకి వేస్తున్న ప్రతి ఓటూ ఒక పటిష్టమైన ప్రభుత్వాన్ని నెలకొల్పుకోవడానికీ, 2047 వరకు దేశాన్ని వికాసపథంలో నడపడానికి దిశా నిర్దేశం చేస్తుంది. ఈ రకమైన 'విజన్' ను బలపరచడానికి భారత దేశ ప్రజలు కృతనిశ్చయులై ఉన్నారని జరిగిన రెండు విడతల పోలింగ్ సరళి మనకు తెలియజేస్తుంది. కాంగ్రెస్ పార్టీ. ఇంకా ఇండియా కూటమిలోని పార్టీల విద్వేష పూరితమైన విభజనల్ని వ్యతిరేకిస్తూ, వారిపట్ల జాగ్రత్తగా ఉండాల్సిందిగా నేను ఓటర్లను హెచ్చరిస్తున్నాను. ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ సముదాయాల రక్షణను-లాక్కుంటామనీ, వారి స్వార్జితాన్ని లాక్కుని పంచి పెడతామని స్పష్టం చేసింది. ఓట్ల కోసం ఇండియా కూటమి చేయబోతున్న అసంబద్ధమైన విధానాల్ని అడ్డుకోవడానికి దేశమంతా ఒక్కటికాక తప్పదు. ఈ సారి ఎండలు బాగా పెరిగిపోయాయి. ఓటర్లకు కలిగే అసౌకర్యం గూర్చి నాకు అవగాహన ఉంది. అయినా తప్పదు-ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవడానికి. ఎన్నికలు తప్పని సరి. అందువల్ల ప్రజలకు నేను చేసే విన్నపం ఏమిటంటే, ఎండ పెరగకముందే, ఉదయాన్నే వెళ్లి ఓటు వేయాలని కోరుతున్నాను.

ఎక్కువ సంఖ్యలో ఓటర్లను ఉత్సాహపరిచి, బయటికి రప్పించి, వారిని ఓటింగ్ బూత్‌ల వైపు నడిపిం చడంలో మన కార్యకర్తలందరూ చురుకుగా పనిచేయాలి. ఆ రకంగా బూత్‌లను 'స్వాధీన' పరుచు కోవడం పైనే మన కార్యకర్తలు దృష్టిపెట్టాలి. పార్లమెంటులో ఆధిక్యత సాధించడానికి మనం ప్రతి బూత్‌ను గెలుచుకుంటూ రావడం అవసరం. అంతే కాదు, బీజేపీ కార్యకర్తలందరికీ నేను విన్నవించేదే మంటే - వారు తమ చుట్టుపక్కల ఉన్న ఓటర్లు ఆరోగ్యం గురించి పట్టించుకోవాలని! అనారోగ్య రీత్యా మన ఓటర్లు ఎవరూ ఓటింగ్‌కు దూరంగా ఉండకూడదని!!

మోడీ తన ప్రతిక్షణాన్ని దేశవాసుల పేర రాశాడని, నా తరపున ఓటర్లందరికీ మీరు ఒక గ్యారంటీ ఇవ్వండి!

ఈ ఎన్నికల్లో మీ విజయానికి నా శుభ కామనలు.

24X7 మోడీ గ్యారంటీ 2047 వరకు నరేంద్రమోడీ సంతకం మోడీ ఫొటో.

బీజేపీ వెబ్‌సైట్‌లోకి వెళితే ప్రధాని నరేంద్రమోడీ ఇలాంటి ఉత్తరాలు నితిన్‌గడ్కరీకి, రాజ్‌నాథ్‌సింగ్, యోగి ఆదిత్యనాథ్ లాంటి బీజేపీ నాయకులందరికీ రాసినట్టుగా ఉంది. అంతేకాదు, అన్ని రాష్ట్రాల బీజేపీ ఇన్‌చార్జ్‌లక్కూడా ఇదే ఉత్తరం రాశారు. పైన పేరు, వారి కాన్స్టిట్యూయెన్సీ, పేరు వేరయ్యాయి తప్పితే ఉత్తరమంతా ఒకటే-దీని పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేసేది ఎందుకంటే - ఇందులో ఇసుమంతైనా నిజాయితీ కనిపిస్తుందేమో వెతకండని-దేశ ప్రజల కష్టాలేమున్నాయి? వాటిలోంచి జనాన్ని బయటికి లాగడానికి బీజేపీ ఏం చేసిందో-ఏం చేయబోతోందోనన్న సంగతి ఏమైనా ఉందా? ప్రజలు సీరియస్‌గా ఆలోచించుకోవాలి. ఈ అహేతుకమైన ఉత్తరం చదివి ఓటర్లు పులకించిపోవాలని మోడీ ఆకాంక్షించారేమో కానీ, అది జరిగే పనికాదు. వయసు రీత్యా కూడా ఆయన మళ్లీ ప్రధాని అయ్యే అవకాశం లేదు-

***

సామాన్య పౌరులుగా మనలో రేకెత్తే అనుమానాలు కొన్ని ఉన్నాయి-

మోడీ తన ఓటమిని అంగీకరించి, పార్లమెంటులో పూర్తి మెజారిటీ రాకపోతే ఏర్పడబోయే సంకీర్ణ/కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతిపక్షంలో తన ప్రతినిధిగా తన రాజకీయ వారసుడిగా తన తర్వాత ఉన్న నాయకుడిని ప్రకటిస్తు న్నాడా? అని అనిపిస్తోంది. ఎందుకంటే తన ప్రధాని స్థానంలోకి రావడానికి తన పార్టీలోని వారే-గడ్కరీ, రాజ్‌నాథ్ సింగ్, యోగి ఆదిత్యనాథ్ లాంటి వారు ఉరకలు వేస్తున్నారు. వారి ఉత్సాహానికి అడ్డుకట్ట వేయడానికి మోడీ వ్యూహా త్మకంగా ఈ ఉత్తరం ప్రకటించాడా? అనుమానంగా ఉంది. ఇది అమిత్‌షానే రాసి, మోడీ ద్వారా విడుదల చేయించాడేమోనన్న అనుమానాలు కూడా ఉన్నాయి.

- ప్రతిపక్షాల్ని జైళ్లలోకి నెట్టి, ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగించిన మోడీ, అతని సహచరులూ క్షమార్హులు కాదు. ఈడి, సిబిఐలను బీజేపీ శాఖలుగా మార్చిన ఘనత వీరిదే!
- అదానీ పేరుతో లక్షల కోట్ల సంపదను వెనకేసుకున్న మోడీ వంటి ప్రధాని ఈ దేశానికి ఏ మాత్రం అవసరం లేదు. రాబోయే ప్రభుత్వం ఆ సంపదనంతా స్వాధీన పరుచుకుని, ప్రజా సంక్షేమానికి, దేశాభివృద్ధికి ఖర్చు చేయాలి!
- ఎన్నికలు పూర్తికాకముందే తన పదవి ఊడిపోతుందని మోడీ గ్రహించాడా? ఆ భావన ఎక్కడో ఉత్తరంలో ప్రస్ఫుటమౌతూ ఉంది. ఓడిపోతున్నామన్న భయంతోనే కాంగ్రెస్ వారు అధికారంలోకి వస్తే-'మీ ఆడవాళ్ల మంగళ సూత్రాలు కూడా దోచుకుంటారన్న'-దిగజారుడు ప్రసంగాలు చేశాడు. ఈ దేశం అర్ధశతాబ్దికి పైగా కాంగ్రెస్ పాలన లోనే ఉంది ఎవరూ ఎప్పుడూ మంగళ సూత్రాలు లాక్కోలేదే. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తన నగలు దేశానికి అర్పించారు. సోనియా గాంధీ తన భర్త, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని దేశానికి బలిదానం ఇచ్చారు. ఈ దేశ ప్రజలకు అన్నీ గుర్తున్నాయి. దేశ స్వాతంత్ర్య పోరాటంతోనూ, దేశాభివృద్ధితోనూ ఏ మాత్రం సంబంధం లేని ఆరెస్సెస్, బీజేపీ వారు తామేదో ఉద్ధరించినట్లు మాట్లాడుతూ ఉంటే దేశ ప్రజలు విని సహించడానికి సిద్ధంగా లేరు.
- మంగళ సూత్రాల ప్రసక్తి వచ్చినపుడే మంత్రి వర్గంలో ఉన్న స్మృతి ఇరానీని ప్రియాంక గాంధీ ఈ విధంగా ప్రశ్నించారు. "ఏం నీకు నీ మొదటి భర్త కట్టిన మంగళ సూత్రం నచ్చలేదా? తెంపుకుని ఇరానీ వాడి వెంటపడ్డావూ" - అని! అంతేకాదు, మోడీ,. స్మృతి ఇరానీల డిగ్రీలు కూడా ఫేక్ అని దేశ ప్రజలు గ్రహించారు. డిగ్రీలు లేకపోవడం తప్పు కాదు.ఉన్నాయని అబద్ధాలు చెప్పుకోవడం చాలా తప్పు. నైతికంగా దిగజారడమే - బీజేపీ ప్రభుత్వాధి నేతలకు మెదడే లేదన్న విషయం ఇంగితమున్న ఈ దేశ ప్రజలు ఎప్పుడో గ్రహించారు. ఇప్పుడు వారి డిగ్రీలు, వారి జీవిత సహచరుల వివరాలూ ఎవడిక్కావాలీ? వృథా! వృథా!!
- పెద్దనోట్ల రద్దు, రైతు నల్లచట్టాలు, పౌరసత్వ చట్టాలు, హంగర్ ఇండెక్స్, నిరుద్యోగం పెరుగుదల, రూపాయి విలువ పతనం, దేశ విదేశాల్లో దేశ ప్రతిష్ట దిగజారడం, మతానికి పెద్దపీట, నియంత ధోరణి - వీటన్నిటికీ కారణం అమిత్ షా. ఇంకా తన సహచరులని - పరోక్షంగా ప్రకటిస్తూ - మోడీ దేశ ప్రజల దగ్గర మార్కులు కొట్టేసి, తను మంచివాడై పోదామనుకుని ఆయన ఈ ఉత్తరం రాశాడా?-ఈ కోణంలో కూడా ఆలోచించాలి!
- సనాతన ధర్మం పేరుతో - ధర్మవ్యాధితో బాధపడుతూ నియంతగా వ్యవహరించిన మోడీకి అతని ప్రభుత్వానికి ఈ దేశ ప్రజలు బుద్ధి చెప్పే ప్రయత్నంలో ఉన్నారు. రాబోయే ప్రభుత్వం ఈ అనైతిక, అవివేక పాలకులను కఠినంగా శిక్షిస్తుంది కూడా! ఆ రోజు ఎంతో దూరంలో లేదు.

- కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్ర వేత్త (అడిలైడ్ నుంచి)

వాళ్లూ మనుషులే...

నేటి సమాజంలో ట్రాన్స్‌జెండర్ (లింగ మార్పిడి) పౌరులు అంటే చిన్నచూపు. వారు నిత్యం ఎదుర్కొం టున్న సమస్యలనేకం. వివక్ష, నిరాదరణ, ఎగతాళి, పరుష మాటలు, భౌతిక దాడులు, హింసాత్మక పోకడలు. వీటిని నివారించాలనే ఇంటర్నేషనల్ లెస్బియన్ అండ్ గే అసోసియేషన్ (ఐయల్‌జిఏ)'తో పాటు 'ఇంటర్నేషనల్ గే అండ్ లెస్బియన్ హ్యూమన్ రైట్స్ కమిషన్' సంయుక్తంగా 17 మే 2005న 'అంతర్జాతీయ హోమోఫోబియా వ్యతిరేక దినం' ప్రారంభించింది. ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్ పౌరులు ఎదుర్కొంటున్న సమస్యలపై లోతైన అవగా హన కల్పిస్తోంది. ఈ ఏడాదికి గాను అంతర్జాతీ య హోమోఫోబియా వ్యతిరేక దినం - 2024 నినాదం గా 'ఎవ్వరినీ నిర్లక్ష్యం చేయవద్దు : అందరికీ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం' అనే అంశాన్ని తీసుకున్నారు.

ఫ్రాన్స్ లాంటి దేశాలు ఏక-లింగ లైంగిక సంపర్క వ్యక్తుల (సేమ్‌సెక్స్) మధ్య వివాహాలను కూడా అనుమతించింది. హోమోఫోబియా, బయోఫోబియా, ట్రాన్స్‌ఫోబియా వర్గ ప్రజల సమస్యల్ని అర్థం చేసుకొని, వారి మానవ హక్కులకు విఘాతం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలనే సందేశాన్ని ఐయల్‌జిఏ లాంటి వేదిక కల్పిస్తున్నది. లెస్బియన్, గే, బయోసెక్సువల్, ట్రాన్స్‌జెండర్లు (యల్‌జిబిటి) స్వతంత్రంగా, స్వేచ్ఛగా జీవించలేకపోతున్నారని, వీరిని నేరస్తులుగా చూసే దేశాలు కూడా ఉన్నాయనేది తెలుసుకోవాల్సిన విషయం. యల్‌జిబిటి ప్రజలు సభ్య సమాజానికి దూరంగా, పలు మానసిక సమస్యలతో సతమతమవు తున్నారు, నిత్యం భయం భయంగా బతుకుతున్నారు. దీనినే హోమోఫో బియా అంటారు. లెస్బిఫోబియా, గేఫోబియా, బయో ఫోబియా, ట్రాన్స్‌ఫోబియా లాంటివి అన్నీ హోమో ఫోబియా పరిధిలోకి వస్తాయి. యల్‌జిబిటి వర్గానికి చెందిన ప్రజల్ని ఆదరించడం, పరుషంగా మాట్లాడక పోవడం, సున్నితంగా ప్రవర్తిం చడం, సాధారణ జనజీవన స్రవంతిలో కలుపుకోవడం నేటి సమాజంలో చాలా అవసరం. వారి హక్కుల్ని కాపాడటం, వారితో స్నేహితుల్లా మెలగడం, వారికి అన్ని వసతులు కల్పిం చడం, సాధారణ మనుషులుగా చూడడం, సంఘీభావా న్ని తెలపడంలాంటి కార్యక్రమాలూ మనం చేపట్టాలి.

ఇండియాలో 2.5 మిలియన్ల యల్‌జిబిటి ప్రజలు ఉన్నారని అంచనా. భారత సమాజంలో 'థర్డ్ జెండర్' భావన విస్తృతంగా వినియోగిస్తున్నారు. 2017లో సుప్రీంకోర్టు యల్‌జిబిటివర్గాన్ని గుర్తించడం, 2018లో 'గే సెక్స్'ను చట్టబద్ధం చేయడం, స్వతంత్ర భావనలను వ్యక్తం చేయడానికి అనుమతి నిచ్చింది. భారత యల్‌జిబిటి వర్గం మానసిక, భౌతిక, భావోద్వేగ, ఆర్థిక వివక్షకు గురికావడమే కాకుండా కుటుంబ ఆదరణ, పోలీసుల రక్షణ కూడా కోల్పోవడం విచారకరం. కౌమార దశలోని యువతకు నిర్వహిస్తున్న 'సాథియా' విద్యా పథకంలో భాగంగా స్వలింగ సంపర్కం గూర్చి కూడా భోధించడం జరుగుతున్నది. యల్‌జిబిటి సమూహాలు హింస, నిరుద్యోగం, వివక్ష, కుటుంబం వెలివేయడం, పాఠశాలల్లో వేదింపులు, సమాజంలో చిన్నచూపు లాంటి అసంఖ్యాక సమస్యలతో హోమోఫో బియాకు గురికా వడం అనాదిగా జరుగుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో వారు మానసిక ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కూడా రావచ్చు.అందుకే వారి మానవ హక్కు లను మనం గౌరవించాలి. మానవత్వాన్ని ప్రదర్శించాలి.

-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి,
9949700037

అచ్చేదిన్ కాదు...చచ్చేదిన్!



మూడ్ శోభన్
9949725951

దేశ జాతీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ)ని ఐదు ట్రిలియన్ డాలర్లకు (5 లక్షల కోట్ల డాలర్లు) పెంచి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుతామని ప్రగల్భాలు పలుకుతున్నాడు ప్రధాని నరేంద్రమోడీ. కానీ భారత ప్రజల తలసరి స్థూల ఉత్పత్తిలో 213 దేశాలతో పోలిస్తే 147వ స్థానాన్ని ఆక్రమించింది. అంటే మన దేశం పేదదేశాల్లో ఒకటిగా కొనసాగుతోందని అర్థం. ప్రపంచంలో అత్యధిక పేదలున్న దేశంగా ప్రసిద్ధికెక్కింది. మోడీ మాత్రం తమ పదేండ్ల పాలనలో పేదరికం తగ్గిందని ఉపన్యాసాలతో ఊదరకొడుతున్నారు. పైన పేర్కొన్న గణాంకాలను చూస్తే దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో మనకు అర్థమవుతుంది.

ప్రపంచ అసమానత్వ గణాంకాల ప్రకారం 2022లో దేశ జనాభాలో ధనిక పది శాతం జనాభా జాతీయ ఆదాయంలో 57 శాతాన్ని పొందగా కింది 50 శాతం జనాభా కేవలం 13 శాతాన్ని పొందారు. ఆక్స్‌ఫామ్ ఇండియా లెక్కల ప్రకారం.. 2023లో దేశ ప్రజల్లో ఉన్నత ఒక శాతం జనాభా, 40 శాతం దేశ సంపదను కలిగి ఉన్నారు. ఇదే విధంగా పై పది శాతం జనాభా 77 శాతం దేశ సంపద కలిగి ఉండగా, కింది 50 శాతం జనాభా కేవలం మూడు శాతం కలిగి ఉన్నారు. అధికార "నీటి ఆయోగ్" లెక్కల ప్రకారం చూస్తే దేశ జనాభాలో 32 శాతం పోషకలోపాలతో బాధ పడుతున్నారని తేలింది. 44 శాతం కుటుంబాలు సరైన వంట ఇంధనాన్ని కూడా వాడటం లేదు. అదేవిధంగా 30 శాతం జనాభా సరైన శానిటేషన్ వ్యవస్థ, 41శాతం జనాభాకు సరైన నివాసస్థలం కూడా లేని దుర్భర పరిస్థితి దేశానిది.

ఇక మోడీ చెప్పేది మాత్రం అచ్చేదిన్ అంటూ చేసే అసత్య ప్రచారాలకు అంతేలేదు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ ప్రకారం చూస్తే 14 కోట్ల ఉద్యోగాల కల్పన జరగాలి. 2016-17లో మొత్తం 41.27 కోట్ల జనాభా ఏదో ఒక ఉద్యోగం చేస్తుండగా, 2022-23 నాటికి వీరి సంఖ్య 40.57 కోట్లకు పడిపోయింది. అంటే ఈ ఏడేండ్లలోనే అసలు ఏదో ఒక ఉద్యోగం చేస్తున్న వారి సంఖ్య 70 లక్షలకు పడిపోయింది. దీనికి మోడీ దగ్గర సమాధానముందా?

ఇంకా సామాన్యులైతే మరిన్ని కష్టాల పాలయ్యారు. వినిమయదారుని ధరల సూచిక తాజా ప్రభుత్వ లెక్కల ప్రకారం..జూన్ 24 నుండి జనవరి 2024 మధ్య కాలంలో పాలు, వాటి ఉత్పత్తుల ధరల సూచి 53 శాతం, బియ్యం గోధుమలు లాంటి ఆహార ధాన్యాలు వాటి ఉత్పత్తుల ధరల సూచి 54 శాతం, పప్పులు వాటి ఉత్పత్తుల ధరలు 82 శాతం, వంటనూనెలు 48 శాతం, కూరగాయలు 48 శాతం, మాంసం, చేపలు 73 శాతం, గుడ్లు 77 శాతం, సుగంధ ద్రవ్యాలు 112 శాతం పెరిగాయి. (పైన పెరిగింది ధరల సూచి శాతంగా గమనించగలరు). ఇదే విధంగా ఆరోగ్య ఖర్చులు 71 శాతం, విద్య ఖర్చుల 60 శాతం పెరిగాయి. మొత్తమ్మీద ధరల సూచి 60 శాతానికి పెరిగింది. ఇదే సమయంలో ప్రజాపంపిణీ వ్యవస్థ బలహీనపడింది.కారణం ప్రభుత్వం అనుసరించిన విధానాలు. ఫలితంగా, కోట్లాది పేదలు ఆర్థిక ఇబ్బందుల్ని చవిచూడాల్సి వచ్చింది. వీటికి తోడు, ప్రభుత్వ పన్నుల విధింపు ద్వారా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యుల కష్టాలు మరింత రెట్టింపయ్యాయి. మే 2014 నుండి ఫిబ్రవరి 2024 మధ్య కాలంలో అంతర్జాతీయ ముడిచమురు ధరలు 18 శాతం తగ్గగా, వీటి ఉత్పత్తుల స్థానిక ధరలు మాత్రం పెట్రోల్ 35శాతం, డీజిల్ 62 శాతం పెరిగాయి. ఈ రెండింటి ధరలు లీటరుకు రూ.115 ప్రాంతంలో ఇప్పుడు కొనసాగుతున్నాయి.ట్యాక్స్‌ల రూపంలో 2014-15 నుంచి 2023-24 మొదటి అర్ధ సంవత్సర కాలంలో కేవలం పన్నుల ద్వారా 28.33 లక్షల కోట్ల భారం ప్రజలపై మోపబడింది. ఇందులో దాదాపు 82 శాతం ఎక్సైజ్ డ్యూటీ రూపంలో ఉండటం గమనార్హం. మరి ఇదంతా రాష్ట్రాలకేమైనా వర్తిస్తుందా అంటే అదీ లేదు. వచ్చిన ఆదాయమంతా కూడా కేంద్రానికే పోతుంది. ఇదేకాలంలో వంట గ్యాస్ ధరలు 2014లో సిలిండర్‌కు రూ.410ల నుంచి 2024కు రూ.1100లకు పెరిగింది. కోట్లాది పేదలు, మధ్య తరగతి ప్రజలు పెరిగిన ఖర్చులతో సిలిండర్లు కొనలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల తంతులో భాగంగా మహిళల ఓట్లను పొందడానికి రూ.200 తగ్గించినా పెంచినదాంతో పోలిస్తే ఇప్పుడున్నది అధిక భారమే.



మోడీ పాలనలో వ్యవసాయరంగం పరిస్థితి మరింత దిగజారింది. జాతీయ నేర పరిశోధన బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాల ప్రకారం 2014 నుంచి 2022 మధ్య కాలంలో 100,472 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వీరిలో అత్యధిక శాతం రుణ భారాలతో చనిపోయినవారే. కండ్లముందే ఇంత ఘోరం జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వీరి రుణభారంలో ఒక్క పైసా కూడా తగ్గించలేదు. కానీ, ఇదే సమయంలో మోడీ అప్తమిత్రులైన కొద్దిమంది కార్పొరేట్ యాజమాన్యాలకు (క్రోనీలకు) మాత్రం రూ.15 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను రద్దుచేశాడు. ఈ రుణమాఫీ కంపెనీ పన్నుల తగ్గింపుపై అదనంగా అందించిన ప్రయోజనం. నవంబర్ 2016లో మోడీ నల్లధనాన్ని బయటకు తీసుకువస్తామనే పేరుతో 86 శాతం పెద్దనోట్లను రద్దుచేశాడు. ఫలితంగా, లక్షలాది మంది అవస్థలు పడ్డారు. చాలా పరిశ్రమలు మూతపడ్డాయి. లక్షలాది మందికి ఉపాధి లేకుండా పోయింది. అయితే బ్యాంకులకు మాత్రం 99 శాతం నోట్లు తిరిగి వచ్చాయి. వాస్తవంగా చూస్తే, ఈ పేరుతో అతి సులభంగా బ్లాక్‌మనీనీ వైట్ మనీగా (చట్టబద్ధమైన అదాయంగా) మార్చుకున్నారు పెట్టుబడిదారులు. ఆ తరువాత కాలంలో 2023లో రూ.2వేల నోట్ల సరఫరాను రద్దు చేయడం చూస్తే అసలు ఈ మొత్తం చర్యలో లాభపడ్డది సంపదపోగుపడినవారే.

అదే సమయంలో అమిత్‌షాకు సంబంధించిన అవినీతి మరింత మితిమీరింది. అహ్మదాబాద్ జిల్లా కోపరేటివ్ బ్యాంక్‌కు పెద్దనోట్ల రద్దు చేసిన ఐదు రోజులలో రూ.745 కోట్లకు పైగా డిపాజిట్‌లు చేరాయి. ఇతర ఏ కోపరేటివ్ బ్యాంక్‌కు ఇలా చేరలేదు. ఈ బ్యాంక్‌కు అమిత్‌షా డైరెక్టర్‌గా ఉన్నారు.ఈ ఆర్థిక అవినీతి చర్యలతో పాటు ముఖేష్ అంబానీ కంపెనీకి అనుకూలంగా (రిలయన్స్ ఇండస్ట్రీస్) టెలి కమ్యూనికేషన్ నియమాలు మార్చ బడ్డాయి. దీని ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం కాకముందే దీన్ని అతి పెద్దసంస్థగా గుర్తించి ఆర్థిక సహాయానికి అర్హత ఇవ్వబడిరది. అదేవిధంగా, అదానీ గ్రూప్‌నకు అనుకూలంగా పలు ఆర్థిక నిర్ణయాలు తీసుకో బడ్డాయి. ఈ వివరాలు హిడెన్‌బర్గ్ కంపెనీ రిపోర్టు ద్వారా బయటపడ్డాయి. అయినా, మోడీ ప్రభుత్వం మద్దతుతో ఈ కంపెనీ మూడు పువ్వులు ఆరుకా యలుగా సాగుతోంది. అదానీ, అంబానీ గ్రూపులు ఆర్థిక అంశాలలో విచారణలో ఉన్నప్పటికీ వీటి యాజమాన్యలపై ఎటువంటి చర్యల్లేవు. ఇక విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, మేహుల్ చోక్సిలాంటి ఆర్థిక నేరాలను ఎదుర్కొం టున్నవారు దేశాలను విడిచి వెళ్లిపోయారు. వీరు రూ.వేలకోట్లు బాకీలను బ్యాంకులకు ఎగ్గొట్టారు. వీరి బాకీలను ఎవరు తీరుస్తారు? ప్రభుత్వం ప్రజల మీద అదనపు భారాలు మోపేకదా వసూలు చేసేది!ఈ విషయా లన్నీ ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరమున్నది.

> మోడీ పాలనలో వ్యవసాయరంగం పరిస్థితి మరింత దిగజారింది. జాతీయ నేర పరిశోధన బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాల ప్రకారం 2014 నుంచి 2022 మధ్య కాలంలో 100,472 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వీరిలో అత్యధిక శాతం రుణ భారాలతో చనిపోయిన వారే. కండ్లముందే ఇంత ఘోరం జరుగుతున్న ప్పటికీ కేంద్ర ప్రభుత్వం వీరి రుణభారంలో ఒక్క పైసా కూడా తగ్గించలేదు. కానీ, ఇదే సమయంలో మోడీ అప్తమిత్రులైన కొద్దిమంది కార్పొరేట్ యాజమాన్యాలకు (క్రోనీలకు) మాత్రం రూ.15 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను రద్దుచేశాడు. ఈ రుణమాఫీ కంపెనీ పన్నుల తగ్గింపుపై అదనంగా అందించిన ప్రయోజనం.

చట్టం రూపంలో కొనసాగిన ఎన్నికల బాండ్ల అవినీతిలో లాభపడింది బీజేపీనే. ఈ చట్టాన్ని రద్దు చేయాలని సీపీఐ(ఎం)తో సహా పలువురు సుప్రీం కోర్టును ఆశ్రయించగా అంశాన్ని కోర్టు సీరియెస్‌గా పరిగణించింది. విచారణ చేపట్టిన ధర్మాసనం ఎన్నికల బాండ్లు చట్టవిరుద్ధమని పేర్కొంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల బాండ్ల వివరాలను ఎలక్షన్ కమిషన్ ద్వారా తెలిపింది. ఈ వివరాల ప్రకారం మొత్తంలో యాభై శాతం అంటే ఒక్క బీజేపీయే రూ. 8,851.8 కోట్లను ఎన్నికల బాండ్ల రూపంలో అవినీతికి పాల్పడింది. అధికార పార్టీ కార్పొరేట్ కంపెనీలకు వివిధ రూపాల్లో అందించిన ఆర్థిక ప్రయోజనాలనుగాను లేదా రైడింగ్‌లకు పాల్పడి కంపెనీలను బెదిరిం చడంతో ప్రభుత్వంతో సఖ్యత కోసం ఈ మొత్తాన్ని బీజేపీకి అందించిందన్న విషయం బహిర్గతమైంది. ఇలా అన్ని రంగాలను బలహీనపరిచి తాము అనుకున్న వారి ప్రయోజనాలు నెరవేర్చి తమ పాలన భేష్ అనిపించుకునే బీజేపీ కపట నాటకాన్ని ఇప్పటికైనా దేశ ప్రజలు గ్రహించాలి. ఆ పార్టీ అనుస రించే ధోరణులు భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య విలువలకు ప్రమాద ఘంటికలన్న సంగతి మరవకూడదు. ఈ నేపథ్యంలో జాగరుకతతో వ్యవహరించి మతతత్వ పార్టీ నుంచి దేశాన్ని కాపాడుకునేందుకు లౌకిక కూటమికి మద్దతివ్వాలి.

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి (2023 డిసెంబర్) ఇప్పటి వరకు కొత్తగా ఎలాంటి ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకోలేదు. ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ వంటి నిర్ణయాలను మాత్రమే అమల్లోకి తెచ్చింది. అదే సమయంలో రాష్ట్రంలో మార్చి 15 నుంచి ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది. కాంగ్రెస్ సర్కారు కేవలం వంద రోజులు మాత్రమే పూర్తి యాక్షన్‌లో పనిచేసింది. ఆ తర్వాతి నుంచి పరిపాలన ఎన్నికల కమిషన్ పరిధిలోకి వెళ్లింది. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన బకాయిలు సహా అన్నీ పెండింగ్‌లో పడ్డాయి. కేవలం రోజువారీ సాధారణ ఖర్చుల్ని మాత్రమే ప్రభుత్వం చేస్తున్నది. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చిన మార్చి నెల నుంచి రాష్ట్ర ఖజానా ద్వారా అత్యధికంగా అయిన ఖర్చు ప్రభుత్వ పెన్షనర్లు, ఉద్యోగుల జీతభత్యాలే! ఈ ఖర్చు నెలకు దాదాపు రూ.3,800 కోట్ల వరకు ఉంది. అదే సందర్భంలో సర్కారుకు వస్తున్న నెలవారీ సగటు ఆదాయం దాదాపు రూ.11,500 కోట్లుగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2023 డిసెంబర్‌లో రాష్ట్ర ఆదాయం రూ.12,609 కోట్లు కాగా, 2024

ఇదీ లెక్క!

జనవరిలో రూ.10,748 కోట్లు, ఫిబ్రవరిలో రూ.13,703 కోట్లు వచ్చింది. ఫిబ్రవరితో పోల్చి చూసినప్పుడు మార్చి నెల ఆదాయం 12 శాతం పెరిగింది. జీఎస్టీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ వాటాకు వచ్చిన ఆదాయం ఫిబ్రవరిలో రూ.4,446 కోట్లు కాగా, మార్చి నెలలో ఈ ఆదాయం రూ.5,399 కోట్లకు (12 శాతం) పెరిగినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో మార్చి నెల నుంచి మే నెల వరకు లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. దానితో పాటే నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఈనెల 27న పోలింగ్ జరగనుంది. దీనితో ఈనెలాఖరు వరకు ఎలక్షన్ కోడ్ వర్తిస్తుంది. జూన్ 4వ తేదీ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెల్లడి అవుతాయి. ఆ మరుసటి రోజే (జూన్ 5) ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వస్తాయి. జూన్ రెండో వారంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తుంది. జులై రెండో వారానికి స్థానిక ఎన్నికల పర్వం ముగుస్తుంది. అంటే మార్చి నెల నుంచి జులై వరకు వరుసగా రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో అదనపు ఖర్చులు ఏమీ లేనందున ప్రభుత్వ ఖజానాలో దాదాపు రూ.38వేల కోట్లకు పైగా సొమ్ము ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అంచనా వేసి చెప్పినట్టు సమాచారం. ఆగస్టు 15 నుంచి అక్టోబర్ నెలాఖరు వరకు రైతు రుణమాఫీని విడతలవారీగా చేయాలని నిర్ణయించారు. తొలుత ఆరోహణ క్రమంలో (పై నుంచి కిందికి) రూ.2 లక్షలు రుణం తీసుకున్న రైతులకు మాఫీ చేయాలని భావిస్తున్నారు. రూ.2 లక్షల వరకు రుణం తీసుకున్న వారి సంఖ్య తక్కువగా ఉండటం, సొమ్ము ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వంపై వడ్డీభారం తప్పుతుందనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. మార్చి నెల నుంచి రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత మే నెలలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయం కొంత తగ్గింది. ఎన్నికల నేపథ్యంలో పోలీసుల తనిఖీలు, నగదు స్వాధీనం వంటి పలు కారణాలతో ఈ పరిస్థితి ఏర్పడింది. అదే సమయంలో ఆబ్కారీ శాఖ ఆదాయం మూడింతలు పెరగడం గమనార్హం. దీనితో రాష్ట్ర ఖజానా కాసుల గలగలతో నిండుగానే ఉందని ట్రెజరీ వర్గాలు చెప్తున్నాయి. ఐదు నెలల ఎలక్షన్ కోడ్ కాలాన్ని, వచ్చే ఆదాయం, చేసే ఖర్చుల్ని దృష్టిలో ఉంచుకొని, మిగులు ఆదాయం ఉంటుందనే భరోసాతోనే సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు 15న రైతు రుణమాఫీ చేస్తానని దేవుళ్లపై ఒట్లేసి చెప్తుండటం గమనార్హం!!

కుక్క ఇంట్లోకి వచ్చిందని యజమాని కుటుంబంపై దాడి..!

- ఐదుగురు అరెస్ట్

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

పెంపుడు కుక్క తమ ఇంట్లోకి వచ్చిందని దాని యజమాని కుటుంబంపై కొందరు దాడి చేశారు. ఈ ఘటనలో ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని మధురానాగర్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రహమత్ నగర్‌లో శ్రీనాథ్ అనే వ్యక్తి కుక్కను పెంచుకుంటున్నాడు. ఆ కుక్క ఓ రోజు అదే కాలనీలో నివసించే ధనుంజయ్ ఇంట్లోకి వెళ్లింది. దాంతో శ్రీనాథ్, ధనుంజయ్ మధ్య గొడవ జరిగింది. బుధవారం కుక్కను తీసుకొని వాకింగ్ వెళ్లిన శ్రీనాథ్‌పై ధనుంజయ్ తన స్నేహితులతో కలిసి ఇనుపరాడ్లతో దాడి చేశాడు. అలాగే కుక్కపై కూడా కర్రలతో దాడి చేశాడు. అడ్డు వచ్చిన శ్రీనాథ్ భార్యపై కూడా దాడికి పాల్పడ్డాడు. గాయపడిన కుటుంబ సభ్యులు జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. శ్రీనాథ్ సోదరుడు ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు దర్యాప్తు చేశారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

POKARNA LIMITED

1st Floor, Surya Towers, 105, S.P. Road, Secunderabad – 500 003. CIN: L14102TG1991PLC013299
Email : contact@pokarna.com, website : www.pokarna.com Tel: 040-2789 7722, 2784 2182, Fax: 040-2784 2121

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో, షేర్‌డేటా ఒక్కింటికి మినహా)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	
		31.03.2024 (ఆడిట్‌చేసినవి)	31.12.2023 (ఆడిట్ చేయనివి)	31.03.2023 (ఆడిట్‌చేసినవి)	31.03.2024 (ఆడిట్‌చేసినవి)	31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్‌ల నుండి పూర్తి ఆదాయం	16438.33	16664.68	16476.08	69913.12	73648.19
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	2373.09	3595.36	1367.03	13961.99	9315.31
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	2373.09	3595.36	1367.03	13961.99	9315.31
4	కాలవ్యవధి కొరకు కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి నికర లాభం/(నష్టం)	1641.66	2306.54	1103.93	9135.74	6808.39
5	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)	1551.12	2123.23	1068.86	8736.26	6581.09
6	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	1523.73	2136.05	1053.85	8703.51	6611.19
7	ఈక్విటీ వాటా మూలధనం	620.08	620.08	620.08	620.08	620.08
8	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	58612.41	50094.93
9	వాటాఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న ఆపరేషన్ల కొరకు) (రూ.2/- చొప్పున) (వార్షికంకానిది) (ఎ) బేసిక్: (బి) డైల్యూటెడ్:	5.30 5.30	7.44 7.44	3.56 3.56	29.47 29.47	21.96 21.96
10	వాటాఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ.2/- చొప్పున) (వార్షికంకానిది) (ఎ) బేసిక్: (బి) డైల్యూటెడ్:	5.00 5.00	6.85 6.85	3.45 3.45	28.18 28.18	21.23 21.23

రెగ్యులేషన్ 47(1)(బి)ను అనుసరించి కంపెనీ యొక్క స్టాండ్‌అలోన్ ఆర్థిక సమాచారం:- (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	
		31.03.2024 (ఆడిట్‌చేసినవి)	31.12.2023 (ఆడిట్ చేయనివి)	31.03.2023 (ఆడిట్‌చేసినవి)	31.03.2024 (ఆడిట్‌చేసినవి)	31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	653.83	793.42	1867.94	4560.74	6093.97
2	పన్నుకు ముందు లాభం	(373.49)	(319.98)	300.66	(569.67)	204.42
3	పన్ను తరువాత లాభం	(341.90)	(359.97)	255.97	(674.00)	74.45

31.03.2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్స్, నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ ఆఫ్ ఇండియా మరియు బాంబే స్టాక్ ఎక్చేంజ్ లిమిటెడ్: www.pokarna.com, www.nseindia.com and www.bseindia.com నందు చూడవచ్చును.

గమనిక:

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజీలతో దాఖలు చేయబడిన ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క పూర్తి వివరాలు సంబంధిత కంపెనీ, నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మరియు బాంబే స్టాక్ ఎక్చేంజ్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్స్: www.pokarna.com, www.nseindia.com and www.bseindia.com పై వరుసగా అందుబాటులో ఉంటాయి.

STANZA Sameness Deleted | 25 (India's No.1 Granite Company) | Quantra Natural Quartz surfaces from Pokarna

ప్రదేశం : సికింద్రాబాద్
తేది: 16 మే, 2024

సం/-
గౌతమ్ చంద్ జైన్
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00004775

పల్నాడు, అనంతపురం ఎస్పీలపై సస్పెన్షన్ వేటు..

- మరికొందరిపైనా ఈసీ కొరడా




న్యూఢిల్లీ: ఏపీలో పోలింగ్ రోజు, ఆ తర్వాత చెలరేగిన హింసపై కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీతో భేటీ తర్వాత అసహనం వ్యక్తం చేస్తూ మూడు జిల్లాలకు చెందిన కీలక ఉన్నతాధికారులపై కొరడా ఝుళిపించింది. పల్నాడు, అనంతపురం జిల్లా ఎస్పీలపై సస్పెన్షన్ వేటు వేసిన ఈసీ.. ఇద్దరినీ వెంటనే విధుల్లోంచి తప్పించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్, డీజీపీలను ఆదేశించింది. అలాగే, పల్నాడు జిల్లా కలెక్టర్, తిరుపతి ఎస్పీలను బదిలీ చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలకు ఆదేశించింది. ఈ మూడు జిల్లాల్లో మొత్తం 12మంది సబార్డినేట్ పోలీస్ అధికారులపై సస్పెన్షన్ వేటు వేసిన ఈసీ.. వారిపై శాఖాపరమైన చర్యలకూ ఆదేశించింది.

పోలింగ్ జరిగిన మే 13న పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా హింస చెలరేగిందని.. దీన్ని నియంత్రించడంలో అధికారులు పూర్తిగా విఫలమైనట్లు భావించినట్టు ఈసీ తెలిపింది. సీఎస్, డీజీపీతో గురువారం భేటీ అనంతరం కేంద్ర ఎన్నికల సంఘంలోని ముగ్గురు కమిషనర్లు సమావేశమై.. ఏపీలో జరిగిన హింసాత్మక ఘటనలపై తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్ర యంత్రాంగం పూర్తిగా విఫలమైందనే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. బాధ్యులైన అధికారులపై చర్యలు చేపట్టాలని సీఎస్, డీజీపీలకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ఎలాంటి హింస చెలరేగకుండా చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతమైతే మరింత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించింది.

రాష్ట్రంలో హింసపై ప్రతి కేసును ప్రత్యేకంగా తీసుకోవాలన్న ఈసీ.. ప్రతి కేసుపై సిట్ ఏర్పాటు చేసి రెండు రోజుల్లో నివేదించాలని ఆదేశించింది. ఎఫ్ఐఆర్‌లు పెట్టి ఐపీసీ, అన్ని సెక్షన్ల కింద కేసులుపెట్టాలని ఆదేశించింది. రాష్ట్రంలో ఓట్ల లెక్కింపు పూర్తయిన 15 రోజుల తర్వాత కూడా 25 కంపెనీల సీఏపీఎఫ్ బలగాలను కొనసాగించాలని కేంద్ర హోంశాఖను ఆదేశించింది. పోలింగ్ అనంతర హింసపై కఠినంగా ఉండాలని సీఎస్, డీజీపీలకు ఆదేశాలు జారీచేసింది.

నెలాఖరులోగా కార్మికులకు బాండు డబ్బులు



- టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హామీ
- 16 అంశాలపై ఎండీకి ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ వినతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌ఆర్టీసీ కార్మికులకు సంబంధించి ఈ నెలాఖరులోగా బాండు డబ్బులు చెల్లిస్తామని టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రతినిధుల బృందానికి హామీ ఇచ్చారు. బుధవారం టీఎస్‌ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మహమూద్ ఆధ్వర్యంలో నాయకులు అబ్రహం కె.సురేందర్, వెంకటగిరి, కల్పన, జయ శ్రీ, ఎండీ హాఫీజ్ ఖాన్ తదితరులు ఎండీ సజ్జనార్‌ను కలిశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలకు సంబంధించి 16 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ మహమూద్ మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం కింద జీరో టికెట్ జారీ, ఇతర సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో యూనియన్ ఎన్నికలు నిర్వహించి ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీని గుర్తించాలని కోరారు. దీనిపై ఎండీ సజ్జనార్ స్పందిస్తూ.. జీరో టికెట్ జారీ.., కండక్టర్లపై కేసులు అవ్వకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహాలక్ష్మి కార్డులు జారీ చేసే ప్రతిపాదన ఉందని, కార్మికులకు తార్నాక ఆస్పత్రిలో మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. డ్రైవర్, కండక్టర్, మెకానిక్ కేటగిరిలో ప్రమోషన్స్, వెల్ఫేర్ కమిటీల రద్దు ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎండీ హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, జూనియర్ అసిస్టెంట్ పరీక్ష రాసిన కండక్టర్లకు ప్రమోషన్లపై ఎండీ సుముఖత వ్యక్తం చేసినట్టు తెలిపారు.

pnb Housing Finance Limited

రిజిస్టర్డు ఆఫీసు: 9వ అంతస్తు, అంత్రిక్ష భవన్, 22, కె జి మార్గ్, న్యూ ఢిల్లీ-110001
Phones:- 011-23357171, 23357172, 23705414, Website: www.pnbhousing.com
కూకట్‌పల్లి బ్రాంచ్: పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఎంసిహెచ్ నెం.15-24-173, రోడ్ నెం.1, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072

తేదినాటికి సవరించిన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ (1)తో చదవగల సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మేము, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (ఇకమీదట "చట్టం"గా పేర్కొనబడును) యొక్క చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ పేర్కొనబడును) జారీచేసింది. వాయిదాలు/ వడ్డీని చెల్లించని కారణంగా ఆర్‌బిఐ/ నేషనల్ హౌసింగ్ బ్యాంక్ గైడ్‌లైన్స్ ప్రకారం నాన్-పర్ఫార్మింగ్ (ఎన్‌పిఏ) అసెట్స్‌గా మీ ఖాతా వర్గీకరించబడినందున దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/ హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండ్ నోటీసు జారీచేయబడినది. వాటి విషయాలలో అసలు వాయిదాలు, వడ్డీని చెల్లించుటలో మీరు డిఫాల్ట్ అయినారు. తదుపరిగా, కారణాలతో, మీరు డిమాండ్ నోటీసును స్వీకరించుటలో తప్పించుకుంటున్నందున సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద కూడా డిమాండ్ నోటీసును ఈ ప్రచురణ చేస్తున్నాం. తాజా వడ్డీ మరియు చార్జీలతోపాటుగా పై పేర్కొన్న మొత్తాలను ఈ డిమాండ్ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల వ్యవధిలోపు పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ వారికి చెల్లించుటకు మిమ్మల్ని కోరుతున్నాం. విఫలం చెందితే రుణగ్రహీతలు/ హామీదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనంలోకి తీసుకొనుటతోసహా సెక్యూర్డు అసెట్స్ యొక్క అన్ని లేదా ఏదేని ఒక లేదా మరిన్నింటిపై సదరు చట్టం సెక్షన్ 13(4) యొక్క నియమాలతో అన్ని లేదా ఏదేని అవసరమైన చర్య/ చర్యలు పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ చేపట్టును. పబ్లిక్ లేదా ప్రైవేట్ ట్రీటీ నుండి టెండరు, బహిరంగ వేలం ద్వారా, కొటేషన్లు ఆహ్వానించుట ద్వారా సెక్యూర్డు అసెట్స్ అమ్మకం నోటీసు ప్రచురణ తేది నాటికి మాత్రమే పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్‌చే వెచ్చించిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా బాకీపడిన పూర్తి బకాయిలను మీ టెండరు/ చెల్లించుటకు కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాల క్రింద మీ శ్రద్ధను ఆహ్వానిస్తున్నారు. పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్‌చే వెచ్చించిన ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా బాకీపడిన బకాయిల పూర్తి మొత్తాలను పబ్లిక్ లేదా ప్రైవేట్ ట్రీటీ ద్వారా నుండి బహిరంగ వేలం, కొటేషన్లు, టెండర్లు ఆహ్వానించుట ద్వారా సెక్యూర్డు అస్తుల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా చెల్లించనట్లయితే, ఆ తరువాత సెక్యూర్డు అస్తుల విమోచనానికి మీకు అధికారం ఉండదని దయచేసి గమనించగలరు. తదుపరిగా, పై పేర్కొన్న సెక్యూర్డు అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఏదేని రూపంలో బదిలీచేయుట నుండి సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధించబడినారు.

క్ర. సం.	రుణ ఖాతా నెం.లు	రుణగ్రహీత మరియు సహా-రుణగ్రహీత(ల) పేరు/	హామీదారుల పేరు & చిరునామా	ఆస్తులు తాకట్టుపెట్టినవి	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి బాకీపడిన మొత్తం
1.	NHL/HYDK/ 0520/792373 కూకట్‌పల్లి	శ్రీ కందుల ప్రసన్న సాయిరఘువీర్, తండ్రి గోపాల కృష్ణ కందుల & శ్రీమతి కందుల స్వర్ణలత, తండ్రి కంటె పాపా రావు, ఫ్లాట్ సి, 1వ అంతస్తు, డి.నెం.2 29/3, హైడ్‌అవే అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం.4, హబ్సిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500007. శ్రీ. కందుల ప్రసన్న సాయి రఘువీర్, తండ్రి గోపాల కృష్ణ కందుల, ఫోర్చ్యూన ఇంటిటెక్ మరియు ప్రొక్యూర్‌లీస్, ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 2వ అంతస్తు 105, అభియానా అపార్ట్‌మెంట్స్ అక్‌ఎంక్ లేన్, ఝర్సుగూడ, ఒడిషా-768204. మెసర్స్ ఫోర్చ్యూన ఇంటిటెక్ & ప్రొక్యూర్‌లీస్, ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 2వఅంతస్తు 105, అభియానాఅపార్ట్‌మెంట్స్ అక్‌ఎంక్ లేన్, ఝర్సుగూడ, ఒడిషా-7682 04. శ్రీమతి కాడిమళ్ల ఉమా భర్త సుబ్బారావు, ఇ.నెం.2-349, బాలాజీ నగర్, రమణయ్యపేట, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533005.	వర్తించదు	తాకట్టుపెట్టిన ఆస్తి(లు): ఆస్తి-1: రాజ్ భవన్ రోడ్, ఖైరతాబాద్, హైదరాబాద్‌లోని మున్సిపల్ నెం.6-2-953/ఏ & 6-2-953/బిగల అవరణలో (2220.9225చ.గ.లకుగాను) 15.65చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటుగా (ఉమ్మడి ఏరియా& బాల్కనీలతో కలిపి) 470చ.అ.ల విస్తీర్ణపు "క్రిష్ణ ప్లాజా"లోని మొదటి అంతస్తులో ఆఫీస్ అవరణ నెం.103 (ఆఫీస్ ఎంసిహెచ్ నెం.6-2-953/ఏ/103) (పిటిఐఎన్ నెం.1100603459) మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 104తో ఉమ్మడి గోడ, దక్షిణం: 102తో ఉమ్మడి గోడ, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై. ఆస్తి-2: రాజ్ భవన్ రోడ్, ఖైరతాబాద్, హైదరాబాద్‌లోని మున్సిపల్ నెం.6-2-953/ఏ & 6-2-953/బిగల అవరణలో (2220.9225చ.గ.లకుగాను) 17.18 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటుగా (ఉమ్మడి ఏరియా& బాల్కనీలతో కలిపి) 516చ.అ.ల విస్తీర్ణపు "క్రిష్ణ ప్లాజా"లోని మొదటి అంతస్తులో ఆఫీస్ అవరణ నెం.104 (ఆఫీస్ ఎంసిహెచ్ నెం.6-2-953/ఏ/103) (పిటిఐఎన్ నెం.1100603120) మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఆఫీస్ నెం.105, దక్షిణం: ఆఫీస్ నెం.103తో ఉమ్మడి గోడ, తూర్పు: ఆఫీస్ నం.108, పడమర: ఓపెన్ టు స్కై. ఆస్తి-3: రాజ్ భవన్ రోడ్, ఖైరతాబాద్, హైదరాబాద్‌లోని మున్సిపల్ నెం.6-2-953/ఏ & 6-2-953/బిగల అవరణలో (2220.9225చ.గ.లకుగాను) 17.28 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటుగా (ఉమ్మడి ఏరియా& బాల్కనీలతో కలిపి) 519చ.అ.ల విస్తీర్ణపు "క్రిష్ణ ప్లాజా"లోని మొదటి అంతస్తులో ఆఫీస్ అవరణ నెం.105(ఆఫీస్ ఎంసిహెచ్ నెం.6-2-953/ఏ/104, 105& 108) (పిటిఐఎన్ నెం.1100603120) మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: పై అంతస్తుకు మెట్లకు దారి, దక్షిణం: ఆఫీస్ నెం.104, తూర్పు: ఆఫీస్ నం.108, పడమర: ఓపెన్ టు స్కై. ఆస్తి-4: రాజ్ భవన్ రోడ్, ఖైరతాబాద్, హైదరాబాద్‌లోని మున్సిపల్ నెం.6-2-953/ఏ & 6-2-953/బిగల అవరణలో (2220.9225చ.గ.లకుగాను) 27.94 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటుగా (ఉమ్మడి ఏరియా& బాల్కనీలతో కలిపి) 839 చ.అ.ల విస్తీర్ణపు "క్రిష్ణ ప్లాజా"లోని మొదటి అంతస్తులో ఆఫీస్ అవరణ నెం.107 (ఆఫీస్ ఎంసిహెచ్ నెం.6-2-953/ఏ/106 ఏ 107) (పిటిఐఎన్ నెం.1100603119) మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: పై అంతస్తుకు మెట్లకు దారి, తూర్పు: ఆఫీస్ నం.107, పడమర: ఓపెన్ టు స్కై ఆస్తి-5: రాజ్ భవన్ రోడ్, ఖైరతాబాద్, హైదరాబాద్‌లోని మున్సిపల్ నెం.6-2-953/ఏ & 6-2-953/బి గల అవరణలో (2220.9225చ.గ.లకుగాను) 27.97 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటుగా (ఉమ్మడి ఏరియా& బాల్కనీలతో కలిపి) 840 చ.అ.ల విస్తీర్ణపు "క్రిష్ణ ప్లాజా"లోని మొదటి అంతస్తులో ఆఫీస్ అవరణ నెం.108(ఆఫీస్ ఎంసిహెచ్ నెం.6-2-953/ఏ/106 &107) (పిటిఐఎన్ నెం.1100603119) మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఆఫీస్ నెం.108, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఆఫీస్ నెం.106. ఆస్తి-6: రాజ్ భవన్ రోడ్, ఖైరతాబాద్, హైదరాబాద్‌లోని మున్సిపల్ నెం.6-2-953/ఏ & 6-2-953/బి గల అవరణలో (2220.9225చ.గ.లకుగాను) 28.44 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటుగా (ఉమ్మడి ఏరియా& బాల్కనీలతో కలిపి) 854 చ.అ.ల విస్తీర్ణపు "క్రిష్ణ ప్లాజా"లోని మొదటి అంతస్తులో ఆఫీస్ అవరణ నెం.108(ఆఫీస్ ఎంసిహెచ్ నెం.6-2-953/ఏ/104 105ఏ & 108) (పిటిఐఎన్ నెం.1100603120) మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఆఫీస్ నెం.107, దక్షిణం: లిఫ్ట్& డక్ట్, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఆఫీస్ నెం.లు 104ఏ 105.	02.05.2024	తేది 02-05-2024 నాటికి బకాయిలు రూ. 3,09,47,205/- (రూపాయలు మూడు కోట్ల తొమ్మిది లక్షల నలభై ఏడు వేల రెండు వందల ఐదు రూపాయలు మాత్రమే)

ప్రదేశం: హైదరాబాద్, తేది: 17-05-2024. సం/- (అధీకృత అధికారి), పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

ప్రబీర్ పుర్కాయస్థ విడుదల పట్ల ఫెడరేషన్ హర్షం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఉపా కేసులో అక్రమంగా అరెస్ట్ చేసిన న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకులు, ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్‌పుర్కాయస్థను సుప్రీంకోర్టు బెయిల్‌పై విడుదల చేయడం పట్ల పలు జర్నలిస్టు సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. సరైన ఆధారాలు లేకుండా ప్రబీర్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని సంఘాలు తప్పుబట్టాయి. చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ తప్పుడు ఆరోపణలు చేసి జైలుకు పంపారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షులు పి.ఆనందం ఖండించారు. ప్రబీర్ కస్టడీ చట్టవిరుద్ధమనీ, అరెస్ట్‌కు కారణాలు చూపుతూ రిమాండ్ రిపోర్టును ఆయనకు అందజేయడంలో ఢిల్లీ పోలీసులు విఫలమయ్యారని చెప్పడం స్వాగతించదగ్గ పరిణామమని వ్యాఖ్యానించారు. ప్రబీర్‌ను అరెస్ట్ చేయడం, రిమాండ్ చేయడం చట్టం దృష్టిలో చెల్లుబాటు కావని కోర్టు వ్యాఖ్యానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అక్రమ కేసుల పేరుతో మీడియాను, జర్నలిస్టులను బెదిరించాలను కోవడం కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామ్య విధానాలకు నిదర్శనమని వివరించారు. రాసిన, ప్రసారం చేసిన కథనాల పట్ల ఏవైనా అభ్యంతరాలు ఉంటే ప్రెస్‌కౌన్సిల్‌లో ఫిర్యాదు చేయాలి తప్ప, అక్రమ కేసులు పెట్టి జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేయాలనుకోవడం అవివేకమని చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ పోలీసులు గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈమేరకు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

Krishna Institute of Medical Sciences Limited

Corporate Identity Number: L55101TG1973PLC040558
Registered office: 1-8-31/1, Minister Road, Secunderabad - 500003,Telangana, India
Website: www.kimshospitals.com, Email: cs@kimshospitals.com, Tel: 040 7122 5000

KIMS HOSPITALS™

STATEMENT OF AUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31 MARCH 2024

(Rupees in Millions)

S.No.	Particulars	Standalone					Consolidated				
		Quarter Ended			Year Ended		Quarter Ended			Year Ended	
		31-Mar-24 (Audited)	31-Dec-23 (Unaudited)	31-Mar-23 (Audited)	31-Mar-24 (Audited)	31-Mar-23 (Audited)	31-Mar-24 (Audited)	31-Dec-23 (Unaudited)	31-Mar-23 (Audited)	31-Mar-24 (Audited)	31-Mar-23 (Audited)
1	Total Income	3,087.44	3,062.90	2,983.24	12,375.86	11,555.20	6,376.04	6,090.91	5,808.13	25,112.00	22,235.50
2	Net profit (Before tax and Exceptional items)	674.68	777.07	979.65	3,181.71	3,373.33	1,001.20	1,025.73	1,272.69	4,599.08	4,700.78
3	Net profit before tax (after Exceptional items)	674.68	777.07	979.65	3,181.71	3,373.33	999.94	1,024.50	1,272.69	4,596.37	4,849.07
4	Net profit after tax (after tax and Exceptional items)	481.94	583.55	746.97	2,353.41	2,524.89	714.92	765.51	986.73	3,360.07	3,658.13
5	Total comprehensive income for the year (Comprising income for the year (after tax) and other comprehensive income(after tax)	478.60	585.50	748.30	2,355.92	2,533.12	712.23	767.81	989.62	3,363.33	3,666.64
6	Equity share capital (Face value of Rs. 10/- each)	800.28	800.28	800.28	800.28	800.28	800.28	800.28	800.28	800.28	800.28
7	Reserves (excluding revaluation reserve)	17,864.23	17,385.63	15,508.31	17,864.23	15,508.31	17,483.29	17,285.32	15,895.10	17,483.29	15,895.10
8	Earnings per share (Face value of Rs.10/- Each): (not annualised) (i) Basis (in Rs.) (ii) Diluted (in Rs.)	6.02 6.02	7.29 7.29	9.33 9.33	29.41 29.41	31.55 31.55	8.18 8.18	8.98 8.98	11.65 11.65	38.75 38.75	42.03 42.03

Note:
1) The above is an extract of detailed Audited Financial Results filed with Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations 2015. The full format of the Financial Results for the quarter and year ended 31.03.2024 are available on Stock Exchange(s) website www.bseindia.com, www.nseindia.com and on Compnany's website at www.kimshospitals.com.
2) The above results of the Company have been reviewed by the audit committee and approved by the Board of Directors at their meeting held on 16.05.2024.

Place: Hyderabad
Date: 16 May 2024

By Order of the Board
For Krishna Institute of Medical Sciences Limited
Dr. B. Bhaskara Rao
Chairman & Managing Director
DIN: 00008985

టీఎస్ బదులు టీజీ

- రిజిస్ట్రేషన్ కోడ్ మార్పు
- గెజిట్ నోటిఫికేషన్ జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లపై రాష్ట్ర కోడ్‌గా ఉన్న 'టీఎస్' స్థానంలో 'టీజీ'ని అమలు చేయాలని పేర్కొంటూ గురువారం కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వ ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ ప్రచురించిన ఈ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఇక నుండి తెలంగాణ రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లపై టీఎస్ స్థానంలో రాష్ట్ర కోడ్‌ను టీజీ పేరుతో ఉండే విధంగా రిజిస్ట్రేషన్లు చేయాలని పేర్కొన్నారు. నోటిఫికేషన్ ప్రకారం, సీరియల్ నంబర్ 29 -ఏ, టీఎస్ కింద రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కోసం వాహనాలపై రిజిస్ట్రేషన్ గుర్తు టీజీగా సవరించి గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేశారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గవర్నర్‌పేట బ్రాంచి - 01451
డి.నెం. 27-18-85, హోటల్ రాజ్‌టవర్స్ దగ్గర కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ - 520002

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు / కో-అప్లికెంట్స్ / తనఖాదారులు : శ్రీ కర్లపాలెం రవి కిరణ్ (ఋణగ్రహీత), తండ్రి : రామకృష్ణ, డి.నెం. 1-2-107-31, మారుతీనగర్, కొత్తపేట, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 500036.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియావారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది. 30-01-2024 ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది. 18-04-2024న అధీకృత అధికారి సూచనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది. 30-01-2024 నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లింపు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

శ్రీ కర్లపాలెం రవికిరణ్ గారి పేరిట ఆంధ్రప్రదేశ్, విజయవాడ, నున్న, పవర్ గ్రిడ్ దగ్గర, గుణదల రోడ్డు, ఆర్.ఎస్.నెం. 722/2ఎ వద్ద మహేశ్వరి హైట్స్ అపార్ట్మెంట నందు రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 302కి చెందిన నివాస ఫ్లాట్. హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం. 301, దక్షిణం : శూన్యాకాశము, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : శూన్యాకాశము

రిజర్వుధర : రూ. 20,35,000/- ఇ.యం.డి. : రూ. 2,03,500/-

తేది : 10-05-2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వడ్లకు బోనస్ వర్తింపజేయాలి

- తడిసిన ధాన్యాన్ని కొనాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అన్ని రకాల వడ్లకు బోనస్ వర్తింపచేయాలనీ, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సన్న బియ్యం పండించే రైతులకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నట్టు వార్తలొస్తున్నాయని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురౌతున్నదని పేర్కొన్నారు. గురువారం కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసిందనీ, రైతులు తల్లడిల్లిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న ఐదు రోజులు భారీ వర్షాలుంటాయంటూ వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నదని తెలిపారు. అందువల్ల రైతులు మరింత నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని సూచించారు. రాష్ట్రంలో పండించే ధాన్యంలో 20 శాతం మాత్రమే సన్నబియ్యం పండించే రైతులు, 80 శాతం దొడ్డు బియ్యం పండించే రైతులున్నారని వివరించారు. వాళ్ల అత్యధికులు సన్న, చిన్నకారు రైతులేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో క్వింటాల్ వడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తామంటూ వాగ్దానం చేసిందని గుర్తు చేశారు. సన్న బియ్యం లేదా దొడ్డు బియ్యం గురించి ప్రస్తావించలేదని తెలిపారు. ఇపుడు సన్న బియ్యం పండించే రైతులకు మాత్రమే బోనస్ వర్తిస్తుందనే వార్తలు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. అన్ని రకాల వడ్లు పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ యాసంగి పంటకు బోనస్ చెల్లింపును వర్తింపచేయాలని సూచించారు. రైతుల్లో ఉన్న ఆందోళనను తొలగించడం కోసం ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతుల్లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న వర్షాలకు మరింత తడిసి పోకుండా తగు ఏర్పాట్లు చేసి, తక్షణమే కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు.

మందులన్నీ.. నేలపాలు !

- రోగులకు సక్రమంగా ఇవ్వకపోవడంతో ముగిసిన గడువు
- ఎవరూ చూడకుండా కాల్చివేత
- పీహెచ్‌సీ వైద్యాధికారి, సిబ్బంది నిర్లక్ష్యం



నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, సిబ్బంది నిర్లక్ష్యంతో మందులన్నీ నేలపాలయ్యాయి. వచ్చిన రోగులకు సక్రమంగా మందులు, గ్లూకోస్‌లు ఇవ్వకపోవడంతో గడువు అయిపోగా.. వాటిని ఎవరూ చూడకుండా తగుల పెడుతున్నారు. గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోగులు భారీ సంఖ్యలో వస్తారు. కానీ, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ప్రభుత్వ ఆస్పత్రి వైపు రోగులు కన్నెత్తి కూడా చూడటం లేదు. గతంలో 250 నుండి 300 మంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చేవారు. ప్రస్తుతం 50మంది కూడా రావడం లేదు. దాంతో ఆస్పత్రిలో ఉన్న మందులు కుప్పలు కుప్పలుగా పేరుకుపోతున్నాయి. వచ్చిన వారికి కూడా సక్రమంగా మందులు ఇవ్వకపోవడంతో ఆ మందుల గడువు అయిపోతున్న పరిస్థితి. దీంతో చేసేదేమీ లేక ఆస్పత్రి సిబ్బంది ఆ మందులను నేలపాలు చేసి తగులపెడుతున్న పరిస్థితి నెలకొంది. గడువు తీరిన మందులను, వాడిన దూది బ్యాండేజ్ క్లాత్‌లు, చెత్తాచెదారంను గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో బయట పడేయాల్సి ఉండగా ఏకంగా ఆస్పత్రి కాంపౌండ్‌లోనే తగలబెట్టడం గమనార్హం. ఆస్పత్రిలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది రోగుల పట్ల కఠినంగా మాట్లాడడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం, సమయానికి డాక్టర్లు ఉండడం లేదని స్థానిక రోగులు పేర్కొంటున్నారు. అంతేకాక ఉదయం 11గంటలకు వచ్చి సాయంత్రం 4గంటలకు వెళ్తున్నట్టు వారు వాపోతున్నారు. డాక్టర్లు, సిబ్బంది మండల కేంద్రంలో ఉండి వైద్య సేవలందించాల్సింది పోయి వరంగల్, హన్మకొండ, పరకాల నుంచి రాకపోకలు చేస్తూ సమయం పాలన పాటించడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

బేగంపేట ఫ్లైఓవర్‌పై కారు బీభత్సం

- ఇద్దరికి గాయాలు.. భారీగా ట్రాఫిక్ జామ్

నవతెలంగాణ-బేగంపేట



హైదరాబాద్ బేగంపేట ఫ్లైఓవర్‌పై గురువారం కారు బీభత్సం సృష్టించింది. ప్రయివేటు బస్సును ఢీకొట్టిన కారు అనంతరం ఫ్లైఓవర్ వాల్‌ను తాకింది. ఇద్దరికి గాయాలయ్యాయి. వాహనాదారులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాగుట్ట వైపు నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తున్న ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఆ తరువాత ట్రావెల్స్ బస్సును ఢీకొని, ఫ్లైఓవర్ వాల్‌కు గుద్దుకుంది. దాంతో కారు డ్రైవర్, ఓ మహిళకు గాయాలయ్యాయి. కారు ముందు భాగం దెబ్బతింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో ఫ్లై ఓవర్‌పై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

విద్యుద్ఘాతానికి గురై ఇద్దరు మృతి

- ఉతికిన బట్టలు ఆరేస్తుండగా పెద్దమ్మను రక్షించేందుకు వెళ్లి భాను ప్రసాద్ కూడా మృతి
- శివ్వంపేటలోని ఉసిరికపల్లిలో ఘటన





నవతెలంగాణ-నర్సాపూర్

ఇంట్లో ఉతికిన బట్టలు తీగపై ఆరేస్తుండగా పెద్దమ్మ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురికావడంతో ఆమెను రక్షించబోయిన కొడుకు భానుప్రసాద్‌కు కరెంట్ షాక్ తగిలి ఇద్దరూ మృతి చెందారు. ఈ విషాదకర ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో గురువారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నీరుడి మానెమ్మ (45) రోజు మాదిరిగానే తన ఇంట్లోని బట్టలను ఉతికి దండెంపై ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు దండెం తీగకు కరెంట్ పాసైంది. దాన్ని పట్టుకున్న మానెమ్మకు కరెంట్ షాక్ తగిలింది.

అది చూసిన ఆమె మరిది కొడుకు భానుప్రసాద్ (19) పెద్దమ్మను రక్షించేందుకు వెళ్లి ఆమెను పట్టుకోవడంతో అతనికీ షాక్ కొట్టడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. తన తల్లీ, అన్న ఇద్దరూ విద్యుత్ ప్రమాదానికి గురి కావడంతో రక్షించబోయిన మానెమ్మ కూతురు లలితకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుల్ని తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మానెమ్మ, భానుప్రసాద్ మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. అందరిలో కలుపుగోలుగా ఉండే తల్లికొడుకులిద్దరూ కరెంట్ షాక్‌తో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనా స్థలాన్ని శివ్వంపేట పోలీసులు సందర్శించి ప్రమాద వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

ముంచెత్తిన వాన



(మొదటిపేజీ తరువాయి)

సాయంత్రం భారీ వర్షానికి ప్రధాన రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఆరంగర్ నుంచి అత్తాపూర్ వరకు రోడ్లకు ఇరువైపులా వర్షపు నీరు ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా ఉప్పరపల్లి ప్రధాన రోడ్డుపై చెరువులను తలపించేలా వర్షపు నీరు ఉండటంతో వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. శివరాంపల్లి రోడ్డు వద్ద వర్షపు నీరు భారీగా రోడ్డుపై నిలవడంతో రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ కమిషనర్ సిబ్బందితో అక్కడకు చేరుకొని మ్యాన్‌హోల్‌లో చెత్తను తొలగించడంతో వర్షపు నీరు వెళ్లిపోయింది. బాబుల్ రెడ్డినగర్‌లోని కొన్ని ఇండ్లలోకి వర్షపు నీరు వచ్చింది. నర్సాబాయ్ కుంట వద్ద ఇరిగేషన్, జీహెచ్ఎంసీ అధికారులు వేసిన పైప్‌లైన్ అస్తవ్యస్తంగా ఉండటంతో చిన్నపాటి వర్షానికి డ్రెయినేజీ నిండి నీరు ఇండ్లలోకి చేరింది.

సిద్దిపేట జిల్లా మర్కుక్, తొగుట మండల పరిధిలోని ఐకెపీ కేంద్రాలలో ధాన్యం తడిసి ముద్దయి కొట్టుకుపోయింది. గజ్వేల్‌లో వర్షానికి చెట్లు విరిగి వాహనాలపై పడ్డాయి. మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలో బుధవారం రాత్రి ఈదురు గాలులు, ఉరుముల మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ధర్మారం గ్రామానికి చెందిన జెల్ల యాదగిరికి చెందిన ఆవు పిడుగుపాటుకు మృత్యువాత పడింది. పాపన్నపేట మండలం అరేపల్లి గ్రామానికి చెందిన మస్కరి హన్మంతు జీవాలు పొలంలో మేత మేస్తుండగా.. పిడుగు పడటంతో మృత్యువాతపడ్డాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం బిలాల్‌పూర్, తదితర గ్రామాల్లో బలమైన ఈదురు గాలులు వీచడంతో అరటితోటల్లో చెట్లు విరిగాయి. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలో మామిడి కాయలు రాలాయి.

నగరం.. అతలాకుతలం

హైదరాబాద్ నగరంలో వర్షం దంచికొట్టింది. గురువారం సాయంత్రం గంటపాటు కురిసిన వర్షానికి నగరం అతలాకుతలమైంది. పలుచోట్ల నాలాలు, మ్యాన్ హెూల్స్ పొంగి పొర్లాయి. మోకాలిలోతు నీరు చేరడంతో రహదారులపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని స్టీల్ బ్రిడ్జితోపాటు పంజాగుట్ట, బేగంపేట వద్ద రహదారిపై భారీగా వరద నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంజారాహిల్స్ డివిజన్‌లోని ఉదయనగర్ కాలనీలో నాలా స్లాబ్ కొట్టుకుపోయింది. వరద ఉధృతికి అదే ప్రాంతంలో ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. వెంటనే అప్రమత్తమైన జీహెచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పరిసర ప్రాంతాల్లో అత్యధికంగా 9.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

కొట్టుకుపోయిన రోడ్లు, కూలిన నాలా కప్పులు

బంజారాహిల్స్‌లోని రోడ్ నం.9, 11లో వరద ఉధృతికి నాలా పై కప్పు కొట్టుకుపోయింది. దాంతో ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. బల్కంపేటలో రైల్వే అండర్‌పాస్ కింద వరద నీటిలో కారు మునిగిపోయింది. మలక్‌పేట రైల్వే బ్రిడ్జి కింద భారీగా వరద నీరు నిలిచిపోయింది. రైల్వే అండర్‌పాస్ కిందకు నీరు చేరడంతో దిల్‌సుఖ్‌నగర్ కోఠి మార్గంలో ఇరువైపులా రాకపోకలు నిలిచిపోయాయి. కోఠి, చాదర్‌ఘాట్, మలక్‌పేట ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. గచ్చిబౌలి, బయో డైవర్సిటీ, ఐకియా, విప్రో జంక్షన్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, రోడ్డు నంబర్ 45, బేగంపేట, పంజాగుట్ట సహా పలు చోట్ల భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. మాదాపూర్ నెక్టార్ గార్డెన్, శిల్పారామం సైబర్ గేట్ వే రోడ్లపై వరద నీరు నిలిచిపోయింది.

అప్రమత్తం చేసిన బల్దియా

జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ నగరంలో పర్యటించారు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, నేలకొరిగిన వక్షాలను తొలగించాలని జోనల్ కమిషనర్లను, డీసీలను ఆదేశించారు. డీఆర్ఎఫ్ బృందాల చర్యల కోసం 040-21111111 లేదా 9000113667 నెంబర్లను సంప్రదించొచ్చని తెలిపారు.

పిడుగు పాటుకు నలుగురు మృతి

కల్వకుర్తిలో పిడుగు పడి ఒకరు మృతి చెందారు. మరొకరు అపస్మారక స్థితిలోకెళ్లారు. రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన పసునూరి ప్రవీణ్(30) అతని మామ నాగోజు జంగయ్యతో కలిసి గురువారం సాయంత్రం కడ్తాల్ నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో వర్షం రావడంతో మార్గమధ్యలోని వాసుదేవ్‌పూర్ గేట్ బస్టాండ్ వద్ద నిలబడగా సమీపంలో పిడుగు పడింది. ఆ శబ్దానికి ప్రవీణ్ కింద పడిపోయి అక్కడికక్కడే మృతిచెందాడు. అక్కడే నిలుచున్న మాడ్గుల మండల కేంద్రానికి చెందిన జి.నిరంజన్‌కి కూడా గాయాలవ్వగా.. కల్వకుర్తి ఆస్పత్రికి తరలించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారీ వర్షం రైతుల కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఓ వైపు పంటలు దెబ్బతినగా.. మరోవైపు పిడుగులు పడి ఇద్దరు రైతులు మృతిచెందారు. మరో నలుగురు గాయపడ్డారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన కంబల్ల శ్రీనివాస్, కొమరవ్వ, ఎల్లవ్వ, దేవయ్య, శ్రీనివాస్ వ్యవసాయ పనులకు వెళ్లారు. సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అదే సమయంలో పిడుగు పడటంతో కంబల్ల శ్రీనివాస్(32) అక్కడికక్కడే మృతిచెందాడు. స్వల్పంగా గాయపడిన నలుగురిని వేములవాడలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పాక్స్ చైర్మెన్ ఏనుగు తిరుపతి రెడ్డి పరామర్శించారు.తంగళ్ళపల్లి మండలం ఇందిరానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని భరత్‌నగర్ గ్రామానికి చెందిన రైతు రుద్రారపు చంద్రయ్య(50) వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా.. వర్షంతోపాటు పిడుగు పడింది. దాంతో ఆయన అక్కడికక్కడే ప్రాణం కోల్పోయాడు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో రైతు ఎనుగుల మల్లయ్యకు చెందిన ఆవు, దూడ పిడుగుపాటుతో మృత్యువాత పడ్డాయి.

460 ప్రాంతాల్లో వర్షం

- మహబూబాబాద్‌లో 12.23 సెంటీమీటర్ల వాన
- హైదరాబాద్‌లో భారీ వర్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో గురువారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు 460 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 12.23 సెంటీమీటర్ల భారీ వర్షం పడింది. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండలోనూ 10 సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో మొత్తం 26 చోట్ల భారీ వర్షపాతం నమోదుకాగా, ఒక్క హైదరాబాద్‌లోనే 23 చోట్ల భారీ వర్షం కురిసింది. రాష్ట్రంలో చాలా చోట్ల సాయంత్రం పూట భారీ వర్షం పడింది. ఆ తర్వాత రాత్రి వరకూ చిరుజల్లులు పడ్డాయి. వచ్చే మూడ్రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉంది. ఆయా జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయొచ్చు. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికను జారీ చేసింది. ఆ జాబితాలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. నగరంలో కొన్ని ప్రాంతాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే సూచనలున్నాయి. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు 37 డిగ్రీలు, 27 డిగ్రీలు నమోదయ్యే అవకాశముంది. వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు ఘననీయంగా పడిపోయాయి. ఆదిలాబాద్‌లో అత్యధికంగా 41.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

గజ్వేల్‌లోని డబుల్ ఇండ్లు ఖాళీచేయాలి..

మల్లన్నసాగర్ నిర్వాసితులపై లబ్దిదారుల ఒత్తిడి

- నిర్వాసితులు, లబ్దిదారుల మధ్య నిత్యం గొడవలే
- గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రజలకు అవస్థలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 'డబుల్' ఇండ్ల సమస్య రోజురోజుకూ జఠిలమవుతోంది. ప్యాకేజీ సమస్యలు పరిష్కరించేవరకు ఇండ్లు ఖాళీ చేసేదిలేదని అందులో తాత్కాలికంగా నివాస ముంటున్న మల్లన్నసాగర్ నిర్వాసితులు చెబుతుండగా, మరోవైపు ఎంపికైన లబ్దిదారులు గృహ ప్రవేశాల కోసం ఆందోళన బాట పట్టారు. కాగా, మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఇస్తామన్న పరిహారం పూర్తిగా అందేవరకు తాత్కాలికంగా ఇండ్లు కేటాయించిన గత ప్రభుత్వం.. వారి సమస్యలను పరిష్కరించడంలో వెనకడుగువేసింది. దాంతో లబ్దిదారులు ఇండ్లు ఖాళీ చేసి తమకు ఇవ్వాలని ఆందోళన చేస్తున్నారు. దాంతో తాజాగా రెవెన్యూ అధికారులు.. ముంపు గ్రామాల్లో సర్వే నిర్వహించగా.. తమ ప్యాకేజీ సమస్యలతో పాటు ప్లాట్లు కేటాయిస్తే ఇండ్లు ఖాళీ చేస్తామని నిర్వాసితులు చెబుతున్నట్టు సమాచారం.

మాజీ సీఎం కేసీఆర్ తన సొంత నియోజకవర్గ కేంద్రమైన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి మొత్తం 1,250 ఇండ్ల మోడల్ కాలనీని మంజూరు చేశారు. ఈ కాలనీ 156 బ్లాకులుగా ఇండ్ల నిర్మాణం చేపట్టారు. ఒక్కో బ్లాకులో కింద నాలుగు, పైన నాలుగు రెండు ఫ్లోర్లుగా నిర్మాణం జరిగింది. ఒక్కో ఇల్లు 570 చదరపు గజాల విస్తీర్ణంలో కాలనీలో అన్ని రకాల వసతులను కల్పించారు. పంపిణీ వ్యవహారం ఏండ్ల తరబడి నానుతూ వస్తున్నది. వివిధ రకాల ఆందోళనల తర్వాత 2023 మార్చి 21న డ్రా నిర్వహించి 1100 మందిని ఎంపిక చేశారు. మోడల్ కాలనీలో 1250 ఇండ్లు ఉండగా.. వాటిలో పట్టణ పేదలకు 1100 ఇండ్లు ఇవ్వాలని, మిగతా వాటిని భూ నిర్వాసితులు, ఆస్తులు కోల్పోయిన వారికి ఇవ్వాలని నిర్ణయించారు. ఆ మేరకు అంతమందినే ఎంపిక చేశారు. కాగా, మల్లన్నసాగర్ కాలువల నిర్మాణానికి ముంపు గ్రామాలను ఖాళీ చేయించి వారిని గజ్వేల్‌లోని డబుల్ ఇండ్లకు తాత్కాలికంగా చేర్చారు. కానీ ప్రస్తుతం వారు ఇండ్లు ఖాళీ చేయడానికి మొరాయించడంతో నిర్వాసితులకు, ఇల్లు కేటాయించిన నిరుపేదలకు మధ్య వార్ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో లబ్దిదారులు ధర్నా, రాస్తారోకో చేపట్టిన విషయం తెలిసిందే. దాంతో ఉన్నతాధికారుల ఆదేశానుసారం.. రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు.. ముంపు గ్రామాల్లో సర్వే చేపట్టారు. ఇప్పటివరకు 500 కుటుంబాలకు సంబంధించిన క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయినట్టుగా తెలుస్తోంది. మిగతా ముంపు గ్రామాలు ఎర్రవల్లి, పల్లెపహాడ్, సింగారం, బ్రహ్మణబంజేరుపల్లి, లక్ష్మాపూర్ తదితర గ్రామాల్లో అధికారులు సర్వే నిర్వహించారు.



ఈ లోపు పార్లమెంట్ ఎన్నికల రావడంతో మరికొంత పెండింగ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. దీని ద్వారా సమస్యలపై స్పష్టత వస్తే ఎలాంటి కారణాలు లేకుండా తాత్కాలికంగా నివాసముంటున్న వారిని ముందుగా కాలనీలోంచి వెంటనే ఖాళీ చేయించడానికి చర్యలు తీసుకోవాలని భావిస్తున్నారు. అదేవిధంగా ఇతర సమస్యలపై కూడా అధ్యయనం చేసి వెంటనే పరిష్కారానికి అవకాశముందా? ఆర్థిక అంశాలపై ముడిపడి ఉన్నాయా..? అనే అంశంపైనా స్పష్టత కోసం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ప్యాకేజీలు ప్లాట్లు ఇస్తే తాము ఖాళీ చేస్తామని మల్లన్న సాగర్ నిర్వాసితులు తెలిపారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి కూడా తీసుకుపోతామని అధికారులు చెబుతున్నారు.

బీఆర్ఎస్ 'బోనస్' నిరసన

- రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు
- అన్ని రకాల ధాన్యానికీ రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్
- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని వినతులు



నవతెలంగాణ- విలేకరులు

రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికీ క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సన్న వడ్లకే బోనస్ ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం సరికాదని, దొడ్డు వడ్లకి కూడా బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే, ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేయాలని అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. దేవరకొండ పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

రైతులను ఆదుకోవడానికి వరికి బోనస్, రైతు భరోసా, రుణమాఫీ వంటివి వెంటనే అమలు చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలు చేపట్టారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో చేశారు. కాగజ్‌నగర్‌లోని వంజరి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఆధ్వర్యంలో ర్యాలీ తీసి.. చౌరస్తాలో నిరసన తెలిపారు. దొడ్డు ధాన్యాన్ని రోడ్డుపై వేసి బోనస్ చెల్లించాలని నినాదాలు చేశారు. బోథ్ మండల కేంద్రంలో తహసీల్దార్ సుభాష్ చందర్‌కు వినతిపత్రం అందజేశారు.

రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ నాయకులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిరసన తెలిపారు. వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం గట్టెపల్లిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. తాండూర్ మండలం చెంగోల్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరసన తెలిపారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని వేములవాడ, సిరిసిల్ల, మానకొండూర్, చొప్పదండి, రామగుండం(గోదావరిఖని), పెద్దపల్లి, మంథని, జగిత్యాల, మెట్‌పల్లి నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రంలో 90శాతం రైతులు దొడ్డు రకం ధాన్యాన్ని పండిస్తారని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి బోనస్ ఇస్తామని మెలికపెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వానకు ధాన్యం తడుస్తోందని, వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

వేడి నీళ్లు పడి విద్యార్థినికి గాయాలు

- బకెట్‌లో యాసిడ్ కలిపినట్టు ప్రచారం : ఖండించిన పోలీసులు
- శంకర్‌పల్లిలోని ఇక్ఫాయ్ బిజినెస్ యూనివర్సిటీలో ఘటన

నవతెలంగాణ-శంకర్‌పల్లి



బాగా కాగిన వేడి నీళ్లతో స్నానం చేయడంతో విద్యార్థినికి తీవ్ర గాయాలైన ఘటన రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం దొంతంపల్లి వద్ద నున్న ఇక్ఫాయ్ బిజినెస్ యూనివర్సిటీలో జరిగింది. మోకిలా ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీకి చెందిన ఆర్.లోక్య ఇక్ఫాయ్ బిజినెస్ యూనివర్సిటీలో లా ఫైనల్ ఇయర్ చదువుతోంది. బుధవారం రాత్రి 7:30 గంటలకు స్నానం చేద్దామని వేడి నీళ్లు పెట్టుకుంది. ఆ వేడి నీటి గురించి మరచిపోయి అలాగే ఒంటిపై పోసుకుంది. దాంతో కాళ్లు, చేతులు, వీపుపైన కాలి బొబ్బలు వచ్చాయి. గాయాలు తట్టుకోలేక ఆమె అరుపులు, కేకలు వేసింది. వెంటనే హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు స్పందించి ఆమెకు క్యాంపస్‌లోనే ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అయితే విద్యార్థిని స్నానం చేసే బకెట్‌లో ఎవరో యాసిడ్ కలిసినట్టు వార్తలు వినిపించాయి. సోషల్ మీడియాలో కూడా ప్రచారం జరిగింది. ఇదే విషయంపై ఎస్ఐని వివరణ కోరగా ఆయన ఖండించారు. కొంతమంది సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం వాస్తవం కాదని, కేవలం వేడి నీళ్ల పడటంతోనే విద్యార్థినికి గాయాలయ్యాయని ఎస్ఐ స్పష్టం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఇక్ఫాయ్ వర్సిటీలో విద్యార్థినిపై యాసిడ్ దాడి

- ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి
- యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయం లా ఫైనల్ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థిని లేఖ్యపై యాసిడ్ దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇక్ఫాయ్ ప్రయివేటు విశ్వవిద్యాలయం విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ వారి రక్షణపై లేదని విమర్శించారు. ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్థులపై ర్యాగింగ్ జరుగుతున్నా కనీసం ర్యాగింగ్ నిరోధక చర్యలు ఆ వర్సిటీ యాజమాన్యం తీసుకోవడం లేదని తెలిపారు. బకెట్‌లో యాసిడ్ పోసి ప్రాణాలు తీసే చర్యలు తోటి విద్యార్థులు చేశారంటే వర్సిటీలో విద్యార్థుల రక్షణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపించాలనీ, విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన వర్సిటీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ, విద్యార్థులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థినికి మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని కోరారు.

కాపురం చెరువులో బయటపడ్డ అరుదైన విగ్రహం

- చెరువు పక్కన కాకతీయుల ఖిల్లాలు..



నవతెలంగాణ-మల్హర్‌రావు

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధి కాపురం గ్రామంలోని కాపురం చెరువులో అరుదైన విగ్రహం బయట పడింది. స్థానికుల పూర్తి కథనం ప్రకారం.. బుధవారం ఉదయాన్నే గ్రామంలోని కొందరు యువత బహిర్భూమికి వెళ్లిన నేపథ్యంలో చెరువు మత్తడి వద్ద విగ్రహం కనిపించింది. కాకతీయుల కాలంనాటి ఖిల్లాలను ఆనుకొని ఉన్న చెరువులో వేసవి నేపథ్యంలో నీరు తగ్గి చెరువు అడుగంటింది. దీంతో అరుదైన విష్ణుమూర్తి విగ్రహం బయట పడిందా లేదా ఎవరైనా గుప్త నిధుల తవ్వకాల్లో భాగంగా బయట పడిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాపురం గుట్టలు గుప్త నిధుల తవ్వకాలకు పెద్ద అడ్డాగా పేరుంది. గతంలో పురావస్తుశాఖ అధికారులు పలుమార్లు కాకతీయుల కాలంనాటి కాపురం గుట్టలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కానీ ఏండ్లు గడుస్తున్నా ఆ ఊసే కరువైంది. ఇప్పటికే కాపురం గుట్టల్లో కాకతీయుల నాటి పురాతన విగ్రహాలు, అరుదైన శిలలు, గుహలు ఉన్న విషయం తెలిసిందే. ప్రభుత్వం, పురాతన శాఖ అధికారులు దృష్టి సారిస్తే జిల్లాలోనే పెద్ద పర్యాటక కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు.



బీసీ రిజర్వేషన్ల పెంపు తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని డిమాండ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కుల గణన పూర్తి చేసి, బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ్ డిమాండ్ చేశారు. జూన్ నెలాఖరులో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటామన్నారని, బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలు పెడితే పచ్చి మోసగాడుగా రేవంత్‌ను ప్రజలు భావిస్తారన్నారు. గురువారం మెట్టు గూడలో ఉన్న పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల గణన చేపట్టి, కులాల నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ఎన్నికల ముందు రేవంత్ అన్నారని, కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ అదే అంటున్నారని కాసాని గుర్తు చేశారు. సహజ న్యాయమే సమాజ న్యాయం కావాలని, ప్రజాస్వామ్య పాలనలో కూడా ప్రజలను పాలకులు మోసం చేసి గద్దెను ఎక్కుతున్నారని చెప్పారు. వెంటనే కుల గణన చేపట్టి జనాభా నిష్పత్తి ప్రకారం బీసీల వాటా బీసిలకు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, హైదరాబాద్ ఇంచార్జి గుర్రం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కళ తప్పిన సినిమా థియేటర్లు

- పెద్ద సినిమాలు లేవు.. చిన్ని సినిమాలు చూసేవారు లేరు
- స్వచ్ఛందంగా థియేటర్లు మూసివేస్తున్న థియేటర్ల యజమాన్యాలు
- సినీప్రియులకు పది రోజుల వరకు తప్పని ఇబ్బందులు



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రతీ మనిషి కష్టాలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మానసిక ఉల్లాసాన్ని అందించేది కేవలం వినోదం మాత్రమే అటువంటి వినోదాన్ని అందించే సినీ నిలయాలు సినిమాలు చూసేవారు లేక నేడు రెండు వారాల పాటు మూతపడనున్నాయి. రాష్ట్రంలో ఈ నెల 17 నుంచి రెండు వారాల పాటు సింగిల్ స్క్రీన్ థియేటర్లు మూసివేస్తున్నట్టు థియేటర్ల యజమానియా సంఘం నాయకులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రముఖ థియేటర్లు శుక్రవారం నుంచి రెండు వారాల పాటు మూతపడనున్నాయి.

ఎన్నికల హడా విడి, ఐపీఎల్, పైగా పెద్ద హీరోల సినిమాలు లేకపోవడంతో అడపాదడపా చిన్న సినిమాలు వస్తున్నా సినీ ప్రియులకు ఏమాత్రం ఆకట్టుకోకపోవడంతో కనీసం థియేటర్లను నడపలేక ఆర్థిక కష్టాలతో యజమా న్యాలు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ థియేటర్ల నిర్ణయం ఆయా థియేటర్ల యజమాన్యం స్వచ్ఛంధంగా తీసుకోవచ్చని థియేటర్ల యజమానియా సంఘం నాయకులు తెలిపారు. దాంతో కొన్ని థియేటర్ల పాత సినిమాలను రీరిలీజ్ చేసి నడిపించుకోవాలని నిర్ణయానికొచ్చినట్టు తెలిసింది.

ప్రేక్షకులను థియేటర్లకు రప్పించలేకపోతున్నా చిన్న సినిమాలు..

గతంలో పెద్ద హీరో సినిమాలు రిలీజ్ అయితే ఎక్కడెక్కడ నుంచో సినీ ప్రియులు ముషీరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని థియేటర్లకు క్యూ కట్టేవారు. తమ అభిమాన హీరో సినిమా రిలీజ్ అయింది అంటే చాలు థియేటర్లలో అభిమానులు కటౌట్లు టపాసులతో కోలాహలంగా మారేది. సినిమా బాగుంటే ఈ తంతు వారం పొడవునా కొనసాగేది. సినిమా బాగో లేకుంటే ఎంత పెద్ద హీరో అయినా కేవలం వారం లోపల కనుమరుగవుతున్న దశ్యం కనిపిస్తున్నది. ముఖ్యంగా టికెట్ల రేట్లు అమాంతం పెరిగిపోవడం ఒక ఎత్తైతే ఓటీటీల్లో సినిమా రిలీజ్ అయిన నెలలోపే రావడం టీవీల్లో వేయడంతో థియేటర్లకు సినీ ప్రియులు రావడం లేదు అనేది విశ్లేషకులు చెబుతున్న మాట. ఇక చిన్న సినిమాల సంగతి అస్సలు బాగాలేదు. సినిమా బాగుంటే మౌత్ టాక్‌ను బట్టి సినీ ప్రియులు సినిమాలను చూసేందుకు ఆసక్తి చూపుతారు. సినిమా బాగో లేకుంటే కనీసం అట్టువైపు కన్నెత్తి చూడరు. ఇదిలా ఉండగా సినిమా థియేటర్లను నమ్ముకొని థియేటర్ల చుట్టూ అనేక హోటల్లు షాపింగ్ మాళ్లు పుట్టుకొచ్చాయి. ఇప్పుడు ఆకస్మాత్తుగా పది రోజులు సినిమా థియేటర్లు మూతపడడంతో వాటికి కూడా సందర్శకులు లేక గడ్డు కాలం ఎదుర్కొనే పరిస్థితి ఎదురయింది.

నేటి దర్శకులలో కనుమరుగవుతున్న సృజనాత్మక కళ

నేటి సినిమా దర్శకులలో సృజనాత్మక కళ కనుమరుగవుతుందన్నది వాస్తవమని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు. ఎంతసేపు యువతను ఆకట్టుకునేందుకు అశ్లీలత వైపు సినిమాలు తీస్తున్నారు తప్ప సమాజంలో మంచి చెడును సినిమా రూపంలో వెండితెరపై ప్రదర్శించాలన తపన దర్శకుల్లో కొరవడిందన్నది వారి మాట. కమర్షియల్ హంగులతో అక్కరకు రాని అశ్లీలమైన పాటలతో ఎంతసేపు డబ్బులు ఎలా రాబట్టుకోవాలని తపనే తప్ప సాటి తమకు కావలసిన దానిపై దృష్టి కేంద్రీకరించడం లేదనేది సినీ ప్రియుల వాదన. ఏది ఏమైనా పది రోజులపాటు సినిమా థియేటర్లు బంద్ అవ్వడంతో థియేటర్లు వెలవెలబోతాయి. ఇక పెద్ద హీరో సినిమా విడుదల కోసం అభిమానులు, సినీ ప్రియులు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.





లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

- స్కానింగ్ సెంటర్లను జిల్లా అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రోపియట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలోని ప్రతి స్కానింగ్ సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనఖీ చేయాలని, తనిఖీ చేసినప్పుడు ఫోటోలూ తీయాలని, ఫారం-ఎఫ్‌లు తప్పనిసరిగా చెక్ చేయాలన్నారు. అనుమానం ఉన్న స్కానింగ్ సెంటర్లను గుర్తించి వాటిపై డేకాయ్ ఆపరేషన్లు నిర్వహించి.. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. యుక్త వయసులో ఉన్న యువతకు గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. యుక్త వయసులో వచ్చే మార్పులపై అన్ని కళాశాలల్లో యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు. భృణ హత్యలను నివారించి, జిల్లాలో బాలికల నిష్పత్తి పెరిగేటట్టు చూడాలని కోరారు. ఈ సమావేశంలో హైదరాబాద్ మూడవ మెట్రోపాలిటీన్ సెషన్స్ జడ్జి ఎ.కుమారస్వామి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్, అడిషనల్ డీసీపీ జి.మనోహర్, డాక్టర్ జయమాలిని, ఎంసీహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసులపై జరుగుతున్న దాడులపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలి



- ప్రొఫెసర్ లక్ష్మణ్

నవతెలంగాణ-అంబర్‌పేట

ఛత్తీస్‌ఘడ్ లో ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ ఈ నెల 18న బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ జి. లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు తెలిపారు. ఆ సభకు సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ గురువారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్లఓ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీడిత ప్రజలకు చెందిన సహజ సంపదను కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారులకు లబ్దిచేకూర్చేందుకు ఆదివాసులను హతం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి, పేసా చట్టాన్ని రాజ్యాంగంలోని 5,6 షెడ్యూళ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లో ఉన్న సాయుధ మిలటరీ క్యాంప్‌లను ఎత్తివేసి, దండకారణ్యంలో మారణ హోమాన్ని ఆపివేయాలన్నారు. ఆది వాసీలకు రాజ్యాంగం

నేడు అష్టలక్ష్మి దేవాలయానికి ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి శుక్రవారం ఉదయం మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఓ ప్రకటనలో తెలిపారు.



మల్కాజిగిరి కార్పొరేటర్ అరెస్టు..?

నవతెలంగాణ-మల్కాజిగిరి

హైదరాబాద్‌లో మల్కాజిగిరి బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్‌ను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా హైదరాబాద్‌లోని బహదూర్‌పురలోని ఓ పోలింగ్ బూత్‌లో రిగ్గింగ్‌కు పాల్పడుతున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో ఓ వీడియో వైరల్ చేసిన కేసులో ఆయనను అరెస్టు చేసినట్టు సమాచారం. అయితే శ్రవణ్‌ను కిడ్నాప్ చేసినట్టు ప్రచారం జరిగినా అతన్ని పోలీసులే అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది.

సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాల ప్రకారం.. మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్ సమీపంలోని తన కార్యాలయంలో కార్పొరేటర్ శ్రవణ్ ఉండగా కొందరు అక్కడికి చేరుకున్నారు. తర్వాత కొద్దిసేపు శ్రవణ్‌తో మాట్లాడినట్టు తెలుస్తోంది. అనంతరం కార్పొరేటర్‌ను కారులోకి ఎక్కించుకుని తీసుకెళ్లారు. దాంతో ఆయనను కిడ్నాప్ చేసినట్టు ప్రచారం జరిగింది. అయితే శ్రవణ్‌ను పోలీసులే అరెస్టు చేసినట్టు సమాచారం.

కుండపోత వాన









మహారాజ శ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జివారి కోర్టులో
D.O.P. No.5/2024
మల్లె శాంతి శ్రీ ...పిటీషనర్
మరియు
చల్లా నాగేంద్రుడు ...రెస్పాండెంట్
To,
Challa Nagendrudu S/o. Ranga swamy, Christian, aged 31 years, Private Employee, working at Basavatarakam Indo American Cancer Hospital and Rasearch Institute, Road No.10, Banjara Hills, Hyderabad-500034, Telangana State. Email: challanagendrudu1992@gmail.com, Cell No. 7569991820. His Aadhar number is not known.
పై కేసులో మీకు నోటీసు నిమిత్తం రిజిష్టరు పోస్టుద్వారా, కోర్టుద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ద్వారా మీకు నోటీసు పంపడమైనది. కావున మీరు 26.06.2024 వ తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు స్వయంగా గానీ, లాయరుద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపరచ టమైనది.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదాతేది-26.06.2024.
ఇట్లు
వై.కొండారెడ్డి
పిటీషనర్ తరపున న్యాయవాది
సెల్ నెంబర్ 99890 48868.

IN THE COURT OF THE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD
I.A.No. 679 OF 2023
in
O.S.No. 3272 OF 2022
BETWEEN:
IDBI Bank Ltd,Charminar Branch,Hyderabad Rep by its Recovery Officer and AGM ...PLAINTIFF
AND
M/s.Zeenat Book Depot & Others ... DEFENDANTS
1.Mr.-Syed Mohsin Ahmed, S/o.Syed Khursheed Ahmed,•Age about 37 years,. Occ: Business, R/o. H.No. 17-1-137/9/3/A, .Abu Sayeed Colony,Rein Bazar, Hyderabad
2, Sameera Baserath,.D/o. syed Khrsheed Ahmed,Age about 29 years, Occ; Household,R/o. H.No, 17-1-137/9/3/A, Abu Sayeed Colony,Rein Bazar, Hyderabad
... Respondents No.4 to 5/ Proposed Defendants No.4 to 5
Please take notice that the above suit filed against you .for recovery of money Rs17,69,564.77 is posted to 05.06.2024 for your appearance at 10.30 A.M. You can appear either in person Or through an advocate before the said court on the said date, failing which, the matter will be decided ex-parte.
(By Court order)
Srinivas Chitturu, Advocate
3-4-533, Barkatpura,Hyderabad - 500027
Ph: 040-2756 4932

(BY ORDER OF THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT: HYDERABAD)
BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT: HYDERABAD
F.A.NO.460 OF 2023
Between:
M/s. IndiaBulls Housing Finance Limited ...Appellant
AND
Mr.Arra Anith Reddy. ...Defendants
NOTICE
To,
Mr.Arra Anith Reddy, S/o Pratap Reddy, Aged about 34 yrs, Occ; Pvt. Employee R/o-Plot No.120. Flat No.401, R.A Homes, Apartment, HMT Officers Colony, Alwal, HT Road, Hyd - 500010
NOTICE
Please take notice that the above said Appellant has instituted an appeal vide F.A.No.460 of 2023, wherein you have been arrayed as Respondent. As such you are hereby directed to appear before the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission at Hyderabad on 20/06/2024 at 10.30 AM, either in person or through a counsel.
If you fail to appear before the Hon'ble Court, then the matter will be decided accordingly.
RUSHEEK REDDY K.V
Advocate
III Floor, J.K Enclave, Plot No. 33, Rao and Raju Colony, Road No. 2, Banjara Hills, Hyd-500034

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-II ADDL. METROPOLITAN MAGISTRATE, AT: MALKAJGIRI
O.S.No.350 OF 2024
Between:
1)Gattam Sunitha Bhaskara Lakshmi, W/o.Late G.Kishore Kumar, Aged about 52 yrs, Occ:Household,
2)Gattam Jaya Vikash, S/o.Late Gattam Kishore Kumar, Aged about 25 yrs, Occ:Business,
3)Gattam Anvitha, D/o. Late Gattam Kishore Kumar, Aged about 22 yrs, Occ:Student,
All are above R/o.Plot No.93D, Eswarapuri Colony, Near Sainikpuri, ECIL Post, Medchal-Malkajgiri District. ...Plaintiffs
AND
1)The Tahsildar Malkajgiri Mandal, Office at Neredmet X Roads, Beside Neredmet Police Station, Medchal-Malkajgiri District.
2) All Concerned ...Defendants
To,
All Concerned (D2)
Whereas the plaintiffs herein above have filed the above Suit for Declaration of legal status to declare them as legal heirs of Late Gattam Kishore Kumar, who died intestate on 26.01.2024. Anyone having any objections has to appear either in person or through pleader with defense if any on 05.06.2024 at 10:30 am on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.
(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-
Y.V.RAMANA MURTHY, Advocates,
Opp: Sub Registrar Office, Vajpayee Nagar, Neredmet X Road, Secunderabad.
Mob: 9849727030

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL MM AT: HAYATHNAGAR.
O.S.No.301 of 2024
Between:
KULWANT SINGH and others ... Plaintiffs
And
1.K.SRINIVAS
2 All Concerned ...Defendants
NOTICE
To,
All Concerned ...Defendant No.2
Please take notice that the above named plaintiffs filed a suit for declare the plaintiffs are the absolute owner and possessor of the Open Land bearing Plot No: 1648 (North Part), admeasuring 101 Sq.Yards, equivalent to 84.43 Sq. Meters, in Survey No.188, ADI LAKSHMI NAGAR, situated at PASMAMLA VILLAGE, presently ABDULLAPURMET MANDAL, Ranga Reddy District and bounded by: North: Plot No.1649, South: Part of Plot No.1648, East: 33" Wide Road, West: Plot No.1645.
If any persons are having objection or right, title, interest and claim whatsoever in and over the aforementioned property and the legal heir of Late Smt.HARPAL KAUR W/o KULWANT SINGH they may appear before the Hon'ble Court on Dt: 12/06/2024 at 10:30 A.M., if you fails to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence as per Law.
//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
M/s.CH.SURESH, K.RAMA MURTHY Advocates,
Plot No.149, H.No.4-13-86/11, Huda Sai Nagar Colony, Vanasthalipuram, Hyderabad-70.
Cell:9848597228.
Counsel for the Plaintiffs

పాస్ పోర్ట్ మిస్సింగ్
వోవెల్‌దాస్ హనుమంతరావు S/O వోవెల్‌దాస్ వీరేషం, వయస్సు 58 ఏండ్లు, వృత్తి : వ్యాపారం, చిరునామా : హెచ్‌నెం : 3-16-96/5, వెంకట్ రెడ్డి నగర్, రామంతపూర్, హైదరాబాద్ 500013.
తేదీ: 28/06/1988న బొంబాయిలో తనకు జారీ చేయబడిన పాస్‌పోర్ట్ (పాస్ పోర్ట్ నెంబర్ E382049) పోయింది. నేను ఎంత ప్రయత్నించినప్పటికీ దానిని కనుగొనలేకపోయాను. దయచేసి ఎవరికైనా దొరికినచో ఈ మొబైల్ నంబర్‌ని : 9849205568 సంప్రదించండి.

BEFORE THE HON'BLE I ADDL.JUDGE FAMILY COURT AT HYDERABAD
M.C.NO.251 OF 2023
Between:-
V. Naga Durgamba ....Petitioner
AND
V. Soma Charyulu ...Respondent
To,
V. Soma Charyulu S/o Late Raja Rao, Occ: Retd. Govt Employee, R/o. H.No. Flat No.101, Sai Saraswathi Enclave, Saraswathi Nagar, Saidabad Colony, Hyderabad.
Take Notice that the petitioner filed against you maintenance case vide M.C.No.251 of 2023 pending before the Hon'ble Judge, 1 Addl. Family Court at Hyderabad which is posted to 23-05-2024 for your appearance. Hence you are hereby asked to attend before the Hon'ble 1 Addl. Family Court at Hyderabad on 23-05-2024 by 10.30 AM or otherwise the matter will be decided by the Hon'ble Court for further proceedings.
A.RAM MURTHY
Advocate
1-9-34/C/7, Ramnagar, Hyderabad-20
Cell : 9440564808

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DIST AT: UPPARAPALLY, RAJENDRANAGAR.
O.S.NO.487 OF. 2023
Between:
Sri.Gouru Raja Sekhar Reddy ...PLINTIFF
AND
1.The Tahsildar Gandipet Mandal
2.V.Sridhar
3.All concerned ...DEFENDENT
To,
All concerned
NOTICE
Please Take notice that the above-named Plaintiffs have filed above suit for declaration to declare that the Plaintiffs are the sole legal heirs and successors of the deceased GOURU SHREYA REDDY D/o.Sri.Gouru Raja Sekhar Reddy, who died intestate on 05.07.2023, and consequently, declare the Plaintiffs as they are the absolute owners and possessors of the Suit Schedule Property i.e., All that the Flat bearing No.402 (west facing), H.no.3-13/11/12/402, (PTIN NO.126131 4148), in Fourth Floor, building known as "BRINDAVANAM", admeasuring 1800 sq.ft., of salable area (including common area plus car parking in stilt floor), together with undivided share of land admeasuring 65.sq.yards (out of total land admeasuring 650 square yards) on Plot bearing Nos. 11 and 12, in Survey Nos.239, total admeasuring 650 square yards or equivalent to 543.4 square meters, situated at "PUPPALAGUDA VILLAGE & GRAM-PANCHAYAT", Gandipet Mandal, Ranga Reddy district, Telangana state and bounded by: BOUNDARIES OF THE FLAT North: Open to sky, South: Open to Sky, East: Open to sky & West: 6'-6" Wide Road.
The above suit is posted for your appearance on 05.06.2024 Any person/s having any claim or intended to oppose the claim of the Plaintiffs are hereby summoned to appear either in person or through an Advocate with your defense if any, before the Hon'ble Court at 10:30 a.m. on the above date and time, failing which, the above suit will be heard and decided exparte.
(BY ORDER OF THE COURT)
Sd/-
K.RAJESHWAR REDDY
ADVOCATE
Plot. No.87 Vinayak Nagar Colony Manikonda, Hyderabad
Ph.No.9948076142

IN THE COURT OF THE HON'BLE XXV ADDL. CHIEF JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.NO.623 OF 2022
Between:
Shaik Pasha ...Petitioner/Plaintiff
And
M/s.Karur Vysya Bank Ltd. & others ...Respondents/Defendants
To,
2.Chelli Gopinath, S/o.Late Chelli Krishna Murthy, Aged 44 yrs, Occ: Business, R/o.H.No.382/N/19, Nagarjuna Colony, Champapet, Hyderabad, Telangana State. ...Respondent/Defendant No. 2.
Please take Notice that the above case in O.S.NO.623 of 2022 in I.A. No.1463 of 2022 in O.S.NO.623 of 2022 filed by the petitioner/Plaintiff against you for Perpetual Injunction against both of you and the same is pending before the Hon'ble XXV Additional Chief Judge, City Civil Courts, at Hyderabad. The above Case is posted to 04-07-2024 and you are hereby called upon to appear in the court on that day at 10:30 AM either in person or through an Advocate. If you failed to attend the Court on that day the case in O. S.NO.623 of 2022 in I.A.No. 1463 of 2022 in O.S.NO.623 of 2022 will be disposes as Ex-Party against you.
// BY ORDER OF THE HON"BLE COURT//
G.V.V.S.R. Subrahmanyam, M. Krishna Murthy, U. Ashwitha & M.Chandra Sekharaiah, Advocates,
O/o. Flat No.204, Sowmya West Apartments, Huda Complex, Saroor Nagar, Hyderabad-35. 8978997439.

IN THE COURT OF THE III SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT : SECUNDERABAD
SUCCESSION O.P.NO.23 OF 2024
BETWEEN:
01. Kantilal Ashok Chand Jain S/o Kantilal Jain
02.Siddharth Jain, S/o Ashok Chand Jain @ Ashok Jain
03.Smt. SNEHA JAIN, D/o Kantilal Ashok chand Jain W/o Ankit Sunil Jain Address 1 to 3: Plot Nos.7 and 8 KAUSALYA ESTATE, KARKHANA,Secunderabad-09, Telangana state
04.Smt SONAL LUNAWATH , D/o Kantilal Ashok chand Jain W/o Abhishek Lunawath, address: Flat No.03, 3rd floor Arihant Aira, No.1 Sri Rangam Avenue Panteon Road, EGMORE, CHENNAI, TAMILNADU -600008 ...Petitioners
AND
01) UNION BANK OF INDIA R.P. ROAD Branch SECUNDERABAD-03
2. UltraTech Cement Limited, Registered office, B wing, Ahura Centre, 2nd floor Mahakalicaves Road, Andheri (East), Mumbai-400093
3. GRASIM INDUSTRIES LIMITED, Registered office: BIRLA GRAM,NAGDA,MADHYAPRADESH, PIN-456331
4. M/s KFin Technologies Limited Selenium Tower-B, Plot 31-32, Gachibowli Funancial District, Hyd-32
05) All Concerned ...Respondents
To
All Concerned ..Respondent 5
The above named petitioners filed the above O.P for grant of succession certificate in respect of i)Rs.1,79,141.34ps+interest thereon,lying in the S.B. A/c NO. 327 302010006988, of UNION BANK OF INDIA, R.P.ROAD BRANCH, SECUNDERABAD, ii) 60 equity shares of ULTRATECH CEMENT LIMITED, under RF No.81138737 and certificate bearing No.217123, iii) 525 equity shares of GRASIM INDUSTRIES LIMITED, RF No.358148, certificate No.3123942, standing in the name of Late Kamala Devi @ Kamala Jain, W/o Kantilal Ashok Chand Jain who died intestate on 04-06-1991. The said Succession O.P. stands posted to 22-07-2024. Therefore any person(s) having any objection for the same, they may appear before the Hon'ble court on 22-07-2024 at 10.30 A.M personally or instructed by their counsel, otherwise the matter will be decided as per law.
//BY ORDER OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: SECUNDERABAD//
Sd/-
MOVVA SRINIVAS
K.N.V.SUBRAMANIAM
K. ARUNA
Advocates
Flat No.101, Mahalakshmi Sri Nilayam, HMDA LAYOUT UPPAL BAGAYAT, HYD-39,
Cell No. 9247429050



రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని నల్లగుట్ట ప్రాంతంలో భారీ వర్షానికి నీట మునిగిన కాలనీలు

నవతెలంగాణ-బేగంపేట

సికింద్రాబాద్‌లో భారీగా కురిసిన వర్షం..



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్‌లో భారీగా వర్షం కురిసింది. గురువారం సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు సికింద్రాబాద్‌లో పలు డివిజన్‌ల వ్యాప్తంగా, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భారీగా వర్షం పడింది. దాంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల వర్షపు నీరు భారీగా నిలిచి పోయింది. ఒక గంట పాటుగా రహదారిపై కూడా వర్షపునీరు పొంగిపొర్లుతూ పిల్ల కాలువలు తలపించేలా ప్రవహించింది. దాంతో ఇటు వాహనదారులు అటు స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కొట్టుకుపోయిన నాలా పైకప్పు



- బంజారాహిల్స్‌లో నివాసితుల ఇబ్బందులు
- ఆ ప్రాంతాన్ని పరిశీలించిన మేయర్

నవతెలంగాణ - బంజారాహిల్స్

హైదరాబాద్‌లో గురువారం కురిసిన భారీ వర్షానికి బంజారాహిల్స్‌లోని రోడ్ నెం. 9లో నాలా పైకప్పు కొట్టుకు పోయింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే అకాల వర్షానికి నగరంలోని హిల్స్ ప్రాంతాల్లో దాదాపు 40 కి పైగా బస్తీలు అతలాకుతలమయ్యాయి.

వివరాల్లోకెళ్తే.. బంజారాహిల్స్ డివిజన్‌లోని ఉదయ నగర్ కాలనీలో భారీ వర్షానికి వరద ఉధృతి భారీగా పెరిగింది. ఈ క్రమంలో నాలా స్లాబ్ కొట్టుకొని పోయింది. సమాచారం అందుకున్న నగర్ మేయర్, స్థానిక కార్పొరేటర్ గద్వాల్ విజయలక్ష్మి అక్కడకు చేరుకుని ఆ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వర్షం ధాటికి టూ వీలర్లు సైతం వరదలు కొట్టుకుపోయాయని స్థానికులు ఆమెతో తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులను ఆమె ఆదేశించారు. అయితే నాలా ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేయవద్దు అని ముందు నుంచి తాము హెచ్చరిస్తూనే ఉన్నామని, అక్రమ నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి ఎప్పటికైనా ముప్పు తప్పదని చెప్పామని.. అయినా నివాసాలు ఏర్పాటు చేయడంతో నాలా విస్తరణ తగ్గిపోయి స్లాబ్ కొట్టు పోయే పరిస్థితి ఏర్పడిందని అధికారులు మేయర్‌తో చెప్పారు.

పంజాగుట్ట రహదారితోపాటు నిమ్స్ ఆస్పత్రిలో భారీ వృక్షాలు నేలకొరగాగా, వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని దేవరకొండ బస్తీల్లో ఆంజనేయస్వామి ఆలయం నీట మునిగింది. శ్రీనగర్ కాలనీ ప్రధాన రహదారి, జూబ్లీ హిల్స్ నుంచి పంజాగుట్ట బిగ్ బజార్ ప్రధాన రహదారి భారీ ట్రాఫిక్ జామ్ అయ్యింది ట్రాఫిక్ సిబ్బంది వెనువెంటనే రంగంలోకి దిగి నీరు వెళ్ళే విధంగా చేసి వాహన చోదకులకు తోడ్పాటు అందించారు. ఇక యూసుఫ్ గూడా కృష్ణానగర్ ఇందిరానగర్ జూబ్లీహిల్స్ అంబేద్కర్ నగర్, దీన్ దయాల్ నగర్ జ్ఞానేజయల్ సింగ్ నగర్ వంటి ప్రాంతాల్లో సైతం భారీ వర్షానికి కొన్ని నివాసాలు నీట మునిగాయి. జీహెచ్ఎంసీ అధికారులతో పాటు డిజాస్టర్ మేనేజ్మెంట్ సైతం రంగంలోకి దిగి తక్షణ చర్యలు చేపట్టారు పోలీసులు ట్రాఫిక్ చిక్కులు లేకుండా ముమ్మర ప్రయత్నాలు చేశారు.

కంటోన్మెంట్‌లో గెలిచేదెవరో..?

- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే పోటీ..!
- చివరి నిమిషంలో బీజేపీ అభ్యర్థిని ప్రకటించడంతో ప్రచారం అంతంతే..
- గెలుపుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల ధీమా



నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఈ నెల 3న ఉప ఎన్నిక జరిగిన విషయం తెలిసిందే. ప్రధానంగా అధికారం కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, బీజేపీల మధ్య జరిగిన ఈ పోటీలో గెలిచేదెవరు అని ఇప్పుడ ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్ శ్రీ గణేష్, బీఆర్ఎస్ నుంచి నివేదిత సాయన్న, బీజేపీ నుండి డాక్టర వంశీ తిలక్‌లు పోటీ పడ్డారు. అయితే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే గట్టి పోటీ కనిపించినట్టు తెలుస్తోంది.

శ్రీ గణేష్ ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే బరిలో దిగారు. మొదట రెండు సార్లు బీజేపీ నుంచి పోటీ చేయగా ఈ సారి కాంగ్రెస్‌లో చేరి టికెట్ సంపాదించుకుని బీఆర్ఎస్‌కు గట్టి పోటీగా నిలిచారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసిన శ్రీ గణేష్ రెండో స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. అయితే ఈ సారి అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడంతో గెలుపు ఆయనదేనని ఆయన అనుచరులు, కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే శ్రీ గణేష్ ఈసారి గెలవక గెలవకపోతే రాజకీయాలకు ఆయన దూరంగా ఉంటారని ఆయన అనుచరులు చెప్పకనే చెబుతున్నారు. అయితే తాను చేసిన సేవలు గెలిపిస్తాయని శ్రీ గణేష్ ధీమాతో ఉన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచినా నియోజకవర్గ అభివృద్ధి చేయలేరని శ్రీ గణేష్ చెబుతున్నట్టు సమాచారం. ఎందుకంటే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని తాను గెలిస్తే కంటోన్మెంట్ అభివృద్ధి పథకంలోకి తీసుకుపోతానని చెబుతున్నారు. ముఖ్యమంత్రి ఒకప్పటి మల్కాజిగిరి ఎంపీ పనిచేశారని, ఆయనకి కంటోన్మెంట్ సమస్యలు తెలుసన్నారు. ఆయనతో చర్చించి సమస్యలన్నీ తీర్చేందుకు తనకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు.

మరోవైపు బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన నివేదిత తన తండ్రి దివంగత సాయన్న చేసిన సేవలు గెలిపిస్తాయని ధీమాతో ఉన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కోసం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఇన్‌చార్జి శ్రీధర్ రెడ్డిలు ఎంతో కృషి చేశారు. ఇక పధానమంత్రి మోడీ చరిష్మా తనను గెలిపిస్తుందని డాక్టర్ వంశీ తిలక్ ధీమా వ్యక్తం చేశారు. అయితే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వారి అభ్యర్థులను ముందుగానే ప్రకటించినప్పటికీ బీజేపీ మాత్రం చివరి క్షణాల్లో అభ్యర్థిని ప్రకటించింది. దీంతో ఆ అభ్యర్థి నామమాత్రంగా ప్రచారం చేశారు. అంతేకాకుండా ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీజేపీ నుంచి దాదాపు 40 మంది వరకు అభ్యర్థులు ఉన్నప్పటికీ పార్టీ ఏరి కోరి వంశీ తిలక్‌ను అభ్యర్థిగా బరిలో దింపింది. అయితే గెలిచే అభ్యర్థి ఉన్నప్పటికీ వారి పేరును అధిష్టానం వద్ద ప్రస్తావించినప్పటికీ స్థానికంగా ఉండే సీనియర్ నాయకులు కొందరు ఆ పేరును వద్దని ఈసారి వేరే సామాజిక వర్గానికి ఇవ్వాలని పట్టుబట్టినట్టు కొందరు నాయకులు చెబుతున్నారు. ఏదేమైనప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే గట్టి పోటీ నెలకొన్నట్టు తెలుస్తోంది. పోటీలో ఉన్న నాయకులు గెలుపు తమదంటే తమదని ధీమాతో ఉన్నారు. ఇక కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా గెలిచేదెవరో జూన్ 4 వరకే వేచిచూడాలి.

నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ



నగరంలో భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు, మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ఆదేశించారు. గురువారం ఆమె మాట్లాడుతూ హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం కారణంగా రోడ్లపై నిలిచిపోయిన నీటిని డీఆర్ఎఫ్ సిబ్బంది తొలగిస్తున్నట్టు చెప్పారు.వివిధ ప్రాంతాల్లో ఉన్న డీఆర్ఎఫ్ సిబ్బందిని అలర్ట్ చేయాలని ఆదేశించినట్టు తెలిపారు. రోడ్లపై నిలిచిపోయిన నీటిని,విరిగిపడ్డ చెట్ల కొమ్మలను వెంటనే తొలగించాలని కోరారు. ఇంజినీరింగ్ అధికారులందరూ తమతమ ప్రాంతాల్లోని పరిస్థితిని సమీక్షించాలని ఆ ఆదేశించారు.జీహెచ్ఎంసి కంట్రోల్ రూమ్ కొచ్చే సమస్యలను క్షేత్రస్థాయి సిబ్బందికి వెంటనే తెలియజేయాలని సూచించారు. సిటిజన్స్ ఏమైనా సమస్యలు ఎదుర్కొంటే జీహెచ్ఎంసీ కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు.

అక్రమాలకు పాల్పడిన వారిని వీసీలుగా నియమించొద్దు

- ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ జేఎన్టీయూ, అంబేద్కర్ విశ్వవిద్యాల యాలలోని కొంతమంది ప్రొఫెసర్లు అర్హత లేకున్నా అక్రమాలకు పాల్పడి సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందారని.. వారిని ఎవరినీ వీసీలుగా నియమించకూడదని, బోధన, పాలన అనుభవం ఉన్న వారిని వీసీలుగా నియమించాలని ఓయూ ఏఐఎస్ఎఫ్ కౌన్సిల్ డిమాండ్ చేసింది. కౌన్సిల్ ఆధ్వర్యంలో గురువారం పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు లెనిన్, కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూబీఆర్ఎస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు వీసీలను నియమించడంలో పూర్తిగా జాప్యం వహించి నిర్వీర్యం చేసిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీసీల పదవి కాలం ముగియకముందే నోటిఫికేషన్ ఇచ్చి సెర్చ్ కమిటీల ఏర్పాటు చేసి వైస్ ఛాన్సలర్ నియామక ప్రక్రియ చేపట్టడాన్ని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా స్వాగతిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బోధన, పాలన అనుభవం ఉన్నవారిని వైస్ ఛాన్సలర్‌లుగా నియమించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇది ఇలా ఉండగా చదువు చెప్పాల్సిన కొంతమంది ప్రొఫెసర్లే పదోన్నతుల కోసం అక్రమాలకు పాల్పడి సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందారని వారిలో చాలామంది వీసీలుగా దరఖాస్తు చేసుకున్నారని వారిని ఎవరినీ వీసీ లుగా నియమించకూడదని ప్రభుత్వాన్ని కోరారు. యూజీసీ నిబంధనల ప్రకారం ఒక ప్రొఫెసర్ సీనియర్ ప్రొఫెసర్ కావాలంటే ఆ ప్రొఫెసర్ పది రీసెర్చ్ ఆర్టికల్స్ ను కలిగి ఉండాలని, అవి కూడా యూజీసీ కేర్ లిస్ట్, స్కోపస్, వెబ్ ఆఫ్ సైన్స్ లాంటి రీసెర్చ్ జర్నల్స్‌లలో పబ్లిష్ చేయాలని చెప్పారు. అంతే కాకుండా ఆ ప్రొఫెసర్ కింద ఇద్దరు పీహెచ్‌డీ పొందిన విద్యార్థులు ఉండాలి కానీ ఈ అర్హతలు లేకున్నా కొంతమంది ఓయూ, కేయూ, అంబేద్కర్, జేఎన్టీయూ ప్రొఫెసర్లు అక్రమాలకు పాల్పడి సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందారని ఆరోపించారు.. అక్రమాలకు పాల్పడిన వారిలో తెలంగాణ ఉన్నత విద్య మండలి పెద్దలు ఇప్పటికే ఆయా యూనివర్సిటీల వీసీ లుగా పనిచేస్తున్న వారు ఉన్నారన్నారు. కావున వారిలో ఎవరికీ వీసీల నియామకాలలో అవకా శం ఇవ్వకూడదని పదోన్నతుల ద్వారా అర్జించిన వేతనాన్ని ఆయా యూనివర్సిటీ రికవర్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ నికి విజ్ఞప్తి చేశారు. లేకపోతే భవిష్యత్తులో ఆందోళన కూడా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ సహాయ కార్యదర్శి భగత్, నాయకులు శేఖర్ అశ్విన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి సమీక్షా సమావేశం



నవతెలంగాణ-కంటోన్మెంట్

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో మల్కాజిగిరి నియోజకవర్గంలో లోక్ సభ ఎన్నికల ఓటింగ్ సరళిపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి డివిజన్‌లో ఉన్న పోలింగ్ బూత్‌లలో జరిగిన ఓటింగ్ సరళి, బీఆర్ఎస్‌కు పడే ఓట్ల అంచనా వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపొందడం కోసం కషి చేసిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మెన్ నంది కంటి శ్రీధర్, కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న , లడ్డు నరేందర్ రెడ్డి, కరంచంద్, జీ కే హనుమంత్ రావు, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్ , ఢిల్లి పరమేశ్, చిన్నా యాదవ్, లక్ష్మణ్ యాదవ్ ,వెంకటేష్ యాదవ్, శోభన్, మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీం, ఉస్మాన్ సంతోష్, మహేష్, జనార్ధన్, మల్లేష్, బీ ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సెట్ ఫీజును తగ్గించాలి

- ఓయూ బీఆర్ఎస్వీ నాయకులు

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్ (టీఎస్ సెట్) ఫీజును తగ్గించాలని కోరుతూ కన్వీనర్ ప్రొ.నరేష్ రెడ్డిని గురువారం ఓయూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. పరీక్ష అప్లికేషన్ ఫీజు అధికంగా ఉండడం చేత. చెల్లించే స్తోమత లేక చాలా మంది విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే పరీక్ష ఫీజును యూజీసీ నెట్‌కు ఎంత మొత్తంలో ఫీజు ఉందో అలానే మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులూ పెద్దమ్మ రమేష్ ,కొంపెల్లి నరేష్ ,కటం శివ ,శ్రీనునాయిక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను ఓడిస్తాం

- టీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను ఓడించి తీరుతామని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షు లు బారి అశోక్ కుమార్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రశ్నించె గొంతుకునంటూ ఊకదంపుడు వార్తలు చదివిన తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నోరెందుకో మూగబోయిందని ప్రశ్నిం చారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడు దల చేశారు. జర్నలిజం ముసుగులో బహుజన వాదిని, నిరుద్యోగ పక్షపాతిని అని చెప్పుకుని తిరిగిన తీన్మార్ మల్లన్న అలియాస్ ఎనాడు విద్యార్థి,నిరుద్యోగుల పక్షాన కొట్లాడా లేదనేది అందరికి స్పష్టమైన విషయం అన్నారు. ఊసరవెల్లి కూడా సిగ్గు పడేలా పచ్చి అవకాశవాదిలా మల్లన్న ఇన్నిరోజుల ప్రవర్తించిన తీరు విద్యార్థి మేధావులు గమనించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసిందని చెప్పిన మల్లన్న ఈ రోజు కాంగ్రెస్ ఎంత మంది ఉద్యమకారులను ఆదరించిదో చెప్పాలన్నారు. జీవో 46 బాధితులను కాంగ్రెస్ మోసం చేస్తుంటె ప్రశ్నించే గొంతుక ఎందుకు మూగపోయిందో చెప్పాలన్నారు. ప్రజా పాలన సామాజిక తెలంగాణ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన కులాలను మోసం చేస్తుంటే తన రాజకీయ పబ్బం గడంపుకోవడానికే కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీ బరిలో మల్లన్న ఉంటున్నారన్నారు. కాంగ్రెస్ ఇప్పటికైన ఉద్యమకారులను గుర్తుంచి,సామాజిక న్యాయం చేయకపోలే రానున్న రోజుల్లో తమ నుంచి అనేక ప్రతిఘటనలు ఏదుర్కోవల్సి వస్తదని చెప్పారు. ..



ఈదమ్మ పూజలో డిప్యూటీ మేయర్ దంపతులు

నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్ మాణికేశ్వర్ నగర్ లోని శ్రీరామ గండి కోట వడ్డెర సొసైటీ వారి ఆహ్వానం మేరకు గురువారం శ్రీ శ్రీ శ్రీ ఈదమ్మ తల్లి దేవాలయం ప్రతిష్ట ఉత్సవం, శ్రీరామ గండి కోట వడ్డెర సొసైటీ వారి ప్రథమ వార్షికోత్సవం, నూతన భవనం ప్రారంబోత్సవానికి ముఖ్య అతిధిగా జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు హాజరై కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వార్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వారు కోరుకున్నారు.

వీసీల నియామకాల్లో సామాజిక న్యాయం పాటించాలి

- బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగబాలు



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని ఖాళీ అయిన విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందుకు సంతోషిస్తున్నామని, కానీ గతంలో ఎమ్మెల్యేల విషయంలో, ఎంపీల విషయంలో కార్పొరేషన్ నియామకాల విషయంలో ఎక్కడా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించలేదని బీఆర్ఎస్వీ రాష్ట్రఉపాధ్యక్షుడు తుంగబాలు ఒక ప్రకటనలో అన్నారు. ఈ విషయాన్ని దష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ యూనివర్సిటీలకు సామాజిక కోణంలో వీసీలు నియామకాలు చేపట్టాలని కోరారు. దాదాపు 90 శాతం ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనారిటీ, అగ్ర వర్ణ పేదలు చదువుకునే విశ్వవిద్యాల యాలను మళ్ళీ దేశ ముఖ్ యూనివర్సిటీలుగా మార్చవద్దని తుంగబాలు హితవు పలికారు. వీసీల నియామకాల్లో సామాజిక న్యాయం పాటించని పక్షంలో ఖచ్చితంగా సామాజిక తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అలాగే యూనివర్సిటీల బలోపేత ానికి నిధులను మంజూరు చేయాలని, యూనివర్సిటీల్లో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పోరాడుతా మని తెలిపారు.

దీసవాలా రబ్బర్ ఇండస్ట్రీస్ విస్తరణే లక్ష్యం

- ఇండస్ట్రీస్ కో-ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హునేడ్ దీసవాలా



నవతెలంగాణ-బంజారాహిల్స్

మౌలిక సదుపాయాల కల్పన పై భారతదేశం ప్రధానంగా దష్టి కేంద్రీకరిం చటం ప్రారంభించినందున పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా హైదరా బాద్‌లో కొత్త తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు రబ్బరు సీలింగ్ రింగ్‌లు, రబ్బరు గ్యాస్కట్లు ఇతర రబ్బరు ఉత్పత్తుల తయారీలో అగ్రగామిగా ఉన్న దీసవాలా రబ్బర్ ఇండస్ట్రీస్ తన వ్యూహాత్మక వృద్ధి పథంలో భాగంగా గణనీయమైన విస్తరణను ప్రకటించింది. మేడ్చల్ సమీపంలోని కాళ్లకల్‌లో 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కంపెనీ తమ 4వ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. గురువారం సోమాజిగూడలోని ఓ హెూటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో దీసవాలా రబ్బర్ ఇండస్ట్రీస్ కో-ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హునేడ్ దీసవాలా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ముర్తాజా దీసవాలాతో కలిసి మాట్లాడారు. అత్యాధునిక యంత్రాలు ల్యాబ్ టెస్టింగ్ సదుపాయాన్ని కలిగి ఉందని, ఇది ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 7-8 టన్నుల నుండి రోజుకు 25 టన్నులకు పెంచుతూ అదనంగా,కంపెనీ పక్కనే ఉన్న యూనిట్‌ను కొనుగోలు చేసి 2025 నాటికి కార్యకలాపాలు నిర్వహించే దిశగా కషి చేస్తూనట్టు చెప్పారు. 1996లో హునేడ్ షబ్బర్ దీసవాలాచే స్థాపించబడిన దీసవాలా రబ్బర్ ఇండస్ట్రీస్ ఎల్లప్పుడూ ప్రపంచ మౌలిక సదుపాయాల కోసం సాంకేతి కంగా వినూత్నమైన, అనుకూలీకరించిన రబ్బరు పరిష్కా రాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

రోడ్డు వంతెన ప్రాజెక్టుల కోసం ఎలాస్టోమెరిక్ బేరింగ్ ప్యాడ్‌లు,రియల్ ఎస్టేట్ కోసం రబ్బరు స్పీడ్ బ్రేకర్లు, డక్టైల్ ఐరన్ కోసం పైప్ గ్యాస్‌కెట్లు, (యూపీవీసీ) కాంక్రీట్ పైపుల తయారీదారులు, ఆటోమొబైల్,విమానయానం పారిశ్రామిక ఉపయోగం కోసం రబ్బరు ఎక్స్‌ట్రూషన్ ప్రొఫైల్‌లు, ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అప్లికేషన్‌ల కోసం విస్తరణ జాయింట్లు,రైల్వే ట్రాక్ ప్రాజెక్ట్‌ల కోసం రైల్ ప్యాడ్‌లు ఫార్మాస్యూటికల్ పరిశ్రమ కోసం సిలికాన్ ఉత్పత్తులు కంపెనీ అందిస్తుంది. కంపెనీకి హైదరాబాద్‌లోని బాలా నగర్‌లో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా 3 తయారీ యూనిట్లు ఉన్నాయని వివరించారు. దేశంలో రైలు, రోడ్డు, విమానయానం ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టలలో పెట్టుబడులు మరింత ఊపందుకున్నాయన్నారు.



ముఖ్యమంత్రి హామీ హర్షణీయం

- తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం

నవతెలంగాణ-బంజారాహిల్స్

ముదిరాజ్‌లకు మంత్రి పదవి కేటాయిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం హర్షణీయమని తెలంగాణ ముదిరాజ్ మహాసంఘం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముదిరాజ్ సంఘ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తూ, మత్స్య సహకార సొసైటీలకు నేరుగా డబ్బులు పంపిణీ చేసి,పెట్టుబడి సహాయాన్ని అందించాలని కోరారు. మృగశిరకార్తె రోజు హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లాలో ఫిష్ ఫెస్టివల్‌ను నిర్వహించే విధంగా ఆదేశాలివ్వాలని, ముదిరాజ్‌లను బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చడంతో పాటు నామినేటెడ్ పదువులు ఇస్తామన్న హామీని నెరవేర్చాలని కోరారు. తెలంగాణ ముదిరాజ్ మహాసంఘం రాష్ట్ర నాయకులు బొక్క శ్రీనివాస్, ఉప్పరవేణి రంజిత్, సుంకర మహేశ్, మన్నె వెంకటేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో

పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



- జూన్ 12 పాఠశాలలు ప్రారంభం నాటికి పనులన్నీ చేయాలి
- బడుల్లో నాణ్యమైన పనులు జరిగేలా చూడాల్సిన బాధ్యత విద్యాశాఖదే
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టవలసిన కనీస మౌలిక వసతులకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ, డీఈవో, డిప్యూటీ ఐవోలు, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలతో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలోని 440 ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, పెయింటింగ్, బెంచీలు. గ్రీన్ చాక్ బోర్డు, మేజర్ మైనర్ మరమ్మత్తులు, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టవలసిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలన్నారు. నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడొద్దని సూచించారు. పనులను నాణ్యతతో చేయించుకోవలసిన బాధ్యత విద్యా శాఖదే అని తెలిపారు. పాఠశాలల్లో మంచి బ్రాండ్ ఉన్న కంపెనీల నాలుగు ఫ్యాన్లు, 4 ట్యూబ్ లైట్స్ పెట్టాలని సూచించారు. నాణ్యమైన మరుగుదొడ్లు, టాయిలెట్స్‌లలో మంచి టైల్స్ , రన్నింగ్ వాటర్ ఉండాలని ఆదేశించారు. పాఠశాలల్లో మున్సిపల్ నల్లా లేనిచోట హెచ్ఎండబ్ల్యూఎస్ వారితో మాట్లాడి పైప్ లైన్ ద్వారా పిల్లలకు మంచి తాగునీరు అందేలా చూడాలన్నారు. పాఠశాలల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. పాఠశాలల్లో తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్ తదితర వాటిని రిపేర్ చేయించుకోవాలన్నారు. పాఠశాలల్లో ఉన్న టాయిలెట్స్‌కు, లేనిచోట కొత్తవి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. పాఠశాలల్లో తాగునీటి సమస్య రాకుండా పాత వాటికి రిపేర్ చేయించాలని స్టీల్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని, పనులన్నీ నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. పాఠశాలల్లో పనులు చేపట్టకముందు, పనులు చేపట్టిన తర్వాత వాటి ఫోటోలను తీయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, టీఎస్ ఈడబ్ల్యూఐడీసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షఫీ మియా, జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కో-ఆర్డినేటర్ రజిత, డిప్యూటీ ఐవోఎస్‌లు, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు పాల్గొన్నారు.



గ్లేని గల్ఫ్ అవేర్ హాస్పిటల్‌లో నిర్వహించిన నర్సు డే వేడుకల్లో పాల్గొన్న అక్షయ్ తివారి, డాక్టర్ వివేక్, డాక్టర్ కరుణాకర్ రెడ్డి తదితరులు..



నవతెలంగాణ - చైతన్యపురి

వర్ష బీభత్సానికి చైతన్యపురిలో ఉన్న ప్రభాత్ నగర్‌లోని ఓ వృక్షం గాలివానకు నేలకొరిగింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని స్థానికులు తెలిపారు.

ఇన్‌లైన్ స్కేటింగ్ హాకీ పోటీలకు నందిత ఎంపిక



నవతెలంగాణ - హయత్‌నగర్

రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన సెలక్షన్‌లో మన్సూరాబాద్ డివిజన్‌కు చెందిన టంగుటూరి నందిత ఇన్లైన్ హాకీ సీనియర్ ఉమెన్ క్యాటగిరీలో ఇండియా టీమ్‌కు సెలెక్ట్ అయింది. ఇటలీ దేశం నందు నిర్వహించే ఇన్లైన్ స్కేటింగ్ హాకీ పోటీలకు ఎంపిక అయిన సందర్భంగా నందిత తన తండ్రి టంగుటూరి నాగరాజుతో కలిసి ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఏ టైప్ క్వాటర్స్ నందు రోలర్ స్కేటింగ్ రింక్ గ్రౌండ్ నిర్మించారని గుర్తు చేశారు. ఆ గ్రౌండ్ నందు శిక్షణ తీసుకొని వివిధ రాష్ట్రాల నందు అత్యుత్తమ ప్రదర్శన కనపరచడం హర్షించ దగ్గ విషయం అని అన్నారు. ఆగస్టులో ఇటలీలో జరిగే పోటీలకు ఎంపిక కావడం నిజంగా గర్వించదగ్గ విషయం అని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ సభ్యులకు, కోచ్ సభ్యులు శ్రీనివాస్, సత్యంలకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

'నాటకాన్ని సజీవంగా బతికించుకుందాం'

నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ సహకారంతో ఎస్.ఆర్.ఆర్. చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్కేపురం డివిజన్ చిత్ర లే అవుట్ సంక్షేమ సంఘం భవనంలో శ్రీకృష్ణ రాయబారం పద్య నాటక ప్రదర్శనను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన తరువాత ఇప్పటి ప్రజానీకానికి నాటకం యొక్క ప్రాధాన్యత తెలియలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నాటకం విలువ తెలుసుకోవాలని కోరారు. అనంతరం నాటకంలోని పాత్రదారులకు మెమెంటో, శాలువా, మెడల్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి.శేఖర్ రావు, సాధు శ్యాం ప్రసాద్, మురళీమోహన్ రాజు,



అతిథులు మాట్లాడుతూ కనుమరుగైపోతున్న నాటకాన్ని బ్రతికించుకుందామన్నారు. గతంలో నాటకాలకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని గుర్తుచేశారు. సినీ, టీవీ రంగం ఎమ్.రామచంద్ర రావు, డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి, ఎస్.లింగారెడ్డి, డాక్టర్ ఎస్.రామచంద్ర రావు, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

30 మందికి ఇంకుడు గుంతల నిర్మాణంపై శిక్షణ



నవతెలంగాణ - సిటీబ్యూరో

పలువురు నగర వాసులు, ప్లంబర్లకు ఇంకుడు గుంతలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని జలమండలి నిర్వహించింది. జూబ్లీహిల్స్‌లోని రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్కులో గురువారం ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఇంకుడు గుంతల నిర్మాణంపై జలమండలి గత నెలలో 3 రోజుల పాటు శిక్షణ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే.. అప్పుడు వీలుకాని వారు.. ఆన్ లైన్ లో నమోదు చేసుకున్నారు. వీరిలో 30 మంది ఉండగా, వీరందరికి ఇవ్వాళ శిక్షణ ఇచ్చారు. ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి జాలా సత్యనారాయణ మాట్లాడుతూ.. జలమండలి, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, సీడీఎంఏ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. గత నెలలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శిక్షణ పొందారని వారంతా ఇప్పటికే పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు కూడా చేపడుతున్నారని పేర్కొన్నారు. గతంలో పేరు నమోదు చేసుకోని వారు ఇప్పుడు శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వారికి ఇంకుడు గుంతల నిర్మాణం, ప్రాముఖ్యం, విలువను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించామన్నారు. ప్లంబర్లు అంతా.. భవిష్యత్తులో పనికి వెళ్లిన సమయంలో అక్కడ ఇంకుడు గుంత లేకపోతే, ముందుగా దాని గురించి చెప్పిన తర్వాతే పని చేస్తామని ప్రతిజ్ఞ చేసినట్లు పేర్కొన్నారు.

ఎన్నికల సందర్భంగా

భారీగా మద్యం, నగదు సీజ్





రూ.5,93,29,772 విడుదల

డీజీసీకి 201 కేసులు సిఫారసు

నవతెలంగాణ - సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో ఎక్కడికక్కడ ప్రత్యేక తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విలువైన వస్తువులు, నగదు, మద్యంను ప్రత్యేక బృందాలు సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఆధారాలు లేని రూ.8,48,65,710 నగదుకు సంబంధించి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి సిఫారసు చేయగా, 192 కేసులకు సంబంధించి రూ.5,93,29,772 డీజీసీ ద్వారా విడుదల చేశారు. జిల్లాలో ఆధారాలు లేకుండా 50 వేల రూపాయలు మించి నగదును తీసుకెళ్తున్న 201 మంది వ్యక్తుల నుండి వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు నగదును సీజ్ చేశారు. సీజ్ చేసిన నగదులో రూ.10 లక్షలకు మించి పట్టుబడిన 6 కేసులకు సంబంధించి రూ.1,88,86,938 ఆదాయ పన్ను, కమర్షియల్ టాక్స్ శాఖలకు రెఫర్ చేసినట్లు తెలిపారు. అదే విధంగా 3 కేసులలో రూ. 66,49,000 ఆదాయ పన్ను శాఖ సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ కంటోన్మెంట్‌కు సంబంధించి 11 కేసులలో సీజ్ చేసిన 52,84,015 రూపాయల విలువగల నగదు, ఇతర వస్తువులలో ఇప్పటి వరకు జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సరైన ఆధారాలు చూపిన 9 మందికి 26,03,855 రూపాయల విలువ గల నగదు, ఇతర వస్తువులు విడుదల చేశారు. రెండు కేసులకు సంబంధించి రూ.26,80,160 నగదు ఆదాయపన్ను శాఖకు రెఫర్ చేసినట్టు డీఈఓ తెలిపారు.

సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం సందర్శన



నవతెలంగాణ - ఎల్బీనగర్

సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈవీఎం మిషన్స్ భద్రపరిచారు. తెలంగాణ లోక్ సభ ఎన్నికలు-2024 నేపథ్యంలో 07-మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గంలోని 049-ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి గురువారం డి.ఎస్. లోకేష్ కుమార్, ఐ.ఏ.ఎస్ అడిషనల్ చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్, గౌతమ్ పోత్రు, రిటర్నింగ్ అధికారి, 07-మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం మరియు కలెక్టర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎస్ పంకజ, 049-ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ మరియు సంబంధిత నోడల్ అధికారులు కలిసి సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలోని స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేశారు.

నగరాన్ని ముంచెత్తిన వాన

నవతెలంగాణ- మలక్‌పేట్

వాతావరణంలో మార్పులొచ్చి గురువారం సాయంత్రం సమయంలో భారీ వర్షం కురిసింది. మలక్‌పేట్‌లోని పలు కాలనీలు జలమయమైనాయి. మలక్ పేట్ ప్రధాన రహదారిపై నీరు నిలవడంతో ట్రాఫిక్‌కు కొంత అంతరాయం కలిగింది. వర్షపు నీరు ఎక్కువ కావడంతో డ్రైనేజీలు పొంగి రహదారులపై ప్రవహించాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భానుడి ప్రతాపానికి తల్లడిల్లిన నగర వాసులు సేద తీర్చుకున్నారు. ఎండ తీవ్రత ఇకపై తగ్గుతుందని భావిస్తున్నారు.





పీఆర్టీయూఎస్ క్రియాశీల

సభ్యుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ - సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా సైదాబాద్ మండలంలోని టీఎంఆర్ఎస్ ముషీరాబాద్ బాలుర-1 పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న బి.నరసింహ ఎన్నికల విధులలో పాల్గొంటూ దురదృష్టవశాత్తు చనిపోయారు. నరసింహ పీఆర్టీయూఎస్‌లో క్రియాశీల సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఈ మేరకు గురువారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి వారి స్వగృహంలో కుటుంబ సభ్యులను ఓదార్చి వారి సతీమణి వర్షితకు రూ. లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెలి కమలాకర్ రావు, మాజీ ఎమ్మెల్సీలు పూల రవీందర్, పీఆర్టీయూఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. మధుసూదన్ రెడ్డి, టి.తిరుపతి రెడ్డి పాల్గొని నరసింహ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పదిలో 'డీపీఎస్' విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత

ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, పల్లవి గ్రూపు ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మెన్ మల్క కొమరయ్య





నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం ఎంతో హర్షణీయమని ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, పల్లవి గ్రూపు ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ మల్క కొమరయ్య హర్షం వ్యక్తం చేశారు. నాదర్‌గుల్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రిన్సిపాల్ టి.పద్మ జ్యోతితో కలిసి ఆయన మాట్లాడారు. ఇటీవల వెలువడిన సీబీఎస్సీ పదవ తరగతి ఫలితాలలో నాదర్ గుల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. నాదర్ గుల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 2016లో స్థాపించడం జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి ఏటా ఘన విజయాలను సాధిస్తూ.. మంచి ఫలితాలు నమోదు చేయటం జరుగుతుందన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు, సిబ్బందికి చైర్మన్ కొమరయ్య అభినందనలు తెలియజేశారు.

'సామాజిక విప్లవకారుడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి'



ట్యాంక్ బండ్‌పై ఉన్న పోతులూరి బ్రహ్మం విగ్రహం దగ్గర 17న బ్రహ్మం ఆరాధన కార్యక్రమం

నవతెలంగాణ - ఎల్బీనగర్

సామాజిక విప్లవకారుడు, సంఘ సంస్కర్త, కాలజ్ఞాన సృష్టికర్త, మూఢ నమ్మకాలను తరిమికొట్టిన మహానుభావుడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని సీనియర్ జర్నలిస్టు ఇంద్రవెల్లి రమేష్, వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగా చారిలు అన్నారు. బ్రహ్మంగారి ఆలోచన - మన కర్తవ్యం అనే అంశంపై కొత్తపేట వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యాలయంలో గురువారం రాయబండి పాండురంగా చారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇంద్రవెల్లి రమేష్ మాట్లాడుతూ అంటరానితనం తీవ్రంగా అమలవుతున్న ఆ రోజుల్లో కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా జ్ఞానాన్ని బోధించిన మహా జ్ఞాని, స్త్రీ పక్షపాతి అని కొనియాడారు. సమాజంలోని మూఢనమ్మకాలు, విశ్వాసాలను ఖండిస్తూ సమాజంలో మార్పు కోసం 450 సంవత్సరాల కిందటే పోరాడారని, ఆయన చెప్పినవన్నీ ముందు చూపుతో కాలజ్ఞానం రాశాడని, ఈనాటికీ నిజమవుతున్నాయని గుర్తుచేశారు. తెలుగు సాహిత్యంలో ఎన్నో రచనలు రాశారని, ఒక కొత్త అధ్యాయాన్ని సృష్టించిన చైతన్య మూర్తి వీరబ్రహ్మేంద్రస్వామి అని ఇంద్రవెల్లి కొనియాడారు.

సామాజిక ఉద్యమకారుడు మోహన్ బైరాగి, వర్కర్స్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ దుర్గేలు మాట్లాడుతూ...17వ శతాబ్దంలో దక్షిణ భారతదేశంలో మూఢచారాలు, అంధ విశ్వాసాలు, వర్ణవ్యవస్థను అడ్డం పెట్టుకొని సాగే సాంఘిక అసమానతులపై, కుల, మత వైశ్యామ్యాలపై అంటరానితనంపై, బలహీన వర్గాలకు విద్యా అవకాశాలపై, ఆంక్షలుపై తన జీవితమంతా తార్కిక బోధనలు, రచనలు, ఆచరణలతో ప్రజల్లో చైతన్య రగిలించిన సంఘ సంస్కర్త వీరబ్రహ్మేంద్రస్వామి అని వివరించారు. నా పేరు చెప్పుకొని దొంగ స్వాములుగా అవతరించి.. అభం, శుభం తెలియని వాళ్ళని అన్ని రకాలుగా మోసం చేస్తారని ఆనాడే వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పారని గుర్తుచేశారు. ఆయన కోరుకున్న ఆశయాలను మనం కొనసాగించినప్పుడే నిజమైన మార్పువస్తుందన్నారు.

పాండురంగా చారి మాట్లాడుతూ.. బ్రహ్మంగారు సామాజిక విప్లవ కారుడిగా, అభ్యుదయ వాదిగా సమాజంలోని మార్పు అనివార్యమని ఆనాడే చెప్పారని, కులాలు, మతాలు లేవు మానవులంతా సమానమేనని ఆనాడే కరాకండిగా చెప్పారని గుర్తుచేశారు. ఈనాడు కులం, మతంతో చిచ్చు పెడుతూ రాజకీయం పబ్బం కడుతున్నారని, అది కూడా కొన్ని రోజులకే పరిమితం అవుతుందని ఆనాడే చెప్పారని అన్నారు. ముఖ్యంగా సబ్బండ వర్గాలు చదువుకొని ప్రశ్నించే తత్వం రావాలని ఆనాడే బ్రాహ్మణిజంపై పోరాడారని పేర్కొన్నారు. అదేవిధంగా ట్యాంక్ బండిపై ఉన్న పోతులూరి బ్రహ్మం విగ్రహం దగ్గర ఈ నెల 17న బ్రహ్మం ఆరాధన కార్యక్రమం జరుగుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ హాజరై ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మారోజు సునీల్ కుమార్, వర్కర్స్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి రాములు, వర్కర్స్ పార్టీ నాయకులు బడే అజయ్ కుమార్, కృష్ణమాచారి, శ్యాంసుందర్, సోమేశ్వరరావు, శ్రీకాంతాచారి, విజయలక్ష్మి, వరలక్ష్మి, రాజేశ్వరరావు, వెంకట్ రెడ్డి, పాండురంగా చారి, అన్నదానం భాస్కర్, లింగాచారి, వెంకటాచారి, శివతేజ బాబు, శ్రీనివాస్, చల్లా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



మన్సూరాబాద్ 'డబుల్' అధ్యక్షుడిగా గండికోట



నవతెలంగాణ - హయత్‌నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్‌లో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని నూతనంగా రెండో సారి ఎన్నికైన అధ్యక్షుడు గండికోట భీమరాజు హామీ ఇచ్చారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నూతన కమిటీ ఎన్నికలను గురువారం నిర్వహించారు. మొత్తం 288 డబుల్ బెడ్ రూం ఇండ్లు ఉండగా.. 201 ఇండ్లు ప్రస్తుతం పూర్తి కాగా అందులో 191మంది తమ ఓటును వినియోగించుకున్నారు. ఎన్నికల బరిలో ముగ్గురు నిలిచారు. 58ఓట్లు గుంజ బాలరాజుకు, 91ఓట్లు గండికోట భీమ రాజుకు, జగన్నాథం గంగయ్యకు 41ఓట్లు పోలయ్యాయి. గతంలో అధ్యక్షుడుగా పనిచేసిన గండి కోట భీమ రాజుకు 91ఓట్లు పోలవగా 33ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా గెలిచిన భీమా రాజు మాట్లాడుతూ..గతంలో తాను చేసిన అభివృద్ధి పనులే తనను గెలిపించాయని అన్నారు. బస్తీవాసులు తనపై నమ్మకంతో మరోసారి అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో బస్తీవాసుల అందరి సహకారంతో స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

ఆటో డ్రైవర్ రమేష్‌కు ఎమ్మెల్యే బండారి పరామర్శ



నవతెలంగాణ-ఉప్పల్

రామాంతపూర్ డివిజన్ శ్రీరామ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ రమేష్ ఇటీవల ప్రమాదానికి గురయ్యాడు. అతడి ఆర్థిక పరిస్థితి దీనంగా ఉన్నదని బీఆర్ఎస్ రామంతాపూర్ నాయకులు గంథం నాగేశ్వరావు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆయన వెంట నాయకులు గంథం నాగేశ్వరావు, శ్రీనివాస్‌రెడ్డి, మందపాటి శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఈటల రాజేందర్ పరామర్శ



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ సర్కిల్ బొల్లారం బూర్తుంగూడలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మల్లారెడ్డి కుటుంబ సభ్యులను బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పరామర్శించారు. గురువారం మృతుడి కుమారుడు టి.మధుసూధన్‌రెడ్డిని, ఇతర బంధువులను కలిసి ధైర్యం చెప్పారు. ఈటల వెంట మురళీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శశి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఈటల రాజేందర్ గెలుపు ఖాయం



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపాల్టీలోని వివిధ కాలనీలోని బీజేపీ నేతలు ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తన కోసం పనిచేసిన ప్రతీ కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. కౌకుంట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ హ్యాట్రిక్ సాధిస్తుందని, ఈటల భారీ మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

డీసీఎం, ఆటో ఢీకొని ఆటో డ్రైవర్ మృతి



నవతెలంగాణ-మేడ్చల్

డీసీఎం, ఆటో ట్రాలీ వాహనాలు ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన గురువారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మేడ్చల్ చెక్ పోస్ట్ నుంచి అయోధ్యకు వెళ్లే దారిలో ఆటో ట్రాలీ వాహనం, డీసీఎం ఢీకొని ఆటో డ్రైవర్ ఉప్పల నాగరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో ఇరుక్కున్న నాగరాజును స్థానికులు ఎంతో కష్టపడి బయటకు తీసి అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ వచ్చే సరికి పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడితే చర్యలు



- రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి
- అక్రమ నిర్మాణాలు తొలగింపు

నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని జవహర్ నగర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన ఇండ్లను కాప్రా తహశీల్దార్ సుచరిత ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బందితో కలిసి కూల్చేశారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. జవహర్ నగర్‌లో ప్రభుత్వ భూములే అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. పేద ప్రజలు ప్రభుత్వ భూములను కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. భూ కబ్జాదారులు పేపర్ పై లే అవుట్లు చేసి అమాయక ప్రజలకు కట్టబెట్టి సొమ్ము చేసుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోని పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది కాశీరాం, రమేష్, రవి, చాంద్ పాషా, తదితరు లు పాల్గొన్నారు.

వేసవి తాపం నుంచి ఉపశమనం

జవహర్ నగర్ అంతటా భారీ వర్షం

నవతెలంగాణ - జవహర్‌నగర్

వేసవి తాపం నుంచి ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గురువారం సాయంత్రం ఆకాశమంత దట్టమైన మేఘాలతో కమ్ముకొని భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇన్ని రోజులు ఎండలతో ఉక్కిరిబిక్కిరైన జనాలు వాతావరణం చల్లబడడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

యువతి అదృశ్యం.. కేసు నమోదు



నవతెలంగాణ-మేడ్చల్

యువతి అదృష్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో నివసిస్తున్న తాటికొండ జయమ్మ, నూకయ్య దంపతుల కుమార్తె తాటికొండ పావని(20) డబిల్‌పూర్ గ్రామంలోని ఇన్ఫోటెక్ కంపెనీలో పనిచేస్తున్నది. కాగా 13వ తేదీన సోమవారం ఉదయం తన స్నేహితురాలి బర్త్ డే ఫంక్షన్‌కు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టు పక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకి లభించలేదు. దీంతో పావని తల్లి జయమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ తెలిపారు.

ఇండ్లల్లోకి వర్షపు నీరు..ఇబ్బందుల్లో ప్రజలు



వాడి వేడిగా మేడ్చల్ జెడ్పీ సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

అక్రమ నిర్మాణాలు.. వడ్ల కొనుగోళ్లపై మేడ్చల్ జిల్లా పరిషత్ సమావేశం వాడివేడిగా సాగింది. గురువారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన మేడ్చల్‌లోని జడ్పీ హాల్‌లో నిర్వహించారు. జడ్పీ సీఈవో దిలీప్ కుమార్, జడ్పీ వైస్ చెర్మెన్ బెస్త వెంకటేష్, జెడ్పీటీసీలు హరి వర్ధన్‌రెడ్డి, అనితా లాల్లయ్య, ఎంపీపీలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, దాసరి ఎల్లుభాయి, హారిక, రజిత, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుసూదన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య నివేదిక ప్రకటించిన తర్వాత జెడ్పీటీసీ హరివర్ధన్ రెడ్డి, ఎంపీపీ ఏనుగు సుదర్శనరెడ్డిలు అక్రమ నిర్మాణాలపై నిలదీశారు. జిల్లాలో చెరువులు, కుంటలు, నాలాలు కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. జీపీ, అక్రమ లే అవుట్లలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, జిల్లా కలెక్టర్‌తో సహా, పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అదేవిధంగా జిల్లా స్థాయి అధికారులను గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా నియమించడం వల్ల వాళ్లు



గ్రామాల్లోకి రావడం లేదని, పారిశుధ్య, పన్నుల వసూళ్లు, ఇతరత్ర సమస్యలు పేరుకుపోతున్నాయని సభ్యులు నిలదీశారు. పారిశుధ్య కార్మికులకు ఆరు నెలల నుంచి జీతాలు లేవన్నారు. దీనిపై స్పందించిన డీపీవో పార్లమెంట్ ఎన్నికల విధుల్లో ఉండడం వల్ల చర్యలు తీసుకోవడంలో ఆలస్యమైందని, ఇక మీదట అన్నింటిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వడ్ల కొనుగోళ్లపై ..

జిల్లాలో వడ్ల కొనుగోళ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డిలు ఆరోపించారు. ధాన్యం అరబోసి నెల రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయడం లేదని, కాంటా అయిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడం లేదని మండిపడ్డారు. తారు, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని సర్కార్ ప్రకటిస్తున్నా.. క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉందన్నారు.

దీనిపై వ్యవసాయ అధికారి మేరి రేఖ వివరణ ఇస్తూ గతేడాది కంటే ఎక్కువే ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రాజేశ్వర రెడ్డి స్పష్టంచేశారు.

అభివృద్ధి పథంలో మేడ్చల్ జిల్లా

-జడ్పీ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి

ఈ సందర్భంగా జడ్పీ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను అనుకుని ఉండటం వల్ల ఎంతో అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మేడ్చల్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉందన్నారు. అధికారుల కృషి, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.



నీటి వ్యాపారం అరికట్టాలని వినతి



నవతెలంగాణ-అల్వాల్

ఎంజీ నగర్‌లో అరున్నర ఇంచుల బోర్లను వేసి అక్రమంగా నీటి వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎంజీనగర్ కాలనీవాసులు తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఎంజీ నగర్‌లో మోహన్ యాదవ్ అనే వ్యక్తి తన ఇంటిలో అరున్నర ఇంచుల మూడు బోర్లు వేసి అక్రమంగా నీటి వ్యాపారం చేస్తున్నాడని ఏడాది క్రితం కాలనీవాసులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు ఒక్క బోరు మినహా మిగిలిన బోర్లకు సీజ్ చేశారు. అప్పుడు కాలనీ వాసులు అండగా స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ఉన్నారు. కాగా మళ్లీ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి నీటి వ్యాపారం చేయడంతో కాలనీలోని ఇండ్లల్లో బోర్లు ఎండిపోతున్నాయని మోహన్ యాదవ్ ఇంటిలోని బోర్లకు సీజ్ చేయాలని కాలనీవాసులు గురువారం అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నరహరి, నరేష్, శీను, రాజయ్య, చారి , శ్రీను, చిన్నయ్య, కృష్ణ, లక్ష్మీబాయి, పద్మ, నర్సమ్మ, స్వాతి, ఎంజీ నగర్ వాసులు పాల్గొన్నారు.









నగరంలో భారీ వర్షం.. రోడ్లన్నీ జలమయం






















కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని , నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 32వ డివిజన్ అధ్యక్షులు పి.ప్రభాకర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన 32వ డివిజన్‌లోని నీటి పైప్ లైన్ సమస్య గురించి కే.ఎస్.ఆర్‌కి తెలియజేశారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి, త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న, రాజీవ్ గృహకల్ప వాసులు రాజు, ప్రసాద్, పంతులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్



జూబ్లీహిల్స్‌లోని హొటల్ దసపల్లాలో గురువారం జరిగిన టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ ఆత్మీయ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బత్తిన రాంకుమార్ గౌడ్ కలిశారు. నవతెలంగాణ-బాలానగర్

తూతూమంత్రంగా తూనిక కొలతల తనిఖీలు..!

- తూకాల్లో నిత్యం మోసపోతున్న వినియోగదారులు
- పత్తాలేని తూనికలు, కొలతల శాఖ అధికారులు
- దాడులకు దూరం.. మామూళ్లకు ఆలవాలం
- అడ్డగోలుగా దోచేస్తున్న వ్యాపారులు
- సిబ్బంది కొరతతో శాఖకు ఇబ్బందులు





నవతెలంగాణ-బాలానగర్

కాసుల దాహంతో వ్యాపారులు చేస్తున్న మోసం.. కండ్లు మూసుకొని నిద్ర నటిస్తున్న అధికారుల నిర్లక్ష్యం వెరసి వినియోగదారుల జేబులకు చిల్లులు పడుతున్నాయి.. నిత్యావసరాల వస్తువుల తూకాల్లో పట్టు తప్పుతున్నా.. వ్యాపారుల మోసాలను నియంత్రించేందుకు చట్టాలున్నా.. ప్రజల్లో అవగాహన కొరవడడం అవరోధంగా మారింది... ఎవరికి వారే తమకెందుకు అనే ధోరణిలో ఉండటం వల్ల వ్యాపారులు విచ్చలవిడిగా దోచుకుంటున్నారు. తనిఖీలు చేయాల్సిన అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో తమ శాఖ విధులు పట్టించుకోలేని దుస్థితి ఏర్పడింది.. బాలానగర్, కూకట్‌పల్లి, సనత్‌నగర్‌లలో ఈ తూనికల మోసాలు వెలుగు చూస్తున్నాయి. ఈ విషయంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వినియోగ దారులు కోరుతున్నారు.

నిత్యం మనం ఎన్నో రకాల వస్తువులను కొనుగోలు చేస్తుంటాం. తూనిక లేదా కొలత విషయంలో ఏ విధమైన మోసానికి గురి కాకుండా నాణ్యమైన వస్తువులను పొందటం వినియోగదారులుగా మన హక్కు. కాని ఆ హక్కును సాధించుకోగలగటం అంత సులభమేమీ కాదు. విపణి వీధిలో వినియోగదారులుగా మనం ఎన్నో రకాలుగా మోసాలకు గురవుతూనే ఉన్నాం. వస్తువులపై ముద్రించిన ధర కంటే ఎక్కువ ధరను వ్యాపారులు వసూలు చేస్తూనే ఉన్నారు. కిలో అని కండ్ల ముందే తూచి, ఇచ్చిన కందిపప్పు వాస్తవానికి ఎనిమిది వందల గ్రాములే ఉంటోంది. పాలు లేదా కిరోసిన్ కొలత విషయంలోనూ తరుగు సర్వసాధారణంగా ఉంటోంది. ఆటోవాలా మీటరు మీద పది రూపాయాలు ఎక్కువ అడిగే సంగతి అలా ఉంచి, ఒకే దూరానికి ఒక్కో మీటరు ఒక్కొక్క రీతిన తిరుగుతూ ఉంటుంది. పెట్రోలు బంకుల్లో ఆపరేటర్ల హస్తలాఘవం వల్ల వాహనదారులు ఎంతో కొంత నష్టపోక తప్పటం లేదు. కేవలం కొనేటప్పుడే ఇలాంటి తరుగు ఉంటుందనుకొంటే పొరపాటే! రైతులు రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన ధాన్యాన్ని అమ్మేటప్పుడు 70కిలోల బస్తాకు దాదాపు ఆరేడు కిలోలు తూకంలో మోసాల కారణంగా నష్టపోతున్నారు. ఇలా తూనికలు-కొలతల్లో మోసాలవల్ల వినియో గదారులు తాము చెల్లించే డబ్బుకు తగిన విలువైన వస్తువును పొందలేక నష్టపోతున్నారు. కనుక ఈ విషయంలో వినియోగ దారుల రక్షణ కోసం ప్రవేశ పెట్టినదే తూనికలు-కొలతల చట్టం.

గతంలో తూనికలు-కొలతలు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రీతిగా ఉండేవి. కొలతలకు ఒక ప్రాంతంలో మానికను ఉపయోగిస్తే మరొక ప్రాంతంలో 'శేరు'ను ఉపయోగించేవారు. అలాగే తూనికలు-కొలతలకు సంబంధించి మూర, సోల, గిద్ద, వీశె, సవాశేరు ఇలా వేర్వేరు కొలతలు వాడేవాళ్లు ఉండేవారు. దీనివల్ల వినియోగ దారుల్లో వస్తువు పరిమాణం, విలువ విషయంలో కొంత అయోమయం ఉండేది. అయితే స్వాతంత్ర్యానంతరం దేశమంతటా ఒకే విధమైన తూనికలు-కొలతలను ఉపయోగించేలా నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించారు. 1976వ సంవత్సరంలో స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ యాక్ట్‌ను ప్రవేశపెట్టారు. ప్యాక్ చేసి అమ్మే వస్తువులకు సంబంధించి స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ (ప్యాకేజ్డ్ కామొడిటీస్) రూల్స్‌ను రూపొందించారు. దేశవ్యాప్తంగా ఈ చట్టాన్ని ఒకే విధంగా అమలు చేసేందుకు వీలుగా 1985లో స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యాక్ట్‌ను ప్రవేశపెట్టారు.

తూనికలు-కొలతల చట్టాన్ని అమలుచేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ప్రతి రాష్ట్రంలో ఉన్నట్టే మన రాష్ట్రంలో కూడా లీగల్ మెట్రాలజీ కంట్రోలర్ ప్రధానాధికారిగా ఈ విభాగం పని చేస్తోంది. రీజనల్ డిప్యూటీ కంట్రోలర్‌లు, అసిస్టెంట్ కంట్రో లర్స్, డిస్ట్రిక్ట్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్లు ఈ శాఖలోని ప్రధాన అధికారులు.

ఎవరికి ఫిర్యాదు చేయాలి?..

తూనికలు-కొలతల విషయంలో మోసపోయినట్లు భావించినప్పుడు స్థానిక లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. లేదా కంట్రోలర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. లీగల్ మెట్రాలజీ గ్రీవియన్స్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. వ్యాపారి మోసగిస్తున్నట్టు నిరూపణయితే ఆ వ్యాపారికి జరిమానాతో పాటు జైలుశిక్ష కూడా విధించే అవకాశం ఉంది. స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ యాక్ట్ 1976, స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 1985లలో 1986లో చేసిన సవరణల వల్ల వినియోగదారులు, గుర్తింపు పొందిన వినియోగదారుల సంఘాలు నేరుగా కోర్టుల్లో కేసులు దాఖలు చేసే అవకాశం లభించింది. సవరణలకు ముందు ఈ అధికారం కేవలం తూనికలు-కోలతల అధికారులకు మాత్రమే ఉండేది. వినియోగదారుల రక్షణ చట్టం అమలులో భాగంగా ఏర్పాటైన జిల్లా వినిగదారుల ఫోరం, రాష్ట్ర కమిషన్, జాతీయ కమిషన్‌లలో కేసు దాఖలు చేసి నష్టపరిహారం పొందవచ్చు.

గుర్తింపు లేని ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో గుర్తింపు లేని ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలలో బుక్స్, యూనిఫామ్స్, టైం, బెల్టు అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గుర్తింపు లేకుండా ఓపెన్ పర్మిషన్‌తో సిబిఎస్సి పేరు చెప్పి రూ.లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఫీజులు వసులు చేయవలసింది పోయి ప్రవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలే తనకంటూ ఒక చట్టం ఉన్నట్టుగా ఏర్పాటు చేసుకొని వాళ్లకు నచ్చిన విధంగా ఫీజు వసూలు చేస్తూ విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర్నుండి దోపిడీ చేస్తున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఎల్కేజీ విద్యార్థికి రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నట్టు అనేక పత్రికలలో వచ్చింది అని, కానీ విద్యాధికారులు ఏ విద్యాసంస్థల్లో ఎన్ని ఫీజులు ఉండాలని బహిర్గతంగా ప్రకటించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా విద్యాధికారులే ప్రయివేట్, కార్పొరేటు విద్యాసంస్థల యజమానులకు నోటీస్ బోర్డ్‌లో వాళ్ల ఫీజులని పెట్టించే విధంగా ఆదేశాలు జారీ చేస్తే బాగుంటుందని కోరారు. కూరగాయల బేరం ఆడినట్టుగా ప్రయివేట్, కార్పొరేటు పాఠశాల యజమాన్యం ఫీజుల బ్యారాల ఆడుతున్నారని తెలిపారు. అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాకముందే అడ్మిషన్ తీసుకుంటే ఒక విధంగా ఫీజు ఉంటుంది. ప్రారంభం అయిన తర్వాత అడ్మిషన్ తీసుకుంటే మరోలాగా ఫీజు వసూలు చేసే దుస్థితి విద్యాసంస్థల్లో రావడం సిగ్గుచేటు అన్నారు. జిల్లాలో ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను అరికట్టే విధంగా విద్యాధికారులు చర్యలు ఉంటే బాగుంటుందని కోరారు. ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలలో బుక్స్, యూనిఫామ్స్, టైం, బెల్ట్, అమ్ముతున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని పాఠశాలలో బుక్స్ యూనిఫామ్స్ టైం బెల్టు అమ్మడం నేరమైనప్పటి కూడా పాఠశాల యజమానులు అమ్ముతూ దోపిడీ చేస్తున్న చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న విద్యాధికారులు, బుక్స్ యూనిఫామ్స్ టైం బెల్టు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పేద,బడుగు బలహీన విద్యార్థిని విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా పోరాటం రూప పొందిస్తామని హెచ్చరించారు.

45 రోజుల పసికందుకు యోని అట్రేసియా అరుదైన శస్త్రచికిత్స



- విజయవంతంగా నిర్వహించిన మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ వైద్యులు

నవతెలంగాన-సిటీబ్యూరో

నాలుగు రోజులుగా పొత్తికడుపు వాపు, వాంతులతో బాధపడుతున్న 45 రోజుల పసికందును మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. అక్కడ డాక్టర్ మధు మోహన్ రెడ్డి - సీనియర్ పీడియాట్రిక్ సర్జన్‌ని సంప్రదించారు. శిశువుకి పరీక్షలు నిర్వహించడంతో మూత్ర వ్యవస్థ, వెన్నెముకతో సమస్యలు, ఆమె జననేంద్రియ ప్రాంతానికి సంబంధించిన సమస్యలు ఉన్నట్టు తేలింది. శిశువుకు యోని తెరవకుండా, కాళ్ల మధ్య భాగంలో ఒకే ఓపెనింగ్ ఉన్నట్లు తేలింది. ఈ పరిస్థితిని యోని అట్రేసియా అని పిలుస్తారు. ఆమె పాయువు ముందు వైపు అసాధారణ స్థితిలో ఉన్నట్లు తేలింది. పాప కిడ్నీని మూత్రాశయంతో కలిపే ట్యూబ్‌లలో సమస్యలు ఉన్నాయని, దీని వల్ల కిడ్నీలు, మూత్ర వ్యవస్థలో వాపు ఏర్పడిందని పరీక్షల్లో తేలింది. అదనంగా, ఆమె పొత్తికడుపు స్కాన్ వెన్నెముక అసాధారణ తలతోపాటు ఆమె కటిలో ద్రవం పేరుకుపోయినట్లు సూచించింది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, శిశువుకు రెండు విధానాలు ఉన్నాయి. మొదట ఆమె తన మూత్రాశయం (సిస్టోస్కోపీ) పరీక్షించడానికి ఒక చిన్న కెమెరాను ఉపయోగించబడింది. ఆ తర్వాత అనస్థీషియా కింద లాపరోటమీ అనే సర్జరీ చేశారు. ఆమె యోని ప్రాంతం పునర్నిర్మాణంతో పాటు ఆమె యోని వెనుక భాగంలో కొత్త ఓపెనింగ్ సృష్టించబడింది, అనంతరం యోనిలోపల పేరుకుపోయిన ద్రవము పూర్తిగా పొడిబారిపోయింది ఈ అరుదైన సర్జరీకి 5 గంటల సమయం పట్టింది. అనంతరం డాక్టర్ మధు మోహన్ రెడ్డి మాట్లాడుతూ "పుట్టినప్పుడు కొన్ని నెలలు వరకు శిశువు యోని ద్వారా ద్రవము కారిపోతుంది, కానీ ఈ పాపకు యోని రంధ్రం లేనికారణంగా ద్రవము అంత యోనిలో ఉండటం వల్ల ఆమె పొట్ట భాగము పెద్దగా అయ్యి దానివల్ల పాపకు కడుపులో నొప్పి కిడ్నీలు, ఇతర భాగాలను నొక్కడం జరుగుతుంది. దానివల్ల కిడ్నీల పనితీరు పాడవడం, మూత్రం ఇన్ఫెక్షన్ సమస్యలతో బాధపడుతుంది. సరైన సమయంలో రావడం శిశువుకి తగిన పరీక్షలు చేయడం వాటిల్లో మనకి యోని రంధ్రం లేదు అని గుర్తించడం జరిగింది. తల్లిదండ్రులకి శిశువు సమస్యను వివరించడం, వారు చికిత్సకి అంగీకరించడం జరిగింది. ఈ సర్జరీ గైనకాలజిస్ట్ డాక్టర్ వరలక్ష్మి సహకారంతో ఖచ్చితత్వంతో 2.5 సెంటి మీటర్‌లో యోని పునర్నిర్మాణ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించడం జరిగింది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోనోటాలజీ అండ్ పీడియాట్రిక్స్ విభాగం అధిపతి డాక్టర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ మధు మోహన్ రెడ్డి, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ వరలక్ష్మి, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ డాక్టర్ జనార్ధన్ రెడ్డి, అనస్థీషియాలజీ విభాగం డాక్టర్ సంధ్య, హర్షిత పాల్గొన్నారు.

ఫ్రైడేను డ్రైడేగా పాటించాలి



- మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ స్వామి

నవతెలంగాన-సిటీబ్యూరో

ప్రతి ఒక్కరూ ఫ్రైడేను డ్రైడేగా పాటించాలి అని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ స్వామి సూచించారు. డాక్టర్ నారాయణరావు, డాక్టర్ గీతా ప్రసాద్, డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్స్, కీసర, మల్కాజిగిరి డివిజన్ డాక్టర్ సంధ్యా రాణి, ప్రోగ్రామ్ ఆఫీసర్,(జాతీయ కేంద్ర కీటక జనిత వ్యాధుల నియంత్రణ), డాక్టర్ పద్మావతి, ప్రోగ్రామ్ ఆఫీసర్, మినీ హబ్స్ మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ రఘునాథస్వామి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి, డెంగ్యూ వైరస్ వల్ల వస్తుంది అని, ఏడెస్ దోమల ద్వారా వ్యాపిస్తుంది అన్నారు. డెంగ్యూ లక్షణాలు తేలికపాటి జ్వరం నుండి డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్, డెంగ్యూ షాక్ సింద్రోమ్ వంటి తీవ్రమైన వ్యక్తీకరణల వరకు ఉంటాయి అని, తక్షణమే ప్రభావవంతంగా చికిత్స చేయకపోతే ప్రాణాంతకం కావచ్చు అన్నారు. ఇండ్లు, పరిసరాలలో దోమల వృద్ధి ప్రదేశాలను తగ్గించడం ద్వారా, దోమల జనాభాను గణనీయంగా తగ్గించవచ్చు అని, తద్వారా డెంగ్యూ వ్యాప్తి నివారించవచ్చు పేర్కొన్నారు. నిల్వ ఉన్న నీటిని తొలగించడం, దోమల వికర్షకాలను ఉపయోగించడం, కిటికీలు, తలుపులపై స్క్రీన్‌లను అమర్చడం వంటి సాధారణ చర్యలు గణనీయమైన వ్యత్యాసాన్ని కలిగిస్తాయి తెలిపారు. ప్రజలకు అవగాహన అందించటం చాలా కీలకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యాల్ కపూర్, డాక్టర్ రాజమల్లు, వైద్యాధికారులు పిహెచ్‌సి మల్కాజిగిరి, లింగాల అక్షయ్ కుమార్, సెక్షన్ ఇన్‌చార్జి (జాతీయ కేంద్ర కీటక జనిత వ్యాధుల నియంత్రణ), సత్యం, ఎఎంఒ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రంజిత్ రెడ్డి గెలుపు కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు



- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన సందర్భంగా, ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌ను, ఆయన కార్యాలయంలో డివిజన్‌కి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయం కోసం, పనిచేసిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, పుట్టం దేవి, సౌందర్య, అనురాధ, కృష్ణవేణి, యోగేశ్వరి, నాగలక్ష్మి, నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డులో వరల్డ్ రికార్డు ఆఫ్ ఎక్సలెన్సీ సర్టిఫికెట్‌ను అందుకున్న హెచ్.భగేష్‌ను మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి సన్మానించారు. యోగ ఆసనంలో అత్యధిక సమయం (రెండు నిముషాల యాభై సెకండ్ల)చేసిన సందర్భంగా ఈ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలకు కొలన్ శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం



నవతెలంగాణ-దుండిగల్

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవం వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని, ప్రగతి నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంగునూరు కృష్ణమూర్తి గురువారం కలిసి, ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజేందర్, వీరమల్లి జనార్ధన్, కోశాధికారి పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ మురళి, కల్చరల్ సెక్రెటరీ అల్లాడి మహేష్ పాల్గొన్నారు.

సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినికి మైక్రోసాఫ్ట్‌లో రూ. 52 లక్షల ప్యాకేజీ

నవతెలంగాణ-దుండిగల్

దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం 2023-2024 విద్యా సంవత్సరానికి క్యాంపస్ సెలక్షన్ నిర్వహించారు. సెయింట్ మార్టిన్ కళాశాలకు చెందినటువంటి విద్యార్థి శ్రీమతి పి.శ్రుతికిమైక్రోసాఫ్ట్ ఇండియా (ఆర్‌డి) ప్రయివేట్ లిమిటెడ్‌లో 52 లక్షల ప్యాకేజీ పొంది తెలంగాణ రాష్ట్రంలో అత్యుత్తమ ప్యాకేజీ పొందిన వారిలో అగ్రగామిగా నిలిచారని కళాశాల ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్ డా.పి.సంతోష్ కుమా కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి యొక్క అద్భుతమైన విజయాన్ని అభినందించి, కంపెనీ ఆఫర్ లెటర్ అందించి మాట్లాడుతూ తమ కళాశాల ట్రెండ్ సెట్టర్ అని, గత రెండేండ్లుగా ప్లేస్‌మెంట్ డేని ఘనంగా జరుపుకున్నామని చెప్పారు. మైక్రోసాఫ్ట్ ద్వారా రూ. 60 లక్షలు, పాలోఆల్టో ద్వారా రూ. 58 లక్షలు, ఓయో



ద్వారా 50 లక్షలు, అమెజాన్ ద్వారా రూ. 27 లక్షలు సాధించామన్నారు. ఈ సంవత్సరం కూడా అదే విధంగా కొనసాగిస్తున్నామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మెన్ ఎం.లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చంద్రశేఖర్ యాదవ్ పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.

ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవానికి మేయర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-దుండిగల్

మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని, 12వ డివిజన్ నాయకులు,స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు కలిశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 శ్రీ పంచ ముఖ ఆంజనేయస్వామి దేవాలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారికి పారాయణ సభ్యులు, భక్తులు సమర్పించిన గధా సహిత వామ హస్తంను మేయర్ దంపతులకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ యాదవ్, 12వ డివిజన్ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, వెంకటేష్, చంద్రమౌళి, ఆలయ ప్రధాన అర్చకులు,ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

14 ఏండ్ల బాలిక కడుపులో మూడున్నర కిలోల కణితి



- విజయవంతంగా తొలగించిన కిమ్స్ కడల్స్ వైద్యులు
- కుడివైపు మూత్రపిండమూ తొలగింపు



నవతెలంగాన-సిటీబ్యూరో

ఆఫ్రికాలోని సోమాలియా దేశానికి చెందిన 14 ఏండ్ల బాలిక కడుపులో ఏకంగా 3.7 కిలోల కణితి ఉంది. దాని కారణంగా ఆమె తీవ్రంగా బాధపడుతూ సొంత దేశంలో కొన్ని ఆస్పత్రులకు వెళ్లింది. అక్కడి వైద్యులు సీటీస్కాన్ లాంటి పరీక్షలు చేసి, కణితి ఉందని గుర్తించారు. అయితే అది కుడివైపు మూత్రపిండానికి అతుక్కుని ఉంది. సికింద్రాబాద్‌లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రి వైద్యులు ఆమెకు శస్త్రచికిత్స చేసి, ఊరట కల్పించారు. వివరాలను ఆస్పత్రికి చెందిన చీఫ్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ లాప్రోస్కోపిక్ సర్జన్, పీడియాట్రిక్ యూరాలజిస్ట్ డాక్టర్ ఎం.యోగనాగేందర్ తెలిపారు. "సోమాలియాకు చెందిన 14 ఏండ్ల బాలిక తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతోంది. దాంతోపాటు ఆమెకు ఆకలి లేదు. దీంతో సొంత దేశంలో ఆస్పత్రులకు వెళ్లింది. అక్కడ సీటీ స్కాన్ తీసిన వైద్యులు కడుపులో పెద్ద కణితి ఉందని, అయితే రక్తనాళాలకు అతుక్కుని ఉండటంతో ఇక్కడ శస్త్రచికిత్స చేయలేమని చెప్పారు. భారతదేశానికి వెళ్లాలని సూచించారు. అక్కడి నుంచి హైదరాబాద్ వచ్చిన బాలిక తల్లిదండ్రులు ఇక్కడ వివిధ ఆస్పత్రులను సంప్రదించిన తర్వాత సికింద్రాబాద్‌లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ బాలికకు తగిన పరీక్షలు చేయగా, కుడివైపు మూత్రపిండానికి అతుక్కుని, అక్కడి నుంచి దాదాపు ఉదరభాగం మొత్తం వ్యాపించిన కణితి ఉన్నట్లు తేలింది. దాంతో పీడియాట్రిక్ సర్జన్, పీడియాట్రిక్ యూరాలజిస్టు డాక్టర్ అవినాష్ రెడ్డితో కలిసి మొత్తం బృందం ఈ బాలికకు శస్త్రచికిత్స చేశాము. రక్తనాళాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అత్యంత నేర్పుతో ఈ శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. మూత్రపిండానికి అతుక్కుని ఉండటంతో కుడివైపు మూత్రపిండాన్ని సైతం తొలగించాల్సి వచ్చింది. బయటకు తీసిన తర్వాత కణితిని పరీక్షిస్తే, అది ఏకంగా 3.75 కిలోల బరువు ఉంది. బయాప్సీకి పంపగా, అది కేన్సర్ కాదని.. సాధారణ కణితేనని తెలిసింది. ఇప్పుడు ఆ బాలికకు ఒక మూత్రపిండం మాత్రమే ఉంది. అయినా ఆమె జీవితానికి ఎలాంటి ఢోకా లేదు. అయితే దీర్ఘకాలం పాటు నొప్పి నివారణ మందులు వాడకపోవడం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం మాత్రం అవసరం. ఈ విషయాలన్నింటినీ బాలికకు, ఆమె తల్లిదండ్రులకు వివరించాం" అని డాక్టర్ ఎం. యోగనాగేందర్ చెప్పారు.



బేగంబజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన ర్యాలీని ప్రారంభించిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్ కుమార్, పి హెచ్ ఎన్ నాగేశ్వరమ్మ, ఏఎన్ఎంలు శ్యామల, నళిని, వందన, ఆశ వర్కర్లు, ఎండమాలజిస్టులో కె బాబురావు ,వి జంగం తదితరులు.. నవతెలంగాణ-సుల్తాన్ బజార్



నగరంలో దంచికొట్టిన వాన

- గంటపాటు వర్షానికి అతలాకుతలమైన నగరం
- పొంగిపొర్లిన నాలాలు, మ్యాన్‌హోల్స్
- కొట్టుకుపోయిన వాహనాలు
- తీవ్ర ఇబ్బందులు పడ్డ వాహనదారులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో వర్షం దంచికొట్టింది. గురువారం సాయంత్రం గంటపాటు కురిసిన వర్షానికే నగరం అతలాకుతలమైంది. రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయమమ్యాయి. పలుచోట్ల నాలాలు, మ్యాన్ హోల్స్ పొంగి పొర్లాయి. పలు ప్రాంతాల్లో మోకాలిలోతు నీరు చేరడంతో రహదారులపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. జనజీవనం స్తంభించింది. ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని స్టీల్ బ్రిడ్జితోపాటు పంజాగుట్ట, బేగంపేట వద్ద రహదారిపై భారీగా వరద నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షానికి బంజారాహిల్స్ డివిజన్‌లోని ఉదయ నగర్ కాలనీలో నాలా స్లాబ్ కొట్టుకు పోయింది. వరద ఉధృతికి అదే ప్రాంతంల్లో టూ వీలర్లు కొట్టుకు పోయాయి. వెంటనే అప్రమత్తమైన జీహెచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. వరద నీటిని తొలగించేందుకు డీఆర్ఎఫ్ బందాలను రంగంలోకి దించారు.

నగరంలో అత్యధికంగా 9.5 సెంటీమీటర్ల వర్షపాతం



తెలంగాణలో మరో ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పరిసర ప్రాంతాల్లో అత్యధికంగా 9.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మలక్ పేటలో 8.4 సెంటీ మీటర్లు నమోదు కాగా, బంజారా హిల్స్ వేంకటేశ్వర కాలనీలో 8.3 సెంటీ మీటర్లు, బేగం బజార్‌లో 8.1 సెంటీమీటర్లు, గోల్కొండలో 7.5, కష్టా నగర్‌లో 7.4, అష్మన్ ఘడ్ 7.3, బంజారాహిల్స్, గోల్కొండ లో 7.2 సెంటీమీటర్లు నమోదైంది. చార్మినార్‌లో 6.5 సెంటీమీటర్లు, పాటిగడ్డ వద్ద 6.1, బేగంపేట్‌లో 5.8, మూసా పేట్‌లో 4.9, ఉప్పల్‌లో 4.6, అల్వాల్‌లో 4.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

కొట్టుకుపోయిన రోడ్లు, కూలిన నాలా పైకప్పులు

దంచికొట్టిన వర్షం నగరంలో బీభత్సం సృష్టించింది. బంజారాహిల్స్‌లోని రోడ్ నం.9, 11లో వరద ఉధతికి నాలా పైకప్పు కొట్టుకుపోయింది. నాలా పైకప్పు కూలడంతో వరద నీటిలో ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. బల్కంపేటలో రైల్వే అండర్‌పాస్ కింద వరద నీటిలో కారు మునిగిపోయింది. పలు ప్రాంతాలల్లో రోడ్డు కుంగడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మలక్‌పేట రైల్వే బ్రిడ్జి కింద భారీగా వరద నీరు నిలిచిపోయింది. రైల్వే అండర్‌పాస్ కిందకు నీరు చేరడంతో దిల్‌సుఖ్‌నగర్ కోఠి మార్గంలో ఇరువైపుల రాకపోకలు నిలిచిపోయాయి. కోఠి, చాదర్‌ఘాట్, మలక్‌పేట ప్రాం తాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.



భారీగా ట్రాఫిక్ జామ్‌లు

భారీ వర్షంతో నగరంలో పలు ప్రాంతాలల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పలేదు. గచ్చిబౌలి, బయో డైవర్సిటీ, ఐకియా, విప్రో జంక్షన్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, రోడ్డు నంబర్ 45, బేగంపేట, పంజాగుట్ట సహా పలు చోట్ల భారీగా ట్రాఫిక్‌జామ్ అయ్యింది. మాదాపూర్ నుంచి కేపీహెచ్‌బీ వైపు వెళ్లే మార్గంలో కిక్కిరిన వాహనాలతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బంది కలిగింది. మాదాపూర్ నెక్టార్ గార్డెన్, శిల్పారామం సైబర్ గేట్ వే రోడ్లపై వరద నీరు నిలిచిపోయింది.

లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేసిన బల్దియా

భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ నగరంలో పర్యటించారు. క్షేత్రస్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, నేలకొరిగిన వక్షాలను తొలగించాలని జోనల్ కమిషనర్లను, డీసీలను ఆదేశించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులతో వర్షం కారణంగా ఎదురయ్యే ఇబ్బందులపై సమీక్షించారు. అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహనదారులు అప్రమత్తంగా ఉండి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకో వాలని సూచించారు. డీఆర్ఎఫ్ బందాల చర్యల కోసం 040-21111111 లేదా 9000113667 నెంబర్లను సంప్రదించొచ్చు అని తెలిపారు.







ప్రభుత్వ సిటీ కళాశాలలో కొత్త కోర్సులు

నవతెలంగాణ-ధూల్‌పేట్



2024- 25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ సిటీ కళాశాలలో ఐదు కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ తెలియజేశారు. ఉపాధి సాధనకు అవసరమైన నైపుణ్యాలను, సివిల్ సర్వీసెస్ లాంటి అత్యున్నత పోటీ పరీక్షలకు అవసరమైన జ్ఞాన వనరులను విద్యార్థుల్లో పెంపొందింప జేయాలనే సంకల్పంతో ఈ విద్యా సంవత్సరంలో అత్యంత ప్రయోజనకరమైన ఐదు కోర్సులను కళాశాలలో ప్రవేశ పెడుతున్నట్లు ఆయన వివరించారు. వివిధ కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు ఆశించే సామర్థ్యాలను, నైపుణ్యాలను పాఠ్య ప్రణాళికలోనే పొందుపరచి, మార్కెట్ అవసరాలకను గుణంగా ఈ కోర్సులను రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఆ కోర్సులు బీఏ పబ్లిక్ పాలసీ అండ్ గవర్నెన్స్, బీఏ (హెచ్.ఈ.పి స్పెషల్), బీయస్సీ ఫార్మా మేనిఫాచరింగ్, క్వాలిటీ కంట్రోల్, బి.కామ్. ఫైనాన్స్, బీబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీ అని తెలిపారు. అభిరుచి కలిగిన విద్యార్థులు దోస్త్ ద్వారా ఈ కొత్త కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చునని పేర్కొన్నారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు సంబంధించి పూర్తి వివరాలకు కళాశాల దోస్త్ కన్వీనర్ డాక్టర్ శంకర్ కుమార్ నెంబర్ 9110716674కు సంప్రదించవలసిందిగా కోరారు.

వైద్య విద్యార్థులకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ చేయాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

విదేశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసి ఏడాది పాటు ఇంటర్ షిప్ పూర్తి చేసిన వైద్య విద్యార్థులకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలని పలువురు వైద్య విద్యార్థులు డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వద్ద వైద్య విద్యార్థులు ఆందోళనకు దిగారు. తమ డిమాండ్లపై టీఎంసీ చైర్మెన్ డాక్టర్ మహేష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు ఖలీల్, మణికుమార్, రశ్మితలు మాట్లాడుతూ... 2021లో విదేశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసి ఒక సంవత్సరం పాటు ఇంటర్ షిప్ పూర్తిచేసిన తమకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలని గత ఏడు నెలలుగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పుడు ఏడాది పాటు మరో ఏడాది పాటు ఇంటర్ షిప్ చేయాలని ఎంఎంసీ నిబంధనలకు విరుద్ధమని వైద్య విద్యార్థులు మండిపడ్డారు. కౌన్సిల్ అధికారుల నిర్లక్ష్యంతో తమ భవిష్యత్తు నష్టపోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఢిల్లీ, యూపీ, రాజస్థాన్ తదితర రాష్ట్రాలలో ఉపకార వేతనంతో పాటు ఏడాది పాటు ఇంటర్ షిప్ చేసిన విదేశీ విద్యార్థులకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ అందజేశారని వారు తెలిపారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా ఏడాదిపాటు ఇంటర్ షిప్ పూర్తిచేసిన తమకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కల్పించి న్యాయం చేయాలని కోరారు. తమకు న్యాయం జరగకపోతే రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ మహేష్ కుమార్ ఈ అంశాన్ని కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఆయన మీడియాకు వివరణ ఇచ్చారు.

పరిసరాల శుభ్రతతోనే డెంగి వ్యాధిని నివారించవచ్చు

- కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్ఒ డాక్టర్ పద్మజ
- జాతీయ డెంగ్యూ దినోత్సవం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

పరిసరాల శుభ్రతతోనే డెంగీ వ్యాధిని నివారించవచ్చని కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్ఒ డాక్టర్ పద్మజ అన్నారు. గురువారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా కోఠిలోని ఆర్‌హెచ్ఎఫ్‌డబ్ల్యూటీసీ, సుల్తాన్ బజార్, ఇసామియా బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించి, అవగాహన ర్యాలీని ప్రారంభించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. డెంగీ నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పరిసరాల శుభ్రతతోనే డెంగీ వ్యాధి రాకుండా నివారించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డి డీపీఎంవో శ్రీనివాస్ రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సునీల్ రెడ్డి, పిహెచ్ఎన్‌లు రామలక్ష్మి ,విజయమ్మ, సూపర్వైజర్ నర్సు బాయి, ఎల్‌టి సునీల్, ఫార్మసిస్టు రాధిక, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

టీఈపీఈసీటీ దరఖాస్తు గడువు 25 వరకు పెంపు

- కన్వీనర్ ప్రొ.రాజేష్ కుమార్

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టీఈపీఈసీటీ) కు దరఖాస్తు గడువు ఈ 15న ముగియడంతో దానిని ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 25 వరకు పెంచినట్లు కన్వీనర్ ప్రొ.రాజేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెట్ ద్వారా విద్యార్థులు బీపీఈడి, డీపీఈడి కోర్సుల్లో ప్రవేశం పొందనున్నారు.

నేడు అష్టలక్ష్మి దేవాలయంకు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి శుక్రవారం ఉదయం మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఓ ప్రకటనలో తెలిపారు.

బీసీల వాటా బీసీలకు ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

బీసీల వాటా బీసీలకు ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షు లు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం విద్యానగర్ బీసీ భవన్ లో 16 బీసీ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ మన రాజ్యాంగ పీఠికలో సెక్యులర్ - సామ్యవాదమని పేర్కొన్న ఇప్పటికీ వ్యత్యాసాలు తగ్గడం లేదన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో వారి వారి వాటా వారికి ఇవ్వాల్సిందే లేనిపక్షంలో దేశంలో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ప్రధానమంత్రి ఒక్క బీసీ కులానికి చెందిన వారై ఉండి కూడా బీసీల అభివృద్ధికి ఒక చిన్న డిమాండ్ కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొనకపోవడం దేశంలోని 70 కోట్ల మంది బీసీలు జీర్ణించుకోలేక పోయారని విమర్శిం చారు. బీసీలకు అన్యాయం చేస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా బీజేపీ బీసీల అనుకూల వైఖరి అవలంబించి, బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించాలని, బీసీలకు జాతీయ స్థాయిలో ఫీజు రియంబర్స్ మెంట్ పథకం అమలు చేస్తామని, స్కాలర్షిప్ పథకం అమలు పెడతామని, ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేంద్రం లో పెట్టి ఏటా రెండు లక్షల కోట్ల బడ్జెట్ బీసీల అభివృద్ధికి కేటాయిస్తామని ప్రకటించాల న్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకో వాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, ఓయూ జేఏసీయ నేత ఏనుగంటి రాజు నేత, అనంతయ్య అంజి, పి. సుధాకర్, దొడ్డిపల్లి రఘుపతి, మధు, మహేష్, రాహుల్, చైతన్య, రాము, విక్రం, జగన్, తేజ, మనోహర్, చాణుక్య, రమేశ్, సాయి, గణేశ్, అశోక్, స్వామి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలు వద్దు

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

లోకసభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావి స్తున్నట్టు తెలుస్తున్నదని.. రాష్ట్రంలో సమగ్ర కులగనణ చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో బీసీ సంఘాల నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామి మేరకు సమగ్ర కులగణన చేపట్టాలన్నారు. కులగణన చేపట్టడానికి ఇప్ప టికే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 26ను విడుదల చేసి, అలాగే కులగణన చేపట్టడానికి రూ 150 కోట్ల బడ్జెట్ ను కూడా విడుదల చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలు మూగిసినందున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకుని ఎన్నికలకు ముందే విడుదల చేసిన జీవో 26 ప్రకారం తక్షణమే కులగణన ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. కులగణణ చేపట్టిన తర్వాతనే గ్రామపంచాయతీ, మండల్, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. కులగణన లేకుండా, బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహి స్తే బీసీలు రాజకీయంగా తీవ్ర నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు బీసీలు ఆర్థికంగా లేరనే నెపంతో గత అసెం బ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు టికెట్లు ఇవ్వ లేదని, కనీసం స్థానిక సంస్థల ఎన్నికల్లో అయిన బీసీలు పోటీ చేయడానికి అవకాశం రావాలంటే జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని ఆయన కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు జరిగేవని కానీ తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం మూలం గా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 18 శాతానికి తగ్గాయ న్నారు. బీసీలకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపి, బీసీ కులగణన చేసి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని విశ్వసించి రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కూడా స్పష్టమైన హామీ ఇచ్చినందున కేంద్రంలో కాంగ్రెస్ అధికారం లోకి రావడానికి తాము సం పూర్ణ మద్దతు ఇచ్చామని ఆయన తెలిపారు. ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో బీసీలు మద్దతు ఇచ్చారని బీసీలకు రాజకీయంగా న్యాయం జరుగుతుందనే విశ్వాసం తోనే కాంగ్రెస్ వైపు బీసీలు మొగ్గు చూపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఓటర్ లిస్ట్ ఆధారంగా అదేవిధంగా ఇతరత్రా లెక్కలు ఆధారంగా ఎన్నికలకు వెళితే న్యాయ పరమైన చిక్కులు ఏర్పడి బీసీ రిజర్వేషన్లు శాశ్వతంగా పెంచ కపోయే ప్రమాదం ఉందన్నారు. ఓటర్ లిస్టు అదేవిధంగా ఇతరత్రా లిస్టుల ఆధారంగా రిజర్వేషన్లు పెంచితే అవి న్యాయస్థానాలలో నిలబడవని చెప్పారు. బీసీ రిజర్వేషన్లు పెంచాలంటే శాస్త్రీయబద్ధంగా బీసీ కులాల లెక్కలు తీయాల్సిందేనని ఇందుకు ఒకటి రెండు నెలల్లోనే బీసీ కులగణన మొత్తం చేసే అవకాశం ఉందని తెలిపారు. మరో రెండు నెలలు స్థానిక సంస్థల ఎన్నికల గాని, గ్రామ పంచాయతీ ఎన్నికలు గాని నిర్వహించకుంటే పెద్దగా వచ్చే నష్టం ఏమీ లేదన్నారు. ఈ విషయాలను ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం పరిగణలో తీసుకోవాలని ఆయన కోరారు. రెండు మూడు రోజుల్లోనే బీసీ కులగనన, స్థానిక సంస్థలు ఎన్నికలు, రిజర్వేషన్ల పెంపుపై మేధావులు, రిజర్వేషన్ల నిపుణులతో బీసీల రాజకీయ మేధో మదన సమావేశాన్ని ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్లపై స్పష్టమైన విధానాన్ని ప్రకటిస్తామన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ విషయాల పై చర్చిస్తామన్నారు. బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి, బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నగేష్, సత్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని ఇలా తగ్గించుకుందాం...

మనం ఒత్తిడికి గురైనప్పుడు శరీరం ఫైట్ ఆర్ ఫ్లైట్ వ్యవస్థను సిద్ధం చేస్తుంది. అడ్రినలిన్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. మనం ఆపదలో ఉన్నాం కాబట్టి మరింత అప్రమత్తంగా ఉండాలన్న సందేశం ఇస్తూ ఇది రక్త ప్రసరణ వేగాన్ని పెంచి, మెదడుకు రక్త సరఫరాను అధికం చేస్తుంది. శరీరానికి ఎక్కువ శక్తి అవసరమని రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచుతుంది. ఊపిరితిత్తులు ఎక్కువ గాలిని తీసుకునేలా చేస్తుంది. ఇలా మొత్తంగా శరీర వ్యవస్థను ఉన్నట్టుండి మార్చేస్తుంది. ఇలా మళ్లీ మళ్లీ జరగడం అంటే, శరీరంలో ఎన్నో జబ్బుల్ని పోగుచేసుకోవడమే. 'పంచేంద్రియాల టెక్నిక్'తో ఒత్తిడిని ఇలా తగ్గించుకోవచ్చునని మానసిక వైద్యులు సూచిస్తున్నారు.

మీ ఎదురుగా కనిపిస్తున్న దృశ్యంలో ఒక ఐదు అంశాల పేర్లు బయటికి చెప్పాలి. 'నేను ఒక చెట్టును చూశాను. ఒక పండును చూశాను. ఒక పుస్తకాన్ని చూశాను' ఇలా. లేదా మీకు ఇష్టమైన, సంతోషాన్ని కలిగించే మరి వేటినైనా ప్రస్తావించొచ్చు.

తాకండి

మీ శరీరంలోని భాగాలను లేదా చుట్టూ ఉన్న చెట్లు, ఆకులు, మీరు కూర్చున్న సోఫా, కార్పెట్ ఇలా ఏవైనా ఓ నాలుగింటిని రుద్దినట్టుగా కాస్త నొక్కి తాకాలి. 'నేను ఈ ఆకుల స్పర్శను అనుభూతి చెందగలుగుతున్నా. ఈ మట్టిని ముట్టుకోగలుగుతున్నా. నా గోళ్లు, జుట్టు అన్నిటినీ ప్రేమగా తాకగలుగుతున్నా' ఇలా అనుకుంటూ వాటిని తాకండి. ఈ సున్నితమైన స్పర్శ మనసుకు సాంత్వనను చేకూరుస్తుంది.

వినండి : మీ చుట్టూ వినిపిస్తున్న ఓ మూడు శబ్దాలను వినండి. వాటిని బయటికి చెప్పండి. గాలికి కదిలే ఆకుల చప్పుడు, పక్షుల అరుపులు, బస్సు హారన్, పిల్లల కేరింతలు.. ఇలా మీరు ఏం వింటున్నారు అన్నదాని మీదే పూర్తి ధ్యాస పెట్టి ఆ శబ్దాన్ని గ్రహించండి. ఇలా చేయడం వల్ల ఏడీహెచ్‌డీ, యాంగ్జయిటీ, ట్రామాలాంటి మానసిక సమస్యల నుంచి కోలుకోవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి.

ఊపిరి : ముక్కు ద్వారా గట్టిగా ఊపిరి పీల్చండి. మీరు ఆ సమయంలో అనుభూతి చెందుతున్న ఏవైనా రెండు వాసనలను బయటికి పలకండి. ఒకవేళ ఎలాంటి వాసనా రాకపోతే మీకు ఇష్టమైన రెండు మంచి సువాసనలను గుర్తుచేసుకోండి. ఇలా నచ్చిన వాసనల్ని గుర్తు తెచ్చుకోవడం అన్నది మెదడులో మంచి మార్పులు చోటుచేసుకునేందుకు సాయపడుతుంది. ప్రశాంతతను ఇస్తుంది.

రుచి చూడండి : ఓ మంచి మసాలా చాయ్, తియ్యటి చాక్లెట్, నోటిని తాజాగా చేసే పుదీనా.. ఇలా ఏదో ఒకటి ఆస్వాదిస్తూ రుచి చూడండి. ఆ సమయానికి వీలు పడకపోతే నచ్చిన రుచిని గుర్తు తెచ్చుకోండి. దాని గురించి ఆలోచనలు చేయండి. ఇది గుండె, జీర్ణవ్యవస్థ, శ్వాస వ్యవస్థలాంటి వాటిని నియంత్రిస్తుంది. తద్వారా శరీర వ్యవస్థ చక్కబడుతుంది. చివరగా పెదవులపై చిరునవ్వుతో మరోసారి దీర్ఘశ్వాస తీసుకోవాలి. మనసు కుదుటపడ్డ అనుభూతి మీ సొంతమవుతుంది. ఒకసారి ప్రయత్నించి చూడండి.





మాటలు నేర్పేందుకు ఓ సాంకేతిక వేదిక

ఎలిజబెత్ జీన్ థామస్... అనేక సవాళ్లను ఎదుర్కొని తన కుటుంబం నుండి మొదటి వ్యాపారవేత్తగా ఎదిగింది. వ్యాపారమంటే తనకు మాత్రమే లాభాలు వస్తే చాలనుకోలేదు. తాను చేసే ఏపనైనా సమాజానికి ఉపయోగపడాలనుకుంది. విద్యార్థిగా ఉన్నప్పుడే ప్రత్యేక అవసరాలున్న తల్లిదండ్రుల సమస్యలు ఆమెను ప్రభావితం చేశాయి. దానికి సంబంధించిన విద్యనే అభ్యసించి ప్లాట్‌ఫారమ్ స్పీచ్ థెరపీని అందరికీ అందుబాటులో ఉంచింది. ఇప్పుడు చిన్నారులకే కాక పెద్దలకు సైతం నాణ్యమైన స్పీచ్ థెరపీ సేవలను యాక్సెస్ చేయడానికి ఒక సాంకేతిక వేదికను ప్రారంభించిన ఆమె పరిచయం...

కేరళలోని కొట్టాయంలో పుట్టి పెరిగిన ఎలిజబెత్ జీన్ థామస్ ముగ్గురు అమ్మాయిలలో పెద్దది. ఆమె తల్లిదండ్రులు ఇద్దరూ ప్రొఫెసర్లు. ఎలిజబెత్ వృత్తిపరమైన డిగ్రీ ఏదైనా చేయాలనుకుంది. 'ఆ సమయంలో ఇతర విద్యార్థుల మాదిరిగానే నేను కూడా మెడికల్, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్నాను. అప్పుడే మా కుటుంబ స్నేహితుని ద్వారా ఆడియాలజీ అండ్ స్పీచ్-లాంగ్వేజ్ పాథాలజీలో డిగ్రీ గురించి విన్నాను. ఇది నాకు చాలా ఆసక్తిని కలిగించింది. అంతే నా విద్యాపరమైన ఆకాంక్షలను మార్చింది' అని ఆమె పంచుకున్నారు.

చేయగలనా లేదా..?

ఎలిజబెత్ ఏఎస్ఎల్‌పీలో బ్యాచిలర్ డిగ్రీ చేసి ముంబై విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ పూర్తి చేసింది. పెండ్లి తర్వాత బెంగుళూరు, చెన్నై, గురుగ్రామ్ వంటి నగరాల్లో నివసించింది. అక్కడ రెండు దశాబ్దాలకు పైగా వివిధ సంస్థలు, ఆసుపత్రులలో స్పీచ్-లాంగ్వేజ్ పాథాలజిస్ట్‌గా పనిచేసింది. చివరగా పీడియాట్రిక్ థెరపీ సేవలను అందించే స్టార్టప్‌గా మారింది. అక్కడ స్పీచ్ థెరపీ విభాగానికి నాయకత్వం వహించింది. 'ఈ పనులన్నీ చేస్తూనే థెరపీ సెంటర్‌ను ప్రారంభించాలనుకున్నా. కానీ చేయగలనా లేదా అనే అనుమానం. పైగా నా భర్త ఉద్యోగ రీత్యా వివిధ నగరాలకు వెళ్లాల్సి వచ్చేది' ఆమె జతచేస్తుంది.

కరోనా రావడంతో...

15 ఏండ్లకు ముందు నుండే విదేశాల్లో ఆన్‌లైన్‌లో థెరపీ సర్వసాధారణం. అయితే మనదేశంలో నెట్‌వర్క్ సమస్యల వల్ల దీనికి అంత ప్రాధాన్యం ఇవ్వలేదు. 'చిన్న పట్టణాలలో స్పీచ్ థెరపీ సెంటర్లు లేవు. ప్రత్యేక అవసరాలున్న తమ పిల్లల కోసం తల్లిదండ్రులు నాకు ఫోన్లు చేసేవారు' అమె గుర్తు చేసుకుంది. కొంతకాలం తర్వాత ఎలిజబెత్ క్లయింట్‌లలో ఒకరు వేరే ప్రాంతానికి వెళ్లారు. ఆమె ఆన్‌లైన్ స్పీచ్ థెరపీని కోరింది. ఆ క్లయింట్ కోరికతో తన స్నేహితురాలు ప్రవీణ తో కలిసి 2020లో ఫోనోలాజిక్స్‌ను ప్రారంభించింది. 'ప్రారంభంలో దీనిపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేందుకు ప్రయత్నించాం. అయితే కొన్ని రోజుల్లోనే మహమ్మారి వచ్చిపడింది. అన్ని చికిత్సా కేంద్రాలు మూసివేశారు. దాంతో మా ఆన్‌లైన్ థెరఫీని ఎక్కువ మంది ఉపయోగించుకున్నారు' అని ఆమె జతచేస్తుంది.

ఆన్‌లైన్‌కి రాక తప్పలేదు

క్రమంగా మరింత మంది స్పీచ్ పాథాలజిస్ట్‌లను నియమించుకుని సెప్టెంబర్ 2021లో NSRCEL, IIM బెంగళూరులో ఉమెన్ స్టార్టప్ ప్రోగ్రామ్‌లో చేరింది. NSRCEL వద్ద సలహాదారులతో ఆలోచనలు చేస్తున్నప్పుడు ఇ-లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి చేయాలనే ఆలోచన వచ్చింది. అయితే ఈ ప్రయాణం అంత సులభం కాదు. 'ఆన్‌లైన్ థెరపీలో పిల్లలు చిన్నవారు కాబట్టి స్క్రీన్ ముందు కూర్చోవడం, అర్థం చేసుకోవడం కష్టం. అయితే కోవిడ్-19 ఒత్తిడి కూడా తల్లిదండ్రులను ప్రభావితం చేసింది. చికిత్సను ఆఫ్‌లైన్‌లో కొనసాగించలేని చాలా మంది ఆన్‌లైన్‌కి రాక తప్పలేదు' అమె అన్నారు. ఏది ఏమైనా మారిన పరిస్థితులకు అనుగుణంగా అందరూ మారడంతో వారి కృషి ఫలించింది. ఇద్దరు థెరపిస్ట్‌లతో ప్రారంభించిన ఫోనోలాజిక్స్ నాలుగేండ్లలో 14 మందితో కూడిన బృందంగా ఎదిగింది. పిల్లలు, పెద్దలకు స్పీచ్ థెరపీ, పేరెంట్ కోచింగ్ ప్రోగ్రామ్, అప్లైడ్ బిహేవియర్ అనాలిసిస్, ఆక్యుపేషనల్ థెరపీతో పాటు ప్రత్యేక విద్యను అందిస్తోంది.



తల్లిదండ్రులను సహ చికిత్సకులుగా

దేశంలో స్పీచ్ పాథాలజిస్ట్‌ల కొరతపై ఎలిజబెత్ దృష్టి కేంద్రీకరించింది. ప్రతి 4,000 మంది వ్యక్తులకు కేవలం ఒకరు మాత్రమే ఉన్నారు. DERBI ఫౌండేషన్, కేరళ స్టార్టప్ మిషన్ ద్వారా స్టార్టప్ ఇండియా నుండి గ్రాంట్‌ల సహాయంతో ఫోనోలాజిక్స్ తన సేవల పరిధిని విస్తరిస్తూ జూలై 2023లో తన వినూత్న ఇ-లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్, స్పీచ్ అల్లీని ప్రారంభించింది. 'ఈ గైడెడ్ ప్లాట్‌ఫారమ్ స్పీచ్ థెరపీ గోల్స్, స్ట్రక్చర్డ్, ఆటోమేటెడ్ గేమిఫైడ్ యాక్టివిటీల సోపానక్రమాన్ని అందిస్తుంది. కో-థెరపిస్ట్‌లుగా మారడానికి తల్లిదండ్రులకు అధికారం ఇస్తుంది' అంటూ ఆమె వివరించింది. స్పీచ్ అల్లీ వెబ్ ఆధారిత ప్లాట్‌ఫారమ్ Android, iOS యాప్‌లుగా అందుబాటులో ఉంది.



వేగవంతమైన పురోగతికి

ఈ చికిత్స నెలకు 12 సెషన్లుగా ఉంటుంది. డార్జిలింగ్, జైపూర్, అజ్మీర్, కొట్టాయం, పతనంతిట్ట, కొల్లాం, షిమోగా, ఈరోడ్, జమ్ము, తిరుచిరాపల్లితో పాటు సెమీ-అర్బన్ ప్రాంతాలతో సహా భారతదేశం అంతటా దీనికి వినియోగదారులు ఉన్నారు. 'స్పీచ్ అల్లీ స్పీచ్ థెరపీని అతి తక్కువ వ్యయంతో సెమీ-అర్బన్ ప్రాంతాలకు అందుబాటులో ఉంచుతుంది. పదేపదే సాధన చేయడంలో సహాయపడుతుంది. ఇది వేగవంతమైన పురోగతికి దారితీస్తుంది. ఇది పిల్లల కోసం 1000కి పైగా, తల్లిదండ్రుల కోసం 100పైగా వీడియో ట్యుటోరియల్‌లను కలిగి ఉంది' ఆమె జతచేస్తుంది. ఫోనోలాజిక్స్ ఇప్పటి వరకు 2,800 మంది పిల్లలకు సేవ చేసింది. భారతదేశంతో పాటు 10కిపైగా దేశాలలో సుమారు 30,000 ఆన్‌లైన్ స్పీచ్ థెరపీ సెషన్‌లను అందించింది. ఇంగ్లీష్, హిందీ, మలయాళం, తమిళం, కన్నడ, తెలుగు, మరాఠీతో సహా ఏడు భాషలలో థెరపీ సెషన్లు నిర్వహించబడతాయి. ప్రవీణ కంపెనీ నుండి వెళ్ళిపోయిన తర్వాత ఎలిజబెత్ భర్త జిజో జాన్ ఫోనోలాజిక్స్‌లో సీటీఓగా చేరారు.

సరైన సమయమంటూ లేదు

ఫోనోలాజిక్స్ కొన్ని ప్రశంసలను గెలుచుకుంది. వాటిలో ముఖ్యమైనవి యాక్సెసిబిలిటీ కోసం NCPEDP-MPHASIS యూనివర్సల్ డిజైన్ అవార్డ్, షీ లవ్స్ టెక్ 2022 ఇండియా చాప్టర్ విజేత, వీసా షీస్ నెక్స్ట్ ప్రోగ్రామ్, స్టాన్‌ఫోర్డ్ సీడ్ స్పార్క్ ప్రోగ్రామ్ టాప్ 6 గ్రాంట్లు పొందింది. 'మేము సంస్థలతో భాగస్వామ్యం చేయడం, చికిత్స కేంద్రాలు, ప్లేస్కూల్స్‌తో పాటు ఇతరులకు బి2బి సేవలను అందించడం గురించి ఆలోచిస్తున్నాం. తద్వారా తల్లిదండ్రులు సమూహ సభ్యత్వాలను పొందవచ్చు. 2026 నాటికి కనీసం10,000 మంది పిల్లలకు సేవ చేయాలని ఆశిస్తున్నాం. మీ అనుమతి లేకుండా ఎవరూ మిమ్మల్ని ప్రభావితం చేయలేరు. మిమ్మల్ని, మీ కలలను నమ్మండి. వ్యాపారవేత్తగా మారడానికి ఇదే సరైన సమయం అని చెప్పలేము. మీరు ఎప్పుడైతే సిద్ధంగా ఉంటారో అప్పుడే ప్రారంభించాలి. అయితే సహాయం అడగడానికి మాత్రం వెనుకాడవద్దు' అంటూ ఆమె కాబోయే మహిళా వ్యాపారవేత్తలకు చెబుతున్నారు.



బీజింగ్‌లో పుతిన్‌కు సాదర స్వాగతం

(మొదటిపేజీ తరువాయి)

ఉదాహరణగా నిలుస్తాయని జిన్‌పింగ్ పేర్కొన్నారు. పుతిన్ తాను 40సార్లకు పైగా కలుసుకున్నామని, ఇద్దరి మధ్య మంచి కమ్యూనికేషన్ వుందని చెప్పారు. సంబంధాలు సాఫీగా, నిలకడగా, మంచిగా అభివృద్ధి చెందేందుకు వ్యూహాత్మక మార్గనిర్దేశనం చేశామన్నారు. చైనా-రష్యా సంబంధాలు ఎంతగానో కష్టపడి సాధించుకున్నవని, వాటిని అభివృద్ధిపరుచుకుంటూ ముందుకు సాగడం ఇరు పక్షాలకు కూడా అవసరమని అన్నారు.

చైనా-రష్యా సంబంధాలు నిలకడగా అభివృద్ధి చెందుతుండడం ఆ రెండు దేశాల ప్రాథమిక ప్రయోజనాల కోసమే కాకుండా మొత్తంగా ఆ ప్రాంత, విస్తృతంగా ప్రపంచ దేశాల సుస్థిరతకు, శాంతి, సౌభాగ్యాలకు కూడా మంచిదని జిన్‌పింగ్ పేర్కొన్నారు. అనంతరం పుతిన్ మాట్లాడుతూ, జిన్‌పింగ్ తన ప్రియ మిత్రుడని వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు అవకాశవాదంతో కొనసాగుతున్నవి కావు, పైగా ఏ ఒక్కరికి వ్యతిరేకంగానో ఉద్దేశించినవి కూడా కావన్నది ప్రాథమికంగా కీలకమైన అంశమని చెప్పారు. ఈనాడు ప్రపంచ వ్యవహారాల్లో మా సహకారమనేది అంతర్జాతీయ రంగంలో ప్రధానమైన కీలకాంశాల్లో ఒకటిగా పనిచేస్తుందని అన్నారు. ఉక్రెయిన్‌పై చర్చలకు తాము సిద్ధంగా వున్నామని చెప్పారు. అయితే అటువంటి చర్చలు ఈ ఘర్షణలో ప్రమేయమున్న అన్ని దేశాల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఐక్యరాజ్య సమితి, బ్రిక్స్, ఎస్‌సిఓ, జి-20 వేదికలపై ఇరు దేశాలు విజయవంతంగా సహకరించుకుంటున్నాయని తెలిపారు. ద్వైపాక్షిక సహకారాభివృద్ధికి తన ఈ పర్యటన అదనపు ప్రేరణను, ఉత్సాహాన్ని కలిగిస్తుందని ఆశాభావాన్ని పుతిన్ వ్యక్తం చేశారు. అంతకుముందు, చారిత్రక గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్ వద్దకు పుతిన్ చేరుకోగానే, సాదర స్వాగతం లభించింది. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పిఎల్‌ఎ) గౌరవ వందనం స్వీకరించారు. దాదాపు 15నిముషాల పాటు సాగిన ఈ కార్యక్రమం అనంతరం ఇరువురు నేతలు చర్చలు జరిపారు. ప్రధానంగా వాణిజ్యం, ఆర్థిక సహకారంపైనే దృష్టి కేంద్రీకరిస్తారని భావిస్తున్నారు.

కవిత బెయిల్‌పై విచారణ వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

తీసుకెళ్లారు. మధ్యలో జస్టిస్ స్వర్ణకాంత శర్మ జోక్యం చేసుకొని మీరు ప్రతివాది (సీబీఐ)కి నోటీసులు ఇవ్వాలని కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఇందుకు విక్రమ్ చౌదరి అవునని బదులిచ్చారు. కవిత పిటిషన్లపై తమ స్పందన తెలపాలని సీబీఐకి నోటీసులు జారీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. అయితే ఈడీ కేసులో కవిత బెయిల్ పిటిషన్ ఈ నెల 24న ఇదే ధర్మాసనం ముందుకు రానుందని, ఆ రోజు ఆ పిటిషన్‌పై త్వరగా విచారణ చేపట్టాలని కోరారు. ఇందుకు నిరాకరించిన ధర్మాసనం సీబీఐ, ఈడీ రెండు కేసుల్లో కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను 24నే కలిపి విచారిస్తామని స్పష్టం చేసింది.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌తో పాటు వర్షం పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి అన్ని విభాగాల అధికారులతో సీఎం మాట్లాడారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈడీ అధికారాలకు కళ్లెం

(మొదటిపేజీ తరువాయి)

ఈడీ అధికారులు అతనిని అరెస్ట్ చేయవచ్చు. ఈ సెక్షన్‌లోని మరో కీలకమైన అంశమేమిటంటే అరెస్టు చేయడానికి కారణాలను సాధ్యమైనంత త్వరగా ఆ వ్యక్తికి తెలియజేయాల్సి ఉంటుంది. దీనిపై సుప్రీంకోర్టు వివరణ ఇస్తూ అలాంటి సందర్భాలలో ఈడీ ముందుగా కోర్టు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపింది.

అరెస్టుపై వివరణ

ఫిర్యాదు దాఖలు చేసే వరకూ నిందితుడిని ఈడీ అరెస్ట్ చేయకపోతే ఆ తర్వాత కూడా అరెస్ట్ చేయకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రత్యేక న్యాయస్థానం ముందుగా సమన్లు జారీ చేయాలని, దానికి నిందితుడు తగిన సమాధానం ఇస్తే అతను 'కస్టడీ'లో ఉన్నట్లు భావించరాదని తెలిపింది. 'నిందితుడికి సమన్లు జారీ చేసిన తర్వాత అతనిని కస్టడీలోకి తీసుకోవాలని ఈడీ భావిస్తే ప్రత్యేక కోర్టులో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.

కస్టడీలో విచారణ అవసరమని కోర్టు భావించినప్పుడు మాత్రమే అందుకు అనుమతి ఇవాల్సి ఉంటుంది' అని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భయాన్‌తో కూడిన బెంచ్ పేర్కొంది. సమన్లకు సమాధానం ఇవ్వడంలో నిందితుడు విఫలమైనప్పుడే సీఆర్‌పీసీలోని సెక్షన్ 70 ప్రకారం అరెస్ట్ వారంట్ జారీ చేయాలని, అది కూడా ముందు బెయిలబుల్ వారంట్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తెలిపింది.

అధికారాలపై ఆంక్షలు

ఏకపక్షంగా అరెస్ట్ చేయకుండా కేంద్ర దర్యాప్తు సంస్థను నిలువరించేందుకు ఈ చారిత్రక తీర్పు ఉపయోగపడుతుంది. కోర్టు జారీ చేసే సమన్లకు సమాధానం ఇవ్వకముందే నిందితులను అరెస్ట్ చేయకూడదని న్యాయస్థానం స్పష్టం చేసింది. న్యాయస్థానం నిందితుడు తప్పు చేయలేదని భావించినప్పుడు, బెయిల్ ఇస్తే ఇదే తరహా నేరం సహా నేరాలేవీ చేయబోడని విశ్వసించినప్పుడు మాత్రమే మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్టయిన వారికి బెయిల్ లభిస్తుంది. 'ఈ రెండు పరీక్షలకు' నిందితుడు నిలిచినప్పుడే న్యాయస్థానం బెయిల్ ఇస్తుంది.

ఒక మనీ లాండరింగ్ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ తీర్పు వెలువరించింది. ఆ కేసులో సమన్లు జారీ కావడంతో నిందితుడు కోర్టు ఎదుట హాజరయ్యాడు. ప్రత్యేక న్యాయస్థానం నేరాన్ని పరిగణనలోకి తీసుకున్న పక్షంలో బెయిల్ మంజూరు చేయడానికి నిందితుడు ఈ రెండు పరీక్షలకు నిలిచాడా అనే ప్రశ్న తలెత్తింది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం గత నెల 30న తీర్పును రిజర్వ్ చేసింది.

గతంలో ఏం చెప్పిందంటే...

కాగా ఎలాంటి మినహాయింపులు లేకుండా నిందితుడి అరెస్టుకు ఈడీ లిఖితపూర్వకంగా కారణాలు చూపాల్సి ఉంటుందంటూ గతంలో ఇచ్చిన తీర్పును సమీక్షించేందుకు సుప్రీంకోర్టు రెండు నెలల క్రితం తిరస్కరించింది. సమీక్షించడానికి తన తీర్పులో తప్పులేవీ లేవని స్పష్టం చేసింది. సెక్షన్ 50 ప్రకారం సమన్లు జారీ చేసినప్పుడు సాక్షి సహకరించలేదన్న ఏకైక కారణంతో సెక్షన్ 19 కింద అతను లేదా ఆమెను అరెస్ట్ చేయరాదని ఆ సందర్భంగా న్యాయస్థానం తెలిపింది.

ఆదాయం పెంపుపై దృష్టి పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదని ఈ సందర్భంగా ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. బడ్జెట్లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకానెల లక్ష్యాన్ని నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు పన్నుల ఎగవేత లేకుండా కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆదాయం పెంచేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. రాష్ట్రానికి రాబడి తెచ్చిపెట్టే జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆదాయం పెంచేందుకు క్షేత్ర స్థాయిలో నిత్యం తనిఖీలు, ఆడిటింగ్ చేయాలని పేర్కొన్నారు. జీఎస్టీ ఎగవేతదారులు ఎంతటివారైనా ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా వ్యవహరించాలని ఆదేశించారు. వాణిజ్య శాఖలో ఇంతకాలం జరిగిన పొరపాట్లు పునరావతం కావద్దని, జీఎస్టీ రిటర్న్ పేరిట వెలుగులోకి వస్తున్న అవినీతి అక్రమాలకు తావు లేకుండా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు. గతేడాది ఎన్నికల సీజన్లో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినా లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగకపోవటానికి గల కారణాలపై సీఎం ఆరా తీశారు. మద్యం, ఇసుక, అక్రమ రవాణా, పన్ను ఎగవేత లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భూములు, స్థిరాస్తుల ధరలు భారీగా పెరిగినా, అదే స్థాయిలో రెవెన్యూ ఆదాయం ఎందుకు పెరగడంలేదని ఈ సందర్భంగా సీఎం అధికారులను ప్రశించారు. గత ప్రభుత్వం 2021లో భూముల విలువను, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచిందనీ, ఇప్పటికీ చాలాచోట్ల భూముల మార్కెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. నిబంధనల ప్రకారం ఏడాదికోసారి భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉన్న నేపథ్యంలో తగిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, అపార్ట్మెంట్లు వేటికి ఎంత సవరించాలనేది శాస్త్రీయంగా నిర్ధారించి నిబంధనల ప్రకారం పెంచాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న స్టాంప్ డ్యూటీ కూడా అధ్యయనం చేయాలని సీఎం పేర్కొన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగుల కొరతను అధిగమించడంతో పాటు సొంత భవనాలు లేని వాటికి మోడల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మించాలని ఆదేశించారు. అధికారులు కలిసి కట్టుగా సర్కార్ ఆదాయాన్ని పెంచేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

31న కేరళకు నైరుతి రుతుపవనాలు?

(మొదటిపేజీ తరువాయి)

ఆగమన తేదీ నాలుగు రోజులు అటుఇటుగా ఉండొచ్చని తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గడిచిన 19 ఏండ్ల నుంచి పరిశీలిస్తే కేరళలో రుతుపవనాల ప్రారంభ తేదీ ఐఎమ్‌డీ సూచించిన తేదీకి నాలుగు రోజులు అటుఇటుగా వచ్చాయి(2015లో తప్ప) అని పేర్కొన్నారు. వాయువ్య భారతదేశంలో కనిష్ట ఉష్ణోగ్రతలు, దక్షిణ ద్వీపకల్పంలో రుతుపవనాలకు ముందు వర్షపాతం, గరిష్ట ఉష్ణోగ్రతల స్థాయి, దక్షిణ చైనా సముద్రంపై అవుట్‌గోయింగ్ లాంగ్ వేవ్ రేడియేషన్(ఓఎల్ఆర్), భూమధ్యరేఖ ఆగ్నేయ భారతదేశంపై దిగువ ట్రోపోస్పిరిక్ జోనల్ గాలి మహాసముద్రం, నైరుతి పసిఫిక్ మహాసముద్రం, ఎగువన అవుట్‌గోయింగ్ లాంగ్ వేవ్ రేడియేషన్(ఓఎల్ఆర్) భూమధ్యరేఖ, ఈశాన్య హిందూ మహాసముద్రం మీదుగా ట్రోపోస్పిరిక్ జోనల్ గాలి అంశాల ఆధారంగా ఈ నిర్ధారణకు వస్తామని తెలిపారు. గడిచిన ఐదేండ్లలో ఐఎమ్‌డీ తెలిపిన తేదీకి అటు ఇటుగా నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని పేర్కొన్నారు.

సంవత్సరం	సూచన ప్రారంభ తేదీ	వాస్తవ ప్రారంభ తేదీ
2019	జూన్ 6	జూన్ 8
2020	జూన్ 5	జూన్ 1
2021	మే 31	జూన్ 3
2022	మే 27	మే 29
2023	జూన్ 4	జూన్ 8

సన్న వడ్లకే కాదు... అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి

తెలంగాణ రైతు సంఘం డిమాండ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సన్న వడ్లకే కాదు...అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. కేవలం సన్న వడ్లకు బోనస్ ఇస్తారంటూ జరుగుతున్న ప్రచారంతో రైతుల్లో గందరగోళం ఏర్పడిందని పేర్కొన్నారు. ఈమేరకు గురువారం ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, తీగల సాగర్ ఒక ప్రకటన విడుదల చేశారు.రైతులు పండించిన అన్ని రకాల వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించిందని తెలిపారు. ఇప్పుడు కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం విడ్డూరమని పేర్కొన్నారు. 80 శాతం మంది రైతులు దొడ్డు వడ్లు, 20 శాతం సన్న వడ్లను పండిస్తారని తెలిపారు. ఇందులో అత్యధికం సన్న చిన్నకారు రైతులే ఉన్నారని పేర్కొన్నారు. రైతాంగానికి నష్టం జరగకుండా వడ్లు పండించిన వారందరికీ ఒకే రకంగా బోనస్ చెల్లించాలని కోరారు.

సీఏఏపై అబద్ధపు ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

ఒకటేనని మోడీ ఆరోపించారు. ఎస్పీ, కాంగ్రెస్‌లు దేశ బడ్జెట్‌ను విభజించి 15 శాతం మైనారిటీలకు కేటాయించాలనుకుంటున్నాయని అన్నారు. యూపీ లో మాఫియా, అల్లర్లు, దోపిడీదారులకు వ్యతిరేకంగా వ్యవహరించిన యోగి.. నా స్వచ్ఛతా ప్రచారాన్ని విజయవంతంగా నడిపించారని మోడీ తెలిపారు. ఎన్నికల్లో శ్రీనగర్ ప్రజలు చూపిన ఉత్సాహం.. ఆర్టికల్ 370ని ఎవరూ తీసు కురాలేరు, ఓటు బ్యాంకు రాజకీయాలు చేయలేరన్నదానికి రుజువని అన్నారు.

బీజేపీ హయాంలో సంపన్నుల రుణాలే మాఫీ

లక్నో:ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ సహా తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రైతు రుణాలను మాఫీ చేశాం.. కానీ కాషాయ పాలకులు ఏం చేశారో ప్రజలు గమనించాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూపీలో ప్రియాంక ఎన్నికల సభల్లో మాట్లాడారు.ఆవుల గురించి బీజేపీ నేతలు మాట్లాడుతుంటారని, కానీ గోశాలల్లో గోవుల పరిస్థితి దయనీయంగా ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

బీజేపీ,బీజేపీ నిర్లక్ష్యానికి ప్రతీక ఒడిశా

24 ఏండ్లు నవీన్ సీఎంగా ఉన్నా..అన్ని రంగాల్లో వెనకే :ఖర్గే

ఒడిశాలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం తీవ్ర స్థాయిలో ఉన్నాయని బీజేపీ, బీజేడీ లక్ష్యంగా అంతకుముందు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు.ఒడిశాలో 24 ఏండ్లుగా నవీన్ పట్నాయక్ సీఎంగా ఉన్నారని, ఆయన హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని ఆరోపించారు. భువనేశ్వర్‌లో ఖర్గే గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇక్కడ పరిస్థితులను చక్కదిద్దాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో ప్రభుత్వాలను మార్చాలని పిలుపు ఇచ్చారు. ఒడిశా వెనుకబాటుతనానికి బీజేపీ, బీజేడీలు బాధ్యత వహించాలని అన్నారు.

సమాజ మార్పునకు పోరాడేది కమ్యూనిస్టులే

(మొదటిపేజీ తరువాయి)

ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సమాజంలో ఉపాధి కరువై కనీస వేతనాలు అందని పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో ఉండటంతో సామాన్యులు జీవించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అందరికీ ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించగలిగే దోపిడీ రహిత సమసమాజ నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. కొందరు రాజకీయ నేతలు డబ్బు, మద్యం, కులం, మతం ప్రాంతాలు అంటూ ప్రజలనురెచ్చగొడుతూ పదవులు పొందుతున్నారని విమర్శించారు.

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. నన్నూరి అంజిరెడ్డి 40 ఏండ్లు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల్లో అవిశ్రాంతంగా పని చేశారని చెప్పారు. పేదలకు భూముల పంపిణీ, వ్యవసాయ కార్మికుల కూలిరేట్ల పెంపు కోసం అనేక ఉద్యమాలు నిర్మించారని తెలిపారు. మానవులు పుట్టడం మరణించడం సహజమని, ఈ మధ్యకాలంలో ప్రజలకు సేవచేసి వారి అభిమానాన్ని పొందడమే నిజమైన జీవితమని, అలా అంజిరెడ్డి ప్రజాభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. తన ఇంటినే సీపీఐ(ఎం) కార్యాలయంగా మార్చుకుని పేదలకు ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాల ద్వారా అనేకమందిని కార్యకర్తలుగా తీర్చిదిద్దారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నాయకులు బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, ఊట్కూరి నారాయణరెడ్డి, ఎండి. సలీం, గంజి మురళీధర్, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, మండల కార్యదర్శి మన్నెం బిక్షం, నన్నూరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ట్రయల్స్ వివరాలు చెప్పరా?

- డబ్ల్యూఎఫ్‌పై వినేశ్ ఫోగట్ ఫైర్
- సాయ్, డబ్ల్యూఎఫ్‌ఐకి స్టార్ రెజ్లర్ లేఖ



న్యూఢిల్లీ : భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్‌ఐ) రోజుకో వివాదానికి కేంద్రంగా మారుతోంది. అగ్రశ్రేణి రెజ్లర్ బజరంగ్ పూనియాపై నిషేధం అంశంలో ఇప్పటికే విమర్శలు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ ఫెడరేషన్‌పై స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ తాజాగా ఆగ్రహం వ్యక్తం చేసింది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో పోటీపడే భారత రెజ్లర్లను ఎంపిక చేసే ప్రక్రియ, విధి విధానాలు, ఫార్మాట్ తదితర వివరాలపై ఎటువంటి సమాచారం ఇవ్వటం లేదని వినేశ్ ఫోగట్ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్), భారత రెజ్లింగ్ సమాఖ్యలకు లేఖ రాసింది. ఆ లేఖను తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. మహిళల 50 కేజీల విభాగంలో వినేశ్ ఫోగట్ ఒలింపిక్ బెర్త్ దక్కించుకుంది. అయితే, ఒలింపిక్స్‌లో భారత్ నుంచి పోటీపడే రెజ్లర్లను డబ్ల్యూఎఫ్‌ఐ ట్రయల్స్ ద్వారా ఎంపిక చేస్తుంది. ట్రయల్స్ ఫార్మాట్, షెడ్యూల్, విధానాలను ఇప్పటివరకు రెజ్లర్లతో పంచుకోలేదని వినేశ్ ఫోగట్ తెలిపింది. 'ఒలింపిక్స్ సన్నద్ధతలో కీలక దశలో అథ్లెట్లు అర్హత ప్రక్రియ, ఒలింపిక్స్‌లో పోటీపడేందుకు రోడ్‌మ్యాప్‌పై స్పష్టతతో ఉండాలి. ఈ స్పష్టత అంతర్జాతీయ వేదికపై భారత అథ్లెట్ల పతక అవకాశాలను మెరుగుపరుస్తుంది. ఈ అంశం ప్రాధాన్యత గుర్తించి తక్షణమే ట్రయల్స్ ప్రక్రియ వివరాలను అథ్లెట్లలో పంచుకునేలా చర్యలు తీసుకోవాలని క్రీడామంత్రిత్వ శాఖ, సాయ్, డబ్ల్యూఎఫ్‌ఐని కోరుతున్నాను' అని వినేశ్ ఫోగట్ తెలిపింది. 2024 పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్‌లో భారత్‌కు ఆరు స్థానాలు దక్కాయి. అందులో ఐదుగురు మహిళా రెజ్లర్లు కాగా.. మెన్స్ రెజ్లింగ్‌లో ఒకరు అర్హత సాధించారు.

చినుకు ఆగలే.. టాస్ పడలే..

- హైదరాబాద్, గుజరాత్ మ్యాచ్ వర్షార్పణం
- ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టిన సన్‌రైజర్స్

వరుణుడి ఖాతాలో మరో మ్యాచ్. ఉప్పల్ స్టేడియంలో కుండపోత వర్షంతో సన్‌రైజర్స్, టైటాన్స్ మ్యాచ్ రద్దుగా ముగిసింది. సాయంత్రం నుంచే భారీ వర్షం ఉండగా.. మ్యాచ్ సమయంలోనూ ఎడతెగని వర్షం కురిసింది. కనీసం 5 ఓవర్ల మ్యాచ్ అయినా సాధ్యపడదా? అని మైదాన సిబ్బంది ఎదురుచూసినా వరుణుడు విడువలేదు. టైటాన్స్‌తో మ్యాచ్ వర్షార్పణంతో 13 మ్యాచుల్లో 15 పాయింట్లతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ బెర్త్ సొంతం చేసుకుంది.

నవతెలంగాణ-హైదరాబాద్



సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ 17 సీజన్ ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టింది. ఉప్పల్ స్టేడియంలో గురువారం గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్ వర్షార్పణం కావటంతో ఇరు జట్లు చెరో పాయింట్ పంచుకున్నాయి. గ్రూప్ దశలో 13 మ్యాచుల్లో ఏడు విజయాలు సహా 15 పాయింట్లు సాధించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టాప్-4లో చోటు పదిలం చేసుకుంది. గ్రూప్ దశలో చివరి మ్యాచ్‌లో ఏకంగా టాప్-2పై కన్నేసి సన్‌రైజర్స్ హైదరాబాద్ బరిలోకి దిగనుంది. గుజరాత్ టైటాన్స్ గ్రూప్ దశలో చివరి రెండు మ్యాచులు వర్షార్పణంగా ముగిశాయి. అహ్మదాబాద్‌లో కోల్‌కత నైట్‌రైడర్స్‌తో మ్యాచ్ సైతం వర్షం కారణంగా రద్దు అయిన సంగతి తెలిసిందే. 14 మ్యాచుల్లో ఐదు విజయాలతో గుజరాత్ టైటాన్స్ 12 పాయింట్లు సాధించింది. ఇందులో రెండు మ్యాచుల్లో గుజరాత్ టైటాన్స్ ప్రత్యర్థి జట్టుతో సమానంగా పాయింట్లు పంచుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో ఆదివారం ఉప్పల్ స్టేడియంలోనే పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది.

ఇదే ప్రథమం : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో ఉప్పల్ స్టేడియంలో ఓ మ్యాచ్ రద్దు కావటం ఇదే ప్రథమం. 2008 ఐపీఎల్ సీజన్ నుంచి ఉప్పల్ స్టేడియంలో 78 మ్యాచులు జరిగాయి. అందులో 77 మ్యాచుల్లో ఫలితం తేలింది. కేవలం ఈ మ్యాచ్‌లోనే ఫలితం రాలేదు. కనీసం ఐదు ఓవర్ల మ్యాచ్ సాగేందుకు రాత్రి 10.56 గంటలు డెడ్‌లైన్. ఆ సమయానికి మ్యాచ్ ఆరంభం కావాలంటే కనీసం 10.15 నిమిషాలకు అంపైర్లు పిచ్‌ను పరిశీలించి టాస్ సమయం



వెల్లడించాలి. కానీ 10.15 గంటల వరకు సైతం మైదానంలో వర్షం కురుస్తూనే ఉంది. దీంతో అంపైర్లు ఇరు జట్ల కెప్టెన్లతో చర్చించి మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో కనీసం టాస్ కూడా పడకుండానే సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ రద్దు అయ్యింది.

అభిమాన సంద్రం : సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌కు సైతం ఉప్పల్ స్టేడియం నిండిపోయింది. మ్యాచ్‌ను వీక్షించేందుకు 33781 మంది అభిమానులు స్టేడియానికి వచ్చారు. అందులో సుమారు 20000 మంది వరకూ మ్యాచ్ రద్దు ప్రకటన వరకూ స్టేడియంలోనే ఓపిగ్గా ఎదురుచూశారు. గతంలో భారత్, ఆస్ట్రేలియా టీ20 మ్యాచ్ వర్షం పడకపోయినా తడి అవుట్‌ఫీల్డ్ కారణంగా రద్దు అయ్యింది. టైటాన్స్, సన్‌రైజర్స్ మ్యాచ్‌లో ఎడతెరపి లేని వర్షం కారణంగా ఆట సాధ్యపడలేదు.

ఊరట దక్కేదెవరికి?

నేడు ముంబయితో లక్నో ఢీ



ముంబయి : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్ గ్రూప్ దశ మ్యాచ్ ఆఖరు అంకానికి చేరుకుంది. అన్ని జట్లు గ్రూప్ దశలో ఆఖరు మ్యాచ్ ఆడేందుకు ఎదురుచూస్తున్నాయి. ప్లే ఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగుతుండగా.. మరోవైపు ఆశలు ఆవిరి చేసుకున్న జట్లు ఊరట విజయంతో సీజన్‌ను ముగించేందుకు సిద్ధమవుతున్నాయి. ముంబయి ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ ఆ కోవలోకే వస్తాయి. ముంబయి ఇండియన్స్ 13 మ్యాచుల్లో 8 పరాజయాలు చవిచూడగా.. పంజాబ్ కింగ్స్ 13 మ్యాచుల్లో 9 పరాజయాలు మూటగట్టుకుంది. ఈ రెండు జట్లు ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించాయి. ఇటు పంజాబ్ కింగ్స్, అటు ముంబయి ఇండియన్స్‌కు ఈ సీజన్లో కొత్త కెప్టెన్ సారథ్యం వహించాడు. హార్దిక్ పాండ్య నాయకత్వంలో ముంబయి ఇండియన్స్ అన్ని రంగాల్లోనూ నిరాశపరిచింది. శిఖర్ ధావన్ నుంచి పగ్గాలు అందుకున్న శామ్ కరణ్ పంజాబ్ కింగ్స్‌ను ఆశావహ దృక్పథంతో ముందుకు నడిపించాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక లక్ష్యాన్ని ఛేదించిన జట్టుగా పంజాబ్ కింగ్స్ రికార్డు సాధించటంలో కరన్ కెప్టెన్సీ పాత్ర అమోఘం. గ్రూప్ దశలో చివరి మ్యాచ్‌లో ఇరు జట్లు విజయంపై కన్నేసి బరిలోకి దిగుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్‌పై మెరుపు విజయం సాధించిన పంజాబ్ కింగ్స్ నేడు అదే ఉత్సాహంతో బరిలోకి దిగుతుంది. గత ఐదు మ్యాచుల్లో నాలుగింట పరాజయాలు చవిచూసిన ముంబయి ఇండియన్స్ ఆఖరు మ్యాచ్‌లోనైనా అంచనాలను అందుకునేందుకు ఎదురుచూస్తుంది. రోహిత్ శర్మ సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, జశ్‌ప్రీత్ బుమ్రాల ప్రదర్శనపై ప్రధానంగా ఫోకస్ ఉండనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ ముంగిట భారత క్రికెటర్ల ప్రదర్శనను అభిమానులు ఆస్వాదిస్తున్నారు. ముంబయి ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ నేడు వాంఖడే స్టేడియంలో ముఖాముఖి తలపడనున్నాయి.

క్వార్టర్స్‌లో సాత్విక్ జోడీ

థాయ్‌లాండ్ ఓపెన్ 2024



బ్యాంకాక్ : భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్ శెట్టి జోరు కొనసాగుతుంది. థాయ్‌లాండ్ ఓపెన్‌లో సాత్విక్, చిరాగ్‌లు క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకున్నారు. గురువారం జరిగిన పురుషుల డబుల్స్ ప్రీ క్వార్టర్స్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ 21-16, 21-11తో వరుస గేముల్లో చైనా జోడీ జి హావో, జెంగ్ వీ హన్‌లపై విజయం సాధించారు. మహిళల డబుల్స్‌లో నాల్గో సీడ్ తనీశ క్రాస్టో, అశ్విని పొన్నప్పలు 21-19, 21-17తో జు హుంగ్, లలిన్ జోడీపై గెలుపొంది క్వార్టర్స్‌కు చేరారు. పురుషుల సింగిల్స్‌లో లువాంగ్ 21-14, 22-20తో మరో మెరుపు విజయం సాధించాడు. మహిళల సింగిల్స్‌లో అష్మిత చాలిహ 15-21, 21-12, 12-21తో చైనా షట్లర్ చేతిలో పోరాడి ఓడింది.

ఫైనల్లో నిఖత్ జరీన్

● ఎలోర్డా కప్ బాక్సింగ్

అస్తానా (కజకిస్థాన్) : భారత స్టార్ బాక్సర్, తెలంగాణ సూపర్‌స్టార్ నిఖత్ జరీన్ ఎలోర్డా కప్ బాక్సింగ్ టోర్నమెంట్ ఫైనల్లో అడుగుపెట్టింది. నిఖత్ జరీన్‌తో పాటు మరో ఐదుగురు భారత మహిళా బాక్సర్లు సైతం పసిడి పోరుకు చేరుకున్నారు. మహిళల 52 కేజీల విభాగం సెమీఫైనల్లో నిఖత్ జరీన్ 5-0తో కజకిస్థాన్ బాక్సర్‌ను చిత్తు చేసింది. మూడు రౌండ్లలోనూ నిఖత్ జరీన్ పదునైన పంచ్‌లతో విరుచుకుపడింది. 48 కేజీల విభాగం సెమీస్‌లో మీనాక్షి 5-0తో, 60 కేజీల విభాగం సెమీస్‌లో మనీశ 5-0తో, 50 కేజీల విభాగం సెమీస్‌లో అనామిక విజయాలు సాధించారు. 63 కేజీల విభాగంలో సోను, 66 కేజీల విభాగంలో మంజు కాంస్య పతకాలతో సరిపెట్టుకున్నారు. నేడు అన్ని విభాగాల్లో ఫైనల్స్ జరుగనున్నాయి.



ఆకుల శ్రీజ.. చలో పారిస్

- ఒలింపిక్స్ జట్టులో తెలంగాణ స్టార్
- భారత టేబుల్ టెన్నిస్ జట్లు ప్రకటన



న్యూఢిల్లీ : తెలంగాణ యువ కెరటం, టేబుల్ టెన్నిస్ స్టార్ ఆకుల శ్రీజ పారిస్ ఒలింపిక్స్‌లో పతక వేట సాగించనుంది. 25 ఏండ్ల ఆకుల శ్రీజ భారత టేబుల్ టెన్నిస్ జట్టులో చోటు సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో పోటీపడే భారత ఆటగాళ్లను భారత టేబుల్ టెన్నిస్ సమాఖ్య గురువారం ప్రకటించింది. పురుషుల సింగిల్స్ విభాగంలో అచంట శరత్ కమల్, హర్మీత్ దేశాయ్ ఎంపికవగా.. మహిళల సింగిల్స్ విభాగంలో ఆకుల శ్రీజ, మనిక బత్ర బెర్త్‌లు దక్కించుకున్నారు. ఇక ఒలింపిక్స్‌లో భారత్ నుంచి తొలిసారి టేబుల్ టెన్నిస్ జట్లు సైతం పోటీపడుతున్నాయి. మహిళల జట్టులో ఆకుల శ్రీజ, మనిక బత్రతో పాటు అర్చన కామత్ చోటు సాధించగా.. పురుషుల జట్టులో అచంట శరత్ కమల్, హర్మీత్ దేశాయ్‌తో పాటు మానవ్ ఠక్కర్‌లు ఉన్నారు. మహిళల విభాగంలో అహిక ముఖర్జీ ప్రత్యామ్నాయ ప్లేయర్‌గా, పురుషుల విభాగంలో జి. సతియన్ ప్రత్యామ్నాయ ప్లేయర్‌గా వ్యవహరించనున్నారు.

భారత టేబుల్ టెన్నిస్ జట్లు :

పురుషులు : అచంట శరత్ కమల్, హర్మీత్ దేశాయ్, మానవ్ ఠక్కర్ (జి. సతియన్- అదనపు ఆటగాడు)

మహిళలు : మనిక బత్ర, ఆకుల శ్రీజ, అర్చన కామత్ (అహిక ముఖర్జీ- అదనపు ప్లేయర్)

నవచిత్రం



దెయ్యాన్ని ప్రేమిస్తే?

సిమ్రాన్ చౌదరి, ఆశిష్, వైష్ణవి చైతన్య

ఆశిష్, వైష్ణవి చైతన్య జంటగా శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ పై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మిస్తున్న చిత్రం 'లవ్ మీ'. 'ఇఫ్ యు డేర్' అనేది ఉప శీర్షిక. అరుణ్ భీమవరపు దర్శకుడు. ఈ హర్రర్ థ్రిల్లర్‌ను ప్రపంచ వ్యాప్తంగా ఈనెల 25న రిలీజ్ చేస్తున్నారు. గురువారం ఈ చిత్ర ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ, 'అరుణ్, నాగ ఈ చిత్రానికి బలం. ఇంత వరకు నేను దర్శకుల్ని పరిచయం చేశాను. మొదటి సారి నాగను నిర్మాతగా పరిచయం చేస్తున్నాను. ఇది న్యూ ఏజ్ లవ్ స్టోరీ. ఆడియెన్స్‌కు నచ్చితేనే సినిమా హిట్ అవుతుంది. ఈనెల 25న ఈ సినిమా ప్రేక్షకులను నచ్చి, పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను. యంగ్ టీమ్ అంతా కలిసి కొత్త కథతో కొత్త ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేందుకు వస్తున్నారు' అని అన్నారు.

సీతమ్మ, సతీదేవీ ఇలా అందరూ చనిపోయి దేవతలు అయ్యారు. దివ్యవతి చనిపోయి దెయ్యం ఎందుకు అయింది అంటూ అర్జున్ చేసే ప్రయాణమే ఈ చిత్రం. అర్జున్ పాత్రలో ఆశిష్ కనిపిస్తాడు. యుద్ధం చేయడం కంటే ప్రేమించడానికే ఎక్కువ గట్స్ కావాలి. మనిషి ప్రేమించాలంటేనే ఎంతో ధైర్యం, గట్స్‌ఉండాలి.. అలాంటిది దెయ్యాన్ని ప్రేమించాలంటే ఇంకెంత గట్స్ ఉండాలి. గంగాదేవీ లాంటి పాత్రను వైష్ణవి పోషించారు' అని అరుణ్ భీమవరపు తెలిపారు. హీరోయిన్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ,'ఇదొక డార్క్ లవ్ స్టోరీ. షాకింగ్ ఎలిమెంట్స్, ప్రేమ, రొమాన్స్, థ్రిల్స్ ఇలా అన్ని అంశాలుంటాయి. పీసీ శ్రీరామ్ విజువల్స్, కీరవాణి మ్యూజిక్, అవినాష్ అద్భుతమైన సెట్స్ అన్నీ ఆశ్చర్యపరుస్తాయి. ఈ మూవీలో డిఫరెంట్‌గా, టఫ్‌గా ఉండే క్యారెక్టర్‌ను పోషించాను' అని అన్నారు.

హీరో ఆశిష్ మాట్లాడుతూ.. 'ఇంత మంచి స్క్రిప్ట్‌ను నాకు ఇచ్చిన అరుణ్, నాగలకు థ్యాంక్స్. టీజర్, ట్రైలర్ బాగుంటే సినిమాను చూస్తారు. కథ బాగుంటే ఆడియెన్స్ మూవీస్ చూస్తారు. మా చిత్రంతో మళ్లీ థియేటర్లకు కళ వస్తుంది. సింగిల్స్ స్క్రీన్స్ నిండిపోతాయి' అని చెప్పారు.

థియేటర్ల బంద్ ఎగ్జిబిటర్ల వ్యక్తిగత నిర్ణయం

తెలంగాణ రాష్ట్రంలో రెండు వారాల పాటు సినిమా థియేటర్స్‌లో ప్రదర్శనలు నిలిపివేస్తున్నట్టు థియేటర్స్ యాజమాన్యం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ ప్రకటనపై తెలుగు నిర్మాతల మండలి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్పందించింది.

గుంటూరు ఏరియాతో పాటు ఆంధ్రాలోని మరికొన్ని ప్రాంతాల్లో సినిమా థియేటర్ల యజమానులు గత కొన్ని నెలలుగా తగిన ఆదాయం లేకపోవడంతో డిజిటల్ ప్రొవైడర్లకు ఛార్జీలు చెల్లించలేని పరిస్థితిని చూపుతూ తమ సినిమా థియేటర్లను మూసివేసినట్లు మా దృష్టికి వచ్చింది. అలాగే ప్రేక్షకులు లేని కారణంగా సినిమా ప్రదర్శన రద్దు చేయడమైనది అని తెలంగాణలో కూడా కొన్ని థియేటర్ల యజమానులు తమ ఇష్టానుసారం బోర్డులు పెడుతున్నారు.

ఈ సందర్భంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని అపెక్స్ బాడీస్ అంటే తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి, తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలికి సంబంధం లేకుండా ఒక సంఘం సినిమా థియేటర్లను మూసివేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుగు చిత్ర నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి టి.ప్రసన్నకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

సోషల్, డిజిటల్, ప్రింట్ మీడియాలో సినిమా థియేటర్ల మూసివేతకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా నుండి ఏ గ్రూప్, సినిమా థియేటర్ యజమానులు లేదా మరే ఇతర అసోసియేషన్ నుండి గాని అపెక్స్ బాడీలకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదని పునరుద్ఘాటిస్తున్నాను. అందుకే థియేటర్ల బంద్ ఫేక్ అని తెలియజేస్తున్నాం. తక్కువ వసూళ్లు రావడంతో థియేటర్లను మూసివేసిన కొందరు థియేటర్ యజమానులు తీసుకున్న వ్యక్తిగత నిర్ణయం. దీనికి సంబంధించి అన్ని అపెక్స్ బాడీస్ అంటే తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్‌కు ఎటువంటి సంబంధం లేదని మరోసారి స్పష్టం చేస్తున్నామని ఆయన ప్రసన్నకుమార్ అన్నారు.

ఇదిలా ఉంటే, థియేటర్ల బంద్ ఎగ్జిబిటర్ల వ్యక్తిగత నిర్ణయమని, ఈ నిర్ణయానికి తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు సునీల్ నారంగ్, సెక్రటరీ కె అనుపమ్ రెడ్డి తెలిపారు.

పిల్లలకు చూపించాల్సిన సినిమా



అనురూప్ రెడ్డి, సోనాలి గర్జె

శిరిన్ శ్రీరామ్ కేఫ్ బ్యానర్‌పై అనురూప్ రెడ్డి, దేవా మలిశెట్టి, సారిక, మానస ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ప్రేమించొద్దు'. శిరిన్ శ్రీరామ్ దర్శక నిర్మాణంలో సినిమా రూపొందుతోంది. బస్తీ నేపథ్యంలో సాగే యూత్‌ఫుల్ ప్రేమ కథాంశమిది. ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. పాన్ ఇండియా చిత్రంగా 5 భాషల్లో నిర్మించారు. ఈ చిత్రం తెలుగు వెర్షన్‌ని జూన్ 7న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం మూవీ టీజర్‌ను లాంచ్ చేశారు.

సూపర్ వైజింగ్ ప్రొడ్యూసర్ నిఖిలేష్ తొగరి మాట్లాడుతూ, 'నేను సినిమా చూశాను. శిరీన్ ఏడ్పించేశాడు. ఆయన సినిమాను తీయలేదు. ఎమోషన్‌ను తీశాడు. ఒక్కో పాత్ర అద్భుతంగా ఉంటుంది. ప్రతీ తల్లిదండ్రులు పిల్లలకు చూపించేదే కాదు.. ప్రతీ పిల్లవాడు తల్లిదండ్రులకు చూపించే చిత్రంగా ఉంటుంది' అని తెలిపారు.

'మేం ఈ చిత్రాన్ని ఐదు భాషల్లో తెరకెక్కించాం. ఏ భాషలో స్క్రీనింగ్ చేసినా కూడా స్ట్రెయిట్ ఫిల్మ్ అనేలా ఉందని ప్రశంసించారు' అని దర్శక, నిర్మాత శిరిన్ శ్రీరామ్ చెప్పారు.

హీరో అనురూప్ రెడ్డి మాట్లాడుతూ, "బంధూక్, శేఖరం గారి అబ్బాయి' సినిమాలు చేశాను. నాకు ఇది మూడో చిత్రం. ఇలాంటి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను అందరూ ఆదరించాలి. ఎంతో రియలిస్టిక్‌గా ఉంటుంది' అని అన్నారు. నటి సోనాలి గర్జె మాట్లాడుతూ, 'నాకు ఈ చిత్రం ఎంతో ప్రత్యేకం. హీరోయిన్‌గా నటించడమే కాకుండా దర్శకత్వ శాఖలోనూ పని చేశాను. ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్టుగా మూవీ ఉంటుంది' అని చెప్పారు.

మెప్పించే పురుషోత్తముడు



రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం 'పురుషోత్తముడు'. ఈ చిత్రాన్ని శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై డా.రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు.

ఈ చిత్రంతో హాసిని సుధీర్ హీరోయిన్‌గా పరిచయం అవుతున్నారు. రామ్ భీమన దర్శకుడు. తాజాగా ఈ చిత్ర టీజర్‌ను రిలీజ్ చేశారు. హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ, 'జూన్ 6న రిలీజ్ చేయాలని అనుకుంటున్నాం. సెన్సార్ ఫార్మాలిటీస్ పూర్తయ్యాక డేట్ అనౌన్స్ చేస్తాం. మా మూవీని థియేటర్స్‌లో చూసి ఎంకరేజ్ చేయండి' అని తెలిపారు. 'ఒక మంచి మూవీ చేశామని బిలీవ్ చేస్తున్నాం. థియేటర్స్‌లో మీ ఆదరణ దక్కుతుందని ఆశిస్తున్నాం. త్వరలో రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తాం' అని నిర్మాతలు ప్రకాష్ తేజావత్, డా.రమేష్ తేజావత్ అన్నారు. దర్శకుడు రామ్ భీమన మాట్లాడుతూ, 'రాజ్ తరుణ్‌ని కొత్తగా తెరపై ప్రెజెంట్ చేసే చిత్రమిది. ఒక ఐ ఫీస్ట్ లాంటి సినిమాను చూడబోతున్నారు' అని తెలిపారు.

భిన్న కోణాలతో నింద టీజర్



రాజేష్ జగన్నాథం, వరుణ్ సందేశ్, నవీన్ చంద్ర

కాంద్రకోట మిస్టరీ అంటూ యదార్థ సంఘటనల ఆధారంగా 'నింద' అనే చిత్రం రాబోతోంది. వరుణ్ సందేశ్ ఈ చిత్రంలో హీరోగా నటించారు. ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నిర్మించిన ఈ మూవీని రాజేష్ జగన్నాథం నిర్మించడమే కాకుండా కథ, కథనాన్ని రాసి దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ పోస్టర్, ఫస్ట్ లుక్ పోస్టర్ ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి.

తాజాగా ఈ మూవీ టీజర్‌ను నటుడు నవీన్ చంద్ర విడుదల చేశారు. టీజర్ బాగుందని ఆయన చిత్ర బృందాన్ని మెచ్చుకున్నారు. 'జీవితంలో కొన్ని సార్లు తప్పని తెలిసినా చేయక తప్పదు'.. అనే డైలాగ్‌తో మొదలైన ఈ టీజర్‌లో ఎన్నో కోణాలున్నాయి. అందమైన ప్రేమ కథ కనిపిస్తోంది. దాంతో పాటుగా మర్డర్, క్రైమ్ మిస్టరీ కూడా ఉందని అర్థమవుతోంది. ఇక ఈ టీజర్‌లోని విజువల్స్ ఎంతో నేచురల్‌గా ఉన్నాయి. ముఖ్యంగా ఆర్ఆర్ మూడ్‌కు తగ్గట్టుగా సాగింది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను ఫీల్ అయ్యేలా నేపథ్య సంగీతం సాగింది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.

రాజుయాదవ్ రిలీజ్‌కి రెడీ

జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను 'రాజు యాదవ్' సినిమాతో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై కె. ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు.

ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని నిర్మాత బన్నీ వాస్ ఏపీ, తెలంగాణలో విడుదల చేయబోతున్నారు. ఈ సినిమా ఈనెల 24న భారీస్థాయిలో రిలీజ్ కానుంది.

హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి అద్భుతమైన ఆల్బమ్ అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలకు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. లవ్, కామెడీతో పాటు హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలతో ఈ సినిమా అలరించనుంది అని చిత్ర బృందం తెలిపింది.



అంకిత ఖరత్, గెటప్ శ్రీను

గెటప్ శ్రీను, అంకిత ఖరత్, ఆనంద చక్రపాణి, రాకెట్ రాఘవ, మిర్చి హేమంత్, జబర్దస్త్ సన్నీ, సంతోష్ కల్వచెర్ల, శ్రీరామ్, కళ్యాణ్ భూషణ్, శ్రీమణి, పవన్ రమేష్, ఉత్తర ప్రశాంత్, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: కృష్ణమాచారి. కె, నిర్మాతలు: ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, డీఓపీ: సాయిరామ్ ఉదయ్, సాహిత్యం: చంద్రబోస్, కాసర్ల శ్యామ్, ఎడిటర్: బొంతల నాగేశ్వర రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగేళా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: విప్లవ్, కొరియోగ్రఫీ: జిత్తు మాస్టర్.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఫెయిలైన వారికి ఫార్మసీ రిజిస్ట్రేషన్లు?

- పీసీఐ చట్టాన్ని ఖాతరు చేయని తీరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్మసీ పరీక్షల్లో అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులైన వారికి మాత్రమే రిజిస్టర్డ్ ఫార్మాసిస్ట్‌గా రిజిస్ట్రేషన్ చేయాలని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) విద్యాచట్టం నిర్దేశిస్తుంది. అందుకు భిన్నంగా రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్‌లో 2021, 2022 సంవత్సరాల్లో ఫెయిల్ అయిన వారికి కూడా రిజిస్ట్రేషన్లు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ రకంగా దాదాపు 400 నుంచి 450 మంది ఉత్తీర్ణులు కాని వారిని రిజిస్టర్డ్ ఫార్మాసిస్టులుగా రిజిస్ట్రేషన్ చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఫార్మసీ కాలేజీల్లో చేరి చదివి ఉత్తీర్ణులైన విద్యార్థులకు నష్టం జరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇలాంటి చర్యలతో ఫార్మసీ కాలేజీల్లో ఫీజులు కట్టి, కష్టపడి చదివి పాసైన పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ కొంత మంది ఫార్మసీ విద్యావ్యవస్థను నీరుగారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, అనర్హుల రిజిస్ట్రేషన్ రద్దు చేయడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

జనగామలో లైసెన్స్ లేని మెడికల్ షాప్

సిరిసిల్లలో తప్పుడు ప్రకటనలతో అమ్మకాలు

- హైదరాబాద్‌లో కాలం చెల్లిన ఆహారపదార్థాలు
- డీసీఏ, ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్ కంట్రోల్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో లైసెన్స్ లేకుండా మెడికల్ షాపుల నిర్వహణ, పలు రోగాలకు పని చేస్తాయంటూ తప్పుడు ప్రకటనలో ఆయుర్వేద మందుల అమ్మకాలు, కాలం చెల్లిన ఆహార పదార్థాల వినియోగం వంటి బయటపడుతున్నాయి. ఒకవైపు కల్తీ ఆహారంతో ఆరోగ్యాన్ని చెడగొడుతుంటే మరో వైపు కనీసం ఆ రోగాన్ని నయం చేసుకునేందుకు తగిన మందులు వేసుకునేందుకు కూడా అవకాశం



లేకుండా అందులోనూ కల్తీని జొప్పిస్తున్నారు.

జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం, చీటూర్ గ్రామంలో శ్రీ వినాయక మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్‌ను కె.రాజేశ్ కుమార్ చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్నట్టు డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించారు.ఆ మెడికల్ షాప్‌లో ఉన్న రూ.36 వేల విలువైన 49 రకాల ఔషధాలను సీజ్ చేశారు. అందులో యాంటిబయాటిక్స్, స్టెరాయిడ్స్, యాంటీ-అల్సర్ తదితర ఔషధాలున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సిరిసిల్ల జిల్లాలోని ఒక మెడికల్ షాపులో ఆయుర్వేద ఔషధం షిలజిత్ టాబ్లెట్స్‌పై మూత్రపిండాల్లో రాళ్లు, ఊబకాయానికి చికిత్స అంటూ తప్పుదోవ పట్టిస్తూ మార్కెటింగ్ చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. వీటిని విజయవాడకు చెందిన మన్ ఫర్ ఆయుర్వేదిక్ డ్రగ్స్ తయారు చేస్తున్నది. చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నారు.

హైదరాబాద్ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. జూబ్లిహిల్స్‌లోని 36 డౌన్ టౌన్ బ్ర్యూ పబ్‌లో రూ.4,000 విలువైన ఆహార పదార్థాలు గడువు తీరినవి ఉన్నట్టు గుర్తించారు. అదే విధంగా మాకౌ కిచెన్ అండ్ బార్‌లో రూ.4,970 విలువైన కాలం చెల్లిన ఆహార పదార్థాలను పట్టుకున్నారు. జూబ్లిహిల్స్‌లోని నేచురల్స్ ఐస్ క్రీమ్‌లో సరైన లేబులింగ్ లేకుండా ఐస్ క్రీంను రిఫ్రిజిరేటర్ లోపల స్టీల్ కంటైనర్లలో నిల్వ ఉంచుతున్నట్టు గుర్తించారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు అధికారులు తెలిపారు.

ప్రతీ టెండర్ నుంచి

1.5 శాతం కమిషన్ వసూలు

- అలంగీర్ ఆలంపై ఈడీ ఆరోపణలు
- మంత్రికి ఆరు రోజుల కస్టడీ విధించిన కోర్టు



రాంచీ : జార్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అలంగీర్ ఆలం తన శాఖలో అమలు చేయబడిన ప్రతీ టెండర్ నుంచి 1.5 శాతం కమిషన్ వసూలు చేసేవారని ఈడీ గురువారం ఆరోపించింది. మనీలాండరింగ్ కేసులో అలంగీర్ ఆలంను ఈడీ బుధవారం అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రత్యేక పిఎంఎల్ఎ ప్రభాత్ కుమార్ శర్మ కోర్టు ముందు మంత్రిని గురువారం ఈడీ హాజరుపర్చింది. ఈ సందర్భంగా ఈడీ ఈ ఆరోపణలు చేసింది. ఈ నెల 6న ఆలం వ్యక్తిగత కార్యదర్శి సంజీవ్ కుమార్ లాల్, మంత్రి ఇంటి పని మనిషి జహంగీర్ ఆలమ్ ఫ్లాట్లలో జరిపిన దాడుల్లో మొత్తంగా రూ 37.5 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు కోర్టుకు తెలిపింది. వీరిద్దరిని ఇప్పటికే ఈడీ అరెస్టు చేసింది. మంత్రి సూచనలు మేరకే ఈ నగదు వారు సేకరించినట్లు పేర్కొంది. మంత్రి తన శాఖలో అమలు చేయబడిన ప్రతీ టెండర్ నుంచి 1.5 శాతం కమిషన్‌ను వసూలు చేసేవారని ఆరోపించింది. టెండర్లు నిర్వహించడం, ఇంజనీర్ల నుంచి కమీషన్ వసూలు చేయడంలో లాల్ కీలక పాత్ర పోషిస్తాడని పేర్కొంది. గ్రామీణాభివృద్ధి శాఖలో పై నుంచి కిందిస్థాయి వరకూ అనేక మంది అధికారులు ఈ వసూలు కార్యక్రమంలో పాల్గొంటున్నారని, వాటన్నింటిని వెలికితీయాల్సి ఉందని ఇడి కోర్టు తెలిపింది. గత ఏడాదిలో గ్రామీణాభివృద్ధి శాఖ మాజీ చీఫ్ ఇంజనీర్ వీరేంద్ర కుమార్ రామ్‌ను అరెస్టు చేసినట్లు ఈడీ తెలిపింది. జార్ఖండ్ అవినీతి నిరోధక శాఖ కేసు, ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల నిరోధక శాఖ 2023 మార్చిలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా విచారణ చేస్తున్న ఒక మనీలాండరింగ్ కేసులో వీరేంద్ర కుమార్ రామ్‌ను అరెస్టు చేసినట్లు ఈడీ తెలిపింది. ఇడి వాదనలు విన్న కోర్టు మంత్రి అలంగీర్ ఆలంకు ఆరు రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించింది. ఈ కస్టడీ శుక్రవారం నుంచి ప్రారంభం అవుతుందని మంత్రి తరుపున న్యాయవాది కిష్లే ప్రసాద్ విలేకరులకు తెలిపారు. కోర్టు దృష్టికి 70 ఏళ్ల మంత్రి ఆరోగ్య పరిస్థితిని అతని న్యాయవాది తీసుకుని వచ్చారు. దీనికి రిమాండ్ కాలంలో అవసరమైన వైద్య సహాయం అందజేస్తామని కోర్టు హామీ ఇచ్చింది. పాకూర్ నియోజకవర్గం నుంచి మంత్రి అలంగీర్ ఆలం అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

40 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలి

పీఆర్సీ చైర్మెన్‌కు ఆర్‌యూపీపీటీఎస్ ప్రతిపాదనలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 40 శాతం ఫిట్‌మెంట్‌తో రెండో పీఆర్సీని ప్రకటించాలని ఆర్‌యూపీపీటీఎస్ కోరింది. ఈ మేరకు పీఆర్సీ కమిటీ చైర్మెన్ ఎన్ శివశంకర్, సభ్యులు బి రామయ్యను గురువారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి జగదీశ్, ప్రధాన కార్యదర్శి ఎస్ నర్సిములు, కోశాధికారి కట్టా గిరిజారమణశర్మ నేతృత్వంలో కలిసి ప్రతిపాదనలను సమర్పించారు. మాస్టర్ స్కేల్‌ను 32 గ్రేడ్లుగా 84 సెగ్మెంట్లుగా కొనసాగించాలని కోరారు. గతేడాది జులై ఒకటి నాటికి విడుదల కావాల్సిన డీఏను అనుమతిస్తూ బేసిక్‌పేతో కలిపి నూతన స్కేళ్లను నిర్ణయించాలని సూచించారు. హెచ్‌ఆర్ఏ గ్రామీణ ప్రాంతాలకు 20 శాతం, పట్టణాలకు 21 శాతం, కార్పొరేషన్లకు 25 శాతంగా అనుమతించాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పట్టణాలకు హెచ్‌ఆర్‌ఏను తగ్గించాలని సూచించారు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీంను 5/10/15/20/25 ఏండ్లుగా సవరించాలని పేర్కొన్నారు. గ్రేడ్-2 పండితులు ఉన్నత తరగతులకు బోధించేందుకు ఇస్తున్న అలవెన్సును శాస్త్రీయంగా లెక్కించి స్కూల్ అసిస్టెంట్ మినిమం బేసిక్ పేలో 20 శాతంగా అనుమతించాలని కోరారు. గ్రేడ్-2 భాషాపండితులు, పీఈటీల పోస్టులను స్కూల్ అసిస్టెంట్ స్థాయికి పెంచాలని తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ భాషాపండితులకు జీహెచ్ఎం పోస్టుల్లో అసంబద్ధంగా ఉన్న 10+2+3 విధానాన్ని తొలగించాలని పేర్కొన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని ఉద్యోగులు, ఉపాధ్యాయులు 1.5 శాతం కాంట్రిబ్యూషన్‌తో అమలు చేయాలని తెలిపారు. గ్రాట్యూటీని రూ.30 లక్షలకు పెంచాలని పేర్కొన్నారు. కనీస పెన్షన్ రూ.25 వేలు ఇవ్వాలని సూచించారు. ప్రయివేటు పాఠశాలల నియంత్రణకు బిల్లు తేవాలని కోరారు. ఐదెకరాల స్థలంలో ఉన్న ఉన్నత పాఠశాలలను గురుకులాలుగా అభివృద్ధి చేసి వాటిని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలోనే నడపాలని తెలిపారు.

బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలి

విద్యాశాఖ కార్యదర్శికి పీఆర్టీయూటీఎస్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గతంలో నిలిచిపోయిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. టెట్‌తో నిమిత్తం లేకుండా ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు కల్పించాలని కోరారు. గతంలో బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని సూచించారు. దీనికి స్పందించిన విద్యాశాఖ కార్యదర్శి ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకుని ప్రక్రియను పూర్తి చేస్తామంటూ హామీ ఇచ్చారని తెలిపారు.

కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

టెట్ విషయంలో సరైన సమాచారాన్ని అందించకుండా ఉపాధ్యాయులను గందరగోళానికి గురిచేసిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, అదనపు సంచాలకులు లింగయ్యపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు డిమాండ్ చేశారు. విద్యాశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉండకుండా ఉపాధ్యాయ సమస్యలను పట్టించుకోకుండా పలు అక్రమాలకు పాల్పడిన వారిపై విచారణ చేపట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ నేతలు ఇన్నారెడ్డి, రామేశ్వర్‌గౌడ్, శశిధర్‌శర్మ, ఆనంద్‌రెడ్డి, రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ముందే బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు

కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికలకు ముందే బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు వివరించారు. నామా నాగేశ్వరరావు గెలిస్తే కేంద్ర మంత్రి అవుతాడంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్నారు.ఆయన్ను బీఆర్ఎస్ గెలిస్తే కేంద్ర మంత్రి ఎలా అవుతారని ప్రశ్నించారు. దీన్ని బట్టే వాళ్ల బంధం బయట పడిందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత కేకే మహేందర్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేసీఆర్, కేటీఆర్ అబద్ధాల కోరులని ఎద్దేవా చేశారు. అబద్ధపు పునాదుల మీద బీఆర్ఎస్ పుట్టిందని విమర్శించారు. తాను, కేకే ఉద్యమం కోసం కష్టపడ్డ వ్యక్తులమనీ, తాము తెలంగాణకు చేసిన సేవ ఏంటో, కేసీఆర్‌ను అడగాలంటూ కేటీఆర్‌కు సూచించారు.

కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కు రెండో స్థానం వచ్చినా తాను దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. మూడో స్థానం వస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తావా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. కేటీఆర్ అంటే కల్వకుంట్ల థర్డ్ క్లాస్ రామారావు అని ఎద్దేవా చేశారు. సిరిసిల్ల నేతన్నల చావుకు ఆయనే కారణమని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నేతన్నల బకాయిలను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారని తెలిపారు.

బీజేపీకి బీఆర్ఎస్ నేతలు ఓట్లు వేయించారు : కేకే

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ నేతలు ఓట్లు వేయించారని కేకే మహేందర్‌రెడ్డి ఆరోపించారు. అందుకు సంబంధించిన ఆధారాలను త్వరలో విడుదల చేస్తానన్నారు. పద్మశాలీలను నిరోధ్‌లు అమ్ముకోవాలంటూ తాను వ్యాఖ్యలు చేసినట్టుగా కేసీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాను పద్మశాలీలను అనలేదనీ, ఒక వ్యక్తితో వేరే సందర్భంలో మాట్లాడిన వాటిని కట్ అండ్ పేస్ట్ చేసి వైరల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుమతించిన వాటిని అమ్ముకుంటే తప్పులేదని ఆయన స్పష్టం చేశారు.

త్వరలో ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు

టెట్ లేకుండా ప్రమోషన్ ఇవ్వాలన్న హైకోర్టు

- ఈసీ అనుమతితో ప్రక్రియ చేపట్టనున్న విద్యాశాఖ
- షెడ్యూల్‌పై కసరత్తు ప్రారంభించిన అధికారులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. 2010, ఆగస్టు 23 కంటే ముందుగానే నియామకమైన టీచర్లకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) లేకుండా పదోన్నతులు ఇవ్వాలంటూ హైకోర్టు ఇటీవల మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసిన విషయం తెలిసిందే. ఇంకోవైపు ప్రధానోపాధ్యాయులు, పాఠశాల స్థాయి మారిన సందర్భంలోనే టెట్ అవసరమంటూ జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్సీటీఈ) వివరణ ఉత్తర్వులను విడుదల చేసింది. దీంతో ఉపాధ్యాయ పదోన్నతులకు ఉన్న ఆటంకాలన్నీ తొలగిపోయాయి. ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల ప్రక్రియను త్వరలోనే చేపట్టే అవకాశమున్నది. ఈ దిశగా పాఠశాల విద్యాశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. పదోన్నతులు, బదిలీలకు సంబంధించిన షెడ్యూల్ రూపకల్పనలో ఉన్నారు.

అయితే రాష్ట్రంలో ఈనెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలకు సంబంధించి ఎన్నికల కమిషన్ (ఈసీ) అనుమతి తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ఈసీ నుంచి ఆమోదం లభించగానే షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశమున్నది. అయితే మల్టీజోన్-2 పరిధిలో ప్రభుత్వ ప్రధానోపాధ్యా యులకు, మల్టీజోన్-1 పరిధిలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెడ్మాస్టర్ (జీహెచ్ఎం) గ్రేడ్-2 జీహెచ్ఎం పదోన్నతులను కల్పించిన విషయం తెలిసిందే. హైకోర్టు ఆదేశాలతో మల్టీజోన్-2 పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల జీహెచ్ఎం పదోన్నతులు నిలిచిపోయాయి.

ఇప్పుడు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టేందుకు అవకాశమున్నది. స్కూల్ అసిస్టెంట్ నుంచి జీహెచ్ఎం పదోన్నతులు, సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) నుంచి స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు చేపట్టాలి. ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలకు బదిలీలు నిర్వహించాలి. సీనియార్టీ జాబితా సిద్ధంగా ఉందనీ, వెబ్ఆప్షన్లకు అవకాశం కల్పిస్తే వీలైనంత త్వరగానే పదోన్నతుల ప్రక్రియ పూర్తవుతుందని ఉపాధ్యాయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ఈసీ అనుమతి లభించగానే పదోన్నతులు, బదిలీల షెడ్యూల్‌ను విద్యాశాఖ విడుదల చేయనుంది.

పాఠశాలల పునఃప్రారంభానికి ముందే సమస్యలు పరిష్కరించాలి : విద్యాశాఖ కార్యదర్శికి యూఎస్‌పీసీ, జాక్టో వినతి

ఉపాధ్యాయుల పదోన్నతులకు న్యాయపరమైన ఆటంకాలు తొలగిపోయినందున పదోన్నతులు, బదిలీలు, బదిలీ అయిన వారి విడుదలకు ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకుని వీలైనంత త్వరగా షెడ్యూల్‌ను విడుదల చేసి పాఠశాలల ప్రారంభం నాటికి పూర్తి చేయటానికి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అంగీకరించారని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ), ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) తెలిపాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కలిసి విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శితో చర్చించి నిర్దిష్టమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించి వెంటనే విద్యాశాఖ కార్యదర్శికి సీఎం ఫోన్ చేసి ఆదేశించారు. ముఖ్యమంత్రి సూచన మేరకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, యూఎస్‌పీసీ, జాక్టో నాయకులు కె జంగయ్య, వై అశోక్ కుమార్, టి లింగారెడ్డి, జి సదానందం గౌడ్, ఎం రాధాకృష్ణ, యు పోచయ్య, కొమ్ము రమేశ్, కె కృష్ణుడు, జాడి రాజన్న, బి కొండయ్య, ఎస్ హరికృష్ణ, జె వెంకట్రావ్, చావ రవి, పి నాగిరెడ్డి, ఎం సోమయ్య, వి శ్రీను నాయక్, గీతాంజలి, వెంకన్న, లక్ష్మారెడ్డి గురువారం మధ్యాహ్నం సచివాలయంలో బుర్రాం వెంకటేశాన్ని కలిసి చర్చలు జరిపారు. 2010, ఆగస్టు 23కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్‌తో నిమిత్తం లేకుండా పదోన్నతులివ్వాలంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని వారు తెలిపారు. ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల స్థాయి మారిన సందర్భంలో మాత్రమే టెట్ అవసరమంటూ ఎన్సీటీఈ వివరణ ఉత్తర్వులు ఇచ్చిందని పేర్కొన్నారు. పదోన్నతులకు గల ఆటంకాలన్నీ తొలగిపోయాయని వివరించారు. ఎన్నికల సంఘం అనుమతి తీసుకుని బదిలీ అయి రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేస్తామని విద్యాశాఖ కార్యదర్శి హామీ ఇచ్చారని తెలిపారు. మోడల్ స్కూళ్లు, ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పునః ప్రారంభంలోగా చేపడతామన్నారని పేర్కొన్నారు. సీఎం సూచన మేరకు ఆయా శాఖల అధికారులతో మాట్లాడతానన్నారని తెలి పారు. పాఠశాలల్లో సర్వీసు పర్సన్ల నియామకం, ఉచిత విద్యుత్తుపై నిర్ణయం తీసుకున్నామన్నారని పేర్కొన్నారు. పర్యవేక్షణాధికారుల పదవుల భర్తీపై న్యాయ సలహాలు తీసుకుని ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామని వెల్లడించారని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యా యులను, సంఘ నాయకులు ప్రేరేపించాలని సూచించారని పేర్కొన్నారు. ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాలయాలను తలదన్నే రీతిలో ఉన్నాయనీ, అదే మోడల్‌ను తెలంగాణలో అమలు జరపాలనుకుంటు న్నామన్నారని వివరించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులను పాఠశాలల సందర్శనకు ఢిల్లీ తీసుకెళ్లే ఆలోచన ఉందన్నారని తెలిపారు.

బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు అమానుషం

డీజీపీకి బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులు అమానుషమని ఆ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో కలిసి గురువారం హైదరాబాద్‌లో డీజీపీ రవి గుప్తాను కలిసిన ఆయన ఆ మేరకు ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు పోలీసుల సమక్షంలోనే బీఆర్ఎస్ శ్రేణులపై విచక్షణారహితంగా దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అచ్చంపేటలో రౌడీయిజం పెరిగిపోయిందనీ, సీఎం రేవంత్‌రెడ్డికి తెలిసే ఈ దాడులు జరగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, బీరం హర్షవర్ధన్ రెడ్డికి ప్రాణ హాని ఉందని తెలిపారు.. బీఆర్ఎస్ హయాంలో దాడులకు చోటివ్వలేదని ఆయన గుర్తు చేశారు.

బాధితులు పోలీసుకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని విమర్శించారు. దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రవీణ్‌కుమార్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్

- ముదిరాజ్‌ల రిజర్వేషన్ అంశాన్ని పరిష్కరించాలి : మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కుల గణన తర్వాతనే స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ రాజ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రణాళికలో పొందుపరిచిన విధంగా ముదిరాజ్‌ల రిజర్వేషన్ అంశాన్ని పరిష్కరించాలని పేర్కొన్నారు.

నాడు రైతులకు సంకెళ్లు... నేడు ధర్నాలా?

బీఆర్ఎస్‌పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఫైర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నాడు రైతులకు సంకెళ్లువేసిన బీఆర్ఎస్ ...నేడు వారి కోసం ధర్నాలు చేయడం సిగ్గు చేటని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, అధికార ప్రతినిధి భవానిరెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత పదేండ్లలో రైతులకు ఏం చేశారంటూ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. రైతులకు గజ దొంగల్లా బేడీలు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నేరెళ్ల ఘటన ఎవరి హయాంలో జరిగిందని నిలదీశారు. రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం గోసపుచ్చుకుందనీ, దాన్ని ఎవరు మర్చిపోలేదని తెలిపారు. 'వరి వేస్తే ఉరి' అని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. రైతులను వరి సాగు చెయ్యొద్దంటూ చెప్పిన కేసీఆర్ తన ఫామ్ హౌస్‌లో వరి వేయలేదా? అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతం కంటే అదనంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిందన్నారు. కేసీఆర్ లాగా రైతుల విషయంలో మోసం చేసే సర్కార్ తమది కాదన్నారు. సీఎం రేవంత్ రైతు సంక్షేమ సర్కారు నడిపిస్తున్నారని వివరించారు. బీఆర్ఎస్ నేతలు సిగ్గు, లజ్జా లేకుండా ధర్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే రైతులకు సీఎం రేవంత్ తీపికబురు చెబుతారని అన్నారు. గత బీఆర్ఎస్ సర్కారు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చినా...సీఎం రేవంత్ సమర్థవంతంగా పాలన సాగిస్తున్నారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ధర్నాల పేరుతో రైతులను మరోసారి మోసం చేసే పనిలో పడ్డారని విమర్శించారు. గులాబీ పెద్దలు యావత్ దేశంలోనే రైతుల ఆత్మహత్యలో రాష్ట్రాన్ని రెండో స్థానానికి తీసుకొచ్చారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ డబుల్ డిజిట్ స్థానాలను దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

వేతన వ్యత్యాసాలు తగ్గించాలి : డీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల మధ్య వేతన వ్యత్యాసాలను తగ్గించాలని డీటీఎఫ్ కోరింది. ఈ మేరకు పీఆర్సీ కమిటీ చైర్మెన్ ఎన్ శివశంకర్, సభ్యులు బి రామయ్యను గురువారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం సోమయ్య, ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి నేతృత్వంలో కలిసి ప్రతిపాదనలను సమర్పించారు. 30 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని కోరారు. ఉద్యోగ విరమణ సమయంలో చేసే పెన్షన్ కమ్యూటేషన్ రేస్టోరేసన్ పీరియడ్‌ను 15 ఏండ్లకు బదులుగా పదేండ్లకు తగ్గించాలని తెలిపారు. గ్రాట్యూటీ రూ.32 లక్షలకు పెంచాలని పేర్కొన్నారు. అప్రయత్న పదోన్నతి పథకం ఐదు గ్రేడ్లు ఉండాలని సూచించారు.

43 శాతానికి తగ్గకుండా ఫిట్‌మెంట్ ఉండాలి : ఎస్టీటీయూ

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను అనుసరించి 43 శాతానికి తగ్గకుండా ఫిట్‌మెంట్ ఉండాలని ఎస్టీటీయూ కోరింది. ఈ మేరకు పీఆర్సీ కమిటీ చైర్మెన్ ఎన్ శివశంకర్, సభ్యులు బి రామయ్యను గురువారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ వెంకటేశం కలిసి ప్రతిపాదనలను సమర్పించారు. ఎస్జీటీలు, ఎస్ఏలకు బేసిక్‌పే తేడా దాదాపు రూ.13 వేలు ఉందని తెలిపారు. ఎస్జీటీలకు బేసిక్‌పేను పెంచి వేతన స్థిరీకరణ చేయాలని కోరారు. ఎస్జీటీలు, ఎస్ఏలకు మధ్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించానలి పేర్కొన్నారు.

ఆలస్య రుసుంతో లాసెట్ దరఖాస్తు గడువు 20

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో లా కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే లాసెట్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఆలస్య రుసుం రూ.రెండు వేలతో ఈనెల 20 వరకు ఉందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు లాసెట్ కన్వీనర్ బి విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఈనెల 20 నుంచి 25 వరకు దరఖాస్తుల్లో వివరాలను సవరణ చేసుకోవచ్చని తెలిపారు. వచ్చేనెల మూడో తేదీన లాసెట్ రాతపరీక్షలుంటాయని వివరించారు. ఉదయం తొమ్మిది నుంచి 10.30 గంటల వరకు లాసెట్ (మూడేండ్లు), మధ్యాహ్నం 12.30 నుంచి రెండు గంటల వరకు లాసెట్ (మూడేండ్లు) రెండు విడతల్లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. అదేరోజు సాయంత్రం నాలుగు నుంచి 5.30 గంటల వరకు లాసెట్ (ఐదేండ్లు, పీజీలాసెట్) నిర్వహిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు https://lawcet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

యూపీలో 167 నామినేషన్‌ల తిరస్కరణ

- వారణాసిలో అత్యధికంగా 33
- జూన్ 1న 7వ దశ పోలింగ్

లక్నో: ఉత్తర ప్రదేశ్‌లో జూన్ 1న నిర్వహించనున్న 7వ దశ లోక్‌సభ ఎన్నికలకు దాఖలైన నామినేషన్‌లలో 167 తిరస్కరణకు గురయ్యాయి. వీటిలో ప్రధాని నరేంద్రమోడీ పోటీ చేయనున్న వారణాసి నుంచి అత్యధికంగా 33 ఉన్నట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) నవదీప్ రిన్వా గురువారం తెలిపారు. మొత్తం 317 నామినేషన్‌లు దాఖలవ్వగా, 150 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్టు ఆయన వెల్లడించారు. 13 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్న యూపీలో వారణాసి లోక్‌సభ నియోజకవర్గానికి మొత్తం 41 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, ప్రధాని మోడీ సహా 8 మంది అభ్యర్థుల పత్రాలు చెల్లుబాటైనట్టు స్పష్టం చేశారు. దూధి అసెంబ్లీ ఉప ఎన్నికలకు ఇద్దరి పత్రాలు తిరస్కరణకు గురై ఆరుగురు బరిలో ఉన్నారు.

నామినేషన్ల పరిశీలనలో మహారాజ్‌గంజ్ లోక్‌సభ స్థానంలో 6, గోరఖ్‌పూర్‌లో 19, ఖుషీనగర్‌లో 8, డియోరియాలో 12, బన్స్‌గావ్ (ఎస్‌సీ)లో 3, ఘోసిలో 5, సేలంపూర్‌లో 5, బల్లియాలో 9, 14 మంది అభ్యర్థుల నామినేషన్‌లు తిరస్కరణకు గురయ్యాయి. ఘాజీపూర్, చందౌలీలో 17, మీర్జాపూర్‌లో 26, రాబర్ట్స్‌గంజ్ (ఎస్సీ)లో 10 మంది అభ్యర్థులు ఉన్నారు. కాగా నామినేషన్‌ల ఉపసంహరణ గడువు నేటితో ముగియనుంది.

ఆ వ్యాఖ్యలు వ్యవస్థపై చెంపపెట్టు వంటివి !

- తనకు తాను ప్రత్యేక వ్యక్తిననుకుంటున్నారు ... కేజ్రీవాల్‌పై ఈడి విమర్శ
- అఫిడవిట్ దాఖలు చేస్తామన్న ఆప్ నేత లాయర్లు

న్యూఢిల్లీ : తాత్కాలిక బెయిల్‌పై బయటకు వచ్చిన మొదటి రోజే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు 'వ్యవస్థపై చెంపదెబ్బ' వంటివని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గురువారం విమర్శించింది.

తనను అరెస్టు చేసిన లిక్కర్ కేసుపై కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేస్తూ, తిరిగి జూన్ 2న జైలుకు వెళ్లాల్సిన పని లేకుండా ఆప్‌కు ఓటు వేయాల్సిందిగా ఓటర్లను కోరారని ఇడి తరపున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు. తాత్కాలిక బెయిల్‌ను మంజూరు చేస్తూ సుప్రీం, తిరిగి జూన్ 2న లొంగిపోవాల్సిందిగా ఆయనను ఆదేశించింది. "నా వరకు ఇది వ్యవస్థపై చెంపదెబ్బ వంటిది." అని మెహతా వ్యాఖ్యానించారు. "మీరు నాకు ఓటు వేస్తే నేను తిరిగి జైలుకు వెళ్ళక్కర్లేదు అని ఆయన అంటున్నారు. కానీ అదెలా జరుగుతుంది?' అని మెహతా ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు చూస్తుంటే కేజ్రీవాల్ తనకు తాను ప్రత్యేక వ్యక్తిగా ఊహించుకుంటున్నారని అన్నారు. కానీ నేరం చేసినపుడు ఆయనను కూడా సామాన్య పౌరుడిలానే ఈడీ చూస్తుందని మెహతా ప్రకటించారు.



కేజ్రీవాల్ వ్యాఖ్యలు కేవలం ఊహా మాత్రమే : బెంచ్

ప్రజలు తనకు ఓటు వేస్తే తాను జైలుకు వెళ్లక్కరలేదన్నది కేవలం కేజ్రీవాల్ ఊహా మాత్రమేనని జస్టిస్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఈ కేసులో ఆయన పాత్రపై చర్చించరాదని మాత్రమే తాము కోరామని చెప్పారు. కచ్చితంగా 20 రోజుల్లోగా కేజ్రీవాల్ తిరిగి జైలుకు రావాలన్నది మా ఆదేశాలు అంతేనని జస్టిస్ దత్తా స్పష్టం చేశారు. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా కోర్టులో విభేదాలు సృష్టించాలని ఈడీ ప్రయత్నిస్తోందని కేజ్రీవాల్ తరపు న్యాయవాది ఎ.ఎం.సింఘ్వి విమర్శించారు.

ఈ అంశంపై మెహతా అఫిడవిట్ దాఖలు చేస్తే తాము కూడా కేజ్రీవాల్ బెయిల్ ఆదేశాలపై ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో ఉన్న మంత్రి ఒకరు చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తామని తెలిపారు.

తమ తీర్పుల గురించి ప్రజలు విమర్శనాత్మకమైన విశ్లేషణ జరిపినా తమకేమీ ఇబ్బంది లేదని జస్టిస్ ఖన్నా వ్యాఖ్యానించారు. మా తీర్పులు, ఆదేశాలపై ప్రతి ఒక్కరికీ భిన్నమైన అభిప్రాయాలు వుండొచ్చు, దాని గురించి మాకెలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు.

ఆరు గ్యారంటీలు కాదు..
ఆరు మోసాలు : బూర

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారెంటీలు ఆరు మోసాలుగా మారాయని బీజేపీ నేత, భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులను, ప్రజలను రేవంత్ రెడ్డి చీటింగ్ చేశారని విమర్శించారు. కార్పోరేషన్ పేరు మీద రైతులను మరోసారి మోసం చేసేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారన్నారు. రేవంత్ తెలివైనోడు కాబట్టే సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. రైతులకు రుణమాఫీ చేస్తారా? చేయరా? అనే దానిపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్న ఒడ్లకే అంటూ రైతులను చీటింగ్ చేస్తున్నారని విమర్శించారు. పండిన పంట కొనేందుకు కాంటా వేసే దిక్కులేదన్నారు. హామీలను అమలు చేయకపోతే రేవంత్‌రెడ్డి సర్కార్‌కు రైతులే బుద్ధి చెబుతారన్నారు. రైతులకు ఇచ్చిన హామీల అమలుకు సంఘటిత ఉద్యమాలను నిర్మిస్తామన్నారు. కాంగ్రెస్ అభయహస్తం అనేది భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. భువనగిరిలో తాను గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు.

సెంట్రల్ వర్సిటీల వీసీల నియామకాలను రద్దు చేయాలి

ఈసీకి నీలోత్పల్ బసు లేఖ

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ అమల్లో వుండగా జరిగిన వైస్ ఛాన్సలర్ల నియామకాలను రద్దు చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు లేఖ రాశారు.

ఓట్ల లెక్కింపు జరగడానికి మూడు వారాలు ముందుగా, ఎన్నికల నిబంధనావళి అమల్లో వున్నపుడు సెంట్రల్ యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను కేంద్ర ప్రభుత్వం నియమిస్తోంది. శ్రీపెరంబదూర్‌లోని రాజీవ్ గాంధీ జాతీయ యువజనాభివృద్ధి సంస్థ డైరెక్టర్‌ను కేంద్ర ప్రభుత్వం ఇటీవలే నియమించింది. ఏప్రిల్ 30న ఆయనను నియమించారు. తిరిగి ఈ నెల 17న పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవికి ఇంటర్వ్యూ కూడా నిర్వహించనున్నారు.

ఎన్నికల నిబంధనావళి అమల్లో వుండగానే ఇంత హడావిడిగా పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్, ఇతర సెంట్రల్ యూనివర్సిటీలు, కేంద్ర నిధులతో నడిచే ఉన్నత విద్యా సంస్థలకు నియామకాలపై ప్రభుత్వం ఇంత అత్యవసరంగా చర్యలు తీసుకుంటోందంటే ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం కలిగిన విద్యావేత్తలను నియమించాలన్నదే వారి ప్రయత్నంగా కనిపిస్తోందని బసు ఆ లేఖలో విమర్శించారు. ఎన్నికల నిబంధనావళి కచ్చితంగా అమలు జరిగేలా చూసేందుకు, ఈ నియామకాలన్నీ రద్దయ్యేలా భారత ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ఆ లేఖలో కోరారు.

బలమైన వృద్ధి లక్ష్యం గ్రోయింగ్టన్ వెంచర్స్

ముంబయి : రాబోయే కాలంలో బలమైన వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని గ్రోయింగ్టన్ వెంచర్స్ ఇండియా లిమిటెడ్ తెలిపింది. డిసెంబర్ 2023తో ముగిసిన తొమ్మిది మాసాల కాలంలో 163 శాతం వృద్ధితో రూ.23.81 కోట్ల ఆదాయాన్ని.. 328 శాతం పెరుగుదలతో రూ.1.78 కోట్ల నికర లాభాలు సాధించినట్లు తెలిపింది. తాజా పండ్ల ఉత్పత్తిదారుల నుంచి దిగుమతి చేసుకుని.. వాటిని 'గ్రోఫామియో' అనే బ్రాండుతో హాస్పిటాలిటీ రంగంగలోని కార్పొరేట్‌లకు, ఈ కామర్స్‌కు పంపిణీ చేస్తోన్నట్టు తెలిపింది.

పేద విద్యార్థులకు సింక్రోనీ సిబ్బంది సాయం

హైదరాబాద్ : ఆర్థిక సేవల సంస్థ సింక్రోనీ ఉద్యోగులు 200 ఎడ్యుకేషన్ కిట్‌లను పేద విద్యార్థులకు అందించారు. యంగిస్తాన్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో పట్టణ మురికివాడలలో నివసించే పాఠశాలకు వెళ్లే పిల్లలకు మద్దతునిస్తున్నట్టు ఆ సంస్థ తెలిపింది. కిట్‌లలో స్కూల్ బ్యాగ్‌లు, వాటర్ బాటిళ్లు, స్టేషనరీ బాక్సులు, స్నాక్ బాక్స్‌లు, నోట్‌బుక్‌లు, న్యూట్రిషన్ బార్‌లు, వారి ఆరోగ్యం పై సానుకూల ప్రభావం చూపే ఇతర వస్తువులు ఉన్నాయని పేర్కొంది. సింక్రోనీ తమ వార్షిక ఇండియా గ్లోబల్ డైవర్సిటీ ఎక్స్పీరియన్స్‌లో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపింది. నెట్‌వర్కింగ్ అవకాశాలు, కమ్యూనిటీ సర్వీస్ వర్క్‌షాప్, సింక్రోనీ నాయకత్వంతో ప్యానెల్ చర్చలు జరిగాయని తెలిపింది.

సామ్‌సంగ్ నుంచి కొత్త ఏఐ రిఫ్రిజిరేటర్లు

గుర్‌గావ్ : సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కొత్తగా భారత మార్కెట్లోకి తదుపరి తరం ఏఐ ఇన్వర్టర్ కంప్రెసర్ టెక్నాలజీ గల మూడు కొత్త రిఫ్రిజిరేటర్లను ఆవిష్కరించినట్టు ప్రకటించింది. వీటిలో 809 లీటర్లు, 650 లీటర్ల నాలుగు డోర్ల రిఫ్రిజిరేటర్లు ఉన్నాయని.. వీటి ధరల శ్రేణీ రూ.1.72 లక్షలు, రూ.1.88లక్షలు, రూ.3.55 లక్షలుగా నిర్ణయించింది. కంప్రెషర్‌కు 20 ఏండ్ల వారంటీ ఇస్తున్నట్టు తెలిపింది. 10 శాతం వరకు ఇంధన ఆదా సామర్థ్యం కలిగి ఉన్నాయని తెలిపింది.

ఏపీలో ఇసుక తవ్వకాలపై సుప్రీం ఆగ్రహం

- జిల్లాల్లో ప్రత్యేక కమిటీలు ఏర్పాటుకు ఆదేశం
- నాలుగు రోజుల్లోపు ఇసుక అక్రమ మైనింగ్ నిలిపివేయాలి
- క్రిమినల్ చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక అక్రమ తవ్వకాలపై అత్యున్నత న్యాయస్థానం మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఆదేశాలను పెడచెవిన పెట్టి, యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు కొనసాగించడంపై ఏపీ ప్రభుత్వం తీరుపై సుప్రీం కోర్టు మండిపడింది. ఇసుక అక్రమ తవ్వకాలను నిలిపి వేయడానికి ప్రతి జిల్లాలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఏపి ప్రభుత్వానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో సహా వివిధ శాఖల అధికారులతో కమిటీలు ఏర్పాటు ఆదేశించింది. ఫిర్యాదులు, పరిష్కారం కోసం ఒక ప్రత్యేక వ్యవస్థ తీసుకురావాలని మార్గదర్శకాలలో ధర్మాసనం పేర్కొంది. ఒక టోల్ ఫ్రీ నెంబర్, ఒక మెయిల్ ఐడీ ఏర్పాటు చేసి, సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్దేశం చేసింది. ఈ వ్యవస్థకు వచ్చే ఫిర్యాదులను జిల్లా కమిటీలకు పంపి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చింది. రెండు, మూడు రోజుల్లో ఈ వ్యవస్థ ఏర్పాటు చేసి, ప్రధాన ప్రతివాదిగా ఉన్న దండా నాగేంద్ర కుమార్‌కి సమాచారం ఇవ్వాలని సూచించింది. నాలుగు రోజుల్లోపు ఇసుక అక్రమ మైనింగ్ జరుగుతున్న రీచ్ లను సందర్శించి అక్కడి కార్యకలాపాలు నిలిపివేయడానికి తగిన చర్యలను తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొంది. ఇసుక అక్రమ తవ్వకాలను నిషేదించడానికి పెద్ద ఎత్తున పబ్లిసిటీ ఇవ్వాలని తెలిపింది. తమ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే, కోర్టు ధిక్కార చర్యలను తీసుకుంటామని హెచ్చరించింది. కమిటీలోని అధికారులు సుప్రీంకోర్టు నియమించిన అధికారులుగా గుర్తెరిగి విధులను నిర్వర్తించాలని సుప్రీం కోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశాల్లో ధర్మాసనం పేర్కొంది. ఏపిలో యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని సుప్రీంకోర్టుకు కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ మధ్యంతర నివేదిక సమర్పించింది. కేంద్ర మంత్రిత్వ శాఖ కమిటీ ధ్రువీకరణతో ధర్మాసనం మార్గదర్శకాలు జారీ చేసింది. రూ.10 వేల కోట్లపైగా ఇసుక అక్రమ రవాణా జరిగిందని సుప్రీంకోర్టు దృష్టికి ప్రతివాది దండా నాగేంద్ర కుమార్ తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోరారు. గత నెల 29న, ఈనెల 10న సుప్రీంకోర్టు ఆదేశాల తరువాత కూడా, ఏపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న ఇసుక అక్రమ తవ్వకాల ఫోటోలు, ఆధారాలను ధర్మాసనం ముందు ప్రతివాది దండా నాగేంద్ర కుమార్ ఉంచారు. జీపిఎస్ మ్యాపింగ్ కెమెరాతో సేకరించిన ఆధారాలు, మీడియాలో వచ్చిన కథనాలను సుప్రీంకోర్టుకు సిద్ధార్థ లూథ్రా అందించారు. అక్రమ ఇసుక దారులు, రాష్ట్ర ప్రభుత్వం కలిసే నడుచుకుంటున్నారని లూథ్రా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కంపెనీలు ఒకరి చేతిలో ఒకరుగా కలిసిమెలిసి అక్రమ ఇసుక మైనింగ్ చేస్తున్నారని వివరించారు. కేంద్ర పర్యావరణ, అటవీశాఖ అధికారులు కూడా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి అక్రమ ఇసుక తవ్వకాలు ఆపేశారా? లేదా? అన్నది తనిఖీ చేయాలని ధర్మాసనం ఆదేశించింది. కేంద్ర అధికారులు సందర్శించే విషయాన్ని రాష్ట్ర అధికారులకు చెప్పాల్సిన అవసరం లేదని, సమాచారం కూడా ఇవ్వొద్దని ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది. ఇసుక అక్రమ తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే తీసుకున్న చర్యలను వివరిస్తూ ఏపి ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. ఆ వివరాలు పట్టించుకోకుండా, ధర్మాసనం మార్గదర్శకాలు జారీ చేసింది. జూలై 9 లోపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక అందించాలని ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణ జులై 15న చేపడతామని, అప్పటి లోగా ఇతర వివరాలు కూడా కోర్టుకు అందించాలని ధర్మాసనం సూచించింది.

ఏసీబీ వలలో విద్యుత్ ఉద్యోగి

- ట్రాన్స్‌ఫార్మర్, స్తంభాల కోసం రూ.50 వేల డిమాండ్



నవతెలంగాణ-చింతపల్లి

లంచం తీసుకుంటూ విద్యుత్ ఉద్యోగి ఏసీబీ వలలో చిక్కాడు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని మల్లారెడ్డిపెల్లి గ్రామానికి చెందిన ఆర్టిజన్ గ్రేడ్ 2 ఉద్యోగి నడింపల్లి వేణు మూడేండ్ల నుంచి అక్కడే విధులు నిర్వహిస్తున్నాడు. అదే గ్రామంలో హైదరాబాద్‌కు చెందిన రాయి సూర్యనారాయణ తన వ్యవసాయ భూమిలో ట్రాన్స్‌ఫార్మర్, స్తంభాలు, విద్యుత్ వైర్లు వేసేందుకు వేణును కలిశాడు. అందుకు రూ.50వేల లంచం ఇవ్వాలని సూర్యనారాయణను అడిగాడు. వారం రోజుల్లో మొదటగా రూ.20 వేలివ్వాలని, పని పూర్తి చేయగానే మిగతా రూ.30 వేలు ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ విషయంపై సూర్యనారాయణ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ప్లాన్ ప్రకారం గురువారం సాయిబాబా గుడి వద్ద విద్యుత్ ఉద్యోగికి రూ.20వేలు ఇస్తుండగా అక్కడే మాటువేసి ఉన్న ఏసీబీ డీఎస్పీ జగదీష్, అధికారులు వెంకట్ రెడ్డి, రామారావు పట్టుకున్నారు. వేణును అదుపులోకి తీసుకుని నాంపల్లి కోర్టుకు తరలించినట్టు ఏసీబీ డీఎస్పీ జగదీష్ తెలిపారు.

ఆలోచనా రాహిత్యంగా ఖర్గే వ్యాఖ్యలు

- ఆరు గ్యారంటీల అమలు అసాధ్యం : కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే ఒక్కో వ్యక్తికి 10 కేజీల రేషన్ బియ్యం ఇస్తామంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆలోచనా రాహిత్యంగా మాట్లాడుతున్నారని బీజేపీ నేత, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మన దేశంలో ప్రతి వ్యక్తి సగటున ఏడాదికి 73 కేజీల బియ్యం వినియోగిస్తారనీ, ఇప్పుడు ఖర్గే 120 కేజీలు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 40 కేజీల అదనపు బియ్యాన్ని ఏం చేసుకోవాలని ప్రశ్నించారు. ఓట్ల కోసం ఇష్టమొచ్చినట్టు హామీలు ఇవ్వొద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఖజానా లేదనీ, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులున్నాయని చెప్పారు. రైతుల రుణమాఫీకి రూ. 32 వేల కోట్లు కావాలనీ, వాటిని ఎక్కడ నుంచి సమకూర్చుకుంటారని నిలదీశారు. కేసీఆర్ హయాంలోనే రైతుల సమస్యలు మొదలయ్యా యనీ, ఆయన ఇప్పుడు రైతుల కోసం పోరాటాలు చేయడం విడ్డూరంగా ఉందని చెప్పారు. కేంద్రం ఇచ్చే నిధుల ద్వారా రైతులకు కొంత సహాయం అందింది తప్ప కేసీఆర్ ఇచ్చిందేమీ లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ..ఉచితాల పేరుతో కాంగ్రెస్ ప్రజల్ని మోసం చేస్తోందని విమర్శించారు. ఎలక్షన్ కోడ్ పేరు చెప్పి పథకాల అమలు విషయంలో కాలయాపన చేస్తున్నదన్నారు. తెలంగాణలో బీజేపీ అధిక ఎంపీ స్థానాలను దక్కించుకో బోతున్నదని చెప్పారు.

ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డి మాల్ సీజ్

- తాళం వేసిన టీఎస్ ఆర్టీసీ, విజిలెన్స్ అధికారులు

నవతెలంగాణ-ఆర్మూర్

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని జీవన్‌రెడ్డి మాల్‌ను టీఎస్ ఆర్టీసీ విజిలెన్స్ అధికారులు గురువారం సీజ్ చేశారు. ఉదయం వచ్చిన అధికారులు మైక్ ద్వారా అనౌన్స్ చేసి సాయంత్రం 5.30 గంటల సమయంలో అందులో ఉన్న వాళ్లను బయటకు పంపి ప్రధాన గేటుకు తాళం వేశారు. ఈ మాల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరు మీద ఉంది. ఇటీవల మాల్ సీజ్ చేస్తామని అధికారులు ప్రకటించగా, ఎన్నికల వేళ తనపై కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో ఆర్టీసీ అధికారులు ఆయన ఆరోపణలపై వివరణ సైతం ఇచ్చారు. తాము చట్ట ప్రకారంగానే మాల్‌పై చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు.ఈ నేపథ్యంలో తాజాగా మాల్‌సీజ్ చేయడం సర్వత్రా చర్చ నీయాంశమైంది. కాగా ప్రధాన గేటు ఎదుట



అధికారులు ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రయివేటు లిమిటెడ్ వారు ఒప్పందం ప్రకారం సకాలంలో అద్దె చెల్లించని కారణంగా ఈ షాపింగ్‌మాల్‌ను టీఎస్‌ఆర్టీసీ స్వాధీనం చేసుకున్నట్టు ఫ్లెక్సీలో ప్రకటించారు. స్టాల్ ఓనర్స్, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

ఎట్టకేలకు టెట్ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్

20 నుంచి ఆన్‌లైన్‌లో రాతపరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్నాయి. ఎట్టకేలకు గురువారం సాయంత్రం నుంచి వెబ్‌సైట్ నుంచి టెట్ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం లభించింది. షెడ్యూల్ ప్రకారం బుధవారం నుంచే హాల్‌టికెట్లు విడుదల కావాల్సి ఉన్నది. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సాంకేతిక కారణాలతో హాల్‌టికెట్ల జారీ ప్రక్రియ ఆలస్యమైందని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ప్రకటించారు. గురువారం ఉదయం నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అభ్యర్థులు వెబ్‌సైట్‌ను సంప్రదించారు. కానీ ఆ సమస్య అలాగే కొనసాగింది. చివరికి సాయంత్రం నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. ఈనెల 20 నుంచి వచ్చేనెల రెండో తేదీ వరకు టెట్ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఈనెల 20, 21, 22, 24, 28, 29 తేదీల్లో పేపర్-2, ఈనెల 30, 31, వచ్చేనెల ఒకటి, రెండో తేదీన పేపర్-1 రాతపరీక్షలు జరుగుతాయి. వచ్చేనెల ఒకటో తేదీన పేపర్-2 మ్యాథ్స్, సైన్స్ అభ్యర్థులకు మైనర్ మీడియంలో రాతపరీక్ష ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా టెట్‌కు 2,86,386 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారిలో పేపర్-1కు 99,958 మంది, పేపర్-2కు 1,86,428 మంది ఉన్నారు.

15 నిమిషాల ముందే గేట్ మూసివేత

ఈ నెల 20 నుంచి వచ్చేనెల రెండో తేదీ వరకు ఆన్‌లైన్‌లో టెట్ పరీక్షలను విద్యాశాఖ అధికారులు నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఉదయం తొమ్మిది నుంచి 11.30 గంటల వరకు మొదటి విడత, మధ్యాహ్నం రెండు నుంచి 4.30 గంటల వరకు రెండో విడతలో పరీక్షలు జరుగుతాయి. పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్‌ను మూసివేస్తారు. అంటే ఉదయం విడతకు 8.45 గంటలకు, మధ్యాహ్నం విడతకు 1.45 గంటలకే గేట్‌ను అధికారులు మూసివేస్తారు. బయోమెట్రిక్ విధానం అమల్లో ఉన్నందున అభ్యర్థులను పరీక్ష ప్రారంభానికి గంటన్నర ముందు నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఒకే జిల్లా వారికి ఒకే విడత పరీక్షలను నిర్వహిస్తున్నందున పలువురు అభ్యర్థులకు వేర్వేరు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను అధికారులు కేటాయించారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌తోపాటు బ్లాక్/బ్లూ బాల్ పాయింట్ పెన్ను, ఫొటో గుర్తింపు కార్డును వెంటతెచ్చుకోవాలని సూచించారు. కాలిక్యులేటర్లు, లాగరిథమ్ టేబుళ్లు, పేజర్, సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బిజినెస్

అదరగొట్టిన హెచ్ఎఎల్

- క్యూ4 లాభాల్లో 52శాతం వృద్ధి
- 10 శాతం ఎగిసిన షేర్



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని హిందుస్థాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 52 శాతం వృద్ధితో రూ.4,309 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.2,831 కోట్ల లాభాలు నమోదు చేసింది. రక్షణ రంగ, విమానయాన సేవల ఈ సంస్థ రెవెన్యూ రూ.12,495 కోట్లుగా ఉండగా.. గడిచిన మార్చి త్రైమాసికంలో 18శాతం వృద్ధితో రూ.14,769 కోట్లకు చేరింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ స్థూల రెవెన్యూ 30,381 కోట్లుగా.. నికర లాభాలు రూ.7,621 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం 2022-23లో రూ.26,927 కోట్ల రెవెన్యూతో రూ.5,828 కోట్ల లాభాలను ప్రకటించింది. గురువారం బిఎస్ఇలో హెచ్ఎఎల్ షేర్ ఏకంగా 10.03 శాతం పెరిగి రూ.4,603.40కు చేరింది. హెచ్ఎఎల్‌కు ఇండియన్ ఆర్మీ, నేవి, ఎయిర్ ఫోర్స్ సహా ఎయిర్‌బస్, బోయింగ్ కంపెనీలు ప్రధాన క్లయింట్లుగా ఉన్నాయి. గడిచిన త్రైమాసికంలో 135 శాతం వృద్ధితో రూ.17,600 కోట్ల ఆర్డర్లను సాధించింది.

హైదరాబాద్‌లో డబ్ల్యుఎస్ఎ ఆర్అండ్‌డి సెంటర్ ఏర్పాటు



హైదరాబాద్ : వినికిడి సహాయ పరిశ్రమలోని డబ్ల్యూఎస్ ఆడియాలజీ (డబ్ల్యూఎస్ఎ) హైదరాబాద్‌లో తన కొత్త రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్అండ్‌డీ) సెంటర్‌ను ఏర్పాటు చేసింది. దీనిని గురువారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ లాంఛనంగా ప్రారంభించారు. కంపెనీ విస్తరణలో భారత్‌లో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అని ఆ సంస్థ తెలిపింది. నూతన ఆర్అండ్‌డీ కేంద్రం తమ నెట్‌వర్క్‌లో ఎంతో కీలకమైనదని, వినియోగదారు అనుభవాలు, ఫలితాలను గణనీయంగా మెరుగుపరచడానికి అత్యాధునిక సాంకేతికతలతో తమ ఉత్పత్తి అభివృద్ధిని మెరుగుపరుస్తుందని డబ్ల్యూఎస్ ఆడియాలజీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ జోర్గ్ బ్రాండ్‌షీడ్ పేర్కొన్నారు. ఈ కొత్త హబ్ కేవలం మౌలిక సదుపాయాలపై పెట్టుబడి మాత్రమే కాదని, ఇది టాలెంట్ డెవలప్‌మెంట్, రీసెర్చ్, స్థానిక సంస్థలతో సహకారం కోసం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు.

శ్రీలంకకూ ఫోన్‌పే సేవల విస్తరణ



న్యూఢిల్లీ : ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే కొత్తగా తన సేవలను శ్రీలంకకు విస్తరించినట్టు ప్రకటించింది. ఆ దేశంలో లంకాపేతో కలిసి సేవలను అందించనున్నట్టు గురువారం వెల్లడించింది. ఇకపై భారతీయులు అక్కడ ఫోన్ పే యాప్‌తో లంకా పే క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి చెల్లింపులు చేయవచ్చని తెలిపింది. భారత పర్యాటకులు శ్రీలంక అంతటా యూపీఐ సేవలను వినియోగించవకోచ్చని పేర్కొంది. కరెన్సీ మారకం రేటును చూపుతూ.. మొత్తం భారత రూపాయిలో డెబిట్ అవుతుందని వెల్లడించింది. శ్రీలంక వెళ్లే భారతీయ పర్యాటకులకు సురక్షితమైన చెల్లింపు పద్ధతిని ఉపయోగించి లావాదేవీలు జరపవచ్చని ఫోన్‌పే ఇంటర్‌నేషనల్ పేమెంట్స్ సీఈఓ రితేష్ పాయ్ తెలిపారు. ఇది ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ శ్రీలంక గవర్నర్ నందలాల్ వీరసింగ్ పేర్కొన్నారు.

జెట్ ఎయిర్‌వేస్ నరేష్ గోయల్ సతీమణి మరణం



ముంబయి : జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకులు నరేష్ గోయల్ భార్య అనితా గోయల్ మరణించారు. గత కొంతకాలంగా ఆమె క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ముంబయిలోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ.. ఆరోగ్యం క్షీణించడంతో గురువారం కన్నుమూశారు. నరేశ్ గోయల్ కూడా గత కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. కెనరా బ్యాంక్‌కు రూ.539 కోట్ల అప్పుల చెల్లింపుల్లో నరేష్ గోయల్ విఫలం కావడంతో పాటు బ్యాంక్‌ల నుంచి తీసుకున్న రుణాలను మనీలాండరింగ్‌కు ఉపయోగించిన ఆరోపణలపై సీబీఐ, ఈడీ విచారణ జరుపుతోంది. ఈ కేసులో ఈడీ నరేష్ గోయల్‌ను గత సెప్టెంబర్‌లో అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి జైల్లో ఉన్న ఆయన భార్య అనారోగ్యం కారణంగా కొద్ది రోజుల క్రితమే బెయిల్‌పై బయటకు వచ్చారు.

టెక్ మహీంద్రా మాజీ బాస్ వినీత్ నయ్యర్ మృతి



ముంబయి : టెక్ మహీంద్రా లిమిటెడ్ మాజీ సీఈఓ వినీత్ నయ్యర్ (85 ఏండ్లు) మృతి చెందారు. ఐఏఎస్ అధికారిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన ఆయన తన 40 ఏండ్ల కెరీర్‌లో అనేక ప్రభుత్వ, ప్రయివేటు కార్పొరేట్ రంగాల్లో పనిచేశారు. 2009లో సత్యం కంప్యూటర్స్ కుప్పకూలిన సమయంలో ఆ సంస్థను టెక్ మహీంద్రాలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారు. వినీత్ మృతికి టెక్ ఇండస్ట్రీ బాడీ నాస్కామ్ సంతాపం తెలిపింది. భారతీయ వ్యాపార రంగంలో వినీత్ అతి పెద్ద వ్యక్తి అని మహీంద్రా గ్రూపు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా పేర్కొన్నారు.

పీఈసెట్ దరఖాస్తు గడువు 25 వరకు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పీఈసెట్) దరఖాస్తు గడువును ఈనెల 25 వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు పీఈసెట్ కన్వీనర్ రాజేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తుల సమర్పణ గడువును ఈనెల 25 వరకు పొడిగించామని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, డిగ్రీ పూర్తి చేసిన వారు, ఫైనల్ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేయాలని సూచించారు. ఆలస్య రుసుం రూ.500తో ఈనెల 31 వరకు దరఖాస్తు చేసేందుకు అవకాశముందని తెలిపారు. వచ్చేనెల 10 నుంచి 13 వరకు భౌతిక పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు https://pecet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.